# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, డిసెంబరు 22, 2014

**MONDAY, 22 ND DECEMBER, 2014**

14వ శా.స. 3 వ సమావేశం, వాల్యూం-5 నంబరు-4

**14TH L.A. III – SESSION, VOL—5 NO - 4**

శక సంవత్సరం-1936, పుష్య -1

**1- Paush, 1936 – S.E.**

శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకరరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(మూడవ సమావేశం: నాల్గవ రోజు )**

**సోమవారం, డిసెంబరు 22, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (శ్రీశైలం మరియు పోలవరం ప్రాజెక్టు సమస్యలపై ) | ..... | 5 & 6 |
| 3. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – సమాధానాలు | ..... | 6–38 |
| 4. | సభాపతి ప్రకటన (ప్రభుత్వ బిల్లులపై సవరణలను స్వాగతించడం) | ..... | 38 &39 |
| 5. | సభాపతి ఆదేశం (Ruling) (గౌ.సభ్యులు భూమా నాగిరెడ్డిగారిచే ఇవ్వబడిన విశేష హక్కుల తీర్మానంపై) | ..... | 39 |
| 6. | సభా కార్యక్రమం | ..... | 39-43 |
| 7. | జీరో అవర్ | ..... | 43–47 |
| 8. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 48 |
| 9. | ప్రభుత్వ తీర్మానం (121వ రాజ్యాంగ సవరణపై) | ... | 48 & 49 |
| 10. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ... | 49 |
| 11. | ప్రభుత్వ బిల్లు ప్రవేశం | .... | 49 & 50 |
| 12. | నిబంధన 344 పై చర్చ (రైతుల రుణమాఫీ, రైతుల ఆత్మహత్యలు, కరవు) | ..... | 50–109 |
| 13. | సభా కార్యక్రమం | ..... | 109–120 |
| 14. | ప్రభుత్వ బిల్లు (సి.ఆర్.డి.ఎ.) చర్చ, ఆమోదం | ..... | 120–206 |
| 15. | ప్రభుత్వ సవరణ బిల్లులు ప్రవేశం, చర్చ, ఆమోదం (వ్యాట్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ లైవ్‌లీ స్టాక్) | .... | 206–215 |
| 16. | ప్రకటన (శాసనసభ్యులు ఆస్తులు మరియు అప్పుల వివరాలు 2015, జూలై 31వ తేదీలోగా సమర్పించాలి) | .... | 216 |
| 14. | సభ వాయిదా | .... | 216 |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## 14వ శాసనసభ, 3వ సమావేశం

## సోమవారం, 22వ తేది డిసెంబరు, 2014

**(సభ ఉదయం సమయం గం.09.00లకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

### వాయిదా తీర్మానం

**మిస్టర్ స్పీకర్: శ్రీశైలం మరియు పోలవరం ప్రాజెక్టుల సమస్యలపై శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమయినది.**

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: శ్రీకాంత్‌రెడ్డిగారూ. చెప్పండి.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి): సర్, తమరు చెప్పిన విధంగానే, బిఏసిలో చర్చించిన విధంగానే అన్ని అంశాలపైన చర్చిద్దామని చెప్పారు. వివిధ ఫార్మాట్‌లలో మీరు రమ్మని చెప్పడం జరిగింది. ఈరోజు శ్రీశైలం అంశం చాలా కీలకమైన అంశం. రాయలసీమ ప్రాంతానికి ఒక చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదు. ఇంకా కూడా వాటర్ డ్రా చేస్తూనే ఉన్నారు. ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అది కాకుండా డ్వాక్రా రుణాలకు సంబంధించినవి, కాంట్రాక్టు లేబర్‌కు సంబంధించినవి, రైతులకు సంబంధించిన అనేక అంశాల మీద వివిధ ఫార్మాట్‌లలో మీకు ఇవ్వడం జరిగింది. సమయం కేటాయిస్తారా, లేకపోతే ఈ అంశాలన్నిటినీ ఏవిధంగా చర్చించాలి అనేది మీరు సభాముఖంగా చెప్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్: శ్రీకాంత్‌రెడ్డిగారూ, మనం రెగ్యులర్‌గా బిజినెస్ మొత్తం పూర్తి చేసుకొంటున్నాం. ఏదైనా డిలే అయింది లేదా వాయిదా పడిందీ అంటే మనకు జరుగుతున్నటువంటి అవాంతరాలు, జోక్యం చేసుకోవడంవల్లనే జరుగుతుంది. కాబట్టి పోలవరం ప్రాజెక్టు గానీ, శ్రీశైలం గానీ ముఖ్యమైనవి కాదని అనటం లేదు. మనం ఒక్కొక్క

సబ్జెకును తీసుకొంటున్నాం. ఈరోజు, రేపు కూడా సాయంత్రం కూడా సమావేశమవుతున్నాం. కాబట్టి, మీరు ప్రోపర్ ఫార్మ్‌లో ఇవ్వండి. ఇస్తే, తప్పకుండా చర్చిద్దాం, అందులో దాచడానికి ఏమీ లేదు.

(శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి రూల్ 344 ప్రకారం ఇచ్చాము, రాసి ఇవ్వడం కూడా జరిగింది, టైం కేటాయించమని కోరారు)

MR. SPEKAER: We are posting them in order of priority. వచ్చినప్పుడు వాటిని కూడా తప్పకుండా చేద్దాం. మీరు సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోండి. అన్ని సబ్జెక్టులూ వస్తాయి. తప్పకుండా ఇది కూడా వస్తుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టాలని గౌరవ సభాపతిని కోరారు)

(సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి సర్, ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టి, టైం కేటాయించండి అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ః టీ విరామ సమయంలో శాసనసభాపక్ష నాయకులతో మాట్లాడతాను.

(సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి సర్, అన్ని అంశాలపై 344 రూల్ ప్రకారం తమరు ఇస్తానని చెప్పారు)

మిస్టర్ స్పీకర్ః 344 రూల్ ప్రకారం మీరు ఇవ్వండి. టీ విరామ సమయంలో శాసనసభాపక్ష నాయకులతో మాట్లాడతాను.

Now, we will go to the Question Hour. Question **No.449 (31**), Minister for Finance.

**సర్వశ్రీ ఎస్.వి. మోహన్ రెడ్డి, భూమా నాగిరెడ్డి, ఎమ్మెల్యేలు.**

అ) రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పదవులను ఔట్‌సోర్సింగ్‌పైన కాని లేదా గంటల ప్రాతిపదకపైన పదవీ విరమణ పొందిన వ్యక్తులతో భర్తీచేయడానికి ప్రభుత్వం ఏదైనా ఉత్తరువును జారీ చేసిందా?

ఆ) అయితే, సదరు కారణంగా నిరుద్యోగం పెరగనున్నదా?

ఇ) ఈ తేదీ నాటికి భర్తీ చేసిన మరియు భర్తీ చేయనున్న ఖాళీల సంఖ్య ఎంత?

**ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్.వి. మోహన్‌రెడ్డి (కర్నూలు): అధ్యక్షా, ఇది లక్షలమంది భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. కొద్దిగా టైం కేటాయించండి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను పదవీ విరమణ చేసే వ్యక్తులతో అవుట్‌సోర్సింగ్‌లో భర్తీ చేస్తున్నారా అంటే లేదు అని గౌరవ మంత్రిగారు చెప్పారు. దానివలన నిరుద్యోగం పెరుగుతుందా అంటే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. ఇప్పటివరకు భర్తీ చేసిన ఖాళీల సంఖ్య ఎంత, ఇంకా భర్తీ చేయవలసిన ఖాళీల సంఖ్య ఎంత అంటే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని అంటున్నారు.

అధ్యక్షా, ఈరోజు ఇంటర్మీడియట్ విద్య కమీషనర్‌గారు ఒక ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఆ ప్రొసీడింగ్స్‌లో ఏమని ఇచ్చారంటే "Government Junior Colleges in the State are hiring retired persons in existing vacancies of Junior Lecturers" అని ప్రొసీడింగ్స్ ఇచ్చారు. దాంట్లో ఇంకొకటి కూడా ఇచ్చారు. Available vacancies on payment of hourly basis per hour Rs.150/-, not exceeding Rs.10,000/- per month, and submit proposals to the office for claiming their payment, will be provided by the Government అని ఇచ్చారు. అంటే, ప్రభుత్వం దీంట్లో జీ.ఓ. ఇవ్వకుండా ఇన్‌డైరెక్టుకుగా వాళ్ల ఆఫీసర్స్‌తో ప్రొసీడింగ్స్ ఇప్పించి, ఈ రకంగా కొత్తగా ఉద్యోగాలు రాకుండా రిటైరైనవారిని మాత్రమే ఎంగేజ్ చేసుకోవాలని, ఈరోజు ఈ ప్రొసీడింగ్స్ ఇవ్వడంలో అర్థమేముంది? ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? లేకపోతే ప్రభుత్వానికి సంబంధం లేకుండా అధికారులే ఈ రకంగా చర్యలు తీసుకొంటున్నారా? దీనికి వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, రెండో అంశం ఏమంటే, దీనివలన నిరుద్యోగం పెరిగిపోతుందా, లేదా అంటే రిటైర్ అయినవాళ్లు ఉద్యోగం చేయలేరు, వాళ్లు విశ్రాంతి తీసుకోవాలని వాళ్లని ఇంటికి పంపిస్తే, మళ్లీ వాళ్లని మాత్రమే అపాయింట్ చేసుకోవాలని ఈ నియమం పెట్టడం అనేది చాలా దారుణమైన విషయం. దీంట్లో చాలావరకు నిరుద్యోగులైనటువంటి వారికి కూడా నిరాశ కలుగుతుంది.

అధ్యక్షా, మూడో అంశం ఏమంటే, ఇందులో ఉర్దూ టీచర్ల సమస్య కూడా ఉంది. మొన్న డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. ఉర్దూ టీచర్ల అపాయింట్‌మెంట్ అంటే, ఉర్దూ చదువుకున్న వారిలో చాలావారకు 99 శాతం కేవలం మైనార్టీలే ఉంటారు. మొన్న డిఎస్సీ నోటిఫికేషన్‌లో 236 ఉర్దూ పోస్టులిస్తే, దాంట్లో 65 పోస్టులు మాత్రమే ఇబిసిలకు, ఓసీలకు ఇచ్చారు. అంటే 171 పోస్టులు రిజర్వేషన్స్ కింద పోతున్నాయి. అంటే ఈ రకంగా, ఉర్దూ టీచర్లగా నియామకాలు జరగకపోతే అవన్నీ బ్యాక్‌లాగ్ పోస్టులుగా పోవటానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. దీంట్లో కూడా ప్రభుత్వం ఖచ్చితంగా రిజర్వేషన్ లేకుండా బ్యాక్‌లాగ్ పోస్టులుగా కూడా ఇవ్వకుంటే ఈరోజు ఉర్దూ స్కూల్స్ అన్నీ కూడా మూతపడే పరిస్థితి ఉంది. ఈ రకంగా పోతే రాబోయే కాలంలో ఉర్దూ లాంగ్వేజే లేకుండా పోతుంది. మైనార్టీలకు కూడా చాలా అన్యాయం జరుగుతుంది. (బెల్)

అధ్యక్షా, మూడవ ప్రశ్నకు సమాధానం లేదు అని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతీ ఇంటికి ఉద్యోగం ఇస్తానని చెప్పారు. అంటే రాష్ట్రంలో దాదాపుగా రెండు కోట్ల ఇళ్లు ఉన్నాయి. 50 శాతం ఇళ్లకు ఉద్యోగాలు అవసరమున్నా దాదాపుగా కోటి ఉద్యోగాలు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అంటే అమలు కాని హామీలు ఇవ్వటానికి దాంట్లో ప్రాక్టికాలిటీ ఉందా లేదా అనేది లేకుండా కోటి ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం?

అధ్యక్షా, రెండు నిమిషాలు సమయం ఇవ్వండి. చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. దీంట్లో విభజనతో సంబంధం లేని ఉద్యోగాలున్నాయి. ఎందుకంటే లక్షలమంది నిరుద్యోగులు ఇవాళ ఎదురుచూస్తున్నారు. మల్టీ జోనల్‌లో విభజనకు సంబంధించి ఏదైనా సబ్జెక్టు ఉండి ఉంటుంది. జోనల్ పోస్టులు గాని, జిల్లా స్థాయి పోస్టులుగాని మొత్తం కలిపి దాదాపుగా 1,27,000 పోస్టులున్నాయి. ఇంతవరకు ఈ ఆరు నెలల కాలంలో ఎన్ని పోస్టులు మీరు భర్తీ చేశారంటే, దానికి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెబుతున్నారు.

అధ్యక్షా, ఇంకో విషయం ఏమంటే, అవసరం లేని ఉద్యోగాలను తీసేయడం కోసం జీ.ఒ.నెం.3917 జారీచేసి 10 మంది ఐఎఎస్ ఆఫీసర్లతో ఒక కమిటీ వేసి, అవసరం లేని ఉద్యోగాలను తీసేయడానికి ఒక ప్రపోజల్‌ను పెట్టారు. అవసరం లేని ఉద్యోగాలు అంటే ఏమిటి? ఇప్పటికే 20,000 మంది ఆదర్శ రైతులను, అవుట్‌సోర్సింగ్‌లో ఉన్న 15,000 మంది ఉపాధి అసిస్టెంట్లను, హౌసింగ్‌లో 3,600 మందిని తీసేశారు.

MR. SPEAKER: Please be brief..

శ్రీ ఎస్.వి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఉద్యోగాల గురించే అడుగుతున్నాను. తర్వాత ఆరోగ్య శాఖలో 4,000 ఉద్యోగాలను తీసేశారు. ఇవే కాకుండా ఈ రోజు మామూలుగా Andhra

Pradesh Social Economic Survey 2012&13వ సంవత్సరంలో ఇచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారం 2004వ సంవత్సరం నాటికి 20,11,645 ఉద్యోగాలున్నాయి.

..

అధ్యక్షా, 2000వ సంవత్సరం వరకు 20,71,642 ఉద్యోగాలుంటే, 2004వ సంవత్సరం మార్చి నెల నాటికి 20,11,645 ఉద్యోగాలున్నాయి. అంటే 2004 మార్చి నెల నాటికి 60 వేల ఉద్యోగాలు తగ్గాయి. అదే 2009వ సంవత్సరం మార్చి నాటికి చూస్తే, 20,82,800 ఉద్యోగాలు ఉన్నాయి. అంటే 2009 నాటికి 71,155 ఉద్యోగాలు పెరిగాయి. ప్రైవేట్ రంగంలో... (బెల్) అధ్యక్షా, ముఖ్యమైన అంశం. మంత్రిగారి సమాధానం కొరకు లక్షల మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. అధ్యక్షా, ప్రైవేటు రంగంలో 2000 మార్చి నాటికి 5,68,000ల ఉద్యోగాలుంటే, 2004 మార్చి నాటికి 5,67,000 ఉద్యోగాలు వచ్చాయి. అదే 2009వ సంవత్సరంలో శ్రీ రాజశేఖరరెడ్డిగారు చనిపోయేనాటికి 7,24,916 ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో ఉన్నాయి. అంటే సుమారు 1,55,000 ఉద్యోగాలు పెరిగాయి.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

ప్రభుత్వానికి నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ప్రతీ ఇంటికీ ఉద్యోగాలు ఇస్తామన్నారు. అంటే కోటి ఉద్యోగాలు ఇస్తారా? ఎప్పటిలోగా ఇస్తారు? అంతేగాకుండా, నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇక్కడొక ముఖ్యమైన విషయం చెప్పాలి. తీసేయాల్సినటువంటి ఉద్యోగాల గురించి 3 నెలల సమయమిస్తూ ప్రభుత్వం ఒక జీ.ఓ.ను ఇచ్చింది. అంటే, వచ్చే సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల వరకు కొత్త ఉద్యోగులను తీసుకునే అవకాశం లేదు. అంటే అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరం వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని ప్రస్ఫుటమోతోంది. రూ.2000/-లు నిరుద్యోగభృతి ఇస్తామన్నారు. ఇప్పటికే 6 నెలలు గడచిపోయింది. ఈ నిరుద్యోగభృతిని ఎప్పటి నుండి ఇస్తారు? కనీసం ఎంతమంది ఉన్నారనే లెక్కలైనా తీసుకున్నారా అనే విషయం ఒకసారి చెప్పాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉంది. నేను సూటిగా మీద్వారా అడుగుతున్నాను. కమీషన్ ఇచ్చినటువంటి...

MR.SPEAKER : Please come to the question.

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను ప్రశ్ననే అడుగుతున్నాను. కమీషనర్ ఇచ్చినటువంటి ప్రొసీడింగ్స్‌ను కాన్సిల్ చేసి, రిటైర్ అయినవాళ్ళకే మళ్ళీ ఉద్యోగాలు అని కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తారా? లేదా? ఎందుకంటే, ఇప్పటికే రిటైర్ అయినవాళ్ళకు రూ.30,000/-లు పింఛను వస్తోంది. కాబట్టి వాళ్ళకు ఇవ్వకుండా నిరుద్యోగులకు ఇస్తారా? లేదా? రెండవది ఉర్దూ టీచర్లకు బ్యాక్‌లాగ్‌లు తీసేసి, బ్యాక్‌లాగ్‌లను ఓపెన్ చేసి, రిజర్వేషన్ పద్ధతి లేకుండా ఉర్దూ టీచర్ల నియామకం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారా, లేదా? అదే వి

ధంగా మీరు చెప్పినటువంటి (బెల్) ఇంటికొక ఉద్యోగాన్ని ఎప్పటినుండి మొదలుపెడతారు? (బెల్) అధ్యక్షా, ఒక్క నిముషం అధ్యక్షా.

MR.SPEAKER:O.K. Please be seated. It is sufficient, please be seated, Srinivasulu garu.

(మైకు కట్ చేయబడింది. అయిననూ శ్రీ మోహన్‌రెడ్డి గారు ఇంకనూ మాట్లాడే ప్రయత్నం చేస్తూ, మరొక్క నిముషం సమయం ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Please Mohan Reddy garu, please be seated. You have taken 15 minutes of time. please be seated. Yes. Srinivasulu garu.

శ్రీ కె. శ్రీనివాసులు (కోడూరు): అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత చాలా అంశాల్లో నిరుద్యోగవ్యవస్థ చాలా డీలాపడిన మాట చాలా వాస్తవం. యూనివర్సిటీ నుండి బయటకు వచ్చిన విద్యార్థుల భవిష్యత్తు చాలా ప్రశ్నార్థకంగా మారింది. కొత్త ప్రభుత్వం వస్తోంది, మంచి ఉద్యోగాలు వస్తాయి అని ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా అల్లాడుతున్నారు. ఈరోజు ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారు. ఇది ఎంతవరకు భావ్యమో ఒకసారి ఆలోచించుకోవాలి. ఉదాహరణకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద వేల సంఖ్యలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తీసేశారు. హార్టికల్చర్‌లో ఉన్న ఉద్యోగాలను తీసేశారు. హౌసింగ్ డిపార్టుమెంట్‌లో ఉన్న వర్క్ ఇన్స్పెక్టర్‌లను తీసేశారు. హెల్త్ డిపార్టుమెంట్‌లో దాదాపు 4000 మంది వారి పొట్ట కూటి కోసం పని చేస్తున్నారు. వారిని కూడా తీసేయడం ఎంతవరకు భావ్యం? ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉందా? ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వని కారణంగా ఈరోజు చాలా మంది రోడ్లమీదికొచ్చే పరిస్థితి ఉంది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత అన్ని శాఖలలో దాదాపు 1.5 లక్షల దాకా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను మీరు ఎప్పటిలోగా భర్తీ చేస్తారని ప్రభుత్వాన్ని మేము సూటిగా అడుగుతున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గ్రూప్-1 పోస్టులు 64 ఖాళీలు, గ్రూప్-2 పోస్టులు 6,479 ఖాళీలు, నాన్‌గెజిటెడ్ పోస్టులు, జోనల్ పోస్టులు ఈ విధంగా చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్నింటినీ ప్రభుత్వం ఎప్పుడు భర్తీ చేస్తుంది? ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఏవిధంగా ఆదుకుంటారని ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీకాంత్‌రెడ్డి గారు.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి : అధ్యక్షా, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, గత 10, 15 సంవత్సరాలుగా ఆయా శాఖల్లో పనిచేస్తున్నారు కాబట్టి, వారికి ఆయా శాఖల పనితీరుపై పూర్తి అవగాహన ఉంటుంది. అలాంటిది సడెన్‌గా పార్టీపరంగా వారిని తొలగించాలని ప్రభుత్వ

ఉత్తర్వులు ఇచ్చి, కొత్తవాళ్ళని తీసుకుంటే, వీళ్ళు ఆయా శాఖల పనితీరును అవగాహన చేసుకోవడానికి మళ్ళీ చాలా సమయం పడుతుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఐ.కె.పి. ఉద్యోగులు ఊర్ల నుండి బయలుదేరితే, నిర్దాక్షిణ్యంగా ఈ ప్రభుత్వం, ఒక ఎమర్జెన్సీ పరిస్థితి విధించినట్లుగా అరెస్టులు చేయడం, వారిని జైళ్ళలో బంధించడం ఎంతవరకు సమంజసం?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. ఒక్కో దానికి సమాధానం చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. మొట్టమొదటగా జూనియర్ కాలేజీల్లో, ఇతర కళాశాలల్లో లెక్చరర్స్‌ను అక్కడక్కడా గంటల ప్రాతిపదికపైన (అవర్లీ బేసిస్) కొంత మందిని నియమించుకున్న సందర్భాలు ఉండవచ్చు. ఈ విషయమై ప్రభుత్వం ఏవిధమైన అనుమతులు ఇవ్వలేదు. గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. 1. ఔట్‌సోర్సింగ్, 2. గంటల ప్రాతిపదికన, అంటే అవర్లీ బేసిస్ అని అడిగారు. దానిలో పదవీవిరమణ చేసిన వారినేమైనా నియమిస్తున్నారా అని అడిగారు. దీనికి సమాధానంగా, లేదు అని చెప్పడం జరిగింది. పదవీవిరమణ చేసినవారిని ఎవరినీ కూడా ఔట్‌సోర్సింగ్‌లో నియమించడం లేదు. అదేవిధంగా గంటల ప్రాతిపదికన అనే విషయంలో కూడా ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వలేదు. ప్రభుత్వం ఏదైనా ఉత్తర్వును జారీ చేసిందా అని అడిగారు. ప్రభుత్వం ఏవిధమైన ఉత్తర్వును జారీ చేయలేదు. మా ఇన్‌స్ట్రక్షన్స్ లేకుండానే, కళాశాలలు వాళ్ళకున్న మిస్‌లేనియస్ ఎక్స్‌పెండిచర్‌ను ఉపయోగించుకుంటూ, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గంటల ప్రాతిపదికన నియమించుకుని ఉంటే ఉండవచ్చు. అంతేగానీ, ప్రభుత్వం మాత్రం ఏవిధమైన ఆదేశాలు జారీ చేయలేదు.

ఉర్దూ టీచర్లకు సంబంధించి రెండవ ప్రశ్న అడిగారు. డి.ఎస్.సి.కి ఇప్పటికే మేము సమ్మతిని ఇవ్వడం జరిగింది. ప్రశ్నను సంబంధిత శాఖా మంత్రిగారిని అడిగినట్లైతే, ఆ మంత్రిగారు సమాధానం చెప్తారు. ప్రతీ ఇంటికీ జాబు ఇస్తామనేది, మేము ఇచ్చినటువంటి హామీల్లో ప్రధానమైనది. నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నందున, సమైక్యాంధ్రప్రదేశ్‌లో మేము ఇచ్చిన హామీ అది. ఇప్పుడు కూడా మేము ఆ హామీకి కట్టుబడి ఉన్నాం. అందులో అనుమానమేమీ లేదు. టీచర్స్, పంచాయితీరాజ్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ వంటి ఇతర శాఖల్లో దాదాపు 20,000 ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ఇప్పటికే ఆర్థిక శాఖనుండి క్లియరెన్స్ వచ్చింది. మిగతా ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్‌లు ఇస్తారు. త్వరలోనే నియామకాలు జరుగుతాయి.

...

ఉద్యోగాల నియామకాలు జరగడం లేదని గౌరవ సభ్యులు చెబుతున్నది సరైంది కాదు. ఎప్పటికప్పుడు నియామకాలు చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు ఇంటింటికి ఉద్యోగమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు, వాటిని చేపడుతున్నాం. ఇంటింటికి ఉద్యోగమంటే ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా ప్రయివేటు రంగంలో పరిశ్రమలు వచ్చినపుడు వాటిలో కూడా ఉద్యోగాలు వస్తాయి. వీలైనంతవరకు ప్రభుత్వ ఉద్యోగాలలలో నియామకాలు చేపడతాం. రెండవ హామీకి

సంబంధించిన 'నిరుద్యోగ భృతి'ని నిరుద్యోగులకు త్వరలో ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. చదువుకున్నవారికి, నిరుద్యోగులకు నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 'స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్'ను పెట్టాం. చదువుకున్న వారందరికీ నైపుణ్యాలు పెంచాలి. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే సమయంలో కొంత స్టైఫండ్‌ను ఇవ్వడం జరుగుతుంది. మన రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య లేకుండా చేయడానికి అన్ని చర్యలను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

కొంతమందిని తీసివేశామని గౌరవసభ్యులు చెప్పారు. అవును, ఆదర్శ రైతులను తీసివేశాం. గత ప్రభుత్వం 6,000 మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను తీసివేశారు. మీ పార్టీకి సంబంధించిన వారిని ఆదర్శ రైతులుగా నియమించుకున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

గత ప్రభుత్వ హయాంలో నియమించిన ఆదర్శ రైతులను తీసివేశాం. వారి స్థానంలో 6,000 మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను ఔట్‌సోర్సింగ్ క్రింద నియమించాలని ఎవరికైతే వ్యవసాయంలో అర్హత, అనుభవం ఉందో వారికి ప్రాధాన్యత ఇస్తూ నియామకం చేపట్టాలని వ్యవసాయ, ఆర్థిక శాఖలకు అనుమతినిచ్చాం. గత ప్రభుత్వంలో స్వంతంగా, ఇష్టం వచ్చినట్లు నియామకాలు చేశారో వారిని పరిశీలించి అవసరం లేనపుడు తీసివేస్తున్నాం.

(ఈ సందర్భంగా వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీ ముత్యాల నాయుడు స్పందిస్తూ 'అలా చేసింది మా ప్రభుత్వం కాదు' అని అన్నారు)

అగ్రికల్చర్ మిషన్‌ను ముఖ్యమంత్రిగారు పెట్టారు. ఇది చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. దానికి అర్హత కలిగినవారు కావాలి. దాదాపు 6,000 మందిని ఔట్‌సోర్సింగ్ క్రింద నియమిస్తున్నాం. అగ్రికల్చర్‌లో బీయస్సీ లేదా వ్యవసాయం ఒక సబ్జెక్ట్ ఉన్న వారిని నియమించడానికి త్వరలో చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

పబ్లిక్, ప్రయివేటు రంగాలలో ఉద్యోగాలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం ఇవ్వాలని మా ముఖ్యమంత్రిగారి ఆలోచన. దీన్ని వంద శాతం అమలుచేస్తామని తెలియజేస్తున్నాను. నిరుద్యోగులకు జీవనభృతి, నిరుద్యోగభృతి ఇవ్వడానికి ప్రయత్నిస్తాం. ఉద్యోగాలు తీసివేయడానికి కమిటి వేశారని గౌరవసభ్యులు చెప్పారు. మేము ఏ కమిటీని వేయలేదు. సొంతపనులు చేసుకోడానికి సొంతవారిని గత ప్రభుత్వం నియమించిందో వారిని తీసివేయాల్సిన అవసరం ఉంది. వారు ప్రభుత్వానికి గాని, వ్యవసాయదారులకు గాని, స్థానికులకు గాని ఉపయోగపడలేదు, కానీ వారి (ప్రతిపక్షం వారిని ఉద్దేశించి) పార్టీకి లాభసాటిగా

ఉంది. ఉపయోగం లేని ఉద్యోగాలన్నీ తీసివేస్తున్నాం. వారి స్థానంలో అర్హత కలిగిన వారిని నియమిస్తున్నామని తెలియజేస్తున్నాను. అందులో భాగంగానే ఆదర్శ రైతులను తీసివేయడం జరిగింది. నిరుద్యోగులకు భవిష్యత్తు ఉంది కనుక మా మేనిఫెస్టోలో పెట్టాం. గత ప్రభుత్వం నిరుద్యోగులను పెంచి పోషించింది మీరు (ప్రతిపక్షం వారిని ఉద్దేశించి).

(వారు మా పార్టీకి చెందిన వారు కాదని వైఎస్సార్ పార్టీ సభ్యులు చెప్పసాగారు)

ఈ రాష్ట్రంలో 9 శాతం నిరుద్యోగులు ఉన్నారంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొన్ని శాఖలలో ఔట్‌సోర్సింగ్ నియామకాలకు అనుమతి ఇచ్చాం. వాటిని చేపట్టడాన్ని పరిశీలిస్తున్నాం. ఇప్పటివరకు 60,000 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, 1,400 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. విద్యాశాఖలో గంటల ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులు కళాశాల వారు మిస్‌లేనియస్ ఖర్చుల క్రింద వేసుకొని పనిచేస్తున్నారు తప్ప ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు.

**MR.SPEAKER: Question No. 606 (32), Minister for HRD**.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరసాగారు)

Yes, Jagan Mohan Reddy garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసన తెలుపుతూ, యానిమేటర్‌లు హైదరాబాదుకు వచ్చి నిరసన తెలపడానికి కనీసం అవకాశం ఇవ్వకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్టులు చేస్తున్న విధానానికి నిరసన తెలుపుతూ, ఈ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మా పార్టీ సభ్యులందరూ ఈ సభ నుంచి 'వాకౌట్' చేస్తున్నాం.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

కాంట్రాక్టు ఉద్యోగుల గురించి మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏమి చెప్పిందో ఒకసారి చూడండి. ఎన్నికలలో ఓట్ల కోసం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామన్నారు. దయచేసి ఒకసారి మేనిఫెస్టో చూడండి. ఎన్నికల ముందు "జాబు'' కావాలంటే "బాబు'' రావాలన్నారు. ఈ రోజు బాబు వచ్చారు ఉన్న జాబులను ఊడబెరుకుతున్నారు.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు మైక్ లేకుండా మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు సభ నుంచి వాకౌట్ చేసిన తరువాత కూడా ఇంకా సభలో మాట్లాడుతున్నారన్నారు)

జాబు ఇవ్వలేకపోతే ప్రతి ఇంటికి రూ.2,000/- నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. దాదాపు కోటీ డెబ్బై ఐదు లక్షల ఇండ్లు ఉన్నాయి. జాబు రాని వారు రూ.2,000/- నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

ఈ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా 'వాకౌట్' చేస్తున్నాం.

**(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు)**

MR.SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందో ప్రతిపక్ష నాయకుడికి తెలియడం లేదు. వారు అవగాహనా లోపంతో సభలో మాట్లాడుతున్నారు. దానిపై నిరసన తెలియజేయడం ఇంకొక అవగాహనా లోపం. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి పరిశీలిస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కనుక దానిపై కేబినెట్ సబ్‌కమిటి పనిచేస్తుంది. దానికి ఛైర్మన్‌గా నేను ఉన్నాను. వాటిపై ఇప్పటికి మూడు, నాలుగు సమావేశాలు అయ్యాయి. కాంట్రాక్టు ఉద్యోగులను వీలైనంతవరకు రెగ్యులరైజ్ చేయాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఆ విషయంపై కోర్టు తీర్పులు ఉన్నాయి, వాటిని కూడా పరిశీలిస్తున్నాం. కోర్టు తీర్పులు మనకు అనుకూలించినట్లైతే తప్పకుండా వారిని రెగ్యులరైజ్ చేయడానికి అవకాశముంటుంది. ఈ విషయాలు తెలియకుండా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడం సరైంది కాదు.

రెండవది, ఐకేపీ ఆందోళన గురించి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తావించారు. ఎవరూ ఏ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని పదే పదే ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం తరపున చెబుతున్నారు. ప్రభుత్వం ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందిస్తుంది. సమస్యలను ప్రభుత్వానికి విన్నవించడానికి వీలు లేకుండా, ప్రతిపక్షం రాజకీయం చేసి, పనిచేస్తున్నవారిని కూడా పాడుచేసే వ్యవస్థగా తయారుచేయడానికి పన్నాగం తప్ప వేరే కాదు. ప్రభుత్వంపై ఆందోళన చేయిస్తే సమస్యలు పరిష్కారం కావు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, అవగాహన లేని వ్యక్తి ప్రతిపక్ష నాయకుడు కావడం చాలా దౌర్భాగ్యం. కాంట్రాక్టు ఉద్యోగులకు మా ప్రభుత్వం అనుగుణంగా ఉంది. వాటిపై నేను ఆరు మాసాలుగా సమీక్ష చేస్తున్నాను. ప్రభుత్వంలో ఒక జీవో ఇవ్వాలంటే కొన్ని నియమనిబంధనలు పాటించి విడుదల చేస్తాం. మా జిల్లాలో పరిశీలిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంట్లో, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంట్లో ఐదు, ఆరు ఉద్యోగాలున్నాయి అధ్యక్షా.

ఎక్కడో విశాఖపట్టణంలోనో, హైదరాబాదులోనో ఆటో నడుపుకునే వ్యక్తిని గ్రామాలలో ఆదర్శరైతుగా నియమించారు. అలాంటివారిని ఆదర్శ రైతుగా ఉంచమని ప్రతిపక్షం అడుగుతున్నారు. ఇది చాలా దారుణమైంది. ఒక పద్ధతి, విధానం, వ్యవహారం లేకుండా ఇష్టానుసారంగా మొత్తం రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారు. "బాబు'' గారు అధికారంలోకి వస్తే "జాబు'' వస్తుందని మా మేనిఫెస్టోలో పెట్టాం. జాబు అంటే ప్రభుత్వ ఉద్యోగము కాదు, మన రాష్ట్రంలో మానవవనరులు విపరీతంగా ఉన్నాయి. చదువుకున్న వారు చాలా మంది ఉన్నారు. వారికి తగిన నైపుణ్యం లేకపోవడం వలన, తెలివితేటలున్నా ఉపయోగించుకోలేకపోతున్నారు. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసి, మండల, జిల్లా స్థాయిలో తర్ఫీదు ఇచ్చి, వచ్చే నాలుగు, ఐదు సంవత్సరాలలో ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగి ఉండే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది. పద్ధతి ప్రకారం నియామకాలు జరిగిన ఉద్యోగులను కొనసాగిస్తాం. నియమ నిబంధనలు పాటించకుండా, పద్ధతి లేకుండా, రాజకీయ స్వార్థం కోసం, వారి కార్యకర్తలకు ఇచ్చిన ఉద్యోగాలను తప్పనిసరిగా తీసివేస్తామని చెబుతున్నాను.

...

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెంబరు 606 (32)

**శ్రీ రమణ మూర్తి బగ్గు, ఎమ్ఎల్ఎ.,**

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ. రాష్ట్రంలో ఖాళీగా వున్న మండల విద్యాధికారులు, డెప్యూటీ విద్యాధికారుల పదవుల సంఖ్య ఎంత? అట్టి ఖాళీలను భర్తీ చేయడానికి ఏవేని చర్యలు తీసుకుంటున్నారా?

ఆ. గడచిన 5 సంవత్సరాలలో మూసివేసిన ప్రాథమిక పాఠశాలల సంఖ్య ఎంత? అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ. మూసివేసిన సదరు పాఠశాలలలోచదువుతున్న విద్యార్థులు విద్యను కొనసాగించేటట్లు చూడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఈ. పాఠశాలలు లేని గ్రామాలలో కొత్త పాఠశలలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా?

**మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాస రావు)ః**

అ. 656 మండల విద్యాధికారుల పదవులకు గాను 544 పదవులు ఖాళీగా ఉన్నాయి. 65 డెప్యూటీ విద్యాధికారుల పదవులకు గాను 52 పదవులు ఖాళీగా వున్నాయి. ఏకీకృత

సర్వీసు నియమావళికి సంబంధించిన అంశం భారత సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది. ఉత్తర్వులు అందిన వెంటనే రెగ్యులర్ ప్రాతిపదికపై పదవులను భర్తీ చేయడువుతుంది. ప్రస్తుతం అన్ని పదవులకు ఇన్‌ఛార్జ్ నియామక ఏర్పాట్లను చేయడమయింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. 2013, ఆర్‌టిఇ నియమావళి(సవరణ) ప్రకారం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల కనీస ఆవశ్యక సంఖ్య 20. పిల్లలకు అసౌకర్యం కలగకుండా తక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలను దగ్గరలో వున్న పాఠశాలలతో కలపడమవుతుంది.

ఈ. అవునండీ.

శ్రీ బగ్గు రమణ మూర్తి (నరసన్నపేట): అధ్యక్షా, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రతి హేబిటేషన్‌లో 20 మంది పిల్లలంటే ఒక పాఠశాలను ఏర్పాటు చేసి ఒక ఉపాధ్యాయుడిని నియమించారు. అలాగే ప్రతి మూడు కిలో మీటర్ల పరిధిలో ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల, ప్రతి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఒక హైస్కూలు, ప్రతి మండల పరిధిలో ఒక జూనియర్ కళాశాల చొప్పున ఏర్పాటు చేశారు. అయితే గడచిన పది సంవత్సరాల కాలంలో అప్పటి ప్రభుత్వాలు ఉన్న పాఠశాలలను కూడా మూసివేయడం జరిగింది. మా శ్రీకాకుళం జిల్లాలోనే గడచిన పది సంవత్సరాల కాలంలో 120 పాఠశాలలు మూసివేసిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గడచిన పది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థ కుప్పకూలి పోయింది. ఆ కాలంలో రెండే పర్యాయాలు ఉపాధ్యాయుల నియామకం జరిగితే మా నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల నియామకం జరిగేది. గడచిన పది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను పూర్తిగా గాలికొదిలేసి ఈ రాష్ట్రాన్ని అథోగతి పాల్జేశారు. దొరికిన కాడికి దోచుకో, దాచుకో అన్న పద్ధతిలో తప్ప విద్యాప్రమాణాలు పెంచి, ఈ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా తీర్చిదిద్దుదామన్న ధ్యాసే లేకుండా ఈ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. ఇవాళ ఎమ్‌ఈఓ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. డెప్యూటీ డీఈఓ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఏకీకృత సర్వీస్ నియమావళి విధానం గత పది సంవత్సరాలుగా కేంద్రం వద్ద పెండింగులో ఉంది. కాబట్టి దానిపైన సరియైన దృష్టి పెట్టవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గత పది సంవత్సరాలుగా ఎమ్‌ఈఓల నియామకం జరగనందున హెడ్‌మాస్టర్లనే ఇన్‌ఛార్జ్ ఎమ్‌ఈఓలుగా నియమించడం వలన పాఠశాలలో నియంత్రణ లేక విద్యా ప్రమాణాలు సన్నగిల్లి పాఠశాల విద్యావ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. మూతపడిన పాఠశాలలను తెరిపించి, పాఠశాలల విద్యా ప్రమాణాలను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే

ఉన్నారు కాబట్టి వారు కూడా దానిపై తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇవాళ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి చూస్తే విద్యా ప్రమాణాలు చాలా దెబ్బ తిన్నాయి. కాబట్టి దానిపై తగిన శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మళ్లీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి విద్యావ్యవస్థను పటిష్ఠ పరచడానికి, వాటిని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడానికి తగిన చర్యలు తీసుకుంటారన్న ఆశాభావం నాకుంది. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో నిర్ణయం ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. పేద ప్రజలందరూ చూస్తున్నారు. డబ్బున్న వారు కార్పోరేట్ విద్యా సంస్థల్ని ఆశ్రయిస్తున్నారు. కానీ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరియైన టీచర్లు లేని పరిస్థితి వుంది........

(మైకు ఆపుచేయబడింది.)

శ్రీ గొల్లపల్లి సూర్యా రావు (రాజోలు)ః స్పీకర్ సర్, మండల పరిధిలో పాఠశాలలన్నీ ప్రాథమిక విద్యకు సంబంధించినవి కాబట్టి ఈ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలను మరింత పటిష్టపరచవలసిన అవసరం, ఆవశ్యకత ఉన్నాయి. మానవ విలువలు, మానవ సంబంధాలు పూర్తిగా నశించిపోయిన పరిస్థితులను మనం ఇవాళ చూస్తున్నాము. అందుకు చాలా ఉదాహరణలు మనం చూస్తున్నాం. నేనేమంటున్నానంటే నూతనంగా ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మానవ విలువలు, సంబంధాలతో కూడుకున్న విద్యను ప్రాథమిక విద్యా స్థాయినుంచే కల్పించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఎందుకంటే ఆ రకమైన పాఠ్యాంశాలు ఎలిమెంటరీ స్థాయి విద్యలో లేవు. 2వ, 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు 15, 20 పుస్తకాలు మోసుకుని వెళ్తున్న పరిస్థితిని గమనించినప్పుడు ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావాలనే నేను ఈ అవకాశం తీసుకున్నాను. తమిళనాడులో పెరియార్ రామస్వామి గారు, అన్నాదురై గారు, కామరాజ్ నాడార్‌గారు లాంటి గొప్ప నాయకుల జీవిత చరిత్రలను ఎలిమెంటరీ స్థాయి విద్య నుండే పెట్టారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ పుట్ యువర్ క్వశ్చన్......

శ్రీ గొల్లపల్లి సూర్యారావు ః నేను ఇక్కడ మీ ద్వారా మంత్రి గారికి మనవి చేసేదేమంటే మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనాటి మానవ విలువలు, ధర్మం, న్యాయం, సంఘం పటిష్టత కోసం కృషిచేసిన, అలాంటి ప్రబోధాలందించిన గౌతమ బుద్దుని జీవిత చరిత్రను గానీ, దేశభక్తులైన అల్లూరి సీతారామరాజుగారి జీవిత చరిత్రను గానీ, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలలో చాటిన ఎన్టీఆర్ జీవిత విశేషాలను గానీ, కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మనం ఏర్పడ్డాం గనుక ప్రాథమిక విద్యాస్థాయి నుంచే ఆ రకమైన విలువలను విద్యార్థులలో

పెంపొందించే విద్యను ప్రవేశ పెట్టే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా అని మీ ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు : అధ్యక్షా, సోదర శాసనసభ్యులు రమణమూర్తి గారు, సూర్యారావు గారు చెప్పిన విషయాల్లో వాస్తవాలున్నాయి. వారి ఆవేదనను కూడా అర్థం చేసుకోవలసిన అవసరముంది. ముఖ్యంగా ఈ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సెంటర్‌గా, ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ విధంగా ఆశిస్తున్నారో అందులో భాగంగానే మొన్న మన బడ్జెట్‌లో కూడా విద్యారంగానికి దాదాపు రూ.18 వేల కోట్ల రూపాయల అత్యధిక కేటాయింపు చెయ్యడం జరిగింది. అంతే కాకుండా గతంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, సాంకేతిక, ఇలా వివిధ శాఖల పేర్లతో ఉన్న విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి, దానికి "మానవవనరుల శాఖ'' అని పేరు పెట్టి సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. సూర్యారావు గారు ఏదైతే చెప్పారో మోరల్స్, ఎథిక్స్‌తో కూడిన విద్యనందించాలి, పిల్లలకు ఆల్‌రౌండ్ పర్సనల్ డెవలప్‌మెంట్ విద్యనందించాలి, రెస్పాన్సిబుల్ సిటిజెన్స్‌గా తయారు చేయాలనే ఉద్దేశంతో అనేక రిఫార్మ్స్ కూడా తీసుకురావడం జరుగుతోంది. అయితే రాష్ట్రస్థాయిలో ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు దానిని క్షేత్రస్థాయిలో అమలుచేయాలంటే వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాల్సిన అవసరముంది. ఇందాక నేను చెప్పినట్లు ఎమ్ఈఓ పోస్టులు దాదాపు 500 పైగా ఖాళీలున్నాయి. మండల స్థాయిలో కీలక నిర్ణయాలన్నీ ఎగ్జిక్యూట్ చేసే వాళ్లు ఎమ్ఈఓలు. అయితే అవన్నీ కూడా ఖాళీగా వున్నాయి. అట్లాగే డెప్యూటీ ఈఓస్ కూడా ఖాళీగా ఉన్నాయి. అందుకు కారణాలేమంటే గతంలో ఉద్యోగ సంఘాలు కోర్టులకెళ్లిన తరువాత యూనిఫైడ్ సర్వీసెస్ నియమాల ప్రకారం హైకోర్టులో గవర్నమెంటు ఓడిపోయిన తరువాత దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉంది. సుప్రీంకోర్టులో పర్స్యూ చేసి త్వరగా సెటిల్ అయ్యేట్లు చేసి రెగ్యులర్ అపాయింట్‌మెంట్లు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER : Now, Question No.620 (33)**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
3వ సమావేశం

ప్రశ్ననెం. 620

సర్వశ్రీ / శ్రీమతి
ఆదిమూలపు సురేష్,
గొట్టిపాటి రవి కుమార్,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) కొత్త బస్సులను కొనుగోలు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం బడ్జెట్ ఎంత ;

బి) జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద ఎన్ని జిల్లాలకు గ్రాంట్లను కేటాయించడమయింది, బస్సులు మరియు వాటి ధరకు సంబంధించిన జిల్లా వారి వివరాలేమిటి ;

సి) ప్రకాశం జిల్లా గత సంవత్సరంలో మాత్రమే 40 బస్సుల కోసం ఇండెంట్‌ను ఇచ్చిన విషయం వాస్తవమేనా ;

డి) రాత్రి వేళలో తిరుగుతున్న ప్రతి బస్సుకు అదనంగా ఒక డ్రైవర్‌ను కేటాయించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వును ఎపిఎస్ఆర్‌టిసి అమలు చేయకుండా భద్రతపై రాజీ పడుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

<u>సమాధానం</u>

ఎ) కొత్త బస్సులను కొనుగోలు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం బడ్జెట్ రూ.162.55 కోట్లు. అందులో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన గ్రాంటు రూ. 101.32 కోట్లు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన గ్రాంటు రూ. 26.62 కోట్లు. అంతేగాక, రూ.34.61 కోట్ల రుణాన్ని కూడా మంజూరు చేయడమయింది.

-2-

బి) జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద 6 (ఆరు) జిల్లాలకు గ్రాంట్లను కేటాయించడమయింది. బస్సులు మరియు వాటి ధరకు సంబంధించిన జిల్లావారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | నగరం | మంజూరైన బస్సులు | ప్రాజెక్టు ధర (రూ. కోట్లలో) |
|---|---|---|---|---|
| 1. | విశాఖపట్టణం | విశాఖపట్టణం | 105 | 45.80 |
| 2. | కృష్ణా | విజయవాడ | 90 | 39.25 |
| 3. | చిత్తూరు | తిరుపతి+చిత్తూరు | 150 (120+ 30) | 34.28 (25.88 + 8.40) |
| 4. | గుంటూరు | గుంటూరు | 60 | 16.80 |
| 5. | కడప | కడప | 40 | 11.20 |
| 6. | అనంతపురము | అనంతపురము | 40 | 11.20 |
| | | మొత్తం | 485 | 158.53 |

సి) అవునండీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం-II క్రింద ప్రకాశం జిల్లా, ఒంగోలుకు 50 బస్సులను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడమయింది.

డి) లేదండీ, ఎపిఎస్ఆర్‌టిసి భద్రతపై రాజీపడటం మరియు అట్టి గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ఏవీ లేనందున గౌరవ హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడం అనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

రవాణా, రోడ్లు & భవనాల శాఖ,

యు.ఓ.నోటునెం.9713/రవాణా.II(1)/2014-2, తేదీః 20-12-2014.

...

డా.ఎ.సురేష్ (సంతనూతలపాడు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మేం అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానమిస్తూ మొదటి ప్రశ్నకు సమాధానంగా రూ.162.55కోట్లు అని

చెప్పారు. ఆ మొత్తం లెక్కిస్తే కేవలం రూ.158కోట్లు మాత్రమే వస్తుంది కాబట్టి సరిచూసుకోవాలని కోరుతున్నాను. ఒంగోలు నగర ప్రజల చిరకాల స్వప్నం సిటీ బస్సులు. జిల్లాగా ఏర్పడి 40 సంవత్సరాలైనా ఎంతో కాలంగా నగరంలో సిటీ బస్సుల కోసం ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్నారు. ఒంగోలు నగరానికి చుట్టుపక్కల 20 నుంచి 25 కి.మీ. దూరంలో 12 మండల కేంద్రాలున్నాయి కావున వాటిని సిటీ సర్వీసులతో అనుసంధించాల్సిన అవసరముంది. కానీ ఇప్పటివరకు ఆయా మండల కేంద్రాల నుంచి నగరానికి రాకపోకలకు ప్రజలు ఎక్కువగా ఆటోల మీద ఆధారపడుతున్నారు. ఒంగోలు నగరంలోనే 3,000 ఆటోలు రిజిస్టరై ఉన్నాయి. చుట్టుపక్కల సుమారు 3,000 ఆటోల ద్వారా రోజూ 50,000 మంది కార్మికులు రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. గత దసరా పండుగ రోజున మంత్రిగారు ఒంగోలు నగరంలో సిటీ సర్వీసులను 5 బస్సులతో ప్రారంభించారు. పల్లెవెలుగు బస్సులకు ఎర్రరంగు వేసి ఆ బస్సులను ప్రారంభించారు. సిటీ సర్వీసులు తిరుగుతున్న రూట్లలో ఫ్రీక్వెన్సీ కూడా లేదు. ఆయా బస్సుల గురించి సరైన ప్రచారం లేకపోవడంతో డిఫెక్టివ్ టారిఫ్ ఉందని, ఆక్యుపెన్సీ రేటు తక్కువగా ఉందని చెబుతున్నారు. రవాణా మంత్రిగారి సొంత జిల్లా కాబట్టి ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి. మూడో ప్రశ్నకు సమాధానంగా జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం రెండో దశ కింద బస్సుల మంజూరుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెబుతున్నారు. జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధిశాఖ 2005లో ప్రారంభించింది. దాని కాలపరిమితి 7 సంవత్సరాలు మాత్రమే. కాబట్టి ప్రస్తుతం ఆ పథకం ముగిసినట్లుగా భావించాలి. ఇటీవల కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామాత్యులు స్మార్ట్ సిటీ అనే పథకం తీసుకొచ్చారు. జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద 40 బస్సులను అడిగినా ఆ బస్సులు వచ్చే పరిస్థితి లేదు. ఒంగోలు నగరానికి చుట్టుపక్కల 8 ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక మెడికల్ కళాశాల ఉన్నాయి. సిటీబస్సులకు ఆక్యుపెన్సీ రేటు తక్కువగా ఉన్నప్పుడు ఆయా రూట్లలో మినీ బస్సులను నడపవచ్చు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను, మండల కేంద్రాలను మినీ సిటీ బస్సుల ద్వారా అనుసంధానించే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఆ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి)ః అధ్యక్షా, ఒంగోలు రీజియన్‌లోని చాలా బస్సులు 12 లక్షల నుంచి 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులు 40 నుంచి 50 వరకు ఉన్నాయి. వాటికి బదులుగా కొత్త బస్సులు మంజూరుచేసే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఆ బస్సులకు బదులుగా కొత్త బస్సులు నడపాలని గత రెండు మూడు సంవత్సరాల నుంచి డిమాండ్ ఉంది. బస్సులు చాలా పాతవి కావడంతో మార్గమధ్యంలోనే ఆగిపోతున్నాయి, కాబట్టి కొత్త బస్సులను మంజూరు చేయాల్సిన అవసరముంది. బస్సుల కొరత ఉన్నందున చాలా రూట్లలో బస్సు సర్వీసులు లేవు. కావున కొత్త బస్సులు కొనే ఆలోచన ఏమైనా ఉందా? మంత్రిగారు సమాధానం చెబుతూ ఆర్టీసీలో భద్రత చాలా బాగుందని చెప్పారు. ఆర్టీసీ బస్సులలో భద్రత లేదని చాలాసార్లు విమర్శలు వచ్చాయి, ఆర్టీసీలో భద్రత లేదని వార్తలు కూడా వస్తున్నాయి. హైకోర్టు

ఉత్తర్వులు కూడా ఏమీ లేవని మంత్రిగారు చెప్పారు. దూరప్రాంత బస్సులకు ఇద్దరు డ్రైవర్లను పంపించాల్సి ఉండగా చాలా సార్లు ఒక్క డ్రైవర్‌నే పంపిస్తున్నారు. టిమ్స్ ప్రవేశపెట్టడం ద్వారా డ్రైవర్లనే కండక్టర్ విధులు నిర్వహించమని ఉన్నతాధికారులు వత్తిడి చేయడంతో డ్రైవర్లు వత్తిడికి గురవుతున్నారు. డ్రైవర్లకు విశ్రాంతి లేకపోవడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఒంగోలు డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎ.శ్రీను ఒత్తిడికి గురవుతూ ఒక్కడినే డ్యూటీకి వెళ్లను అని చెప్పినా హైదరాబాదు బస్సుకు పంపించగా, మార్గమధ్యంలో గుండెపోటుకు గురై చనిపోయిన విషయం వాస్తవం కాదా? అదే విధంగా ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేట్ బస్సులలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ మూసివేస్తున్నారు. ఏదైనా ప్రమాదం లేదా అగ్నిప్రమాదం సంభవించినపుడు ఆ ఎమర్జెన్సీ డోర్‌నుంచి ప్రయాణీకులు తప్పించుకోవడానికి అవకాశముంటుంది. లేనిచో ఒకే మార్గం నుంచి అందరూ ఒకేసారి కిందకు దిగాలని ప్రయత్నించినపుడు తొక్కిసలాట జరుగుతుంది. ప్రైవేట్, ఆర్టీసీ బస్సులలో ఆ ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను మూసివేసి రెండు సీట్లు ఏర్పాటుచేసి డబ్బులు వసూలు చేస్తున్న మాట వాస్తవం కాదా? బస్సులన్నింటిలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ ఎప్పటినుంచి ఏర్పాటుచేస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు సురేష్‌గారు ఒంగోలులో సిటీ బస్సులు చాలా తక్కువగా ఉన్నాయని, ఇంకా పలు సమస్యలున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. గత పది సంవత్సరాలుగా ఒంగోలు నగరంలో సిటీ బస్సులు నడపాలని డిమాండ్ ఉన్నందున, మా ప్రభుత్వం ఏర్పడి నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత 5 బస్సులతో ఒంగోలులో సిటీ సర్వీసులు ప్రారంభించాం. గత రెండు రోజులనుంచే మినీ బస్సులను ప్రారంభించాం. భవిష్యత్తులో ఇంకా 10 సిటీ సర్వీసులను పెంచడానికి, ప్రయాణీకులకు కావలసిన సేవల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనకాడే సమస్యే లేదు. ఆర్టీసీకి సూచనలిచ్చి అన్ని ప్రాంతాలకు సిటీ సర్వీసులను పంపించడం జరుగుతుంది. బస్సుల ప్రయాణ వేళలు కావాలని అడిగారు, వాటిని కూడా తప్పకుండా ఏర్పాటుచేస్తాం. కొన్ని బస్సు షెల్టర్ల నిర్మాణం పూర్తయింది, ఇంకా అవసరమైతే ఏర్పాటుచేయడం జరుగుతుంది. సభ్యులు శ్రీ రవికుమార్ గారు పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటుచేయాలని అడిగారు. పల్లె వెలుగు బస్సులతోపాటు బస్సులలో భద్రత గురించి కూడా మాట్లాడారు. ఇటీవల ఒక డ్రైవర్ బస్సు నడుపుతూ గుండెపోటుతో చనిపోయారని మా దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్స్ ఏర్పాటుచేశారా, లేదా అనే విషయంలో నిఘా పెట్టమని అడిగారు. ఆర్టీసీ నష్టాలలో ఉన్నా కూడా మన ముఖ్యమంత్రి గారు ఆర్టీసీని ఆధునీకరించాలని నిర్ణయించారు. గత ప్రభుత్వ తీరువల్ల కార్పోరేషన్ బాగా నష్టపోయింది. ఆర్టీసీ ప్రాంగణాలను నేను తరచుగా ఇన్‌స్పెక్ట్ చేస్తున్నాను. ఇటీవలే నేను తిరుపతిలో ఇన్‌స్పెక్ట్ చేశాను, తప్పకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తాను. ప్రతి రోజూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో 52 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. సంస్థను పునర్వ్యవస్థీకరించి భవిష్యత్తులో మంచి సౌకర్యాలు ప్రయాణీకులకు కల్పిస్తాం.

విశాఖపట్నం, తిరుపతి, కృష్ణా, గుంటూరులలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ఉన్నాం. భవిష్యత్తులో ఆర్టీసీని పటిష్టం చేసి మంచి సౌకర్యాలతో ముందుకు తీసుకెళతాం. 790 కొత్త బస్సులు మార్చి నాటికి రాబోతున్నాయి. బస్సుల అవసరం ఎక్కడెక్కడ ఉందో చూసి ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. ఈ రాష్ట్రంలో బస్సులలో ఆధునిక సౌకర్యాలు కల్పించి అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నాను.

**MR.SPEAKER: Question No.407 (34) is postponed at the request of the Member.**

**Now Question No.512 (35), Minister for Human Resources Development**.

ప్రశ్న నెం.512 (35)

**డా. ఆకుల సత్యనారాయణ, ఎం.ఎల్.ఎ.,**

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాజమండ్రిలోని పొట్టి శ్రీరాములు తెలుగు పీఠాన్ని విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) ప్రస్తుతం ఈ విషయం ఏ దిశలో ఉంది ?

ఇ) రాష్ట్రంలో ఏ ప్రదేశాలలో జాతీయ సంస్థలను ఏర్పాటు చేయబోతున్నారు?

ఈ) తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో స్థాపించాలని ప్రతిపాదించిన అట్టి సంస్థల వివరాలు మరియు వాటిని స్థాపించబోతున్న ప్రదేశాల వివరాలేమిటి?

ఉ) రోడ్డు, రైలు, విమానమార్గ అనుసంధానం గల రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్టి సంస్థల వివరాలు ఏమిటి?

**మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) :**

అ & ఆ) విశ్వవిద్యాలయంగా పీఠం స్థాయిని పెంచడానికి సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్ష అభియాన్(ఆర్‌యుఎస్ఎ) క్రింద కేంద్ర ప్రభుత్వానికి పరిశీలన కోసం పంపడమయింది.

ఇ) ఈ క్రింది ప్రదేశాలలో ఉన్నత విద్యా శాఖ క్రింద 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 93వ విభాగంలోని 13వ అనుసూచి క్రింద కేంద్ర

ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా జాతీయ సంస్థలను నెలకొల్పాలని నిర్ణయించడమయింది.

(i) భారతీయ సమాచార సాంకేతిక విజ్ఞాన సంస్థ(ఐఐఐటి) – కర్నూలు/పశ్చిమగోదావరి

(ii) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజమెంట్ (ఐఐఎం) – విశాఖపట్టణం

(iii) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) – తిరుపతి

(iv) గిరిజన విశ్వవిద్యాలయం – విజయనగరం/విశాఖపట్టణం

(v) భారతీయ శాస్త్ర విజ్ఞాన విద్య, పరిశోధన సంస్థ – తిరుపతి

(vi) కేంద్రీయ విశ్వవిద్యాలయం – అనంతపురం

(vii) జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ(ఎన్ఐటి) – పశ్చిమగోదావరి/కృష్ణా జిల్లా

ఈ) పశ్చిమ గోదావరి జిల్లాలో జాతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ (ఎన్ఐటి)ను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించడమయింది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని అంగీకరించలేదు. ప్రత్యామ్నాయ స్థలాలను ప్రస్తుతం గుర్తించడమవుతున్నది.

ఉ) అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా, అధ్యక్షా మంత్రిగారు ఈ విషయంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపించినందుకు ధన్యవాదాలు. 1986లో ఎన్టీ రామారావుగారు తెలుగు భాషకు గుర్తింపు తీసుకురావడంకోసం తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమండ్రిలో ప్రారంభించారు. ఆ తరవాత కాలక్రమేణా దీనిని మూడు విభాగాలుగా విభజించి అక్కడ మొదట ప్రారంభించిన విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని సాహిత్యపీఠంగా చేసి ఎలాంటి పురోగతి లేకుండా చేశారు. అక్కడ చాలా విలువైన స్థలం ఉంది. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించాలని నిర్ణయించిన స్థలంలో తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉంది.

...

రాష్ట్ర విభజన తరువాత తెలుగు విశ్వవిద్యాలయానికి సంబంధించిన అన్ని ఆస్తులు హైదరాబాద్‌లో ఉండిపోయాయి. అన్ని చర్యలూ ఇక్కడే జరుగుతున్నాయి. దయచేసి రాజమహేంద్రవరం విశ్వవిద్యాలయానికి అన్ని హంగులు ఏర్పాటుచేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియచేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా అన్న ఎన్‌టిఆర్ గారు మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడం కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగింది. అంతేగాకుండా వరంగల్, రాజమండ్రి, కూచిపూడి, శ్రీశైలంలో కూడా దానికి పీఠాలు పెట్టారు. ముఖ్యంగా మన సంప్రదాయాలకు సంబంధించిన సంగీతం, సాహిత్యం, నృత్యం, కూచిపూడి, జాతకం లాంటివి ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విశవిద్యాలయాన్ని పెడితే అనుకున్న లక్ష్యాలు నెరవేరలేదు. ముఖ్యంగా ఇది 10వ షెడ్యూల్‌లో ఉంది కాబట్టి రాష్ట్ర విభజన ఎలాగూ జరిగింది కాబట్టి దీనిని ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన ఉంది. కాబట్టి తప్పకుండా రాజమండ్రిని కేంద్రంగా రూ.55,000 కోట్లతో రూసా కింద ప్రతిపాదన పంపించాం. త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాం. అది వచ్చిన తరువాత దానిని ఏ విధంగా అభివృద్ధి చేయాలో అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న నెం.36 (492)**

**శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :**

అ) విశాఖపట్టణంలోని చేపలు పట్టే ఓడరేవులో సదుపాయాలు లేక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం వాస్తవమేనా :

ఆ) చేపలు పట్టే ఓడరేవులో సదుపాయాలను సమకూర్చేందుకు ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలు ఏమిటి :

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) :**

అ) అవునండీ.

ఆ) & ఇ) విశాఖపట్టణంలోని చేపలు పట్టే ఓడరేవు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు (విపిటి) నియంత్రణ, నిర్వహణ క్రింద ఉంది. ఈ ట్రస్టు యాంత్రిక పడవ నిర్వాహకుల నుండి బెర్తింగు ఛార్జీలను వసూలు చేస్తున్నది. అందువల్ల, చేపలు పట్టే ఓడరేవులో సదుపాయాలను కల్పించాలని వారిని కోరడమయింది.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, విశాఖపట్టణం గతంలో ఒక మత్స్యకార గ్రామం. దాంట్లో మన ఆంధ్ర రాష్ట్రానికి 1975 వ సంవత్సరంలో నాలుగు దఫాల్లో సుమారు రూ.40 కోట్లు ఖర్చు చేసి మేజర్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేయడం జరిగింది. 24 హెక్టార్ల పోర్టు ల్యాండులో యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ ఫండ్స్‌తో నిర్మాణం చేసి తరువాత మెయింటెనెన్స్‌కి పోర్టుకి అప్పజెప్పడం జరిగింది. దీంట్లో 90 డీప్ సీ వెసెల్స్, తరువాత 700 మెకనైజ్డ్ బోట్లు దీంట్లో నిత్యం యాక్ట్ చేస్తుంటాయి. 11 జెట్టీలున్నాయి. 4 ఐస్ ఫ్యాక్టరీలు, 5 డీజిల్ బంకులు సుమారు 12,000 కుటుంబాలు నేరుగా దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. పరోక్షంగా 50,000 కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. మన రాష్ట్రానికి సుమారుగా రూ.12,000 కోట్ల విలువగల చేపల ఎగుమతి జరుగుతుంటే దాంట్లో 63 శాతం విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్ నుంచే జరుగుతోంది. కానీ బాధ ఏమిటంటే విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు అమ్మ ఎవరో, నాన్న ఎవరో తెలియని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఈ మధ్య కాలంలో యూనియన్ మినిస్టర్ ఫర్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మిసెస్ నిర్మలా సీతారామన్‌గారు వచ్చినప్పుడు అక్కడుండే శానిటేషన్ గానీ, అక్కడున్న పద్ధతులను చూసి ఆమె ఆందోళన చెందితే వెంటనే అక్కడుండే పోర్ట్ ఛైర్మన్ ఐఏఎస్ అధికారి క్రిష్ణబాబు, గారు, ఇది Ministry of Fisheries and State Government కిందకు వస్తుందని చెప్పారు. అంటే maintenance is getting done by the port. కానీ పరిస్థితి ఏమిటంటే ఎవరు చేస్తారనే విషయం ఇంకా డైలమాలో ఉంది. అందుకే ఈ మధ్య హుద్‌హుద్ తుపాను వచ్చేటప్పుడు కూడా బాధాకరమైన విషయం ఏమిటంటే 11 జెట్టీలుంటే ఈ 11 జెట్టీలు కూడా డీకమీషన్డ్ వెసెల్స్, సికెనింగ్ వెసెల్స్ ఏవైతే పోర్ట్ డీకమీషన్ చేసినవి గానీ, ఇండియన్ కోస్ట్‌గార్డ్ డీకమీషన్ చేసినవి గానీ వీటిని దళారులు కొనుగోలు చేసి అవి ఫిషింగ్ హార్బర్‌లో కట్టడం వలన అవి unmanned vessels కాబట్టి ఇటువంటి తుపాను సమయంలో అక్కడుండే ఫిషింగ్ వెసెల్స్ అన్నీ గుద్దుకోవడంవలన అతిపెద్ద నష్టం జరిగిందని కమీషనర్ గారు కూడా ఒప్పుకున్నారు. అటువంటి దానిని మనం వెంటనే అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలి.

గతంలో ఫిషరీస్ కోసం మన బడ్జెట్ రూ.11 కోట్లుంటే మన తెలుగుదేశం ప్రభుత్వం రూ.111 కోట్లకు పెంచడం జరిగింది. ఇది చాలా అభినందనీయమైన విషయం. తరువాత 16.5 లక్షల మెట్రిక్ టన్నుల వ్యాపారం జరుగుతుంటే దానిని 2016-17కి 22.5 లక్షల మెట్రిక్ టన్నులకి తీసుకుని రావడానికి ప్రతిపాదన జరిగింది. అంటే ఎగుమతుల ద్వారాగానీ, ఫిషరీస్

ద్వారా గానీ  సుమారు రూ.32,000 కోట్ల వ్యాపారం జరగడం కోసం ఏర్పాటుచేయడం జరిగింది. ఇది జరగాలంటే కొన్ని అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ తీసుకుని రావాలి. ఎక్స్‌పోర్ట్స్‌లో సింగిల్ విండో సిస్టమ్ తీసుకుని రావాలి. అలాగే మెరైన్ ప్రోడక్ట్ ఎక్స్‌పోర్ట్స్ అథారిటీకి నేవిగేషన్ సిస్టం అప్పచెప్పాలి. ఇక్కడ ఉండే మత్స్యకారులకు చేపలు ఎక్కువ వస్తాయి కాబట్టి నావిగేషన్ తెలిసేలాగా వెసెల్స్‌కి నావిగేషన్ సిస్టాన్ని ఇవ్వాలి. అలాగే మన రాష్ట్రంలో సుమారు అయిదు ఫిషింగ్ హార్బర్లు ఉన్నాయి. ఒకటి మేజర్ ఫిషింగ్ హార్బర్ విశాఖపట్నం అయితే కాకినాడ, నిజాంపట్నం, భావనపాడు, మచిలీపట్నం ప్రాంతాల్లో మిగిలిన నాలుగు ఫిషింగ్ హార్బర్లు ఉన్నాయి.  అలాగే 17 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఉన్నాయి.  974 కిలో మీటర్ల పరిధిలో ఉండే కోస్తా ప్రాంతంలో ప్రతి అయిదు, పది కిలో మీటర్లకు ఒక ఫిష్ ల్యాండింగ్ సెంటరుని ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెంది ఎక్స్‌పోర్ట్స్‌కి మరింత ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను. అలాగే విశాఖపట్నం పోర్టులో ఇన్నర్ హార్బర్, అవుటర్ హార్బర్, ఫిషింగ్ హార్బర్ మూడు ఉన్నాయి. ఇన్నర్ హార్బర్‌కి, అవుటర్ హార్బర్‌కి ఐఎస్ఓ 9001, ఐఎస్ఓ 14001 సర్టిఫికెట్లు కూడా వచ్చాయి.  కానీ ఫిషింగ్ హార్బర్‌కి మాత్రం ఇంత వరకు ఐఎస్ఓ సర్టిఫికెట్ రాలేదు.  ఒకటి మాత్రం ఇక్కడ చెప్పాల్సిందేమంటే 2011వ సంవత్సరంలో బ్రిటీష్ ఎసెస్‌మెంటు బ్యూరో సర్వే చేస్తే ఏవైతే ఐఎస్ఓ పొంది ఉన్నాయో వాటికి 44 శాతం మార్కెట్ అభివృద్ధి చెందుతుందని చెప్పడం జరిగింది. అందుకే వెంటనే విశాఖపట్నంలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌ను ఐఎస్ఓ 9001 సర్టిఫికేషన్‌కి తీసుకొని రావడానికి ప్రతిపాదన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ : అధ్యక్షా, ముగిస్తున్నాను. సుమారు రెండు లక్షల కుటుంబాలు ఇండోనేషియాలో కేవలం సీ వీట్ మీద బ్రతుకుతున్నాయి.  ఏదైతే సీ గ్రాస్‌ని సముద్రం ఒడ్డున పండిస్తారు. మన ఆంధ్ర రాష్ట్రంలో అతి పెద్ద కోస్టల్ బెల్ట్ ఉంది కాబట్టి ఈ సీ వీట్‌ని తీసుకొని వస్తే ఇది ఫుడ్ క్రింద, మెడిసిన్ క్రింద, ఫెర్టిలైజెస్ క్రింద ఫిల్టరైజేషన్ క్రింద కూడా వాడుకోవచ్చు. అలాగే ఫిషింగ్ హార్బర్‌కి ఇప్పుడు కొత్త జెట్టీల అవసరముంది. ఇప్పుడుండే జెట్టీలు కేవలం 300 బోట్లకి మాత్రమే పరిమితమవుతుంది కానీ, సుమారు 700 బోట్లకు పైగా ఉన్నాయి. ఇంకా రావలసిన బోట్లు కూడా ఉన్నాయి. అందువలన ఇంకా కొత్త జెట్టీల నిర్మాణం చేయాలి.  అలాగే ప్రస్తుతం ఉండే జెట్టీల నిర్మాణం చేయాలి. అలాగే కోల్డ్ స్టోరేజీ యూనిట్లు కట్టాలి. డ్రైయింగ్ యూనిట్లు లేవు. మహిళా మత్స్యకారులు ఆర్‌కె బీచ్ రోడ్ల మీద ఎండబెడుతుంటే పోలీసులు అక్కడ నుంచి తరుముతున్నారు. అందుకనే అక్కడ డ్రైయింగ్‌కి ప్లాట్‌ఫామ్స్ పెట్టాలి. వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్ ఉండాలి. శానిటరీ, టాయిలెట్ సౌకర్యాలుండాలి. స్మార్ట్ ఫిష్ మార్కెట్‌లను తయారుచేయాలి. సుమారు 50,000 కుటుంబాలు ఫిషింగ్ హార్బర్ మీద బ్రతుకుతుండగా ఒక్క టాయిలెట్ కూడా లేకపోవడం అంటే ఎంత అధ్వాన్నమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోవాలి. జైహింద్.

శ్రీ కె.కళా వెంకట్రావు (ఎచ్చెర్ల): అధ్యక్షా, విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్‌కి అలాగే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉండే ఫిషర్‌మెన్ అంతా ఇక్కడే పడవలు పెట్టుకుంటున్నారు. దీనికి ఇంటర్‌లింకు భావనపాడు ఫిషింగ్ హార్బరు. ఈ భావనపాడు ఫిషింగ్ హార్బర్ గత 15, 20 సంవత్సరాల నుంచి పూర్తి కావాల్సింది కానీ కాలేదు. మంత్రిగారికి నా మొదటి ప్రశ్న విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్‌లో ఈ రెండు జిల్లాలకు సంబంధించి పడవలన్నీ ఇక్కడకు రాకుండా భావనపాడు హార్బర్‌కి వెళ్లాలంటే దానిని ఒక ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భావనపాడుని త్వరలో నిర్మించాల్సిన అవసరముంది. దానిని చేపట్టి విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్‌కు ఉండే బర్డెన్ తగ్గిస్తారా? రెండవ ప్రశ్న ఏమిటంటే భావనపాడు ఫిషింగ్ హార్బరుకి అలలు వచ్చేటప్పుడు ఇసుక వస్తోంది దాని వలన ఆ ఫిషింగ్ హార్బర్ ముందుకు వెళ్లడం లేదు దాని వలన కట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు, మధ్యలో విడిచిపెట్టి వెళ్లిపోతున్నారని టెక్నికల్‌గా పాయింటు ఉంది. దానిని నిపుణులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా తెలియచేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, వాస్తవానికి విశాఖపట్టణం ఫిషింగ్ హార్బరులో 300 యాంత్రిక పడవలు, 100 మినీట్రాలర్స్ సురక్షితంగా లంగర్ వేయుట కొరకు నిర్మించబడింది. కానీ ప్రస్తుతం 671 యాంత్రిక పడవలు, 35 మినీ ట్రాలర్స్ హార్బర్ నుండి చేపల వేట కార్యక్రమం నిర్వహించబడుతుంది. దీనికి తోడు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు కూడా కొన్ని వాణిజ్య నౌకలను అవసరానికి అనుగుణంగా అనుమతిస్తున్నారు. సుమారు వంద ఫైబర్ తెప్పలు నగర పరిధిలో బెర్తింగ్‌కి వసతి లేనందున హార్బర్ నుండి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ కారణాల రీత్యా మత్స్యకారులు తగినంత బెర్తింగ్ వసతులు, రిపేర్ చేయడానికి తాగునీటి వసతులు లేనందున మురుగు నీరు హార్బర్ నేరుగా జలాల్లో విడుదల అవడం వలన అల్ప పారిశుధ్య వసతులు, అసంపూర్ణ లైటింగ్ వసతులు చేపలు ఎండపెట్టుకోవడానికి ప్రత్యేక ప్రదేశం లేకపోవుట, బలహీనమైన రక్షణ, పర్యవేక్షణ మత్స్యకారుల్లో లేకపోవడం వలన మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారు.

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకై ఇప్పటివరకు రూ.125.35వేలు భారత ప్రభుత్వ పథకం కింద నిధులు మంజూరు చేసి వసతులు కల్పించడమైనది. వలలు అల్లికకై రెండు షెడ్స్, చేపల రిటైల్ అమ్మకాలకు 32 షాపులు, చేపలు, రొయ్యలు ఎగుమతికై 22 ఎగుమతి కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది. పిరమిడ్ ఆకారపు పైకప్పుతో 6 వేలం గదులు ఏర్పాటు, సంప్రదాయ మత్స్యకారులకై వేరు వేరు వేలం భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా విశాఖపట్నం పోర్ట్ వసతులు మెరుగుపరిచేందుకు కేంద్ర మంత్రివర్యులను ఇటీవల ఢిల్లీలో కలవడం జరిగింది. ఫిషింగ్ హార్బర్‌కు మెరుగైన వసతులు కల్పించాలి, మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడుట, మరియు నిధుల మంజూరు నిమిత్తం కేంద్రప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం.

గౌరవసభ్యులు పెద్దలు కళా వెంకటరావుగారు భావనపాడు డైవర్ట్ చర్యలేవైనా ఉన్నాయా అని అడిగారు, దానిమీద సాధ్యాసాధ్యాలను పరిశీలించి తప్పకుండా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని కోస్తా తీర ప్రాంతంలో మూడు మినీ హార్బర్స్ ఒకటి తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడలో, ప్రకాశం జిల్లా ఓడరేవు, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జువ్వలదిన్నె వద్ద నిర్మించడం ద్వారా హెచ్చు యాంత్రిక పడవులకు బెర్త్‌లు నిర్మించేందుకు తగు చర్యలు తీసుకొంటున్నాం. ఈ క్రమంలోనే భావనపాడును కూడా తీసుకోవడం జరుగుతుంది. వాటిపై పూర్తిగా అధ్యయనం చేసి కేంద్ర మత్స్యశాఖకు వారికి నివేదికలు పంపించడం జరుగుతుంది. మత్స్యకారులను ఆదుకోవడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలూ తీసుకోవడం జరుగుతోంది. ఇటీవల హుద్‌హుద్ తుపాన్ సందర్భంగా నష్టపోయిన మర పడవలకు రూ.6.00 లక్షలు, పాక్షికంగా నష్టపోయిన పడవలకు రూ.3.00 లక్షల రూపాయలు, పని కోల్పోయిన కళాసీలకు ఎన్నడూ లేని విధంగా రూ.10,000లను ఇస్తూ ప్రభుత్వం వారిని ఆదుకోవడం జరిగింది. మత్స్యకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించి వారిని ఆదుకోడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**MR. SPEAKER : Queston No.484 (37), Minister for Agriculture.**

**ప్రశ్న నంబరు. 484 (37)**
**సర్వశ్రీ కలమట వెంకట రమణ మూర్తి, కంబాల జోగులు – ఎమ్మెల్యేలు**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :**

ఎ) శ్రీకాకుళం జిల్లాలోని నాగావళి, వంశధార నదులకు వరదలు సంభవించినపుడు వ్యవసాయ భూములపై ఇసుక గుట్లను తొలగించడానికి ఏవైనా చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందా?

బి) పేరుకుపోయిన ఇసుక గుట్లను తొలగించడానికి ఏవైనా చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందా?

సి) రైతుల భూములలో పేరుకుపోయిన ఇసుకను తొలగించి, దానిని అమ్మివేసేందుకు రైతులకు అనుమతిని మంజూరు చేసే అవకాశం ఉందా ?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీపి.పుల్లారావు) :**

ఏ ) లేదండి.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానం లేదండి అన్నారు. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 2007-08 సంవత్సరంలో వచ్చిన వరదల వలన సుమారు 1500 నుండి 2000 ఎకరాల్లో ఇసుకమేటలు వేశాయి. కానీ సమాధానంలో లేదండీ అంటే సమాధానం ఎంతగా ఉందో అర్థం కావడం లేదు. మంత్రి గారి సమాధానం తప్పుగా నేను భావిస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో గౌరవమంత్రి గారు, ఎంఎల్ఏలు ఉన్నారు. ఇసుక మేట వేయలేదు అంటే నేను ఈ సభా సమయం వృథా చేసినందుకు క్షమాపణలు చెబుతాను. లేకపోతే తప్పుగా సమాచారం ఇచ్చిన అధికార్లపై ఎటువంటి చర్యలు గైకొంటారో చెప్పమనండి. సభాసంఘాన్ని నియమించండి. నేను స్వయంగా తీసుకెళ్లి చూపిస్తాను. మా కొత్తూరు మండలంలో కుంటివద్దన, మాతర, శిరసువాడ, హంస, నివగాం తదితర గ్రామాల్లో వంశధార కిందనే సుమారు 1000 నుండి 1500 ఎకరాలు మేర ఇసుక మేట వేసింది. కానీ లేదు అనే సమాధానం చాలా దౌర్భాగ్యంగా ఉంది. 2007-08వ సంవత్సరంలో వరదలవల్ల గ్రామాల్లో ఏర్పడ్డ గండ్లు పూడ్చనందువలన నష్టం జరిగింది. సకాలంలో గండ్లు పూడ్చి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. వెంటనే ప్రభుత్వం స్పందించాలి. కరకట్టలు కట్టించాలి. ఇసుక మేటలు వెంటనే తీయించాలని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ కె.రవికుమార్ : గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి చిన్న సూచన సార్, మా శ్రీ కాకుళం జిల్లాలో వంశధార, నాగావళి అనే రెండు ప్రధానమైన నదులున్నాయి. ప్రతి సంవత్సరం వరద ప్రభావానికి గురి అవుతున్నాము. రైతులకు సంబంధించిన సారవంతమైన భూములు నదుల్లో కలిసిపోతున్నాయి. తప్పనిసరిగా వరదల సమయంలో ఏవైతే భూములు నదిలో కలిసిపోతున్నాయో, మేటలు పడి ఉన్నాయో వాటన్నింటిని గుర్తించి సమగ్ర సమాచారం ప్రభుత్వం తెప్పించుకోవాలని అక్కడున్నటువంటి రెవెన్యూ యంత్రాంగానికి మరియు ప్రభుత్వానికి అప్పీలు చేస్తున్నాను. ప్రతి సంవత్సరం వేల ఎకరాలు నదిలో కలసిపోతున్నాయి. రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రమణమూర్తిగారు మాట్లాడారు. ఇసుక మేటల వివరాలు నవంబర్ 2012 వరకు, అక్టోబర్ 2013వరకు ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం 884 హెక్టార్స్ అని, అదే విధంగా 2013 అక్టోబర్‌లో 161.82 హెక్టార్లుగా నమోదు అయింది. వీటిపై ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. 3అంగుళాల మందం పైగా మేట వేయబడిన ఇసుక భూములకు ఒక హెక్టార్‌కు రూ.8100 చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించేందుకు ఉద్దేశించిన ఉత్తర్వులు నంబరు 04 తేది.05-02-2014 ద్వారా

అమలు చేయడం జరిగింది. మేట వేసిన ఇసుకను తీసుకువెళ్లడానికి అనుమతులు కావాలని గౌరవ సభ్యులు అడిగారు. వాటిని కూడా వ్యవసాయ శాఖ అధికారి, తహశీల్దార్లతో సర్వే చేపట్టి ఇసుక మేట మూడు అంగుళాలకు పైన ఉంటే జిల్లా కలెక్టరు గారికి సబ్మిట్ చేసుకుంటే పరిశీలించి ఆ ఇసుకను తరలించడానికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల పట్టాదారుని భూమిలో ఇసుక మేట వేసినప్పటికీ 25శాతం పట్టాదారుకి, మిగిలిన75 శాతం ఇసుకపై ఆదాయం ప్రభుత్వానికి ఇచ్చే విధంగా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా మేట వేసిన ఇసుక భూములకు ప్రభుత్వం నుండి అనుమతులివ్వడం జరుగుతోంది.

**MR. SPEAKER : Queston No.403 (38), Minister for Health**

**ప్రశ్న నం. 403 (38)**

**శ్రీ గౌతు శ్యాం సుందర్ శివాజీ, ఎమ్మెల్యే.**

**గౌవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

ఎ) శ్రీకాకుళం జిల్లాలోని తీరప్రాంత గ్రామాలలో మూత్రపిండ వ్యాధిగ్రస్తులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయం వాస్తవమేనా ?

బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్):**

ఎ) అవునండి.

బి) సవివరమైన వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ గౌతు శ్యామ్ సుందర్ శివాజీ (పలాస): అధ్యక్షా, తమరు కూడా వైద్యులే. ప్రతి శాసనసభలోనూ ఏదో విధంగా మూత్రపిండాల సమస్య చర్చకు వస్తోంది. గత మూడు రోజుల కింద కూడా గౌరవ మంత్రిగారు మరో 1000 యూనిట్స్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు సంతోషం. అయితే అవి రన్నింగ్ కండిషన్‌లోకి రావడం లేదు. ఉదాహరణకు శ్రీకాకుళంలోని టెక్కలిలో ఏర్పాటుచేసిన వాటిని నడిపించడానికి నలుగురు సిబ్బందికి కూడా

ట్రైనింగ్ ఇచ్చారు, ఇంతవరకు మొదలు కాలేదు. సోంపేట యూనిట్ కూడా మొదలుపెట్ట బోతున్నట్లు మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా తమ ద్వారా మంత్రి గారిని అడిగేది డయాలసిస్ సెంటర్స్‌ను నడపేందుకు ఐడెంటిఫికేషన్ అంతా విశాఖపట్నం నుండి మాత్రమే ఉందని, కేవలం డయాలసిస్ వరకే మనం ప్రొవైడ్ చెయ్యాలి, బి.బ్రౌన్ అనే సంస్థ కొన్నిచోట్ల పనిచేస్తుంది. ఇతర హాస్పటిల్స్‌లో చేయడానికి ఆ సంస్థకు అనుమతులు ఇస్తారా, ఇవ్వరా? ముఖ్యంగా సోంపేటలో ఎన్ఆర్ఐ యూనిట్‌ను పెట్టి, ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. ఈ విధంగా ఎన్ఆర్ఐను పూర్తిస్థాయిలో నడుపుతామని ప్రభుత్వంతో అప్రోచ్ అయినట్లుగా తెలిసింది. అది ఎంత వరకు నిజం? నిజమైతే వారికి పర్మిషన్ ఇస్తారా, ఇవ్వరా?

...

పూర్తి స్థాయిలో డయాలసిస్ సెంటర్స్‌ను నడుపుతామని చాలా నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చాయి. ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వాన్ని అప్రోచ్ అయినట్టుగా సమాచారం వచ్చింది. కానీ, అది ఎంతవరకు నిజమో తెలియదు. డయాలసిస్ సెంటర్స్‌ను నడిపేందుకుగాను ప్రభుత్వం నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్‌కు అనుమతినిస్తోందా, లేదా? మూత్రపిండాల వ్యాధిన పడిన రోగులకు డయాలసిస్ అనేది అత్యంత అవసరం. సుగర్ పేషంట్స్ సమస్య పట్టణ ప్రాంతాల్లో కూడా ఉంది. డయాలసిస్ సౌకర్యం లేనందున చాలా మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం ముఖ్యం కాదు, గానీ వాటిని సక్రమంగా నడపడం అత్యంత అవసరం. కాబట్టి, ప్రతి నెలా జిల్లాలవారీగా డయాలసిస్ సెంటర్స్ నుంచి వాటి పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం సేకరించినట్లైతే ప్రయోజనకరంగా ఉంటుందనేది నా సూచన మరియు సలహా.

శ్రీ ఎస్.బి. అంజాద్ బాషా (కడప): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టుగా గౌరవ మంత్రి గారు ఒప్పుకోవడం కూడా జరిగింది. అందుకు అనుగుణంగానే మా వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారు. అంతేగాకుండా వై.ఎస్.ఆర్. జిల్లాలోని జిల్లా కేంద్రమైన కడపలోని రిమ్స్ హాస్పిటల్ నందు మాత్రమే డయాలసిస్ సెంటర్ పనిచేస్తోంది. జిల్లా వ్యాప్తంగా రిమ్స్ హాస్పిటల్‌కు ప్రతి నిత్యం డయాలసిస్ చేయించుకునేందుకు చాలా మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు మరియు సుగర్ పేషంట్స్ వస్తుంటారు. కానీ, రిమ్స్ హాస్పిటల్ నందు కేవలం డయాలసిస్ బెడ్స్ సంఖ్య 17 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ, డయాలసిస్ చేయాల్సిన రోగులు వందల సంఖ్యలో ఉంటున్నారు. సత్వరమే డయాలసిస్ చేయాల్సిన రోగి తద్వారా ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాలంటే సుమారు మూడు వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఆ భారం నిరుపేద రోగులకు పెనుభారంగా మారుతుంది. తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నదేమిటంటే, రిమ్స్ హాస్పిటల్ నందు డయాలసిస్ విభాగంలోని బెడ్స్ సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాబట్టి

తక్షణమే రిమ్స్ హాస్పిటల్ నందు డయాలసిస్ విభాగంలో బెడ్స్ సంఖ్యను పెంచవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (పీలేరు): అధ్యక్షా, మూత్రపిండాల వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. ప్రాణాంతక వ్యాధి. అటువంటి వ్యాధిగ్రస్తులు ప్రతినిత్యం జీవన్మరణ పోరాటం చేస్తుంటారు. ఆ విషయం స్వతహాగా మీరు ఒక డాక్టర్ కాబట్టి మీకు తెలుసు. రాయలసీమ ప్రాంతంలో మూత్రపిండాల వ్యాధినపడిన రోగులు ఎక్కువగా తిరుపతి పట్టణంలోని రూయా, సిమ్స్ ఆసుపత్రులకు డయాలసిస్ నిమిత్తం వస్తుంటారు. మేం రూయా, సిమ్స్ ఆసుపత్రుల్లో పరిస్థితిని నిత్యం చూస్తుంటాం. వందల సంఖ్యలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు డయాలసిస్ నిమిత్తం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. ముఖ్యంగా సిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా భవనాలు నిర్మిస్తున్నారు కానీ, అందుకు తగ్గట్టుగా డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా డయాలసిస్ యూనిట్స్ ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన డయాలసిస్‌కు సంబంధించిన వెయిటింగ్ లిస్ట్ పెద్దగా ఉంది. ఎందుకంటే ప్రతి రెండు రోజులకొకసారి మూత్రపిండాల వ్యాధిగ్రస్తునికి డయాలసిస్ చేయకపోయినట్లైతే ఆ రోగి పరిస్థితి విషమించే పరిస్థితి నెలకొని ఉంటుంది. చివరకు డయాలసిస్ సత్వరమే చేయకపోయినట్లైతే ఆ రోగి మరణించే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం సమస్యను తీవ్రంగా పరిగణించి డయాలసిస్ సెంటర్స్‌ను ప్రభుత్వాసుపత్రుల్లో పెంచి, రోగులకు సత్వరమే డయాలసిస్‌ను చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వాసుపత్రుల్లో డయాలసిస్ నిమిత్తం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు తక్షణమే ప్రభుత్వం సహాయం చేయవల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారిని ఒకటే కోరుతున్నాను. ఎందుకంటే డయాలసిస్ అనేది ప్రతి ఒక రోగికి నిత్య జీవితంలో ఒక భాగమైంది. అందులో ఇవాళ ప్రభుత్వం కేవలం టీచింగ్ ఆసుపత్రుల్లో మాత్రమే డయాలసిస్ యూనిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. చాలా పట్టణాల్లో కూడా ఈనాటి వరకు ప్రభుత్వాసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్స్ లేనటువంటి పరిస్థితి ఉంది. రాజమండ్రిలాంటి పట్టణంలో కూడా డయాలసిస్ సెంటర్ లేనటువంటి పరిస్థితి ఉంది. ఇంటింటికీ డయాలసిస్ అనే పేరుతో కొన్ని నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ ముందుకువచ్చే నేపథ్యం ఉంది కాబట్టి అటువంటప్పుడు ప్రభుత్వం పి.పి.పి. ప్రోగ్రామ్ క్రింద ఎన్.జి.వోస్.కు అనుమతిచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ ఆలోచనలో ఉందా అనేది గౌరవ మంత్రి గారు సభకు స్పష్టం చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, సుదూర ప్రాంతాల నుండి రోగులు పట్టణ ప్రాంతాల్లోని టీచింగ్ ఆసుపత్రులకు వచ్చి డయాలసిస్ చేయించుకోవాలంటే పెనుభారం రోగులపై పడుతుంది. పి.పి.పి. పద్ధతిన

ఎన్.జి.వోస్.కు డయాల్సిస్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఏమైనా కల్పిస్తుందా? గౌరవ మంత్రి గారు సభకు స్పష్టం చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు అత్యధికంగా ఉన్నారు. ముఖ్యంగా సుగర్ పేషంట్స్ మూత్రపిండాల వ్యాధికి గురౌతున్నారు. డయాలసిస్ సౌకర్యం ప్రభుత్వాసుపత్రుల్లో సరైన విధంగా లేనందున చాలా మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం రాజమండ్రి, కాకినాడ వంటి పట్టణాల్లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని లోకల్ ఏరియా ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయవల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవ విషయమేమిటంటే, ఎన్.టి.ఆర్.ఆరోగ్య సేవ పథకం క్రింద కొన్ని వ్యాధులకు మాత్రమే డయాలసిస్ సౌకర్యాన్ని కల్పిస్తూ, కొంత మొత్తాన్ని మాత్రమే ప్రస్తుతం ఇస్తున్నారు. కానీ, కిడ్నీ రోగులలో ప్రతి ఒక్కరికీ డయాలసిస్ చేయడమనేది నిరంతర ప్రక్రియ. ఒక వైద్యునిగా మీకు ఆ విషయం తెలుసు. దీర్ఘకాలికంగా కిడ్నీ రోగాలతో బాధలు పడుతున్న రోగులకు డయాలసిస్ సత్వరమే చేయకపోయినట్లైతే మరణించే ప్రమాదం ఉంటుంది. మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు పూర్తి స్థాయిలో డయాలసిస్ సౌకర్యాన్ని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో కల్పించే ఏర్పాటుచేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గార్, ఒక సలహా ఏమిటంటే, సభ్యుల ఆవేదనను చూసిన తరవాత డయాబెటీస్ గానీ, హైపర్ టెన్షన్ గానీ, మిగతా వ్యాధుల్లో గానీ కిడ్నీ ఇన్వాల్‌మెంట్ ఎక్కువగా ఉన్న సందర్భంలో డయాలసిస్ అనేది ఈరోజుల్లో ఎక్కువ మందికి అవసరమవుతోంది. అందుకుతగ్గ డయాలసిస్ మిషన్స్ ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉండకపోవడం ఒక కారణమైతే, ఉండి కూడా సరైన విధంగా డయాలసిస్ మిషన్స్ పనిచేయకపోవడమనేది మరొక కారణంగా ప్రస్తుతం ఆసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితి కనబడుతోంది. ఒకవేళ డయాలసిస్ మిషన్స్ ఉండి, మిషన్స్ పనిచేస్తున్నప్పటికీ టెక్నీషియన్స్ లేనటువంటి పరిస్థితి కూడా అక్కడక్కడ ఉంది. అక్కడక్కడా నెఫ్రాలజిస్ట్‌లు లేనటువంటి సందర్భాలున్నాయి. అన్నింటిని కోఆర్డినేట్ చేసుకుని పనిచేయాల్సిన అవసరముంది. మీరు బాగా మీ విధులను నిర్వహిస్తున్నారు. ఇంకా కొంత కోఆర్డినేట్ చేసుకుని ముందుకువెళ్లితే ఒక మేజర్ సమస్యకు పరిష్కారం వస్తుందని నేను భావిస్తున్నాను. మీ సమాధానం ఇవ్వండి.

డా.కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో చాలా మంది బాధపడుతున్నారు. డయాబెటిస్ వల్ల చాలాచోట్ల కిడ్నీ సరిగా పనిచేయకపోవడమనేది జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 170 డయాలసిస్ మిషన్స్ మాత్రమే "బి బ్రాండ్" ద్వారా పనిచేస్తున్నారు. మరో వంద డయాలసిస్ మిషన్స్‌ను సత్వరమే కొనుగోలు చేసి

ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఎందుకంటే ప్రభుత్వాసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకునే నిమిత్తం అధిక సంఖ్యలో నమోదు చేసుకున్నారు. తద్వారా వెయిట్‌లిస్ట్ కూడా పెరిగింది. అయితే శ్రీకాకుళం జిల్లా సమస్య అందుకు భిన్నమైనది. జిల్లాలోని ఉద్దానంలో 16.70 శాతం మంది ప్రజానీకం కిడ్నీ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. ఆ శాతం ప్రపంచంలోనే ఒక రికార్డ్‌గా నమోదైంది. అక్కడ వాటర్‌లో సిలికా కంటెంట్ ఎక్కువగా ఉండడంవల్ల క్రానిక్ కిడ్నీ వ్యాధులు వస్తున్నాయనేది ఒకటి. అంతేగాకుండా అక్కడి భూముల్లో ఎక్కువ మోతాదుల్లో రైతులు పంటలకు పెస్టిసైడ్స్ వాడడం వల్ల భూగర్భజలాలు పొల్యూట్ కావడం మరో కారణంగా పరిణమించింది. జిల్లాలోని టెక్కలి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ యూనిట్‌ను "బి బ్రాండ్" సంస్థ ద్వారా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇప్పటికే అనుమతివ్వడం జరిగింది. అదే విధంగా సోంపేట నందు కూడా మరో డయాల్సిస్ యూనిట్‌ను త్వరలోనే ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER: O.K. Next Question No. 438 (39) is postponed at the request of the Member**.

**Now, the last Question is 404 (40).**

**ప్రశ్న నంబర్: 404 (40)**

**శ్రీ గౌతు శ్యాం సుందర్ శివాజి, ఎమ్మెల్యే**

గౌరవనీయులైన సమాచార మరియు పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞానం మరియు కమ్యూనికేషన్లు, నివాసేతర భారతీయుల సాధికారత మరియు సంబంధాలు, తెలుగు భాష మరియు సాంస్కృతిక, మైనారిటీ సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) ఆంధ్రప్రదేశ్ సచివాలయ స్థాయిలో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులో నిర్వహించడంలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులో ఎప్పటి నుండి నిర్వహించడమవుతుంది;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వ ఉత్తరువులను ఎప్పటి నుండి అమలుచేయడమవుతుంది?

**సమాచార మరియు పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక విజ్ఞానం మరియు కమ్యూనికేషన్లు, నివాసేతర భారతీయుల సాధికారత మరియు సంబంధాలు, తెలుగు భాష**

**మరియు సాంస్కృతిక, మైనారిటీ సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథరెడ్డి) :**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గౌతు శ్యాం సుందర్ శివాజి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారి మీద చాలా గౌరవం ఉంది. అయితే ఇందాక గౌరవ మంత్రిగారు సభకు ఇచ్చినటువంటి సమాధానం రాష్ట్ర సచివాలయ అధికారులిచ్చిన సమాధానంగానే నేను భావిస్తున్నాను. సచివాలయం నుంచి వచ్చిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో ముఖ్యంగా ఇంగ్లీష్ భాషలో వచ్చినవి నాదగ్గర అందుబాటులో ఉన్నాయి. అది వాస్తవం. వాటిని గౌరవ మంత్రి గారికి తరువాత అందజేస్తాను. తెలుగు భాషను పూర్తిస్థాయిలో ఉత్తర ప్రత్యుత్తరాల్లో ప్రవేశపెట్టమని నేను ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కానీ, ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు ఇంగ్లీష్ భాషలో వచ్చినాయి. తదుపరి ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగు భాషలో ప్రవేశపెట్టవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అడిగిన ప్రశ్నకు కొద్దిగా సమాధానం చెబుతాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు భాషను అభివృద్ధి చేయాలని, తెలుగు భాషను అన్ని స్థాయిల్లో అమలుచేయాలని గత ప్రభుత్వాలు కొన్ని శాసనాలను చేశాయి. మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1966వ సంవత్సరంలో మే నెల 14వ తేదీన తెలుగు భాషను అధికార భాషగా గుర్తించే దిశగా ప్రభుత్వం ఒక చట్టాన్ని చేయడం జరిగింది. ఆ చట్టం యొక్క ఉద్దేశమేమిటంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో, రాష్ట్ర శాసనమండలి వ్యవహారాల్లో ప్రభుత్వ ప్రకటనలు, న్యాయస్థానాల్లో వెలువడే తీర్పులు కూడా తెలుగు భాషలోనే ఉండాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఆ తరువాత 1974వ సంవత్సరం మార్చి నెల 19వ తేదిన అధికార భాషగా తెలుగు భాషను అమలుచేయాలనేటటువంటి ఆలోచనతో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన రాష్ట్ర అధికార భాషా సంఘాన్ని ఏర్పాటుచేసింది ఆనాటి ప్రభుత్వం. ఆ సంఘం ఉద్దేశం కేవలం తెలుగు భాషను అమలుచేయడమే. తెలుగు భాషపైన అందరికీ మమకారం, గౌరవం ఉంది. ఆ దిశలో భాగంగానే ప్రతి సంవత్సరం మే 14వ తేదీన అధికార భాషా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అదే విధంగా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అదే విధంగా ఆగస్టు 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని కూడా మనం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాం.

కాకపోతే, సభ్యులు చెప్పిన ఒక విషయాన్ని నేను కూడా ఒప్పుకోక తప్పడం లేదు. అన్ని స్థాయిల్లో అంటే గౌరవ ముఖ్యమంత్రి గారి నుంచి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి నుంచి మొదలుకుని, మంత్రులు, అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల శాఖాధిపతులు కూడా తప్పక తెలుగు భాషను అమలుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పేర్లను కూడా తెలుగు భాషలోనే ఉంచాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. అదేవిధంగా ప్రభుత్వ ఉత్తరప్రత్యుత్తరాలు గానీ, అన్ని ప్రభుత్వ అధికారిక కార్యకలాపాలు గానీ, ప్రభుత్వ జీవోలుగానీ, ముసాయిదాలు గానీ, ప్రతి ఒక్కటి తెలుగు భాషలోనే ఇవ్వాలని ప్రభుత్వాధికారులకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఏయే ప్రభుత్వ శాఖలు తెలుగు భాషను అమలుచేస్తున్నాయనే విషయంలో ప్రభుత్వం విచారణ చేసింది.

...

సభ్యులు చెప్పిన మాటలతో ఏకీభవిస్తున్నాను. వాటితోపాటు ఎక్కడెక్కడ ఏయే శాఖలు అమలు చేస్తున్నారో కూడా చెబుతాను. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలిలో 9 శాతం, బీమా శాఖలో 81.9శాతం, అవినీతి నిరోధక శాఖలో 12 శాతం, అర్థగణాంకశాఖలో 71 శాతం, ఈ విధంగా 10, 15 డిపార్ట్‌మెంట్‌ల వివరాలు ఇచ్చాయి. తప్పనిసరిగా అన్ని శాఖల్లో అమలుచేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు రిమైండర్స్ ఇచ్చాం. పాలితులు మాట్లాడుకునే భాషనే పాలకులు ఆమోదించాలి, అమలు చేయాలి, అనుమతించాలని అని ఏదైతే చెప్పారో అదే చేస్తోంది, అదే ఈ ప్రభుత్వ లక్ష్యం. ఈ సమయంలో ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, యావత్ భారతదేశానికే సాటిచెప్పిన మహోన్నతమైన మానవతావాది, మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అని ఒక్కసారి మనం దృష్టిలో ఉంచుకోవాలి. తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అసాధారణం, అద్భుతం, అమోఘం, అనన్యసామాన్యం అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

సచివాలయంలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రతిఒక్కటీ విధిగా తెలుగులో ఉండాలని చెప్పి, తెలుగు పేర్లను యావత్తు ఆంధ్రప్రదేశ్‌కు చాటి చెప్పిన ఘనత నందమూరి తారక రామారావు గారిది. మాతృభాష, మాతృమూర్తి, మాతృదేశాన్ని మర్చిపోకూడదనే సిద్ధాంతాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి సారథ్యంలో ఈ ప్రభుత్వం నమ్ముతుంది. చివరిగా సాహితీ సమరాంగణ సార్వభౌముడు ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన గేయం ఒకటి వినిపిస్తాను

**"తెలుగు నేలయందు దేశంబు తెలుగేను, యేను తెలుగు వల్లభుండ, తెలుగు ఒకొండ,**
**ఎల్లరికవులు కొలువ, ఎరుగవే బాసాడి, దేశ భాషలందు తెలుగు లెస్స"**

అని ఆ మహానుభావుడు చెప్పిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుంది. ఇక ముందు కూడా అన్నీ శాఖల్లో కూడా తూ.చ. తప్పకుండా చిత్తశుద్ధితో, అంకితభావంతో

తెలుగుభాష అమలు కోసం చర్యలు తీసుకుంటాం. మరోసారి గౌరవ సభ్యులతో ఈ ప్రశ్న ఉత్పన్నం కాని విధంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సిపి సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER :. OK. Thank you. Question Hour is over.

## ANNOUNCEMENT

MR.SPEAKER: "I am to announce to the House that the following Bills will be taken up by the Assembly this evening and the amendments to the Bills will be received upto 1.00 P.M. today.

1. The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014 (L.A.Bill No. 12 of 2014)

2. The Andhra Pradesh Value added Tax (Amendment) Bill, 2014 (L.A. Bill No. 9 of 2014)

3. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014 (L.A.Bill No. 10 of 2014)

4. The Andhra Pradesh Education (Amendment) Bill, 2014 (L.A.Bill No. 11 of 2014).

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చాము సార్ అంటూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు )

MR.SPEAKER : I have received a notice on Privilege Motion. మీరు ఇచ్చిన నోటీసు మీద ప్రకటన చేస్తాను, నాగిరెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

## RULING FROM THE CHAIR

**"As per Practice and Procedure of the Parliament, it is held that an assault on; or misbehavior with a Member, unconnected with his Parliamentary work are mere matters of discourtesies committed by the concerned Police or Officers of the Government. Such discourtesies are not considered as Matters of**

**Privilege and complaints with regard to the same should be referred by the Members to the concerned Ministers directly".**

దేనికంటే, మీ లెజిస్లేటివ్ ఎఫైర్స్‌కు కానీ, పార్లమెంట్ సభ్యులు అయి ఉంటే, పార్లమెంట్ అఫైర్స్‌కు సంబంధించి కానీ మీ బాధ్యతలకు సంబంధించి ఏదైనా ప్రివిలేజస్‌కు భంగం కలిగితే, అవి అసెంబ్లీ ద్వారా, పార్లమెంట్ ద్వారా, చర్చకు తీసుకోవడం జరుగుతుంది. అవి కాకుండా మీకేమైనా జరిగితే, సంబంధిత మంత్రులకు చెప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

Now, we will take up zero hour, కాకాని గోవర్ధన్ రెడ్డి గారూ.

(ఈ దశలో వైఎస్ఆర్‌సిపి సభ్యులు అందరు పోడియం వద్దకు వచ్చారు.)

మీకు జరిగిన అన్యాయంపై నోటీసు ఇచ్చారు. దానిపై రెస్పాండ్ అయ్యాం. రూల్ పొజిషన్ చదివాను. అందులో వివరాలన్నీ ఉన్నాయి. మీరు రాసింది అసెంబ్లీలో చదవాలని కోరుకోవడం కరెక్ట్ కాదు. మీకు జరిగింది అసెంబ్లీ లెజిస్లేటర్‌గా, మీ బాధ్యతలకు సంబంధించింది కాదు కాబట్టి I have quoted the rule position. నేను మీ ప్రివిలేజ్ మోషన్‌కు సమాధానం చెప్పాను. నేను స్వంతంగా చెప్పలేదు, రూల్ ప్రకారం చెప్పాను.

(పోడియం ముందున్న సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి నేను ఎక్కడా ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేయలేదు సార్ అన్నారు)

చేసుకోవచ్చు తప్పేముంది. విమర్శ అనేది మీ ఇష్టం. కానీ మీకు శాసనసభ్యునిగా బాధ్యత నిర్వహణలో కాకుండా మిగతా వ్యక్తిగత వ్యవహారాల్లో అసెంబ్లీకి సంబంధం ఉండదు.

(నా వ్యక్తిగతంగా కాదు సార్, ప్రజా సమస్యలపై పోరాడాం సార్ అంటూ వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డితోబాటు మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు పోడియం ఎదుట నిలబడి ఉన్నారు.)

I have quoted the rule. ఇది మీ బాధ్యతలకు సంబంధించిన విషయం కాదు. ఒక అసెంబ్లీ స్పీకర్‌గా మీరు ఇచ్చిన దానికి సమాధానం చెప్పాను. అందులో రూల్స్ కోట్ చేశాను. దయచేసి కూర్చోండి. మీరు wild allegations చేయొద్దు. please go back to your seats. I have quoted the rule to you.

( వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారు జరిగిన అన్యాయం తమరికి కాకుండా ఎవరికి చెప్పుకోవాలని, మాకు జరిగిన అన్యాయాన్ని హౌస్‌కు చెప్పాలనుకుంటున్నామని అన్నారు.)

నాకు పంపించండి ప్రివిలేజ్ కమిటీకి పంపిస్తాను. ఇది మీ బాధ్యతలకు సంబంధించింది కాదు. మేము స్పష్టంగా చదివిన విషయం మీకు అర్థం అయి ఉంటే చర్చే లేదు. రూల్ ప్రకారమే చదివాను. మీరు అడుగుతోంది అసెంబ్లీకి సంబంధించిన విషయం కాదు. వ్యక్తిగతంగా జరిగిన విషయాలకు అసెంబ్లీ బాధ్యత కాదు. మీరు ఇచ్చిన నోటీసు ఏ లెవెల్‌లో, ఎలా పరిష్కారం చేయాలో అది మా రెస్పాన్సిబిలిటీ, మీ నోటీసును ప్రివెలెజ్ కమిటీకి పంపిస్తున్నాను. దాంట్లో మీ పార్టీ సభ్యులు కూడా సభ్యులుగా ఉన్నారు. అక్కడ వారు రిఫర్ చేస్తారు. మీరు ఇచ్చిన దానిపై రెస్పాండ్ అయ్యాను. మీరు రాసింది చెప్పాలంటున్నారు. మీరు రాసిన దానిపై రెస్పాండ్ అయ్యాను, దానిపై డిస్కషన్ ఏం ఉంటుంది చెప్పండి. దయచేసి కూర్చోండి.

( వైఎస్ఆర్‌సిపి సభ్యులు భూమా నాగిరెడ్డి మాట్లాడుతూ, రూల్ ప్రకారం అడిగాం సార్, రూల్ 171 ప్రకారం మాకు అడిగే హక్కు ఉంది, అధ్యక్షా, మాకు కావల్సినంతమంది సభ్యుల సపోర్ట్ ఉంది అధ్యక్షా అంటూ రూల్ బుక్స్ గౌరవ సభాపతి వైపు చూపిస్తూ మేము ఎంత బాధపడుతున్నాం, ఆవేదన పడుతున్నాం అధ్యక్షా అంటూ, పోడియం ముందు నిలుచున్నారు.)

...

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంను చుట్టిముట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులలో శ్రీ భూమా నాగిరెడ్డిగారు మోషన్ మూవ్ కావాలంటే మెంబర్స్ సపోర్ట్ కూడా ఉందని అన్నారు)

నాగిరెడ్డిగారూ, మీరిచ్చిన దానికి రూల్ బుక్ ప్రకారమే మీకు నేను ఆన్సర్ ఇచ్చాను. నాగిరెడ్డిగారూ, రోజాగారూ దయచేసి వినండి. మీమీ పర్సనల్ అఫైర్స్‌కి సంబంధించింది కాదు. శాసనసభ్యులుగా మీకేదైనా జరిగితే, ఎమ్మెల్యేగా బాధ్యతా నిర్వహణలో మాత్రమే వర్తిస్తుంది.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంను చుట్టిముట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులలో శ్రీ భూమా నాగిరెడ్డిగారు మా బాధలు మీకు కాకపోతే ఎవరికి చెప్పుకుంటామని, ఇలా అయితే సభ ఎందుకని, ఒక మెంబరుకు మనసు విప్పి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా అని, మేమెంతో ఆవేదన పడుతున్నామని, ఎంతో బాధపడుతున్నానని, ఒక ఎమ్మెల్యేగా చూడకుండా రౌడీషీట్ తెరిచారు అధ్యక్షా అని, మీకు కూడా పరిస్థితులు బాగా తెలుసునని అన్నారు.

కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే మీద దళితుడు అని చూడకుండా ఆయనమీద కూడా కేసు పెట్టారని, మేం మా సొంత పనులకు వెళ్లలేదని, నామీద ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారని శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు.)

MR. SPEAKER: I am not denying. మీరు చెప్పారు, మీకు నేను ఆన్సర్ ఇచ్చాను. మీరిచ్చినదానికే చదివాను. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దనున్న సభ్యులు శ్రీ భూమానాగిరెడ్డి ప్రభుత్వాన్ని నేనెక్కడా క్రిటిసైజ్ చేయను సర్ అని అన్నారు)

తప్పు ఉంటే క్రిటిసైజ్ చేయొచ్చు, తప్పేముంది.

(సభ్యులు శ్రీ భూమానాగిరెడ్డి నాకు జరిగిన అన్యాయాన్ని, నా బాధను తెలియజేస్తానని అన్నారు)

క్రిటిసైజ్ చేయడంలో తప్పు లేదు. That means.. విమర్శ అనేది మీ ఇష్టం. కానీ మిస్ బిహేవియరో లేక శాసనసభ్యునిగా బాధ్యత నిర్వహణలో కాకుండా మిగతా వ్యవహారాలలో అసెంబ్లీకి సంబంధం ఉండదు.

(నా వ్యక్తిగతంగా జరగలేదు సర్ అని, ప్రజా సమస్యలపై వెళ్లాను సర్ అని, రేపు పొద్దున్న మీరు కూడా ప్రజా సమస్యలపై వెళ్తారు సర్ అని, వెళ్లేటప్పుడు ఇటువంటి ఘర్షణలు జరుగుతూ ఉంటాయని, నాకు జరిగిన అన్యాయాన్ని, నా బాధను తెలియజేస్తానని అని శ్రీ భూమానాగిరెడ్డి అన్నారు)

మీకూ, నాకూ సంబంధించింది కాదు ఇది. ఒక లెజిస్లేటర్‌గా, ఒక అసెంబ్లీగా మీరిచ్చిన దానికి చదివి సమాధానం చెప్పాను. రూల్స్‌ను కోట్ చేశాను. దయచేసి కూర్చోండి. Go back to your seats.

(ఒక ఎమ్మెల్యేగా మాకు మేం కాపాడుకో లేకపోతే ప్రజల్ని ఏవిధంగా కాపాడగలం సర్ అని, మా బాధలను, మా ఆవేదనను మీకు కాకపోతే ఎవరికి చెప్పుకోవాలని శ్రీ భూమానాగిరెడ్డి అన్నారు)

వివరాల్లోకి నేను పోదలుచుకోలేదు. I am not going to your details. దయచేసి మీరు కూర్చోండి. Please be seated. The House is adjourned for 10 minutes.

**(Then the House adjourned at 10.32 A.M. for 10 minutes)**

(స్వల్ప విరామానంతరం సభ గం.10.48 ని.లకు పునఃప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(సభ ప్రారంభమైన వెంటనే శ్రీ భూమా నాగిరెడ్డి మరియు మరికొందరు ప్రతిపక్ష శాసనసభ్యులు వెల్‌లోనికి వస్తూ, వార్తాపత్రికల క్లిప్పింగులు అంటించివున్న పేపర్‌ను చూపిస్తూ గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల): (వెల్ నందు నిలబడి) సర్, ఇది చాలా అన్యాయం సార్. ఈరోజు నాకు జరగవచ్చు, రేపు మరొకరికి జరుగవచ్చు. ఇది ప్రివిలేజ్‌కు సంబంధించిన విషయం సర్.

మిస్టర్ స్పీకర్: నాగిరెడ్డి గారూ, దయచేసి వినండి. Breach of Privilege issues number of వస్తూ ఉన్నాయి. దయచేసి ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి. నాగిరెడ్డి గారికి నిజంగా జరిగుంటే నేను చాలా బాధపడుతున్నాను. ఎందుకంటే, వాళ్ళ ఫ్యామిలీ నాకేమీ కొత్త కాదు. అయితే Rule is Rule. Rule is same for everybody. కానీ, మీరిచ్చిన ప్రివిలేజ్ మోషన్ చదివాను. రూల్ ప్రకారమే మొత్తం విషయాలు చెప్పాను. Again I will refer the issue to the Privilege Committee, then you can decide in the Privilege Committee. Your members are also there in the Committee. దయచేసి కూర్చోండి.

(వెల్‌లో నున్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు)

జీరో అవర్. కాకాని గోవర్ధనరెడ్డి గారు.

## జీరో అవర్

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి(సర్వేపల్లి): అధ్యక్షా, నేను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో రైతాంగం సాగునీటికొరకు తీవ్రమైన ఇబ్బందులు ఎడుతోంది. ప్రధానంగా సంగం ఆనకట్ట దగ్గర నీటిమట్టం పెంచడానికి ఈరోజుకు కూడా ఇసుక బస్తాలు వేసి నీటిమట్టం పెంచిన పరిస్థితులు లేవు.

...

రైతాంగం నార్లు వేసుకోలేక, నార్లు వేసినా పంటలు ఎండిపోయే పరిస్థితి మా నియోజకవర్గంలో ఉంది. అధికారులకు ఫోన్ చేసి మాట్లాడుదామనుకుంటే ఎస్ఈ గారికి ఫోన్ చేస్తే 'ఫోన్ సేవలు నిలిపివేయబడ్డాయి' అని సమాధానం వస్తుంది. ఇతర డీఈలు, కనుపూరు

కెనాల్ డీఈలకు ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. సంఘం ఆనకట్టలో బస్తాలు వేసి నీటిమట్టం పెంచడానికి, కాల్వలకు సంబంధించి నిర్వహణ, మరమ్మత్తులకు గుర్రపుడెక్క తొలగించడానికి ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోలేదు. వెంటనే వాటిపై తగిన చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం. తగిన చర్యలు చేపడుతాం.

శ్రీ బండారు మాధవనాయుడు (నరసాపురం)ః అధ్యక్షా, నర్సాపురం నియోజకవర్గంలో 18 కిలోమీటర్ల మేరకు సముద్రతీర ప్రాంతముంది. ఆ ప్రాంతంలోనున్న గ్రామ ప్రజలు భయాందోళనలో ఉన్నారు. చిన్మయనూరులంక గ్రామం సముద్రంకోతకు గురై ఆ గ్రామం మొత్తం కొట్టుకొపోయింది. దానికి ఆనుకొని ఉన్న పెదమాయునిలంక కూడా కోతకు గురైంది. ఆ గ్రామ ప్రజలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారు. ఆ కోతను నివారించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం. తగిన చర్యలు చేపడుతాం.

శ్రీ జలీల్‌ఖాన్ (విజయవాడ పశ్చిమ)ః నా నియోజకవర్గంలో ఈ రోజు ఉదయం పెన్షన్లు ఇచ్చే సమయంలో తోపులాటలో ఒక వృద్ధురాలు చనిపోవడం, ఇద్దరు తీవ్రంగా గాయపడడం జరిగింది. మూడు రోజుల క్రితం కూడా తోపులాటలో ముగ్గురు వృద్ధులు గాయపడ్డారు. గతంలో స్వర్గీయ శ్రీ రాజశేఖర్‌రెడ్డి గారు ప్రతి ఇంటికి గొల్లెం కొట్టి ఏ రకంగా పెన్షన్లు ఇచ్చేవారో ఆ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం అమలుచేస్తే బాగుంటుంది. ఇచ్చే పెన్షన్ డబ్బు కన్నా మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పెన్షన్ల కన్నా ప్రాణాలు ఎక్కువ విలువ కలవి. సరైన పద్ధతిలో పెన్షన్లు ఇచ్చే విధానాన్ని చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా, నా నియోజకవర్గంలో నిన్న కుక్కకాటుకు ఒక పిల్లవాడు చాలా ఇబ్బంది పడ్డాడు. సంబంధిత మంత్రి గారు నగరంలో కుక్కల బెడదను తగ్గించలేకపోతున్నారు. విజయవాడ నగరంలో, మొత్తం కృష్ణా జిల్లాలో ఎక్కడా కుక్కకాటుకు ఒక్క వ్యాక్సిన్ లేని పరిస్థితి ఉంది. ఈ రెండు విషయాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ జలీల్‌ఖాన్ గారు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖామాత్యులకు తెలియజేసి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, పాలకొల్లు నియోజకవర్గంలో 1966వ సంవత్సరంలో ముగ్గురు వైద్యులతో 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. తరువాత 1999లో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దీనిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరిచారు. గత 10 సంవత్సరాలలో పాలకుల తీరువల్ల ప్రభుత్వ ఆసుపత్రులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. చిన్న చిన్న రోగాలకు, ఉదాహరణకు కడుపునొప్పి, జ్వరం వస్తే ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్ళి వేల రూపాయలు ఖర్చుపెట్టే పరిస్థితి సామాన్య ప్రజానికానికి లేదు.

ప్రమాదాలు జరిగి అత్యవసర పరిస్థితులలో ఈ వైద్యశాలకు వస్తే, తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి కాకినాడ ప్రభుత్వ వైద్యశాలలో లేదా 200 కిలోమీటర్ల దూరం ఉన్న గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు సూచించడం జరుగుతుంది. అంత దూరం ప్రయాణించే లోపల ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితులున్నాయి. ప్రయివేటు ఆసుపత్రులకు తీసుకొని వెళితే లక్షల రూపాయలు ఖర్చుపెట్టే పరిస్థితి పేదలకు లేదు.

(బెల్)

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికీ లేని విధంగా పాలకొల్లు ప్రభుత్వ వైద్యశాలకు 14 ఎకరాల స్థలం ఉంది. మా నియోజకవర్గం 214, 214ఏ జాతీయ రహదారులకు అనుసంధానం చేయబడింది. పాలకొల్లు చుట్టుప్రక్కన ఉన్న నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి దాదాపు 13,50,000 మంది జనాభాకు వైద్య సౌకర్యం అందుతుంది. ఇటీవల 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు కూడా నా నియోజకవర్గం దొడ్డిపట్ల సభలో ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. పాలకొల్లు ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రామానాయుడు గారు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖామాత్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ కె.రఘుపతి (బాపట్ల): అధ్యక్షా, పంచాయితీలకు ఎన్నికలు జరిగి దాదాపు 15 నెలలు అయ్యింది. ఈరోజు వరకు వారికి గౌరవ వేతనాలు అందజేయలేకపోతున్నారు. బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం సుమారు రూ.500/- కోట్లతో 'బ్రాహ్మణ నిధి' ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తెలియజేశారు. దానికి సంబంధించిన జీఓ ఇటీవల విడుదల చేశారు. దాని విధివిధానాలు, రూ.500/- కోట్లు విడుదల చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రఘుపతి గారు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాం. సంబంధిత పంచాయతీరాజ్ శాఖామాత్యులకు తెలియజేయడం జరుగుతుంది.

కుమారి భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో ఇంతమంది పెద్దల ముందు మాట్లాడానికి కారణం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మా తల్లి గారు శ్రీమతి భూమా శోభనాగి రెడ్డి. రోడ్డు ప్రమాదాలను మనం చాలావరకు నివారించగలుగుతాం. మా అమ్మ గారి గురించి ఇలా మాట్లాడవలసి రావడం చాలా దురదృష్టకరం. రోడ్డు ప్రమాదాలు ఒక రాష్ట్రానికి సంబంధించినవి కాదు, ఇది ప్రపంచ సమస్య. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి మనం ఏ ప్రయత్నాలు చేస్తున్నామో అది చాలా ముఖ్యం. ఒక చిన్న ఉదాహరణ చాగలమర్రి నుంచి నంద్యాలకు వెళ్ళే మార్గంలో గత రెండు సంవత్సరాల నుంచి ప్రమాదాల గణాంకాలను తీసుకుంటే 400 కన్నా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వందల బాధితులు ప్రాణాలు కోల్పోయారు. ఇంత చిన్న దూరంలో 400 ప్రమాదాలు జరిగాయంటే, ఒక నియోజకవర్గంలో ఎన్ని జరుగుతున్నాయో అర్థం అవుతుంది. ఆ ప్రమాదాల సంఖ్యను వినాలంటే కూడా భయం వేస్తుంది. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లపై చిన్న చిన్న కారణాల వల్ల పెద్ద పెద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై సరైన సైన్‌బోర్డ్స్, డైవర్షన్ బోర్డ్స్, రాత్రి వేళలో ప్రయాణం చేసేటప్పుడు రేడియం స్టిక్కర్స్ లేవు. రోడ్డు ప్యాచ్ పనులు, రోడ్ల వేసే మెటీరియల్‌లో నాణ్యత సరిగా లేవు. అందువల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో గతంలో స్వర్గీయ శ్రీమతి భూమా శోభనాగి రెడ్డి గారు కలెక్టర్‌కు, పోలీసు శాఖకు లేఖలు ఇచ్చారు. కానీ ఎవరూ ఎటువంటి చర్య తీసుకోలేదు. రోడ్ల విషయంలో తగిన చర్యలు తీసుకొని ఉంటే శ్రీమతి శోభానాగిరెడ్డి గారికి ప్రమాదం జరిగి ఉండేది కాదు. సంబంధిత మంత్రులు, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదు.

నేను ఎదుర్కొన్న సమస్యను ఏ కుటుంబమూ ఎదుర్కొనరాదని శాసనసభలో నాకు మాట్లాడడానికి అవకాశం వస్తే ఈ సమస్య గురించి మాట్లాడాలనుకున్నాను. సభలో సంబంధిత మంత్రులు, అధికారులు కేవలం నోట్ చేసుకున్నామని తగిన చర్యలు తీసుకుంటామని సమాధానం ఇవ్వకుండా I want them to promise me that they will do something about it, thank you Sir.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కరతాళధ్వనులతో తమ హర్షాన్ని తెలియజేశారు)

శ్రీ సిద్దా రాఘవరావు: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన విషయాలపై తప్పకుండా చర్యలు చేపడుతాం. నోట్ చేసుకున్నానని నేను చెప్పను. గత ప్రభుత్వాల నిర్లక్ష్యధోరణి వల్ల రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మా ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఈ ఆరు నెలలలో రోడ్ల భద్రతా వారోత్సవాలు పెట్టాం. ఎక్కడ సమస్యలు ఉన్నాయో అక్కడ గుర్తిస్తున్నాం. ప్యాచ్ వర్క్, మిగిలిన పనులన్నీ చేయించడానికి సంబంధిత అధికారులతో సమావేశాలను ఏర్పాటుచేస్తున్నాం. రోడ్లపై రేడియం స్టిక్కర్స్, సైన్ బోర్డ్స్ తప్పకుండా వేయిస్తాం. ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, రోడ్లు మరియు భవనాల శాఖ తప్పక చర్యలు తీసుకుంటామని గౌరవ శాసనసభ్యురాలకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The Issue is very serious and Member is more relevant with it. Kindly take necessary actions.

...

శ్రీ నక్కా ఆనంద బాబు (వేమూరు): థాంక్యూ అధ్యక్షా. నా నియోజకవర్గంలో జంపని ఎన్‌విఆర్ అండ్ ఎడిఆర్ సుగర్ ఫ్యాక్టరీ వుంది. అది గత మూడు సంవత్సరాలుగా మూతపడి ఉంది. ఆ ఫ్యాక్టరీకి చెందిన కార్మికులకు 34 నెలలుగా జీతాలు లేవు. రెండు నెలల క్రితం నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వాటికి సంబంధించిన నిధులు కూడా ప్రభుత్వం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ ఫ్యాక్టరీ వాళ్ల దగ్గరే నిధులున్నాయి. కాబట్టి ఎంతవరకు అవసరమయితే అంతవరకు ఆ నిధుల నుంచి జీతాలు చెల్లించమని చెప్పడం జరిగింది. అయితే అధికారుల నుంచి ఇప్పటివరకు దానిపై ఎలాంటి స్పందనా లేదు. అందువల్ల తక్షణమే ఆ కార్మికులకు జీతాలు విడుదల చేసి వాళ్లను ఆదుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రతిపాటి పుల్లా రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడమైంది. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

**MR. SPEAKER : Papers Listed in Agenda are deemed to have been laid on the Table of the House.**

## PAPERS LAID ON THE TABLE

Sri Prathipati Pulla Rao, Minister for Agriculture, Agri-Processing, Marketing and Warehousing, Animal Husbandry, Dairy Development and Fisheries: Sir, with your permission, I beg to lay:

"A copy of the 44th Annual Report of the Andhra Pradesh State Agro-Industries Development Corporation Limited for the year 2012-13, as required under Section 619-A (2) of the Andhra Pradesh Companies Act, 1956".

**MR.SPEAKER: Now, Government Resolution.**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (ON BEHALF OF SRI N.CHANDRA BABU NAIDU, CHIEF MINISTER OF ANDHRA PRADESH): Sir, with your permission, I beg to move:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of Clause (b) of the Proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (One Hundred and Twenty First Amendment) Bill, 2014 as passed by the Houses of Parliament".

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of Clause (b) of the Proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (One Hundred and Twenty First Amendment) Bill, 2014 as passed by the Houses of Parliament".

(Pause)

The motion was adopted and the amendment was ratified.

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE IN PURSUANCE OF RULE 363 (1) OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS OF ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Sri K.Satyanarayana Rao, Secretary to State Legislature (i/c): Sir, with your permission, I beg to lay:

"A copy of the Letter No.RS.1/35/2014-B, dated 25.08.2014 from the Secretary-General of Rajya Sabha together with a copy in each of the following:-

1. The Constitution (One Hundred and Twenty-First Amendment) Bill, 2014 as introduced in Lok Sabha.

2. The Constitution (One Hundred and Twenty-First Amendment) Bill, 2014 as passed by the Houses of Parliament.

3. The National Judicial Appointments Commission Bill, 2014 as introduced in LokSabha.

4. The National Judicial Appointments Commission Bill, 2014 as passed by the Houses of the Parliament.

5. Debates of Lok Sabha.

6. Debates of Rajya Sabha.

MR.SPEAKER: Now, introduction of Government Bill.

SRI PRATHIPATI PULLA RAO, (MINISTER FOR AGRICULTURE, AGRI PROCESSING, MARKETING & WAREHOUSING, ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, with your permission, I beg to move;

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: Now, tea break for 10 minutes.

**(Then the house adjourned at 11.05 am for tea break.)**

…

**(THE HOUSE RE-ASSEMBLED AT 11-32 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

* * *

MR.SPEAKER: I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce the House that working lunch arrangement has been made in the Members' Lounge for all the Members.

**Now let us take up the matter listed under Rule 344, i.e. "Waiver of loans to ryots, suicides of ryots and drought". I request the Minister for Agriculture to make a statement.**

* * *

**వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు చేయు వివరణ:**

**"రైతులకు రుణాల మాఫీ, రైతుల ఆత్మహత్యలు, కరవు గురించి విషయాన్ని లేవనెత్తడం"**

గడచిన రెండు సంవత్సరాలలో "వస్తున్నా మీకోసం" పాదయాత్రలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 16 జిల్లాలను పూర్తి చేస్తూ 208 రోజులపాటు 2,317 కిలోమీటర్లు నడిచి, రైతుల దురవస్థను గుర్తించి, మా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచిన వెంటనే రైతులకు రుణాన్ని మాఫీ చేయడమవుతుందని ప్రకటించారు.

రైతుల దుఃఖాలు, దుస్థితి, అసంఖ్యాక రైతు ఆత్మహత్యలను చూసిన తరువాత ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రాభవాన్ని, వ్యవసాయాన్ని పునరుద్ధరించడానికి భద్రత వాతావరణాన్ని సృష్టించే లక్ష్యం మరియు రైతులందరికీ తగినంత జీవనోపాధి కల్పించడాన్ని మొదటి

ప్రాధాన్యతగా ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో రైతుల కోసం రుణ విముక్తి పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. "వ్యవసాయం కాకుండా ప్రతి ఒక్కటి వేచి ఉండగలదు" అని మా ప్రభుత్వం దృఢంగా నమ్ముతుంది.

ఆర్థిక ప్రగతికి దారితీసే వ్యవసాయవృద్ధిని రేకెత్తించడం, వ్యవసాయ పరిశోధనలో పెట్టుబడులను పెంచడం. చిన్న, సన్నకారులతో సహా రైతులకు గ్రామీణ పరపతి వెల్లువను గణనీయంగా పెంచడానికి రూపొందించిన సమగ్ర విధాన సంస్కరణలను తీసుకురావడానికి ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉంది. ఇది గ్రామీణ కుటుంబాలకు ఆహ్లాదకరమైన, ఉత్పాదక జీవితం కోసం అవకాశాలకు దారి తీయగలదు.

- 2-8-2014వ తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.164 మరియు 14-08-2014వ తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.174 ద్వారా పంటల కోసం తీసుకున్న వ్యవసాయ పంట రుణాలు మరియు బంగారం రుణాలను ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షల పరిమితితో 31-12-2013 నాటికి మిగిలివున్న రుణాలను విముక్తి చేయాలని ప్రభుత్వం విధానాన్ని ప్రకటించింది.

- 31-12-2013 నాటికి విపత్తుల కారణంగా ఎం.టి.ఎల్.కు మార్పిడి చేసిన రుణాలతో సహా, 31-12-2013 నాటికి మిగిలి ఉండి (వడ్డీతో కలుపుకొని) పంట అవసరం కోసం మాత్రమే పంపిణీ చేసిన పంటరుణాలు, వ్యవసాయ బంగారం రుణాలు ఈ పథకం క్రింద వర్తింపజేయడానికి అర్హత కలిగి ఉన్నాయి.

- వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు (పట్టణ సహకార బ్యాంకులు మినహా) అందించిన పంట రుణాలను (పంటలను సాగుచేయడానికి మంజూరు చేసిన బంగారు రుణాలను కలుపుకొని) ఈ పథకం వర్తిస్తుంది.

- (అ) పంట రుణాలు వాటి తరువాత (ఆ) మార్పిడి పంట రుణాలు (ఇ) పంటలను సాగుచేయడానికి తీసుకున్న బంగారు రుణాలకు విముక్తి ప్రాధాన్యత మొదటగా ఇవ్వడమవుతుంది.

రైతులకు రుణ సహాయ పథకం అమలును పురస్కరించుకొని 04-10-2014వ తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.197 ద్వారా రైతు సాధికార సంస్థ ఏర్పాటుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ఎ) వ్యవసాయ రంగానికి అత్యధిక ఉత్పాదకత మరియు విలువ చేకూర్పుకు దారితీసే సామర్థ్యం పెంచడం, ప్రణాళిక, సంక్షేమం, అభివృద్ధి అమలు పర్యవేక్షణ కోసం బాధ్యతగా ఉండే ఒక సమగ్ర సాధికార సంస్థను ఏర్పాటు చేయడం.

బి) ఆర్థిక మద్దతు, సాంకేతిక సహాయం, సాంకేతిక విజ్ఞానం బదిలీ, వ్యవసాయ రుణ విముక్తికి పరిమితం కాకుండా విలువ చేకూర్పు, ఉత్పాదకత పెంచడానికి తోడ్పాటునందిస్తున్న వ్యవసాయం, ఉద్యానవనాలు, పట్టు పరిశ్రమ, పశుసంపద, మత్స్య పరిశ్రమ, అటవీ, ఆహార తయారీ మరియు అనుబంధ రంగాల విస్తరణ, తీవ్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల సాధికారిత ఉండే ఇతర జోక్యాలను కలుపుకొని వివిధ చర్యలు, కార్యకలాపాలను చేపడుతుంది.

సి) రైతు బృందాలు, సంస్థలు, సంఘాలు తదితరాలకు మద్దతు, సహాయం, మార్గదర్శకం, ప్రోత్సాహకం, సాధికారిత ఇచ్చును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు అభివృద్ధి ఆకాంక్షలను తీర్చడానికి అవసరమనుకుంటే ఆర్థిక, సాంకేతిక, ఇతర మద్దతును అందించడం.

డి) ప్రభుత్వ, ఇతర ఏజెన్సీల నుండి నిధులను స్వీకరించడం.

ఇ) బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి వనరులను సమీకరించడం.

రైతు సాధికార సంస్థను స్థాపించిన మీదట 2014-15 బడ్జెట్ అంచనాల నుండి రూ.5000 కోట్లు విడుదల చేయడమయింది.

20-08-2014న బ్యాంకుల నుండి ప్రారంభమైన గణాంకాల సేకరణ, 22-11-2014 నాటికి పూర్తయింది. దాదాపు మూడు నెలల కాలంలో పని సున్నితత్వం మరియు వేగవంతం చేయడంకోసం జిల్లా, బ్యాంకు అధికారులు ఇద్దరితో అనేక వీడియో కాన్ఫరెన్సులను నిర్వహించడమయింది. నిర్వహించవలసిన ఖాతాల పరిమాణం, సంఖ్య కారణంగా బ్యాంకులు డేటా/ఖాతాలను నిక్షిప్తం చేయడానికి దాదాపు 3 నెలలు సమయం తీసుకున్నది. ప్రభుత్వం కోరిన నమూనాలో గణాంకాలను చేయవలసి ఉన్నందున కొన్ని బ్యాంకులు ఆన్‌లైన్‌లో చేశాయి. కొన్ని బ్యాంకులు ఎక్స్.ఎం.ఎల్ నమూనాలో చేశాయి. ఏకీకరణం, విలీనం, ప్రాసెసింగ్ 10 రోజుల రికార్డు సమయంలో ఎన్.ఐ.సి పూర్తి చేసింది. అంతిమ గణాంకాలను పరీక్ష, తనిఖీ చేసిన తరువాత రెండు దశలలో స్పష్టమైన రైతుల జాబితాను వెలుగులోకి తీసుకురావాలని నిర్ణయించడమయింది. ప్రమాణాల ప్రకారం స్పష్టం చేసి ఖాతాలను మొదటి జాబితాలో ఉంచడమయింది. మరికొన్ని పత్రాలు/సమాచారం

అవసరమైన ఖాతాలను రెండవ దశ జాబితాలో ఉంచడమయింది. 2014, డిసెంబరు 6వ తేదీన మొదటి దశ జాబితాను ప్రచురించడమయింది. 2014, డిసెంబరు 10వ తేదీన రెండవ దశ జాబితాను ప్రచురించడమయింది. రెండవ దశ జాబితాలో ఉంచిన ఖాతాలకు ధ్రువపత్రాలు/సమాచారం పూర్తి చేయడానికి 2015, జనవరి 8వరకు సమయం ఇవ్వడమయింది. రెండవ దశలో అందిన గణాంకాల మదింపుకు సమాచారం అందిన తరువాత చేయడమవుతుంది.

రెండవ దశ ప్రక్రియ కాలంలో తమ ఖాతాల ధ్రువపత్రం/సమాచారం పూర్తి చేయడంలో రైతులకు సహాయపడటానికి గ్రామ జన్మభూమి కమిటీలకు (వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సహాయంతో) ఆదేశాలను ఇవ్వడమయింది. అదే సమయంలో స్పష్టం చేసిన మొదటి జాబితాకు సంబంధించిన ఇబ్బందుల తగ్గింపు కమిటీకి కూడా ఇవ్వడమయింది.

రూ.50,000 కంటే తక్కువ రుణం కలిగి ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయ పరిమాణాన్ని వర్తింపచేయకుండా పూర్తి మొత్తానికి రుణ సహాయాన్ని అందించడానికి ఆదేశాలను ఇవ్వడమయింది. రుణం రూ.50,000/-ల కంటే మించి ఉన్న కుటుంబాల కోసం రుణ మొత్తంలో 20 శాతాన్ని రైతు ఖాతాకు తక్షణమే జమ చేయడమవుతుంది. మిగిలిన 80 శాతం మొత్తానికి 2వ దశలో ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రైతు సాధికార సంస్థ ద్వారా రిలీఫ్ సర్టిఫికెట్‌లను జారీ చేయడమవుతుంది.

18-12-2014 తేదీ నాటికి రూ.4661 కోట్ల మొత్తాన్ని సంబంధిత బ్యాంకుల ఎస్క్రో ఖాతాలకు బదిలీ చేయడమయింది.

1వ దశలో పరిష్కరించిన ఖాతాలుః

| వరుస సంఖ్య | విషయం | ఖాతాల సంఖ్య (లక్షలలో) |
|---|---|---|
| 1. | బ్యాంకులలో నమోదు చేసిన ఖాతాల సంఖ్య | 82.66 |
| 2. | 1వ దశలో రుణ విముక్తి చేసిన ఖాతాల సంఖ్య | 40.43 |
| 3. | 1వ దశలో పరిష్కరించిన రైతుల సంఖ్య | 26.77 |
| 4. | 1వ దశలో పరిష్కరించిన కుటుంబ యూనిట్ల సంఖ్య | 22.79 |
| 5. | 2వ దశలో ప్రాసెస్ చేయవలసిన ఖాతాల సంఖ్య (అవసరమైన డాక్యుమెంట్లు/సమాచారం అందుకున్న తర్వాత) | 42.23 |

2011, జనాభా లెక్కలలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డేటా ప్రకారంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 32 లక్షల మంది రైతులు ఉన్నట్లు వెల్లడిస్తున్నది. 1వ దశలో జాబితాలోని సుమారు 22.79 లక్షల కుటుంబాలకు రుణ సహాయాన్ని కల్పిస్తుంది. అంటే మొత్తం రైతులలో సుమారు 71శాతం.

అనుసరించిన పారదర్శకత మరియు పరిశోధన పద్ధతిని వెల్లడించడానికి ఫేజ్–I, ఫేజ్–II జాబితాల రెండింటినీ రైతుల లబ్ధికొరకు ఆన్‌లైన్‌లో ఉంచడమయింది. రైతుల ఇబ్బందులను పరిష్కరించడానికి ఒక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమయింది. ఆన్‌లైన్ ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడమయింది. 11–12–2014 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్.నెం.220 ద్వారా మూడంచెల ఫిర్యాదు పరిష్కార యంత్రాంగాన్ని అంటే మండల స్థాయి, రెవెన్యూ డివిజనల్ స్థాయి, జిల్లా స్థాయిలలో ఫిర్యాదుల వ్యవస్థను అమలులో పెట్టడమయింది. రైతులకు రుణ సహాయాన్ని అందించేందుకు వారి విజ్ఞాపనలను అందుకోవడానికి 10–12–2014 నుండి 16–12–2014 వరకు రాష్ట్రమంతటా రైతు సాధికార సదస్సులను నిర్వహించడమయింది. రైతు సాధికార సదస్సుల కాలంలో అర్హతగల రైతులకు రుణ విముక్తి పత్రాలను పంపిణీ చేయడమయింది.

రైతుల విజ్ఞాపనలకు ప్రతిస్పందనగా ప్రయోజనం మొత్తాన్ని లెక్కిస్తూ 2013, డిసెంబరు 31వ తేదీ నాటికి సంబంధిత ఖాతాలలో బకాయి ఉన్న మిగులు నుండి ఎఐసి నుండి అందిన ఇన్సూరెన్సు క్లెయింలు ఏవైనా ఉన్నట్లయితే తగ్గించవలసిన అవసరం లేదని ప్రకటిస్తూ 16–12–2014 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.224ను జారీ చేయడమయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం ఇన్సూరెన్సు క్లెయిం మొత్తాన్ని అట్టే పెట్టుకోవడానికి రైతులను అనుమతిస్తూ రైతులకు సుమారు రూ.600 కోట్ల ప్రయోజనాన్ని అందించింది.

## రైతుల ఆత్మహత్యలుః

గడిచిన 10సంవత్సరాల కాలంలో ప్రభుత్వం రైతుల ఉత్పాదకతను, ఆదాయాన్ని మెరుగుపర్చడానికి ప్రభావవంతమయిన, ఏకీకృత విధానాన్ని అనుసరించలేదు. మా ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధరంగాల ఉత్పాదకతను మెరుగుపర్చడానికై అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. ఆ విధంగా, రైతుల ఆదాయంలో, సంక్షేమంలో పెరుగుదల ఉంది.

రైతుల ఆత్మహత్యలు అనేవి వ్యవసాయరంగంలో ఆందోళన కలిగించే కీలక అంశం. మునుపటి 10 సంవత్సరాల కాలంలో వ్యవసాయ ఉత్పాదకాల వ్యయం, తద్వారా ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరిగింది. కాగా, వ్యవసాయ ఫలసాయ విక్రయ ధర తత్సమానంగా

పెరగలేదు. పంట ఉత్పాదకత స్తబ్ధతగానే ఉండిపోయింది. పెరిగిన సాగువ్యయానికి తక్కువ ఉత్పాదకత తోడై రైతులు అప్పులలో పడిపోయి కొన్ని సందర్భాలలో వారిని ఆత్మహత్యలు చేసుకునేలా పురికొల్పుతున్నది. గడిచిన 10 సంవత్సరాల కాలంలో రైతులు పంటలు విఫలమై భారీ నష్టాలతో ఇబ్బందిపడ్డారు. వ్యవసాయాన్ని సుస్థిరపర్చడానికి సహాయం పొందవలసిన అనివార్య స్థితి ఏర్పడింది.

1994 నుండి 2003 వరకు ఆత్మహత్యల సంఖ్య 310గా ఉండగా, 2004 నుండి 2014వరకు గల కాలంలో అది అనేక రెట్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు అనంతపురం జిల్లాలో 6 కేసులలో ఎక్స్‌గ్రేషియాను చెల్లించడం జరిగింది. ఇతర కేసులను కమిటీ పరిశీలిస్తున్నది.

గడిచిన 10 సంవత్సరాల కాలంలో వ్యవసాయరంగాన్ని, రైతుల ఆదాయాన్ని తీవ్రంగా ప్రభావితపర్చినట్టి ప్రధాన అంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఇవి అంతిమంగా వ్యవసాయ రంగంలో దురవస్థకు కారణమై ఆత్మహత్యలకు దారితీసింది.

**సాగు వ్యయం:**

ఈ కాలంలో సాగువ్యయంలో తీవ్ర పెరుగుదల ఉండి, ఆ విధంగా రైతుల ఆదాయాన్ని నష్టపర్చింది.

రైతుల ఆదాయంలో ఎటువంటి పెరుగుదలను నమోదు చేయనందున రైతుల ఆర్థిక స్థితి అధ్వాన్నంగా మారి, తీర్చలేని రుణగ్రస్థత, ప్రతికూలతలోకి నెట్టబడినారు.

**తక్కువ స్తబ్ధతగా ఉన్న ఉత్పాదకత:**

మునుపటి 10 సంవత్సరాల కాలంలో, వరి, పప్పుధాన్యాల వంటి పంటల విస్తీర్ణం, దిగుబడి స్తబ్ధతగానే ఉండిపోయింది. నూనె గింజలలో క్షీణత ఉంది.

ఇతర రాష్ట్రాలలో దిగుబడి స్థాయిలను పోల్చినపుడు, మొక్కజొన్న మినహా అన్ని పంటలలో అంతరాలను చూపాయి. వరి, కందులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలలో రాష్ట్రంలో దిగుబడి, దేశంలోని అత్యధిక దిగుబడి మధ్య అంతరం చాలా అధికంగా ఉంది.

**భూసార సంరక్షణ నిర్వహణ:**

ఎరువుల విచక్షణారహిత వినియోగం భూసార సంరక్షణను క్షీణింపచేసింది. భూసార సంరక్షణ నిర్వహణకు తగిన ప్రాముఖ్యతను ఇవ్వలేదు. ఫలితంగా, భూసార క్షీణతకు కారణమై

రసాయనిక ఎరువుల అత్యధిక వినియోగానికి దారితీసింది. తద్వారా పోషకాలు, పంట పెరుగుదల సమతౌల్యాన్ని దెబ్బతీసింది. రైతులకు ఉత్పాదకత, ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్టి క్షార, చౌడు భూములను సేద్యయోగం చేయలేదు.

**2008–09 ఎరువుల సంక్షోభం, డిఏపి, ఇతర మిశ్రమాల ధర పెరుగుదలః**

2008–09 సంవత్సరంలో ఎరువులను ఇండెంట్ చేసి, సిద్ధంగా ఉంచడానికి సకాలంలో చర్య తీసుకోలేదు. డిఏపి, ఇతర మిశ్రమాల వంటి ఎరువుల సరఫరాలో జాప్యం జరిగిన ఫలితంగా విక్రయ కేంద్రాల వద్ద రైతులు బారులు తీరి రైతాంగంలో అశాంతికి కారణమై శాంతిభద్రతల సమస్య ఏర్పడింది.

2011–12 మరియు 2012–13 సంవత్సరాలలో డిఏపి ధరలో 2009లో ఉన్న రూ.485/–ల నుండి 2013లో రూ.1193/–లకు, ఇతర మిశ్రమాల ధరలో 2011లో ఉన్న రూ.369/–ల నుండి 2013లో రూ.1223/–లకు తీవ్ర పెరుగుదల ఉండి సాగువ్యయం గణనీయంగా పెరిగింది.

**పంట విరామంః**

2011 ఖరీఫ్‌లో 85,050 ఎకరాల విస్తీర్ణంలో తూర్పు గోదావరి జిల్లాలో రైతులు పాటించిన "పంట విరామం" వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభానికి నిదర్శనం.

పరిస్థితిని మెరుగుపరచేందుకు వీలుగా, రైతుల సంక్షేమం, భద్రత, అభ్యున్నతి కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలలో అంతరాలను సమీక్షించడానికి ప్రతిచర్యను తీసుకోవడమయింది. వ్యవసాయం, అనుబంధ రంగాలలో ఉత్పాదకతను మెరుగుపర్చి, రైతుల ఆదాయాలను పెంచేందుకు ఇక్రిశాట్ వంటి ముఖ్య అంతర్జాతీయ సంస్థలు, విశ్వవిద్యాలయాల సహాయాన్ని తీసుకోవడమవుతున్నది. వ్యవసాయాన్ని లాభదాయక, సుస్థిర రంగంగా రూపాంతరం చేయడమే మా అంతిమ లక్ష్యం. వ్యవసాయ రంగాలలో ఉత్పాదకతను మెరుగుపర్చడంపై దృష్టి కేంద్రీకరిస్తూ ఒక ప్రభావంతమైన విధానం ద్వారా రైతుల దురవస్థను, ఆత్మహత్యలను నివారించవచ్చు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మా ప్రభుత్వం కింది చర్యలను తీసుకొంది. ఇవి దీర్ఘకాలంలో రైతుల అభ్యుదయాన్ని మెరుగుపర్చడంలో దోహదపడతాయని విశ్వసిస్తున్నాం.

**<u>రైతులకు రుణ విముక్తిః</u>**

2-8-2014 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.164 ద్వారా రైతాంగానికి మద్దతును ఇవ్వడానికి, ఆర్థిక బాధల నుండి వారిని విముక్తులను చేయడానికి, ఒక కుటుంబానికి రూ.1.50 లక్షలకు మించకుండా 31-12-2013 తేదీవరకు పంటలను పెంచడానికి వినియోగించుకొన్న వ్యవసాయ పంట రుణాలు, బంగారం రుణాలను విముక్తి చేయడానికి ఒక పాలసీని ప్రభుత్వం ప్రకటించింది.

**ప్రాథమిక రంగ మిషన్:**

వ్యవసాయం, అనుబంధ రంగాలను రూపాంతీకరణ చేయడానికి వీలుగా ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ, వృద్ధి మరియు మౌలిక సదుపాయాల వంటి ముఖ్యమైన రంగాలలో ఏడు మిషన్‌లను ఏర్పాటు చేసింది. వాటిలో ప్రాథమిక రంగ మిషన్ ఒకటి. దానిని ఈ కింది అంశాల కోసం ఉద్దేశించడమయింది.

అ) ప్రాథమిక రంగం యొక్క ఉత్పాదకతను పెంచడం.

ఆ) నీటి సంరక్షణ, సూక్ష్మ సాగునీటి ద్వారా కరవు ప్రభావాన్ని తగ్గించడం.

ఇ) వృథాను తగ్గించడానికి పంట కోత అనంతర నిర్వహణ.

ఈ) గుర్తించిన పంటల ప్రాసెసింగ్, విలువ చేకూర్చు సామర్థ్యం, సప్లై చైనును ఏర్పాటు చేయడం.

ఈ మిషన్‌లో ఇక్రిశాట్ విజ్ఞాన భాగస్వామిగా ఉంది.

**వ్యవసాయ విస్తరణను పటిష్టపరచడం :**

రైతాంగానికి సమర్థవంతమైన విస్తరణ సౌలభ్యాన్ని కల్పించడానికి, ఆదర్శ రైతులలో ఎక్కువ మందికి అర్హత లేనందువల్ల, రైతులకు అవగాహన కల్పించడానికి అవసరమైన విజ్ఞానం లేనందువల్ల ఆదర్శ రైతుల స్థానంలో 6,345 మంది అర్హత కలిగిన మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల (ఎంపిఇఓలు) ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పొలం పిలుస్తోంది కార్యక్రమం :**

పరిశోధన, విస్తరణ ఫలితాలను రైతుల ముంగిట్లోకి తీసుకొని వెళ్లి ఇబ్బందులను పరిష్కరించడానికి వీలుగా, రోజుకు రెండు గ్రామాలకు వర్తింపచేస్తూ వారంలో రెండు రోజుల (ప్రతి మంగళవారం, బుధవారం) పాటు శాస్త్రవేత్తలతోపాటుగా వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల క్షేత్ర స్థాయి అధికారుల బృందాలను నియమించడం ద్వారా "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2014 ఖరీఫ్ కాలంలో 124 మహిళా రైతులతో కలుపుకొని 8,13,244 రైతులకు వర్తింపచేస్తూ 21,724 గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 2014-15 రబీ కాలంలో 1,55,543 మంది రైతులకు వర్తింపచేస్తూ

5,241 గ్రామాలలో 2014 నవంబరు 25వ తేదినుండి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

**భూ చేతన కార్యక్రమం :**

జింక్, బొరాన్, సల్ఫర్, ఐరన్ వంటి సూక్ష్మ, అనుషంగిక పోషకాల లోపల అధిక స్థాయిలో ఉంది. పంట దిగుబడులపై సూక్ష్మ పోషకాల ప్రభావంపై రైతులలో అవగాహన కల్పించడానికిగాను, శాఖ ఈ పోషకాలను సబ్సిడీపై సరఫరా చేస్తూ భూ చేతన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**రైతు సాధికార సంస్థ :**

రైతుల వేదనలు, దురవస్థలను, అసంఖ్యాక రైతు ఆత్మహత్యలను చూసిన తరువాత, ఆంధ్రప్రదేశ్ వైభవాన్ని పునరుద్ధరించడానికి, ఈ కింది ఉద్దేశంతో రైతు సాధికార సంస్థ ద్వారా సమగ్రమైన విధానపర సంస్కరణలను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(i) వ్యవసాయ రంగానికి అత్యధిక ఉత్పాదకతను, విలువ చేకూర్చుటకు దారి తీసేట్టి రైతుల సంక్షేమం, అభివృద్ధి, సామర్థ్యం పెంపు అంశాల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణకు బాధ్యత వహించే ఒక ఏకీకృత సాధికారత సంస్థను సమకూర్చడం.

(ii) ఆర్థిక మద్దతు, సాంకేతిక సహాయం, సాంకేతిక విజ్ఞానం బదిలీ, వ్యవసాయ రుణ విముక్తి అంశాలకే పరిమితం చేయకుండా విలువ చేకూర్పు, ఉత్పాదకత పెంపుకు దోహదపడే వ్యవసాయ, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, పశుగణ సంపద, మత్స్య పరిశ్రమ, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, అనుబంధ రంగాల వైవిధ్యీకరణ, తీవ్రతరం చేయడంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు సాధికారతను కల్పించేట్టి ఇతర జోక్యాలతోపాటు వివిధ చర్యలు, కార్యకలాపాలను చేపట్టడం.

(iii) ప్రభుత్వం, ఇతర ఏజెన్సీల నుండి నిధులను స్వీకరించడం.

(iv) బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి వనరులను సమీకరించడం.

**సూక్ష్మ సాగునీరుపై కేంద్రీకరణ :**

అత్యధిక నీటి వినియోగం సమర్థతను సాధించడానికి, దీర్ఘకాలికంగా కరవుకు ప్రభావితమవుతున్న ప్రాంతాలను కరవు నుండి తట్టుకునేలా చేయడానికి, సూక్ష్మ సాగునీటికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. సూక్ష్మ సాగునీరు ద్వారా అనంతపురం జిల్లాలోని

బావుల కింద గల మొత్తం ప్రాంతాలను, పశ్చిమగోదావరి జిల్లాలోని ఎగువ భూములకు వర్తింపు చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది.

**వ్యవసాయ ప్రాసెసింగ్, విలువ చేకూర్పుపై కేంద్రీకరణ :**

వ్యవసాయ ప్రాసెసింగ్, శీతల గిడ్డంగుల ద్వారా విలువ చేకూర్చి రైతులకు అధిక ఆదాయాన్ని వచ్చేలా చూడటం ఒక ముఖ్యమైన వ్యూహంగా ఉంది.

**మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు :**

నిల్వ, కొనుగోలు సదుపాయాలపై దృష్టి సారించడమవుతుంది. మార్కెట్లను ఆధునీకరించకుండా, ఏకీకృత సప్లై లైనును అభివృద్ధిపర్చడం, ఆన్‌లైను ఎన్‌సిడిఎక్స్ టెర్మినళ్లను ప్రవేశపెట్టడం ద్వారా రైతులు ఉత్పత్తికి మంచి ధరను పొందగలుగుతారు.

**నాణ్యమైన విద్యుత్ సరఫరా :**

క్రమానుగత, క్రమబద్ధ పర్యవేక్షణ ద్వారా మా ప్రభుత్వం గడిచిన 7 నెలల కాలంలో వ్యవసాయ, ఇతర రంగాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా ఉండేలా చూడగలిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసి రైతులకు కష్టాన్ని తగ్గించి, ఈ రంగాల ఉత్పత్తిని తుదిగా రైతుల ఆదాయాన్ని మెరుగుపరుస్తుంది.

**ఎన్‌ఆర్ఇజిఎస్‌తో ఏకీకరణ :**

కార్మిక ప్రాధాన్యతా వ్యవసాయ కార్యకలాపాలను చేర్చడానికి వీలుగా రెండు రంగాల మధ్య సమష్టితత్వాన్ని సాధించడానికి ఈ కార్యకలాపాలను ఎన్‌ఆర్ఇజిఎస్ కార్యక్రమంలో ఏకీకృతం చేయడమయింది.

**వ్యవసాయ యాంత్రీకరణపై కేంద్రీకరణ :**

వ్యవసాయ నిర్వహణల సమర్థతను మెరుగుపరచి, సాగువ్యయాన్ని తగ్గించడం ద్వారా ఉత్పాదకతను పెంచడం కోసం వ్యవసాయ యాంత్రీకరణను ఈ ప్రభుత్వం పెద్దఎత్తున అభివృద్ధిపరచింది. చిన్న, సన్నకారు రైతుల చేరువలో అధిక వ్యయమయ్యే మెరుగైన వ్యవసాయ యంత్రాలను అందుబాటులో ఉంచడానికి సంప్రదాయక కస్టమ్ హైరింగ్ సెంటర్లను అభివృద్ధిపర్చడమవుతున్నది. ఎఫ్ఎక్యూ ప్రమాణాలను నెరవేర్చడానికి ఫలసాయాన్ని డ్రై చేయడానికి రైతులకు సౌలభ్యాన్ని కల్పించేందు కోసం ఎఎంసిలలో ప్యాడీ డ్రైయర్స్‌లను నెలకొల్పడమవుతుంది. 50 శాతం నుండి 75 శాతానికి సబ్సిడీని పెంచడమయింది. హార్వెస్టర్స్‌పై ఇచ్చిన సబ్సిడీని ఒక్కో యూనిట్ కు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడమయింది.

ఈ చర్యలన్నీ వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఉత్పాదకతను పెంచి, రైతుల ఆదాయాన్ని సంక్షేమాన్ని పెంచుతుంది.

**కరవు :**

2014 నైరుతి రుతుపవనాల కాలంలో (1-6-2014 నుండి 30-09-2014 వరకు) (–) 32 శాతం లోటుతో సాధరణ వర్షపాతం 554.1 మిల్లీమీటర్లకుగాను రాష్ట్రంలో 375.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. అదేరీతిగా, తత్సమాన కాలానికి గత సంవత్సర కాలంలో (2013) (–)7 శాతం వ్యత్యాసంతో 514.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది.

2014 నైరుతి రుతుపవనాల కాలంలో (జూన్ నెల 1వ తేదీ–సెప్టెంబరు 30వ తేదీ) రాష్ట్రంలో 668 మండలాలకు గాను 541 మండలాలలోలోటు వర్షపాతం నమోదైంది. జిల్లాల వారీగా మండలాల జాబితాను క్రింద పేర్కొనడమయింది.

వర్షపాతానికి అనుగుణంగా జిల్లాల వారీగా మండలాల స్థితి
(1-6-2014 నుండి 30-09-2014)

| వరుస సంఖ్య | జిల్లా | మండలాల సంఖ్య | మండలాల సంఖ్య | | |
|---|---|---|---|---|---|
| | | | అత్యల్ప | లోటు | అత్యల్ప లోటు మొత్తం (4+5) |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | శ్రీకాకుళం | 38 | 0 | 12 | 12 |
| 2. | విజయనగరం | 34 | 0 | 10 | 10 |
| 3. | విశాఖపట్టణం | 43 | 2 | 21 | 23 |
| 4. | తూర్పుగోదావరి | 60 | 7 | 51 | 58 |
| 5. | పశ్చిమగోదావరి | 46 | 2 | 43 | 45 |
| 6. | కృష్ణా | 50 | 4 | 43 | 47 |
| 7. | గుంటూరు | 57 | 10 | 42 | 52 |
| 8. | ప్రకాశం | 56 | 11 | 41 | 52 |
| 9. | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు | 46 | 8 | 29 | 37 |
| 10. | చిత్తూరు | 66 | 12 | 45 | 57 |
| 11. | వైఎస్ఆర్ కడప | 51 | 12 | 37 | 49 |
| 12. | అనంతపురం | 63 | 21 | 36 | 57 |
| 13. | కర్నూలు | 54 | 4 | 38 | 42 |

| | | | | |
|---|---|---|---|---|
| మొత్తం | 664 | 93 | 448 | 541 |

ఆంధ్రప్రదేశ్‌లోని 664 మండలాలకుగాను, 12 అధిక, 111 సాధారణ, 448 లోటు, 93 అత్యల్ప వర్షపాత మండలాలుగా వర్గీకరించడమయింది.

541 మండలాలలో లోటు వర్షపాతం దృష్ట్యా, (లోటు 448, అత్యల్ప 93), నిర్ధారిత కరవు ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, 2014 ఖరీఫ్ కాలంలో కరవు ప్రభావిత మండలాలుగా ప్రకటించడం కోసం సవివరమయిన ప్రతిపాదనలను పంపాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను కోరడమయింది.

సమాధానంగా, ఆంధ్రప్రదేశ్ కరవు ప్రకటన నియమ సంపుటి ప్రకారం అన్ని జిల్లాల కలెక్టర్లు కరవు ప్రతిపాదనలను దాఖలు చేశారు. అందులో ఈ కింది నాలుగు జిల్లాల కలెక్టర్లు కరవు పీడిత మండలాలు ఏమీ లేవని ప్రకటించారు.

1. శ్రీకాకుళం
2. విజయనగరం
3. తూర్పు గోదావరి
4. కృష్ణా

కమిటీ 09-12-2014 తేదీన సమావేశమై పై ప్రతిపాదనలను పరిశీలించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఏపిఎస్ఆర్ఏసి మొదలగు నిబంధనల ప్రకారం వర్షపాతం డేటా, పంటలు వేసిన విస్తీర్ణం, ఎన్‌డివిఐ, ఎంఎఐ, వర్షాభావ పరిస్థితులననుసరించి పై ప్రతిపాదనలను విశ్లేషించాలని నిర్ణయించడమయింది.

ఆ ప్రకారంగా, కలెక్టర్లుచే ప్రతిపాదించబడిన మండలాల సవివర విశ్లేషణ, అర్హత ప్రకారం, ఈ కింది జిల్లా వారీగా 226 మండలాలను జాబితాపరచి 17-12-2014 తేదీగల రెవెన్యూ(డిఎం) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.17 ద్వారా ఉత్తర్వులను జారీ చేయడమయింది. సంక్షిప్తి ఈ క్రింది విధంగా ఉంది.

| వరుస సంఖ్య | జిల్లా | కరవు ప్రభావిత ప్రాంతాలుగా అర్హత గల మండలాలు |
|---|---|---|
| 1. | అనంతపురము | 59 |
| 2. | వైఎస్ఆర్ కడప | 48 |
| 3. | కర్నూలు | 12 |
| 4. | ప్రకాశం | 54 |
| 5. | చిత్తూరు | 42 |

| | | |
|---|---|---|
| 6. | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు | 7 |
| 7. | గుంటూరు | 4 |
| | మొత్తం | 226 |

ప్రతికూల సీజనల్/కరవు పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలను తీసుకోవడమవుతున్నది.

## చేపట్టిన చర్యలు

**1. వ్యవసాయంః**

లోటు వర్షపాతం దృష్ట్యా, వ్యవసాయ శాఖ ఖరీఫ్-2014 సీజనులో ఆగంతుక ప్రణాళికను రూపొందించి, మొక్కజొన్న, కందులు, ఉలవ, జొన్న, శనగలు, పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, ఆముదం, నువ్వులు, వేరుశనగ, ధాన్యం (స్వల్ప కాలావధి) రాగి, రాజ్మా వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయవలసిందిగా రైతులకు సూచించడమైనది.

**ఆగంతుక ప్రణాళికః**

వాతావరణ పరిస్థితుల యొక్క అస్థిరత ప్రభావాన్ని కనిష్టతరం చేసే లక్ష్యంతో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను సంప్రదించి వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుల నుండి అందిన జిల్లా ఆగంతుక ప్రణాళికల ఆధారంగా, అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సకాలంలో సరఫరా చేసే ఏర్పాటుకోసం 2014 ఖరీఫ్ కాలానికి ఆగంతుక ప్రణాళికను రూపొందించడమయింది.

కంటింజెన్సీ క్రాపింగ్‌లో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లోని 8 జిల్లాలలో అంటే అనంతపురం, వై.ఎస్.ఆర్.కడప, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో రూ.605.87 లక్షల సబ్సిడీతో 1,08,375 హెక్టార్ల విస్తీర్ణాన్ని వర్తింపు చేయడం ద్వారా 21,675 క్వింటాళ్ల పప్పుధాన్యాలు, జొన్న విత్తనాలను సరఫరా చేయడం జరిగింది.

**2. ఉద్యానవన పంటలుః**

2013వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధారణంగా 81,476 హెక్టార్ల విస్తీర్ణంలో నాట్లు వేసిన దానికి ప్రతికూలంగా, వర్షాలు రావడంలో ఆలస్యం కారణంగా 2014 ఖరీఫ్ కాలంలో (20-08-2014 నాటికి) 78,274 హెక్టార్ల విస్తీర్ణంలో కూరగాయలను వేయడమయింది. వర్షపాతం తక్కువగా ఉండటం కారణంగా, గత సంవత్సరంతో పోల్చినపుడు

నాట్లు వేసిన ప్రాంతం తక్కువగా ఉన్నది. అయినప్పటికీ, నర్సరీలను పెంచడమయింది. పంటలు నర్సరీ దశలో ఉన్నాయి. విపత్తు ఆగంతుక ప్రణాళికా చర్యగా ఒక లక్ష కూరగాయల మినీ కిట్‌లను పంపిణీ చేసే ప్రక్రియ జరుగుతున్నది.

### 3. త్రాగునీటి సరఫరాః

ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో త్రాగునీరు స్థితిని నిశితంగా పర్యవేక్షించడం జరుగుతున్నది. తదానుసారంగా జిల్లాలలో తాగునీటి సమస్యను తగ్గించడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది.

#### (అ) గ్రామీణ నీటి సరఫరాః

గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను తగ్గించే క్రమంలో రాష్ట్రంలోని 13 జిల్లాలకుగాను 7 జిల్లాలలోని 617 జనావాసాలకు తాగునీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

(అనంతపురము-313 జనావాసాలు, చిత్తూరు-33 జనావాసాలు, వైఎస్ఆర్ కడప-164 జనావాసాలు, కృష్ణా-1 జనావాసం, కర్నూలు-2 జనావాసాలు, నెల్లూరు-36 జనావాసాలు, ప్రకాశం-16 జనావాసాలు).

ఇంకనూ 116 జనావాసాలలో తాగునీటిని సరఫరా చేయడం కోసం 117 ప్రైవేటు వనరులను కూడా అద్దెకు తీసుకోవడమయింది. (అనంతపురం-9 జనావాసాలు, చిత్తూరు-4 జనావాసాలు, వైఎస్ఆర్ కడప-101 జనావాసాలు, ప్రకాశం-2 జనావాసాలు).

తాగునీటి ఎద్దడిని తగ్గించడానికి, 16-05-2014వ తేదీ గల రెవెన్యూ (డి.ఎం.II) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.143 ద్వారా జిల్లా కలెక్టర్లకు రూ.17.55 కోట్లను విడుదల చేయడమయింది.

అంతేగాక, 2014, మే నుండి 2014, సెప్టెంబరు వరకు చేపట్టిన పనుల కోసం పెండింగులో ఉన్న రవాణా బిల్లులను చెల్లించడానికి మరియు 2014, అక్టోబరు నుండి 2015, జూన్ వరకు కరవు తరహా స్థితి ఉన్న కాలంలో చిత్తూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో తాగునీటిని సరఫరా చేసే నిమిత్తం అయిన వ్యయాన్ని భరించడానికి రాష్ట్ర విపత్తు స్పందన నిధి(ఎస్‌డిఆర్ఎఫ్) నుండి రూ.24.78 కోట్లు (ఇరవై నాలుగు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షలు మాత్రమే) మొత్తాన్ని విడుదల చేయడం కోసం ప్రభుత్వం 26-11-2014 తేదీగల రెవెన్యూ

(డిఎం.II) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.291 ద్వారా పరిపాలక మంజూరు ఉత్తరువులను జారీ చేసింది.

### ఆ) పట్టణ నీటి సరఫరాః

ప్రతికూల రుతుపవన పరిస్థితులననుసరించి, పట్టణ నీటి సరఫరా శాఖ ఈ క్రింద వివరించినట్లుగా తాగునీటిని సమకూర్చడమవుతున్నదిః

110 పట్టణ స్థానిక సంస్థ(యుఎల్‌బి) లన్నింటిలో నీటి సరఫరాను అందించే కాల వ్యవధి ఈ కింది విధంగా ఉందిః

| | |
|---|---|
| రోజుకు ఒకసారి | ః 67 యుఎల్‌బిలు |
| రెండు రోజులకొకసారి | ః 35 యుఎల్‌బిలు |
| మూడు రోజులకొకసారి | ః 7 యుఎల్‌బిలు |
| నాలుగు రోజులకొకసారి | ః 1 యుఎల్‌బిలు |

పట్టణ స్థానిక సంస్థలలో (జివిఎంసి, విఎంసిలు మినహా) తాగునీటి కొరతను తగ్గించడానికి 16-05-2014 తేదీగల రెవెన్యూ (డిఎం. II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.144 ద్వారా జిల్లా కలెక్టర్లకు రూ.17.34 కోట్లను విడుదల చేయడమయింది.

### 4. 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనం సరఫరా – పశుసంవర్ధక శాఖః

నైరుతి రుతుపవనాలలో లోటు వర్షపాతం కారణంగా, పంట విత్తన విస్తీర్ణం గణనీయంగా తగ్గనప్పటికీ పశుగణానికి పశుగ్రాసం లభ్యతపై ప్రభావం పడింది.

75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడం ద్వారా వ్యక్తిగత రైతుల ద్వారా పశుగ్రాస సాగును పెద్దఎత్తున ప్రోత్సహించడమేగాక, 100 శాతం సబ్సిడీపై చెరువుగట్లు వంటి సామాజిక భూములలో పశుగ్రాససాగును ప్రోత్సహించడం ద్వారా పశుగ్రాససాగును పెంపొందించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంది.

**సహాయక చర్యలుః**

- చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడమయింది. పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడానికి ఇప్పటివరకు రూ.6.30 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.
- వ్యక్తిగత రైతుల ద్వారా పశుగ్రాససాగు క్రింద 35,000 హెక్టార్లకు వర్తింపచేస్తూ (17,500 క్వింటాళ్లు) పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడమయింది.

- రాబోయే మూడు నాలుగు నెలలలో డిఎం ప్రాతిపదికపై అంచనా వేసిన పశుగ్రాస దిగుబడి 3.50 ఎల్ఎంటిలు ఉండవచ్చని ఆశించడమయింది.
- 3600 పశుగ్రాస విత్తనాలను ఆపద్ధర్మ నిల్వగా పశు వైద్య సంస్థల వద్ద ఉంచడమయింది.
- పశుగ్రాస వృథాను కనిష్టతరం చేయడానికి రూ.1.43 కోట్ల వ్యయంతో 50 శాతం సబ్సిడీపై రైతులకు 2 హెచ్‌పి విద్యుత్తుతో పనిచేసే 525 చాఫ్ కట్టర్లను పంపిణీ చేయడమయింది.
- జిల్లా యంత్రాంగం సహాయంతో పశుగణానికి రక్షిత తాగునీటిని సమకూర్చడానికి గ్రామాలలో ప్రస్తుతమున్న తాగునీటి తొట్టెలను వినియోగించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్లను ఆదేశించడమయింది.

**పశుగ్రాస కొరతను తీర్చడానికి కార్యాచరణ ప్రణాళికః**

- పశుగ్రాస అభివృద్ధి కింద 1,25,000 ఎకరాలకు వర్తింపచేయడానికి వివిధ పథకాల కింద సబ్సిడీపై 20,000 క్వింటాళ్ల పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది. ఇది అంచనా వేసిన పశుగ్రాస దిగుబడి 5.00 ఎల్ఎంటిలు ఉండవచ్చని ఆశించడమయింది.
- పశు శిబిరాలను నిర్వహించడం కోసం అనువైన ప్రాంతాలను కూడా గుర్తించడమయింది.
- 2014-15 ఆర్‌కెవివై క్రింద పశుగ్రాస అభివృద్ధికోసం రూ.3.00కోట్లను ప్రత్యేకించడమయింది.
- పశుగ్రాసం మిగులు ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువత ప్రమేయంతో మిగులు ప్రాంతాల నుండి లోటు ప్రాంతాలకు పశుగ్రాసం రవాణా చేసే కార్యకలాపాల్ని ప్రోత్సహించాలని ప్రణాళికను రూపొందించడమయింది.

MR.SPEAKER: Yes, Jaganmohan Reddy Garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, రైతుల రుణ మాఫీ, డ్వాక్రా సంఘాల రుణ మాఫీకి సంబంధించిన అంశాలలో మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని గట్టిగా అడగదలచుకున్నాను. మీరు వాగ్దానం చేసింది ఏమిటి, ఇవాళ చేస్తున్నదేమిటని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మార్చి 31, 2014 నాటికి రాష్ట్రంలో రూ.87,612కోట్ల రైతు రుణాలు, రూ.14,204కోట్ల డ్వాక్రా సంఘాల రుణాలున్నాయని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘం 184వ సమావేశంలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారి సమక్షంలో చెప్పడం జరిగింది. ఆ రెండు రుణాలు కలిపితే లక్షా రెండు వేల కోట్ల రుణాలున్నాయని, రైతులు, డ్వాక్రా సంఘాలు రుణాలు చెల్లించడం లేదని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘం రిపోర్టులోని 11, 12 పేజీలలో చాలా స్పష్టంగా ఉంది. Farmers are reluctant

to repay/renew the crop loans and other agricultural loans anticipating waiver. రాష్ట్రంలో మొత్తం లక్షా రెండు వేల రుణాలున్నాయని, రైతులు, డ్వాక్రా సంఘాలు రుణాలు చెల్లించకుండా మాఫీ అవుతాయని ఎదురుచూస్తున్నారని చెప్పారు. అదే సమావేశంలో ఒక అడుగు ముందుకు వేస్తే, as the loans are not being renewed, the farmers cannot be covered under the Crop Insurance Scheme". రైతులు, డ్వాక్రా సంఘాలు రుణాలను రెన్యూవల్ చేసుకోవడం లేదని, ప్రభుత్వమే రుణాలు చెల్లిస్తుందని ఎదురుచూస్తున్నారు కాబట్టి రుణాలు రెన్యూ కాకపోవడంతో వారికి పంటల బీమా కూడా వర్తించదని చెబుతున్నారు. The farmers are losing the benefit of interest subvention owing to non-repayment as subvention is linked to prompt repayment. రైతులందరూ రుణాలు చెల్లించడం లేదు కాబట్టి వారందరికీ ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న పావలా వడ్డీ కూడా వారికి రాదు, వారు రుణం చెల్లించనందున ఇక ముందు వారికి అపరాధ వడ్డీ పడుతుందని చెబుతున్నారు. The South-West monsoon is active in most parts of the State and Kharif Season is the most important season with 60-75% of lending under crop loans. The current imbroglio on repayment is likely to hamper the performance under agricultural lending, as crop loan disbursements during the current Kharif Season has almost come to a halt. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయానికి సంబంధించి రుణాలిచ్చే కార్యక్రమం చాలావరకు ఆగిపోయిందని ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన 184వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘం సమావేశంలో చెప్పారు. సెప్టెంబర్ 30వ తేదీన 186వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘంలో కూడా అవే పాయింట్స్ చెప్పారు. అందులో కూడా జూన్ 30వ తేదీ నాటికి వారు నిర్దేశించుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలు చెప్పారు కాబట్టి వాటి గురించి కూడా చెప్పాలి. 2014-15 సంవత్సరానికి ఖరీఫ్, రబీలకు సంబంధించి రూ.56,019కోట్లు వ్యవసాయ రుణాలను వార్షిక లక్ష్యంగా పెట్టుకున్నారు. కొంచెం సమయం తీసుకొని వారు నిర్దేశించుకున్న లక్ష్యాలు, అందించిన రుణాల వివరాలు తెలియజేస్తాను. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘం నిర్దేశించుకున్న లక్ష్యాలను మించి రుణాలు అందిస్తాయి. ఆ విధంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు, అందించిన రుణాల వివరాలను కొంచెం అవగాహన రావడంకోసం కొంత సమయం తీసుకొని తెలియజేస్తాను. 2011-12లో వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ రుణాలు రూ.31,877కోట్లు అందించాలని నిర్దేశించుకోగా ఇచ్చినది రూ.35,613కోట్లు. అంటే టార్గెట్‌కన్నా ఎక్కువగా ఇచ్చారు. అదే విధంగా 2012-13లో వ్యవసాయ రుణాల టార్గెట్ రూ.35,634 కోట్లు కాగా అందించినది రూ.50,060కోట్లు. 2013-14కు సంబంధించి వారి లక్ష్యం రూ.47,017కోట్లు కాగా వాస్తవంగా ఇచ్చింది రూ.49,774కోట్లు.

...

2014-15 సంవత్సరానికి ఇవ్వవలసిన వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.56,019 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక్కడే బాధనిపిస్తోంది. కారణమేమంటే రూ.56,019 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఖరీఫ్ అయిపోయే నాటికి బ్యాంకర్లు ఇచ్చింది రూ.7,263 కోట్లు మాత్రమే అని చెప్పడానికి నిజంగా బాధనిపిస్తోంది. ఇదే ప్రస్తావన కౌన్సిల్‌లో వచ్చింది. వ్యక్తులకందరికీ రుణాలు ఎందుకు తక్కువగా వచ్చాయంటే, రైతులందరూ రుణాలు

తక్కువ ఎందుకు తీసుకున్నారంటే కరువు వచ్చింది కాబట్టి రైతులు తక్కువ రుణాలు తీసుకున్నారని కొంత మంది మంత్రులు కౌన్సిల్‌లో అన్నారట. అధ్యక్షా, కరవుకి సంబంధించి నేను ఒక్క మాట మాట్లాడాలి. ఆ సంవత్సరం కరవు ఉంటుందని విత్తనం వేసేటప్పుడు ఏ రైతుకూ తెలియదు. ఈ సంవత్సరం చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి కరవు ఉంటుంది అనే సంగతి విత్తనం వేసేటప్పుడు ఏ రైతుకూ తెలియదు. విత్తనం వేసేటప్పుడు ఏ రైతు కూడా కరవు ఉండదనే వేస్తాడు. ఖరీఫ్‌లో ఒక్కసారి విత్తనాల సాగుని గమనిస్తే కాటన్, గ్రౌండ్‌నట్, మెయిజ్, ప్యాడీ, రెడ్‌గ్రామ్, షుగర్‌కేన్ అన్ని పంటలూ కలిపి 2013–14 సంవత్సరానికి 33,77,000 హెక్టార్లలో పంట వేస్తే అదే 2014–15 సంవత్సరానికి వచ్చేసరికి 34,44,000 హెక్టార్లలో రైతులు పంట వేసినట్లుగా కనిపిస్తోంది. అంటే రైతులందరూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం కాస్త ఎక్కువగానే విత్తనాలు వేసి లోన్లు మాత్రం బ్యాంకుల నుంచి తెచ్చుకోలేకపోయారు. ఎందుకంటే విత్తనం వేసే రోజుకి కరవు ఉంటుందనే సంగతి ఎవరికీ తెలియదు. కాబట్టి ఖచ్చితంగా విత్తనం వేసిన వాళ్లు బ్యాంకులకి పోతారు. మామూలుగా లోన్లు తెచ్చుకుంటారు.

రబీలో ఒక్కసారి గమనించినట్లయితే 2013 లో 11.52 లక్షల హెక్టార్లలో విత్తనం వేస్తే 2014–15 సంవత్సరానికి సంబంధించి తేది.17.12.2014 నాటికి 11.13 లక్షల హెక్టార్లలో విత్తనం వేసినట్లుగా కనిపిస్తోంది. అంటే విత్తనం వేసే దాంట్లో పెద్ద తేడా లేదు, కానీ బ్యాంకుల దగ్గరికి వెళ్లి రైతులు రుణాలు తీసుకోలేని పరిస్థితి క్లియర్‌గా కనిపిస్తోంది. బాధ ఎందుకనిపిస్తోందంటే రూ.56,000 కోట్లు వ్యవసాయనికి ఇవ్వాల్సిన రుణాలుగా లక్ష్యం పెట్టుకుంటే రైతులకు ఖరీఫ్‌కి, రబీకి రెండింటికి కలిపి పట్టుమని పది, పదకొండు వేల కోట్ల రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఇవాళ ఈ వ్యవసాయ పరిస్థితి దిగజారిందంటే ఆ రైతులు ఆ బ్యాలెన్స్ రూ.46,000 కోట్లు బయట రెండు రూపాయలు, మూడు రూపాయల వడ్డీకి తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్న పరిస్థితి క్లియర్‌గా కనిపిస్తున్నది.

ఇదే రకంగా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సంబంధించి 2014–15 కి రూ.12,274 కోట్లు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లు టార్గెట్ పెట్టుకోగా 2014, నవంబరు నాటికి కేవలం రూ.2,179 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే ఎక్కడ పన్నెండు వేల కోట్ల రూపాయలు, ఎక్కడ రెండు వేల కోట్ల రూపాయలు అన్న విషయాన్ని ఒక్కసారి ఆలోచన చేయాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ వ్యవస్థని పూర్తిగా కుప్పకూల్చిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, ఇది 186వ ఎస్ఎల్‌బీసీ సమావేశానికి సంబంధించిన పేపరు (పేపరు చూపిస్తూ). అంటే సెప్టెంబరు, 30వ తేదీన జరిగిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో నిజంగా రైతులు రుణాలు కట్టలేక, అవి కట్టని కారణంగా వడ్డీ ఏ స్థాయికి పెరిగిందని చెప్పే స్టేట్‌మెంటు. 186 వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో అంటే తేదీ 30.06.2014న బ్యాంకర్లు చంద్రబాబునాయుడు గారికి

ఇచ్చిన పేపరు. ఈ పేపరు ప్రకారం చూస్తే మొత్తం వ్యవసాయ రుణాలు రూ.94,937 కోట్లకు ఎగబాకాయి. అంటే ఇంతకు ముందు రూ.87,000 కోట్లు ఉన్నది రూ.94,937 కోట్లకు ఎగబాకినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. దాంట్లో భాగంగానే వాళ్లు ఎన్ని అకౌంట్స్ ఉన్నాయో క్లియర్‌గా రిసిచ్చారు. కోటి పద్నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల అకౌంట్లు ఉన్నట్లుగా అందుకు గాను రూ.94,937 కోట్లకు ఎగబాకినట్లుగా క్లియర్‌గా కనిపిస్తోంది under the caption "Over dues/NPAs under Agricultural Sector as on 30.06.2014. 186వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చిన పేపరు ఇది.

అధ్యక్షా, అసలు ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు గారు చెప్పిందేమిటి, చేసిందేమిటి అన్నది ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు ముందు రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టిన తరువాత.....

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఆ కార్యక్రమం పూర్తి చేసి అక్కడ ఓట్లు వేసి మొట్టమొదట అక్కడ ఓటు వేసిన వ్యక్తిని, నేనే అక్కడ ఓటు వేశాను అని చెప్పిన వ్యక్తిని ఇక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షుగర్ మిల్స్‌కు సంబంధించిన రీఆర్గనైజేషన్ కమిటీలో సభ్యునిగా కూడా వేశారు. నామా నాగేశ్వరరావు గారిని ఎందుకు నియమించారో ఒకసారి అడగండి. ఆ కార్యక్రమం అయిపోయిన తరువాత మార్చి, 31వ తేదీన చంద్రబాబు నాయుడు గారు రెండు మేనిఫెస్టోలు ఇచ్చారు. సీమాంధ్ర మేనిఫెస్టో, తెలంగాణ మేనిఫెస్టో అని రెండు మేనిఫెస్టోలు వేశారు. వ్యవసాయ రుణాల గురించి చంద్రబాబు నాయుడుగారు ఏమి చెప్పారంటే వ్యవసాయ రుణాల మాఫీపై తొలి సంతకం అన్నారు. "అందుకే తెలుగుదేశం పార్టీ వ్యవసాయ రుణాలను మాఫీ చేసేందుకు నిర్ణయించింది. పార్టీ అధికారంలోకి రాగానే రైతుల రుణ మాఫీపై మొట్టమొదటి సంతకం చేస్తాం. రుణ మాఫీపై వ్యవసాయ రంగానికి కేవలం కొంత ఉపశమనం మాత్రమే" అని మేనిఫెస్టోలో రాశారు. అదే విధంగా డ్వాక్రా అక్క చెల్లెమ్మల గురించి చంద్రబాబు నాయుడు గారు "డ్వాక్రా రుణాలన్నీ మాఫీ" అని మేనిఫెస్టోలో చెప్పారు. అధ్యక్షా, అంతటితో ఆగిపోలేదు. మరలా తేదీ.11.04.2014న మేనిఫెస్టో డిక్లేర్ చేసిన తరువాత ఏప్రిల్ పదకొండున ఈ.సీ.కి లెటర్ రాశారు. ఈసీకి లెటర్ రాసిన తరువాత కూడా చంద్రబాబు నాయుడు గారు ఇక్కడేమన్నారంటే "Telugu Desam Party President, Sri Nara Chandrababu Naidu has announced loan waiver scheme to farmers and DWCRA Groups. These promises were also included in the manifesto accordingly. Further, it is submitted that the TDP will ensure the implementation of its promises and the financial implications of these promises were taken note of. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద పూర్తి అవగాహన ఉన్న తరువాత మాత్రమే ఈ మేనిఫెస్టోలో పెట్టాము, ఇవన్నీ పూర్తి చేస్తామని రాసిన లేఖ.

...

అధ్యక్షా, ప్రతి ఇంటికీ, ప్రతి గడపకూ తిరిగారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి గడపకు తిరిగి, టీవీలను ఆన్ చేస్తే కనిపించే ప్రకటనలు ఈ విధంగా ఉన్నాయి. ఈ రకంగా చంద్రబాబు నాయుడు గారు సంతకం పెట్టి, ఇటువంటి కరపత్రాలను ప్రతి ఇంటికీ కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పంచడం జరిగింది. ఎక్కడ చూసినా వాళ్లు చెప్పిన మాటల్లో ఒక్కటే బలపడుతుంది. దేశం బాగుండాలంటే రైతులు బాగుండాలి, అందుకే రైతుల రుణమాఫీ ఫైలు పైన మొట్టమొదటి సంతకం చేస్తాను. ప్రతి కుటుంబం బాగుండాలి, నా అక్క చెల్లెమ్మలు ఆర్థికంగా బలపడాలి, అందుకోసం డ్వాక్రా సంఘాల రుణాలను పూర్తిగా రద్దు చేస్తాం. ఇంకా చాలా అంశాలు ఉన్నాయి. జాబు కావాలంటే బాబు రావాలి. ఉపాధి దొరికేంతవరకు రెండు వేల రూపాయల నిరుద్యోగ భృతిని చెల్లిస్తామని ఈ విధంగా రకరకాలుగా చెప్పారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రమాణస్వీకారం చేసే రోజున ఒక ప్రకటన చేశారు. ఇది ప్రభుత్వం చేసిన ప్రకటన, పార్టీ ప్రకటన కాదు. ఒక స్థాయి దాటి ప్రభుత్వం చేసిన ప్రకటన ఇది. ఈనాడు దిన పత్రికకు ఇచ్చిన ప్రభుత్వ ప్రకటన. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే రోజున ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటన. ఈ ప్రకటనలో మొట్టమొదటి పాయింట్ – వ్యవసాయ రుణాల రద్దు అన్నది అయితే డ్వాక్రా రుణాల రద్దు అనేది రెండో పాయింటుగా కనిపిస్తోంది.

(అంతరాయం)

నేను ఇక్కడ తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని ఒక్క మాట అడగదల్చుకున్నాను. ఏ ఒక్క రోజైనా ఎన్నికలకు ముందు ఒక్క మీటింగులోనైనా, ఎక్కడైనా కనీసం ఒక్క చోటైనా, కుటుంబానికి ఒక రుణం మాత్రమే ఇస్తామనిగానీ, ఒక బ్యాంకునే పరిగణనలోనికి తీసుకుంటామని గానీ, వ్యవసాయ రుణాలు కానేకాదు పంట రుణాలను మాత్రమే మేము పరిగణనలోనికి తీసుకుంటామనిగానీ, ఉద్యానవన పంటలను పరిగణనలోనికి తీసుకోబోమని గానీ ఎక్కడైనా, ఒక్కరోజైనా, ఒక్క మీటింగ్‌లోనైనా మీరు చెప్పారా అని అడుగుతున్నాను. కేవలం ఒకటిన్నర లక్షకే పరిమితం చేస్తామని గానీ, ఆ ఒకటిన్నర లక్షను ఇచ్చేందుకు కూడా రకరకాల పరిమితులను పెట్టి ఇస్తామని గానీ, ఆ రకరకాల పరిమితుల్లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వంటి పరిమితులు ఉంటాయని ఎప్పుడైనా చెప్పారా అని అడుగుతున్నాను.

ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ గురించి బహుశా ఇంతకు ముందు ఎవరూ విని ఉండరేమో గానీ, ఇంతకు ముందు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అంటే రుణాలను ఇవ్వడానికి అనుకునే వారు, కానీ ఇవాళ మాత్రం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనేది ఎంత భయం పుట్టిస్తుందంటే, రుణాలను కత్తిరించేందుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఉపయోగపడేలా ఈరోజు పరిస్థితి తయారైయ్యింది. లక్షన్నరకే కట్టడి చేస్తామని ఇంతకు ముందు ఏరోజైనా మీరు చెప్పారా? ఆ లక్షన్నరను కూడా విపరీతమైన ఆంక్షలతో మేము మంజూరు చేస్తాం, కుటుంబానికి ఒక్కటే అంటూ స్కేల్ ఆఫ్

ఫైనాన్స్‌తో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో ముడిపెడతామని, ఒకే బ్యాంకుకు పరిమితం చేస్తామని ఏ ఒక్కరోజైనా, ఒక్క మీటింగులోనైనా మీరు చెప్పారా అని తెలుగుదేశం పార్టీని అడుగుతున్నాను. ఏరోజైనా చంద్రబాబునాయుడు గారు అందరికీ కాదని కొందరికే దీనిని వర్తింపజేసే విధంగా ఇలా ముడిపెడతారని ఎప్పుడైనా చెప్పారా అని అడుగుతున్నాను.

ఈ విధంగా మీరు కొంత డబ్బే ఇస్తారని, అది వడ్డీలకు కూడా సరిపోదని, అది కూడా అయిదు సంవత్సరాల్లో ఇస్తారని, ఎప్పుడైనా ఒక్క మీటింగులోనైనా మీరు చెప్పారా అని అడుగుతున్నాను. రూ.87 వేల కోట్లకు పైగా ఉన్న రైతు రుణాల మీద ఒక్క వడ్డీనే 14 శాతం చొప్పున రూ.12 వేల కోట్లకు పైగా ఉందంటే, అటువంటి పరిస్థితుల్లో ఈరోజు కేవలం రూ.4,644 కోట్లను కేటాయించి, అది వడ్డీకి కూడా సరిపోని విధంగా మీ కేటాయింపులు వ్యవసాయ రంగం మొత్తాన్ని భ్రష్టు పట్టించే విధంగా కనిపిస్తోందని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

వ్యవసాయ రంగానికి రూ.56 వేల కోట్ల రుణాలను క్రెడిట్ ప్లాన్ ప్రకారం బ్యాంకులు అందించాల్సి ఉండగా, పట్టుమని రూ.10 వేల కోట్లు కూడా రైతులకు అందని పరిస్థితులు ఉంటే, ఆ మిగిలిన రూ.46 వేల కోట్లను రైతులు రెండు రూపాయలు, మూడు రూపాయల చొప్పున వడ్డీలకు తెచ్చుకునే అన్యాయమైన పరిస్థితుల్లోకి వ్యవసాయం దిగజారిపోయిన పరిస్థితి ఈరోజున కనిపిస్తోంది. రుణాలను మాఫీ చేస్తున్నారా? లేక రైతులను రుణగ్రస్తులను చేస్తున్నారా అని ఒక్కసారి ఆ రైతులను అడగండి. నేను ఇప్పటికీ కూడా అడుగుతున్నాను. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఇప్పటికి ఏడు నెలలు అవుతుంది. కనీసం ఇప్పటికైనా చంద్రబాబునాయుడుగారి నోట ఎంత రుణాన్ని మాఫీ చేస్తున్నారనే మాట ఇప్పటికైనా ఆయన చెబుతున్నారా అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్తించసాగారు)

ఎంత రుణం మాఫీ చేస్తున్నారనే విషయాన్ని ఎందుకు దాస్తున్నారో నాకు అర్థంకావడం లేదు.

(మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఈరోజు అవాస్తవాలన్నీ సభలో చెబుతున్నారు. కొన్ని వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉంది. ఈరోజు జగన్మోహన్‌రెడ్డి లాంటి తెలివైన నాయకుడు ఈ దేశంలో లేనట్లుగా ఆర్టికల్-360ని ఉపయోగించి రాష్ట్రాన్ని విడగొట్టమని సలహానిచ్చిన మహానుభావుడు ఎవరైనా ఉన్నారా అంటే అది జగన్మోహన్‌రెడ్డిగారే. ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు లక్షల కోట్ల ఆదాయం ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారు. అందులో ఒక లక్ష కోట్లను రైతులకు, మహిళలకు ఇవ్వాలని ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు హామీ నిచ్చారు. హామీనిచ్చిన తర్వాత జగన్మోహన్‌రెడ్డి గారి కుట్రవల్ల ఆయన సహకారంతో, రాష్ట్రం విడిపోయినప్పటికీ కూడా, చంద్రబాబునాయుడుగారు కట్టుబడి ఈ రాష్ట్రంలో రైతులు బాధలతో ఉన్నారు, డ్వాక్రా సంఘాల వారు ఇబ్బందుల్లో ఉన్నారు, వాళ్లకు సహాయం చేయాలని నాయకత్వ లక్షణాలతో కార్యక్రమం చేశారు. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారిని అడుగుతున్నాను. రైతుల రుణమాఫీ మీద మాట్లాడే నైతిక హక్కు వైఎస్ కుటుంబానికి లేదు. జగన్మోహన్‌రెడ్డికే కాదు, వైఎస్ కుటుంబానికే లేదు. మేము రైతు రుణమాఫీ చేస్తామంటే, ఇది సాధ్యం కాదని, అవకాశం లేదని చెప్పిన వ్యక్తులు ఈరోజు శాసనసభలో ప్రసంగాలు చేస్తుంటే చాలా బాధ అనిపిస్తోంది. ఈరోజు ఎంత దౌర్భాగ్యమంటే ఈ రాష్ట్రంలో ఒక ప్రతిపక్ష నాయకుడిగా నీవు ఉన్నావు. ఒక ప్రక్కన రాష్ట్రం విడిపోయి రూ.16 వేల కోట్లు అప్పుల్లో ఉంది. ఒక ప్రక్కన రాష్ట్రానికి రాజధాని లేదు. ఇన్ని లేకపోయినా సరే రైతాంగం, మహిళలు అర్థం చేసుకున్నారు. ఆరు మాసాల నుంచి గ్రామగ్రామానికి మేము తిరుగుతున్నా ఒక రైతు, ఒక డ్వాక్రా మహిళ కూడా మమ్మల్ని అడగలేదు. దానికి కారణమేమంటే చంద్రబాబునాయుడుగారు చేస్తారనే నమ్మకంతో, విశ్వాసంతో అడగలేదు. కానీ అవకాశం తీసుకొని ఈ రోజు తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ సభ ద్వారా నేనడుగుతున్నాను. మీ కుటుంబానికి గానీ, మీ పార్టీకి గానీ రుణ మాఫీ పైన మాట్లాడే నైతిక హక్కు లేదు. మీకు హక్కే లేదు.

...

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ భూమా నాగిరెడ్డి, జ్యోతుల వెంకట అప్పారావు (జ్యోతుల నెహ్రు), జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి గౌరు చరితా రెడ్డి తదితరులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారి ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు)

MR. SPEAKER: Please go back to your seats. Please go back. దయచేసి కూర్చోండి. అచ్చెన్నాయుడు గారు దయచేసి మీ ప్రసంగాన్ని ముగించండి. Please conclude your speech.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, రైతుల పైన, ప్రజల పైన, ప్రేమ, అభిమానముంటే దోచుకున్న లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి చెల్లించండి. దోపిడి చేసిన సొమ్మంతా సి.బి.ఐ. ఇ.డి. అటాచ్‌మెంట్ ద్వారా ప్రభుత్వానికి వెళ్లిపోతోంది. ఎప్పటికైనా సరే, నీవు

(ప్రతిపక్షనాయకుడైన శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారినుద్దేశించి) దోచుకున్నటువంటి డబ్బు రాష్ట్ర ప్రభుత్వానికిచ్చి తద్వారా రైతు రుణమాఫీకి సహకరించి, రైతుకు మేలు చేస్తే మిమ్మల్ని ఎవరైనా హర్షిస్తారు తప్ప, మరొకటి కాదు.

అధ్యక్షా, గతంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు రైతు రుణమాఫీకి వ్యతిరేకంగా మాట్లాడారు. రుణమాఫీ చేసినట్లైతే రైతులు పోరంబోకులుగా తయారవుతారని చెప్పిన సందర్భాలున్నాయి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి సభకు అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, మాట్లాడండి. (పోడియం వద్ద నిల్చొని ఉన్న ప్రతిపక్షపార్టీ సభ్యుల నుద్దేశించి) Please go back to your seats. సభ సజావుగా జరిగేందుకు అందరూ సహకరించండి.

(అంతరాయం కొనసాగింపు)

Please be seated. Jagan Mohan Reddy garu, please appeal to your Members to go back to their seats.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రె డ్డిః అధ్యక్షా, నిజంగా బాధెక్కడ అనిపిస్తుందంటే, ఇవాళ ప్రతిపక్షం సభలో వినిపించే గొంతును కూడా వినేందుకు అధికారపక్షం సిద్ధంగా లేదు. ప్రతిపక్షం సభలో ఉండేది ప్రజాసమస్యలను ప్రస్తావించడానికి అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదు. We are here to represent the voice of the voiceless. మాట్లాడలేనివాళ్ల గొంతుగా మేం ఇవాళ ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలను గురించి మాట్లాడుతున్నాం. అటువంటి గొంతును కూడా వినడానికి వీళ్లకు ఓపిక లేదు. సభలో గొడవలెందుకు చేస్తున్నారో తెలియదు.

అధ్యక్షా, నేను మీ ద్వారా అధికారపక్షాన్ని అడుగదలచుకుందొక్కటే. ఇవాల్టికి కూడా చంద్రబాబునాయుడు గారి నోట రుణాల మాఫీకి సంబంధించి వినబడడం లేదు. కనీసం ఎంత మేరకు రైతు రుణమాఫీ ఉంటుందో కూడా ముఖ్యమంత్రిగారు ఈనాటికీ స్పష్టం చేయడం లేదు. రుణ మాఫీ పథకం క్రింద వడ్డీ ఎంత ఇస్తున్నాడో, అసలు ఎంత ఇంతిస్తున్నాడో కూడా చంద్రబాబు నాయుడు గారు స్పష్టంగా చెప్పడం లేదు. ఒకవైపున ఇంత దారుణంగా రైతాంగం పరిస్థితి ఉంటే, చంద్రబాబు నాయుడు గారు ఈ మధ్యే ప్రకాశం జిల్లా కొండేపిలో స్వయంగా ఇచ్చిన ప్రకటన ఇది (పేపర్ క్లిప్పింగ్ గౌరవ సభాపతి వైపు చూపిస్తూ).

ఇది ఈనాడు దినపత్రికలో, మీ గెజిట్ పత్రికలో వచ్చిన వార్త. డిసెంబర్ 16వ తేదీన ప్రకాశం జిల్లా కొండేపిలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన వార్తలే ఈనాడు పత్రికలో వెలువడ్డాయి. డిశంబర్ 16వ తేదీ అంటే వార్త వెలువడి నాలుగురోజులు కూడా కాలేదు.

MR SPEAKER: Jagan Mohan Reddy garu, do you want any clarification?. Please be brief.

చంద్రబాబు నాయుడు గారు కొండేపిలో ఏమన్నాడంటే, మొదటి దశలో రుణమాఫీ చేయగా, మిగిలిన మొత్తాలను చెల్లించి రుణాలను రీషెడ్యూల్ చేసుకోవాలని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: చీఫ్ విప్ గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కాలువ శ్రీనివాసులు: అధ్యక్షా............

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

MR. SPEAKER: Jagan Mohan Reddy garu, please understand. మీరు ప్రొవోక్ చేస్తే ఇట్లాగే జరుగుతుంది. You give your view. రుణమాఫీలో లోపాలుంటే ప్రస్తావించండి. ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. విమర్శలు చేయండి, but, don't prolong. Please do not prolong.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు సర్వశ్రీ భూమా నాగిరెడ్డి, జ్యోతుల నెహ్రూ, జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి గౌరు చరితా రెడ్డి తదితరులు పోడియం వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారి ప్రసంగాన్ని అడుకునే ప్రయత్నం చేశారు)

(అంతరాయం)

What is this? దయచేసి కూర్చోండి. Please do not obstruct the House. Please be seated. Be seated please. Please don't ride on the House. Please be seated. మీకు కొంచెమైనా ఓపిక ఉండాలి. మీరు ఇట్లా చేస్తే ఎట్లా? On the one hand, you are prolonging the issue and on the other, you are asking not to react. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. కాలువ శ్రీనివాసులు గారూ, మాట్లాడండి.

**శ్రీ కాలువ శ్రీనివాసులు :** అధ్యక్షా, అత్యంత బాధాకరం. ఈ సభలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షపార్టీ సభ్యులకు ఉండొచ్చు గానీ ***మా దగ్గరకు వచ్చి ***, అసభ్య పదజాలంతో దూషించడం సమంజసం కాదు.

సార్, ఈ భూమా నాగిరెడ్డి ఒక *** నంద్యాల మునిసిపల్ కౌన్సిల్‌ను ఒక రణరంగంగా మార్చి ఈనాడు మళ్లీ సభకు వచ్చి నీతులు మాట్లాడుతున్నారు. రోజా గారు పోడియం వద్దకు వచ్చి మమ్మల్ని ఉద్దేశించి *** వ్యాఖ్యానిస్తున్నారు. ఏంది సార్ ఇది, ప్రజాస్వామ్యమా? శాసనసభనా? వ్యవస్థనా? వీళ్లకు సభ్యత తెలుసునా? బయటకు రా తేల్చుకుందామని అంటున్నారు. వీళ్లు *** ? శాసనసభ్యులా?

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, భూమా నాగిరెడ్డి, శ్రీమతి ఆర్.కె. రోజా తదితరులు పోడియం వద్ద నిల్చొని సభకు అంతరాయం కలిగించసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

MR SPEAKER: Please do not prolong. Nagi Reddy garu, please do not prolong. నెహ్రూ గారూ, దయచేసి ఓర్పుతో సభలో వ్యవహరించాలి. What made you to go over there?

(అధికారపక్షం వైపుకు ప్రతిపక్షపార్టీ సభ్యులైన శ్రీ భూమా నాగిరెడ్డి గారు, శ్రీ జ్యోతుల నెహ్రూ తదితరులు వెళ్లి ప్రసంగాన్ని అడ్డుకోబోయారు)

అక్కడికెందుకెళ్లారు మీరు? అక్కడకు వెళ్లడం తప్పుకదా! అక్కడకు వెళ్లాల్సిన అవసరమేమి వచ్చింది మీకు? అధికారపక్షం బెంచెస్ దగ్గరకు మీరెందుకు వెళ్లారండి? You have to answer. అక్కడకు ఎందుకెళ్లారో చెప్పండి. ఇప్పటికైనా సరే, దయచేసి మీ స్థానాలకెళ్లి కూర్చోండి. మీ స్థానంలో ఉండి మీ పాయింటేమిటో చెప్పొచ్చు. అక్కడికెళ్లి తగాదా పడేది ఎందుకండీ? అలా చేయడం తప్పు కదా!

Srinivasulu garu, please be brief. Please make your point.

శ్రీ కాలువ శ్రీనివాసులు: అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ సభ్యులు*** చెలాయించుకోవాలనుకుంటే చెలాయించుకోవచ్చు కానీ, ఈ సభలో *** చెలాయించాలని చూస్తే ***

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

MR SPEAKER: Jagan Mohan Reddy garu, please call back your Members to their respective seats. Please allow the House to perform its business. దయచేసి మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్ద నున్న ప్రతిపక్షపార్టీ సభ్యులు వెనుదిరిగారు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రజలందరూ గమనిస్తున్నారు. నిజంగానే ప్రజలందరూ టి.వి.లు చూస్తున్నారు. ఎవరి స్పీచ్ జరుగుతోంది, ఎవరు ప్రసంగాన్ని ఇంతగా అడ్డుకుంటున్నారనే విషయాన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకు ఇంతగా అడ్డుకుంటున్నారనే విషయాన్ని కూడా గమనిస్తున్నారు. సరైన సమయంలో, సరైన విధంగా ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు.

అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా ఈనాడు పేపర్‌లో చంద్రబాబు నాయుడు గారు కొండేపిలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను (అధికార పార్టీ సభ్యులనుద్దేశించి) మీరు ఒకసారి చూడండయ్యా. ఈనాడు పేపర్‌లో వచ్చిన స్టేట్‌మెంట్‌ను ఒకసారి చూడండి. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో రాష్ట్ర రైతాంగముంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తోంది. రైతులకు బ్యాంకు రుణాలు పుట్టకపోవడం వల్ల, బ్యాంకులు రైతులకు రుణాలివ్వకపోవడంవడ బయట నూటికి రెండు, మూడు రూపాయల వడ్డీకి రుణం తీసుకువచ్చి పంటలపై వెచ్చించే పరిస్థితుల్లో రైతాంగం ఉంటే చంద్రబాబునాయుడుగారు డిశంబర్ 16వ తేదీన ప్రకాశం జిల్లా కొండేపిలో ఇచ్చిన స్టేట్‌మెంట్.

అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్ ప్రకారం ప్రభుత్వం మొదటి దశలో రుణ మాఫీ చేయగా మిగిలిన మొత్తాలను చెల్లించి రుణాలను రీషెడ్యూల్ చేసుకోవాలనే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రైతులకు సూచించారు. తద్వారా బ్యాంకుల నుంచి నాలుగు శాతం వడ్డీకే రుణాలు పొందవచ్చని అంటున్నారు.

...

రైతులు రుణాలు కట్టేస్తే తద్వారా నాలుగు శాతం వడ్డీకే రుణాలు పొందవచ్చని చంద్రబాబునాయుడుగారు రైతులకు చెబుతున్నారు. బాధ ఎక్కడ అనిపిస్తోందంటే, ఎన్నికలకు ముందు ఇదే చంద్రబాబునాయుడు గారు తాను అన్న మాటలు ఏమిటంటే, రైతులు రుణాలు కట్టలేక ఉన్నారు అందుకే రుణమాఫీ అని ఆరోజు అన్నారు. ఈరోజు ఎన్నికలు అయిపోయి, ప్రజలతో పని అయిపోయిన తరవాత అంటున్న మాటలు మీ డబ్బులు మీరే కట్టేసుకోండి, మీ వడ్డీలు మీరే కట్టేసుకోండి అని ఏరు దాటిన తరువాత మాట్లాడుతున్న మాటలే ఇవి. తద్వారా నాలుగు శాతం వడ్డీకే బ్యాంకుల నుండి రుణాలు పొందవచ్చని రైతులకు చెబుతున్నారు.

అసలు ప్రస్తుతం ప్రభుత్వానికన్నా, ముందు పనిచేసిన ప్రభుత్వాల్లో ఉన్న స్కీమ్స్ ఏమిటి అంటే ఇప్పుడు రైతులందరికీ ఉన్నవి వడ్డీలేని స్కీమ్‌లే. అదే నాకు నిజంగా ఆశ్చర్యం వేసే విషయం. వడ్డీలేని రుణాల స్కీమ్ ఇప్పటికే ఉండగా చంద్రబాబునాయుడుగారు కొత్తగా రైతులకు నాలుగు శాతం వడ్డీకే రుణాలు వస్తాయని చెబుతున్నారు. అంటే దాని అర్థం వడ్డీలేని రుణాల స్కీమ్‌ను చంద్రబాబునాయుడు గారు తీసేస్తున్నాను అని చెబుతున్న స్టేట్‌మెంట్ కాదా?

(అధికార పక్షం నుండి అంతరాయం )

2008వ సంవత్సరంలో ఆ దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు అప్పట్లో రైతులకు 7 శాతం వడ్డీకే బ్యాంకులు రుణాలు ఇస్తున్న తరుణంలో 7 నుండి 3 శాతానికి తగ్గించి పావులా వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమం జీవో నం.161 ద్వారా 2008వ సంవత్సరంలోనే మొదలయింది. దీని తరువాత కేంద్ర ప్రభుత్వం బ్యాంకులు 7శాతం వడ్డీని 4 శాతానికి తగ్గించిన తరువాత ప్రభుత్వాలు అప్పట్లో ఇక్కడ ఉన్న ప్రభుత్వాలు రాజశేఖరరెడ్డిగారు ఇస్తున్న స్కీమ్‌ను కొనసాగిస్తూ వడ్డీలేని రుణాలుగా మార్చింది 2013వ సంవత్సరంలోనే. జీ.ఓ.నం.639 అన్నది వడ్డీలేని రుణాలుగా మార్చేసిన కార్యక్రమమే. అంటే రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్న పరిస్థితి నుండి మీకు నాలుగు శాతం మిగులుతుంది అని చెబుతున్న దుస్థితి ఇది.

అదేవిధంగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఆ దివంగత నేత అప్పటిదాకా రూపాయి వడ్డీ వసూలు చేస్తున్న పరిస్థితి నుండి వడ్డీ రేటు పావలాకు తీసుకొచ్చి జివో నంబరు 152 ద్వారా 2005వ సంవత్సరంలోనే రాజశేఖరరెడ్డిగారు అమలుచేశారు. ఆ తరువాత మాపార్టీ మొట్టమొదటి ప్లీనరీ సమావేశాల్లో 2011వ సంవత్సరంలో వడ్డీ లేని రుణాలు మేము ఇస్తామని చెప్పినప్పుడు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు మాకు క్రెడిట్ రాకూడదు అనే ఉద్దేశంతో వారు కూడా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు వడ్డీలేని రుణాలుగా మారుస్తూ వారు కూడా 2011 లో ఇచ్చిన ఉత్తర్వులను వడ్డీలేని స్కీములను మీరు కొత్తగా వడ్డీ తీసుకొచ్చి పెడుతున్నారు. మీ స్టేట్‌మెంట్ ప్రకారం మీ తెలుగుదేశం పార్టీవల్ల జరిగిందేమంటే, మీ వల్ల రుణాలూ మాఫీ కాలేదు, కొత్త రుణాలూ రాలేదు.

(అధికార పక్షం నుండి అంతరాయం )

అందుకే కరవు వచ్చినా పంటలకు బీమా కూడా నోచుకోలేని పరిస్థితి. పైగా, ఇంతకు ముందు వరకు వడ్డీలేని రుణాలు ఉండగా, ఇప్పుడు 14 శాతం అపరాధ వడ్డీ కట్టవలసిన పరిస్థితి ఉంది. మీరు చేసింది ఏమిటీ అంటే వడ్డీలేని రుణాలను మీరు 14 శాతం వడ్డీ రుణాలుగా మార్చారు. ఆ వడ్డీని కూడా అరకొరగా ఐదు సంవత్సరాల పాటు ఇస్తామని అంటూ మీరు రుణమాఫీ స్కీమ్‌ను తెచ్చారు. ఇదీ మీరు తెచ్చిన స్కీమ్.

MR.SPEAKER : Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : మొట్టమొదట రూ.87000 కోట్లు ఉన్న వ్యవసాయ రుణాలను తగ్గించి వేశారు. తరువాత 1.14లక్షల ఉన్న అకౌంట్లను తగ్గించారు. అందరికీ రావల్సిన రుణమాఫీని కొందరికే పరిమితం చేశారు. వాటిలో కూడా చాలామందికి వడ్డీలకు కూడా డబ్బురాని పరిస్థితి.

అధ్యక్షా, మొత్తం రూ.87వేల కోట్ల రుణమాఫీలో మీ రుణమాఫీ స్కీమ్ వడ్డీలకు సరిపోని పరిస్థితి. రాష్ట్రంలో మీ రుణమాఫీ స్కీమ్‌లో ఏం జరుగుతున్నది, ప్రజల్లోకి ఎలా పోయిందన్నది కేస్ స్టడీస్ అధ్యక్షా నేను చెప్పేది కాదు, కొంచెం వింటే ప్రజలకు మంచి చేసే దాంట్లో కొంచెం ముందడుగు వేస్తారేమోనని ఒక ఆశ.

MR.SPEAKER : Please conclude.

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, అన్యాయం అధ్యక్షా. ఈ రకంగా రైతు రుణాలు గురించి మీరు ఏం పట్టించుకుంటూరు? ఆ ఆలోచన మీరు చేయక పోతే ఎలా అధ్యక్షా? వారిని మాట్లాడిస్తున్నారు, చంద్రబాబునాయుడు గారు వచ్చి కూర్చున్నారు కాబట్టి కంక్లూడ్ అని చెప్పడం ఎంతవరకు ధర్మం అధ్యక్షా? రైతుల సమస్యలపై ఇదేనా చూపాల్సిన కనికరం.

MR.SPEAKER : Please conclude. మీతోపాటు చాలామంది మాట్లాడాలి. Please conclude.

SRI Y.S.JAGAN MOHAN REDDY : I will not take more than 20 minutes. ఎటువంటి ఆటంకం లేకుండా సభను ఉంచండి.

MR.SPEAKERK : Please conclude within five Minutes.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డిః అంతకాడికి ఎందుకు అధ్యక్షా సభను జరపడం.

MR.SPEAKER:: You have taken 40 Minutes of time. 344వ నియమం క్రింద ఇంతకన్నా ఎక్కువ సమయం ఎవరైనా తీసుకుంటారా ?

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : కేస్ స్టడీస్ అధ్యక్షా, నేను సృష్టించినవి కాదు ఇవన్నీ బ్యాంక్ పత్రాలే, (తమ చేతిలో ఉన్న పత్రాలను చూపుతూ) మలిరెడ్డి రమ్య అనే ఈ పాపది కృష్ణా జిల్లా, నందివాడ, జనార్ధన్‌పురం. వీరు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా లోన్ తీసుకున్నారు. వీరు పట్టా పుస్తకాలు, ఇతర పత్రాలు తాకట్టు పెట్టిన తరువాత 19-04-2013లో లోన్ తీసుకున్నారు. వీరికి ఉన్న 3.00 ఎకరాల 1.సెంటు భూమినీ తాకట్టు ఉంచి వరిపంట సాగు నిమిత్తం రుణం పొందారు.

...

2013–14వ సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అప్పట్లో వరి పంటకు రూ.24,000 గా బ్యాంకర్స్, ప్రభుత్వం కలిసి నిర్ణయించాయి. నాకు అయితే తెలియదు గానీ, మీ రుణమాఫీ పథకం కోసం అప్పట్లో 2013–14వ సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌లో వరి పంటకు ఉన్న రూ.24,000 నుంచి ఇప్పుడు రూ.19,000 కి తగ్గించారు. అప్పట్లో పెట్టిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు, ఇప్పుడు ప్రభుత్వం రుణమాఫీకోసం వర్తింపజేసే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు ప్రతీ పంటలోనూ తగ్గింపులు చేశారు.

అధ్యక్షా, అప్పట్లో ప్రభుత్వం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు రూ.70,350 కోట్లు అప్పు తీసుకొంటే, మీరు తగ్గించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు రూ.19,000 మాత్రమే అని చెబుతూ, రూ.57,000 మాత్రమే రుణమాఫీకి వర్తిస్తుందని చెప్పడం జరిగింది. మీరు ఇస్తున్న ఈ రూ.57,190 లు, వాళ్లు తీసుకున్న రూ.70,350 లు రుణానికి డిసెంబరు 31వ తేదీవరకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని చెప్పారు. దాని ప్రకారం అవుట్‌స్టాండింగ్ అమౌంట్ ఆరోజుకి రూ.73,561 లు అయితే, ప్రభుత్వం ఇస్తామన్నది రూ.59,800లు. ఈ రూ.59,800 లకు కూడా ప్రభుత్వం ఐదు వాయిదాలలో 20 శాతం చొప్పున రూ.11,960 లు ఇస్తామని చెప్పింది. ఈ రూ.73,561 లకు ఇంతవరకు వడ్డీ రూ10,491 లు. అంటే ప్రభుత్వం నికరంగా ఇస్తున్నది రూ.1,469 లు మాత్రమే. (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) ప్రభుత్వం ఇస్తున్నది వడ్డీకి మాత్రమే సరిపోతుంది.

(శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

వచ్చే సంవత్సరం పరిస్థితి ఏమిటని ఒకసారి గమనిస్తే, అసలులోనుంచి ఈ ..

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ, ఒక్క నిమిషం.. Minister for Agriculture, what do you want to say?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులుగారు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తగ్గించారని అంటున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనేది రిజర్వ్‌బ్యాంకు నిర్ణయం ప్రకారం జరుగుతుంది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తగ్గించే ప్రసక్తే ఉండదు. రిజర్వ్‌బ్యాంక్ ఇచ్చిన నార్మ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఫాలో అవటం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం అయిన ఖర్చును బట్టి రిజర్వ్‌బ్యాంకు నిర్ణయం తీసుకుని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఫిక్స్ చేయడం జరుగుతుంది.

కొండేపి మండలంలో "కొత్త రుణాలుగా మార్చుకోండి'' అని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అన్నారని చెప్పారు. అక్కడ చెప్పింది కూడా ఎస్ఎల్‌బిసీలో బ్యాంకు మేనేజర్స్‌తో, రెన్యువల్ చేసుకొంటే 4 శాతం వడ్డీకే ఆటోమేటిక్‌గా రైతులకు వర్తిస్తుంది. రెన్యువల్ చేసుకున్న ప్రతీ రైతుకి కూడా ప్రభుత్వం ఇప్పుడు 10 శాతం వడ్డీతో చెల్లించబోతోంది అని ఆ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. అదే సభలో ప్రతిపక్షనాయకుడు మాట్లాడుతూ "కొత్త రుణాలు మార్చుకోండి'' అనే పేపర్ క్లిప్పింగ్‌ను చూపెట్టారు. మరి అదే సభలో రైతులందరూ కూడా వేదిక మీదకొచ్చి ( "నువ్వే మా దేవుడివి'' అన్న పేపర్ క్లిప్పింగ్‌ను చూపిస్తూ) అని చెప్పడం జరిగింది. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) ఆ పేపర్ క్లిప్పింగ్‌ని చూపించినప్పుడు ఇది కూడా ప్రతిపక్షనేత చూపెట్టాలి కదా అధ్యక్షా. "నువ్వే మా దేవుడివి అని, జన్మ జన్మాంతరం చంద్రబాబునాయుడికి మేం రుణపడి ఉంటామని'' రైతులు సాక్షాత్తూ అదే సభలో చెప్పారు.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, 2013-14వ సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కి సంబంధించి, ఆరోజు నిర్ణయించిన దానికి అనుగుణంగానే బ్యాంకులు రైతులకు వరి పంటకు రూ.24,000 రుణం ఇచ్చారు. అవన్నీ అప్పటి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం జరిగాయి. కానీ, ప్రభుత్వం ఇవాళ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను తగ్గించడం జరుగుతోంది. ఈ మాదిరిగా వచ్చే సంవత్సరం నాటికి అసలు రూ.70,000 నుంచి వడ్డీ రూ.1,469 లు తీసివేస్తే, అసలు రూ.68,882 అవుతుంది. ఈ అసలు మీద 14 శాతం వడ్డీ వేస్తే రూ.9,643 అయితే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఇచ్చేది రూ.11,960. అంటే మరో రూ.2,000. అంటే వడ్డీకి కూడా అంతంత మాత్రమే సరిపోతుందన్న పరిస్థితి ఈ కేస్ స్టడీ.

అదేరకంగా ఇంకొక కేస్ స్టడీ అధ్యక్షా. వెంకట సత్యనారాయణ, మల్కీపురం, తూర్పుగోదావరి జిల్లా.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ, కేస్ స్టడీస్ మొత్తం చెప్పాలంటే సమయం సరిపోదు. You have already taken enough time.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, రెండు, మూడు కేస్ స్టడీస్ ఉన్నాయి. I will not take more than Ten minutes. ఇవి రైతులు పడుతున్న పరిస్థితి, రైతులు పడిన దుస్థితి ప్రభుత్వానికి తెలియాలి.

MR. SPEAKER: Please conclude in Five minutes.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ వీర వెంకట సత్యానారాయణ అనే వ్యక్తికి సంబంధించి 0.55 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో ఆయన వరి పంట వేసుకున్నారు. ఆయన తేది 17.05.2013వ సంవత్సరంలో రుణం తీసుకున్నారు. బ్యాంకర్లు అప్పట్లో రూ.34,000 లోను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఆయనకు రూ.13,200 మాత్రమే అని నిర్ణయించి, కేవలం రూ.2,762 మాత్రమే ఒక ఇన్‌స్టాల్‌మెంట్ కింద.. (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: Jaganmohan Reddy garu, please listen. కేస్ స్టడీ ప్రకారం మీరు చెప్పాలంటే అసెంబ్లీ సమయం మొత్తం సరిపోదు. You have already quoted one case.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ప్రభుత్వపరంగా కొన్ని నార్మ్స్ ప్రకటించాము. రూ.50,000 వరకు ఎవరైతే రుణాలు తీసుకున్నారో వారికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తించకుండా రూ.50,000 వరకు రుణం మాఫీ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పాం. అదే మాదిరిగా ఎవరికైనా అర్థం కాకపోతే అర్థం చేసుకోండి. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) నేను చెప్పిన ప్రొసీజర్ వల్ల మీలో దొంగలు కొంతమంది ఉంటే వాళ్లకి బాధ తప్ప, ఎవ్వరూ బాధపడాల్సిన అవసరం లేదు. మీలో ఎవ్వరూ కూడా ఈ సభను తప్పుదోవ పట్టించలేరు. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మీలో దొంగలు ఎవరన్నా ఉంటే, దొంగల్ని సపోర్ట్ చేయాలంటే మీరు బాధ పడాలి తప్ప, ఎవ్వరికి అన్యాయం జరిగినా కేస్ స్టడీలు అవసరం లేదు. వాస్తవాలను నాదగ్గరకు తీసుకురండి. నేను పరిష్కారం చేస్తాను. అంతేగాని ఇష్టమొచ్చినట్టు మాట్లాడతానంటే కుదరదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే, (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి), వీళ్లు ఏవిధంగా మాట్లాడతారు? మీకు సభ్యత ఉండాలి. సభ్యత లేకుండా మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈ సభలో ప్రొసీజర్ తెలుసుకుని మాట్లాడండి. ప్రొసీజర్ తెలుసుకోకుండా మాట్లాడాతారేంటి? అధ్యక్షా, మీరు సభా సంప్రదాయాలు తెలిసినవారు. మీకు అపార అనుభవం ఉంది. ఈ సభలో ఒక ముఖ్యమంత్రిగా, సభా నాయకుడిగా వాస్తవాలు చెప్పినప్పుడు వాస్తవాలను అధ్యయనం చేసుకుని ఇది కరెక్ట్ కాదు, ఇందులో డౌట్ ఉందంటే నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అలా కాకుండా ప్రతీ ఒక్కదానికి రన్నింగ్ కామెంట్రీ కింద, ఏదో వీళ్లకే పెద్ద తెలిసినట్లు మాట్లాడటం మంచిది కాదు. ఆ విషయమే నేను చెబుతున్నాను. ఈరోజు సబ్జెక్ట్ విషయంలో నేడు తెలివి ఎక్కువైపోయి, ఇక్కడ కేస్ స్టడీలు మాట్లాడుతున్నారు.

కేస్ స్టడీలు అవసరం లేదు. అవినీతి జరిగినప్పుడు కేస్ స్టడీలు చెప్పుకోండి గానీ, ఇక్కడ కాదు. ఇక్కడ రియల్ స్టడీసే కావాలి.

అధ్యక్షా, 2007వ సంవత్సరం నుంచి, డిసెంబరు 2013వ సంవత్సరం వరకు ఎవరైతే రైతులు రుణాలు తీసుకున్నారో, వాళ్లందరికీ రుణమాఫీ వర్తిస్తుంది. (అధికార పక్షం చప్పట్లు)

అధ్యక్షా, ఎవరైతే రుణాలు తీసుకున్నారో, తీసుకున్న ప్రతీ ఒక్క రైతుని ప్రభుత్వం కంప్యూటరైజ్డ్ చేసింది. కొంతమంది రైతులు 5 బ్యాంకులలో, కొంతమంది 10 బ్యాంకులలో రుణం తీసుకున్నారు.

...

మేము అన్నీ కంపైల్ చేసిన తరువాత అందరికీ న్యాయం చేయాలని రూ.50,000/- వరకు రుణాలు తీసుకున్న వారికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ లేకుండా, ఈ నెల 10వ తారీఖు నుండి ఒక్కపైసా కూడా కట్టే అవసరం లేకుండా పూర్తిగా వారికి రుణమాఫీ చేశాం. ఆ రుణం గురించి ఏ బ్యాంకు కూడా అడిగే పరిస్థితి లేదు.

అధ్యక్షా, రూ.50,000/- పైన రుణం తీసుకున్న వారికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తింప జేశాం. ఇది 3 శాతం, అంటే సుమారు 1,50,000 మందికి చేశాం. రెండవది స్కేల్ ఆఫ్ ఫైనాన్స్. మీరూ, నేనూ కూర్చొని డిసైడ్ చేసిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కాదు. ఆర్.బీ.ఐ. డిసైడ్ చేసిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్. ఏ బ్యాంకులో, ఏ సంవత్సరం ఆర్.బీ.ఐ. ఏవిధంగా డిసైడ్ చేసిందో, దాని ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెట్టాం. 2008లో వరికి ఎంతుందో, 2009లో ఎంతుందో, 2012లో ఎంతుందో, 2013లో ఎంతుందో, ఆ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌నే తీసుకున్నాం. ఆటోమేటిక్‌గా వాళ్ళకు ఎంత రావాలో అంత వస్తుంది. 30.12.2013 వరకు పూర్తిగా వడ్డీతో సహా లెక్కించి, వడ్డీతో సహా రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

(అధికార పక్షాలు హర్షాతిరేకాలతో బల్లలు చరిచారు)

అంతేకాదు, ఈరోజు రాష్ట్ర విభజన జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నాయి.

(అధికార, ప్రతిపక్ష సభ్యులమధ్య వాగ్వివాదంతో సభకు అంతరాయం కలుగసాగింది)

సభను తప్పుదోవ పట్టించినప్పుడు, సభకు తప్పుడు సమాచారం ఇస్తున్నప్పుడు, ప్రజలకు సరైన సమాచారాన్ని సభ ద్వారా అందించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. మీరు బయట ఏమైనా మాట్లాడండి గానీ, ఈ సభలో మాట్లాడేప్పుడు మాత్రం వాస్తవాలు మాట్లాడే పరిస్థితి,

ధైర్యం మీకుండాలి. అవాస్తవాలు మాట్లాడుతూ, ఏదో మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తే వినడానికి ఎవరూ ఇక్కడ సిద్ధంగా లేరు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులమధ్య వాగ్వివాదం కొనసాగింది)

రూ.1,50,000/-ల కంటే తక్కువ రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ చేస్తున్నాం. చరిత్రను మీరు గుర్తుపెట్టుకోవాలి. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా నందమూరి తారక రామారావు గారు, ఉపప్రధానిగా దేవీలాల్ గారు ఉన్నప్పుడు ఒక్కో కుటుంబానికి రూ.10,000/-లు చొప్పున రుణమాఫీ చేశారు. మేమందరం కలసి పోరాడితే, యు.పి.ఏ. ప్రభుత్వం రెండవసారి రుణమాఫీ చేశారు. 3 కాగ్ రిపోర్టులు వచ్చాయి. రెండవసారి చేసిన రుణమాఫీలో విచ్చలవిడిగా అవినీతి జరిగింది. ఈరోజు మేము చేసిన విధానం ఒక్క పైసాకూడా అవినీతి లేకుండా చూసేట్లుగా, పూర్తి పారదర్శకంగా ఉంది. ప్రతి పంచాయితీలో కూడా రుణమాఫీ చేసే రైతుల లిస్టులను ఉంచి మరీ రుణమాఫీ చేశాం. కొంతమంది సహకార సంస్థల్లో, సింగిల్ విండోలో రైతులకు తెలియకుండా రుణాలు తీసుకుని, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఒక్క విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఎవ్వరైనా తప్పులు చేసుంటే, ఎంత పెద్దవాళ్ళనైనా వదిలి పెట్టం. తప్పకుండా రెవిన్యూ రికవరీ చేస్తాం తప్ప, వదలిపెట్టే సమస్యే లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, వీళ్ళు చిన్న రైతుల గురించి, సన్నకారు రైతుల గురించి మాట్లాడడం లేదు. ఎవరైతే బ్యాంకులను దోపిడీ చేశారో, అటువంటి పెద్దవాళ్ళను గురించి వీళ్ళు మాట్లాడుతున్నారు. బినామీల గురించి మాట్లాడుతున్నారు. బినామీలకు సహకరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదవాళ్ళకు ప్రభుత్వం ఒక ధర్మకర్తగా పనిచేస్తుంది. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. దోపిడీ చేసే వ్యక్తుల గురించి వీళ్ళు మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు.

నేను ఒకటే చెప్తున్నాను. మేమొక విధానం పెట్టాం. విధానంలో తప్పుంటే మీరు ఎత్తి చూపించండి. నేను కరెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రూ.50,000/- కంటే తక్కువ ఎవరైనా ఉంటే చెప్పండి. నేను కరెక్ట్ చేస్తాను. రూ.50,000/-లకు తక్కువ రుణం ఉన్న వాళ్ళకి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తించామే తప్ప వాళ్ళకి వడ్డీ ఎక్కడా నష్టం రాలేదు. అది కూడా వీళ్ళు గుర్తు పెట్టుకోవాలి. ఎవరైనా రూ.70,000/- రుణం తీసుకుంటే, దాన్ని 5 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో క్లియర్ చేయాల్సి ఉంటుంది. వాళ్ళకు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లో తక్కువ డబ్బులు వస్తాయి.

ఒకరోజు ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గానికి వెళ్ళినప్పుడు మా ఎమ్మెల్యేలు అందరూ ఉన్నారు. ఆరోజు ప్రజల్ని నేనడిగాను. నీకు రూ.1,50,000/- మాఫీ వచ్చింది, ఎంత

అప్పు ఉంది అని అడిగాను. ఆ రైతు రూ.3,00,000/- ఉంది అన్నాడు. నీకు రూ.3,00,000/-ల అప్పు ఉంటే, నేను రూ.1,50,000/-లు మాత్రమే మాఫీ చేస్తున్నాను. నీకు ఏమైనా కోపముందా? అని అడిగితే, కోపమెందుకు సార్, మీరు దేవుడి మాదిరిగా మమ్మల్ని చూసుకున్నారు. మేము మా గుండెల్లో పెట్టుకోవాలి. మా జీవితంలో ఈ మాత్రం సహాయం చేసినవాళ్ళెవ్వరూ లేరు, మీరు తప్ప అని వాళ్ళు పొగిడే పరిస్థితి వచ్చింది.

(ప్రతిపక్షం నుండి అంతరాయం)

మీ చరిత్రలో మీరు చెప్పండి, రుణమాఫీ చేస్తే బ్యాంకులు పనిచేయవని కేంద్రానికి ఉత్తరం రాసింది మీ నాయకుడు, శ్రీ రాజశేఖరరెడ్డిగారు. ఆయన ఫోటో పెట్టుకొని మీరు ఊరేగుతున్నారు.

(ప్రతిపక్షం నుండి తీవ్ర అంతరాయం)

అదేవిధంగా మీరు రుణమాఫీ చేస్తే 3వేల కోట్ల రూపాయలు దోపిడీ జరిగిందని, మిమ్మల్ని తప్పుపట్టే పరిస్థితికి మీరు వచ్చారు. ఈరోజు ఒక్క పైసాకూడా అన్యాయం జరగడానికి వీల్లేదు. ఎవ్వరూ కూడా మిస్‌యూజ్ చేయడానికి వీల్లేదు. నేను ఇంకొక విషయం కూడా చెప్పాను. ఎవరైతే రూ.1,50,000/- వరకు రుణం తీసుకున్నారో, మీకు రుణమాఫీ ఇచ్చాం. ఈరోజు మీరు ఆ డబ్బులు కట్టేయండి.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమకు మాట్లాడేందుకు సమయం కావాలని గౌరవ సభాపతిని కోరసాగారు.)

MR.SPEAKER: You will have your time. Jagan Mohan Reddy garu, please be seated. మీ సమయం మీకు కేటాయిస్తాం. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు మాట్లాడడానికి బోలెడన్ని అవకాశాలున్నాయి, మీరూ మాట్లాడండి. మిమ్మల్ని సబ్జెక్ట్ తెలుసుకొని మాట్లాడమని చెప్తున్నాను. మీరు వాస్తవాలు మాట్లాడుతుంటే, నేను చెప్పాల్సిన అవసరం లేదు.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: మీకు సమయమిస్తాను, మీరు కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : వీళ్ళకు అర్హత ఉంది. వీళ్ళ తండ్రిగారు Give farm inputs, not loan waivers - అని వైఎస్సార్ రాశారు. వీళ్ళు రుణమాఫీకి వ్యతిరేకం. వీళ్ళు కూడా రుణమాఫీ సాధ్యం కాదంటే, అసాధ్యమైన పనిని సాధ్యం చేస్తే దానిని అభినందించే బదులు ఈరోజు విమర్శించే పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా, ఎవరైతే రూ.50 వేల పైన రుణం తీసుకున్నారో, వాళ్ళంతా బ్యాంకులకు వెళ్ళండి. దానిని రీ-షెడ్యూల్ చేసుకోండి. దానివల్ల 4 శాతం వడ్డీ పడు తుంది. నేను 10 శాతం ఇస్తాను. దీనివల్ల 6 శాతం వడ్డీ మీకు కలిసొస్తుంది అన్నాను. దాన్ని కూడా వక్రీకరిస్తున్నారు. రైతులకు మంచి చేయాలంటే కూడా వక్రీకరించే పరిస్థితి వచ్చింది. నేను ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా స్పష్టంగా పాలసీ ఇచ్చాం. ఫేజ్-2 లిస్టు కూడా పెట్టాం. ఆధార్ అకౌంట్‌ను కూడా సింక్రనైజ్ చేశాం, ఫ్యామిలీ ఒక యూనిట్ కాబట్టి రేషన్‌కార్డును సింక్రనైజ్ చేశాం. ఎవ్వరికీ ఎక్కడా అన్యాయం జరగకుండా, లిస్టులన్నీ పంచాయతీ ఆఫీసుల్లో, బ్యాంకుల్లో పెట్టాం. ఆన్‌లైన్‌లో పెట్టాం. మీరు చూసుకోండి. గైడ్‌లైన్స్ ప్రకారం ఎవరికి అన్యాయం జరిగినా మీరు మాదృష్టికి తీసుకురండి. పూర్తిగా దాన్ని కరెక్ట్ చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. ఆన్‌లైన్‌లో చూసుకుంటే మీకే అర్థమవు తుంది. రూ.50,000/-లు పైన రుణం ఉంటే, ఆటోమాటిక్‌గా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తిస్తుంది. ఆర్.బి.ఐ. ఏ సంవత్సరానికి ఎంత స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించిందో, ఆ గణాంకాలనే తీసు కున్నాం. మా ఎమ్మెల్యేలు చాలామంది రూ.50,000/-పైబడిన వారికి తక్కువ డబ్బులు వస్తున్నాయని నా దృష్టికి తీసుకువచ్చారు. ఉదాహరణకు రూ.60,000/- రుణం తీసుకుంటే, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తింపజేసినప్పుడు, రూ.40,000/-లు రుణమాఫీ వస్తుంది. 5 ఇన్‌స్టాల్ మెంట్స్ ఉన్నప్పుడు, ఒక్కో ఇన్‌స్టాల్‌మెంట్‌కు రూ.8000/-లు మాత్రమే వస్తుంది. దానివల్ల వారికి కొంత బాధ ఉంటుంది. అదికూడా నేను ఆలోచించి మా ఎమ్మెల్యేలకు చెప్పాను.

...

అవసరమైతే రూ.50,000/-కంటే తక్కువ ఎవరైతే డబ్బులు చెల్లించాలనుకుంటున్నారో వన్ టైం సెటిల్‌మెంట్‌గా చెల్లిస్తున్నాం. తీసుకున్నది రూ.70,000/- లేదా రూ.80,000/- అయితే ఇప్పుడు కట్టాల్సింది రూ.50,000/- అయితే వారికి కూడా వన్ టైం సెటిల్‌మెంట్‌గా చెల్లిస్తున్నాం. దీని వల్ల చాలా మంది లబ్ధి పొందుతారు. ఎవరైతే రూ.50,000/-ల కంటే ఎక్కువ అప్పు ఉంటారో వారికి ఐదు వాయిదాలు, పది శాతం వడ్డీ రేటు ఉంటుంది. వారికి కూడా చెల్లించడానికి వెసులుబాటు ఉంటే ప్రయత్నిస్తాను. దీన్ని మేము ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాం. వాస్తవాలను అర్థం చేసుకోవాలని సభ్యులందరినీ, ప్రజానీకాన్ని కోరుతున్నాను. రాష్ట్ర విభజన తరువాత చాలా సమస్యలున్నాయి. పైసా, పైసా కూడబెట్టి రైతులకు, పేదలకు న్యాయం జరగాలని ఆలోచిస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

డ్వాక్రా సంఘాలలోనున్న ఒక్కొక్క సభ్యురాలికి రూ.10,000/- చొప్పున మాఫీ చేస్తామన్నాం. దానికీ కట్టుబడి ఉన్నాం. రుణమాఫీ ప్రకటనను విడుదల చేసిన తరువాత వడ్డీ కట్టకపోతే ఆ వడ్డీనీ కూడా ప్రభుత్వమే కడుతుందని హామీ ఇచ్చాను. దానిని కూడా జిల్లాల వారీగా చేయాలనుకుంటున్నాను. తొందరలోనే దాన్ని కూడా ప్రారంభిస్తాం.

హార్టీకల్చర్ పంటలపై తీసుకున్న రుణాలు ఎకరాకు రూ.10,000/- చొప్పున మాఫీ చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలకు నిలబెట్టుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కేస్ స్టడీస్ అనవసరమని ప్రతిపక్ష సభ్యులకు చెబుతున్నాను. రియల్ స్టడీ చేయమంటున్నాను. ఇంటర్నెట్‌లో మొత్తం సమాచారం ఉంది. తప్పుడు లెక్కలు వద్దు. దొంగ లెక్కలు రాయడంలో మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సుప్రసిద్ధులు. రాసి ఇబ్బందులలో ఉన్నారు. అసలు లెక్కలకు రండి. అవసరమైతే ప్రతి రైతు తీసుకున్న రుణాన్ని స్క్రీన్‌లో ఇక్కడే ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నాం. వాస్తవాలను పరిగణలోని తీసుకొని మాట్లాడవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, శ్రీ చంద్రబాబునాయుడు గారి మాటలు వింటూ ఉంటే ఒక ముని శాపం గుర్తుకొస్తుంది. పొరపాటున కూడా ఆయన నోట్లో నుంచి నిజం రాదు. నిజం చెబితే వారి తల వెయ్యి ముక్కలవుతుందన్న మునిశాపం ఆయనకు ఉంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

కేస్ స్టడీస్ చూపించి. . . (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రి గారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వీరి తండ్రి గారు కూడా ఇదే మాదిరిగా మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి గారికి మాట్లాడడానికి మైక్ వచ్చిందని ఇష్టప్రకారం మాట్లాడవద్దండి, మంచిది కాదని చెప్పాను. నా నీతీ నిజాయతీవల్ల, ఇన్ని సంవత్సరాలు నేను రాజకీయాలలో ఉన్నా, నాపై వేలు ఎత్తి చూపించేవారు లేరు అధ్యక్షా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మీ తండ్రి, నీవు చేసిన పని వల్ల సీబిఐ కోర్టులలో, జైలులో దోషిగా ఉండే పరిస్థితి ఉంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

ఈ ప్రజాస్వామ్యంలో వీరు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) కూడా నాకు శాపనార్థాలు పెడుతున్నారు, చాలా బాధ కలుగుతుంది. ఇలాంటి నీతిలేని వ్యక్తులు కూడా నాపై వేలెత్తి చూపించే పరిస్థితికి వచ్చారంటే బాధ కలుగుతుంది. వ్యవసాయం దండగ అని మీ (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) తండ్రి గారు గతంలో చెప్పారు.

(అంతరాయం కొనసాగింపు)

వ్యవసాయం దండగ అని నేను అన్నానని నిరూపించమని సవాలు విసిరాను, నిరూపించలేక మీ తండ్రి గారు పారిపోయారు. నా రాజకీయ జీవితం విలువలతో కూడినది. మీ మాదిరిగా అసత్యాలు, *** రాజకీయాలు చేయను. నేను ఏ తప్పూ చేయను, చెప్పిందే చేస్తాను. తెలుగుదేశం పార్టీకి విశ్వతనీయత ఉంది. ప్రజలకు విజ్ఞత, చైతన్యం ఉంది కనుకే మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఆ స్థానం కల్పించారు.

రుణ మాఫీని గైడ్‌లైన్స్ ప్రకారం చేశాం. ఎక్కడైనా తప్పు జరిగి ఉంటే ఒక పేరు చూపించండి. దానిపై చర్యలు తీసుకుంటాం. ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం పద్ధతి కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు కళ్లు పెద్దవి చేసి, మాట్లాడిన తీరు చూస్తే మాకు భయం వేస్తుంది. కళ్లు ఆర్పకుండా సత్యదూరం ఆడే వ్యక్తిని నా జీవితంలో ఎవరినీ చూడలేదు. కేస్ స్టడీ అంటే రైతు అక్కౌంట్. కేస్ స్టడీకు అర్థం తెలియని వారికి నేను సమాధానం చెప్పలేను. దీని గురించి వివరిస్తాను.

ఒక రైతు, వెంకట సత్యనారాయణకు 0.55 ఎకరం ఉంది. దానిపై తీసుకున్న రుణం రూ.34,000/-. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ క్రింద వచ్చింది రూ.13,200/-, దీనిపై ఐదు వాయిదాల క్రింద రూ.2,726/- ఇప్పుడు వచ్చింది. రూ.34,000/- పై 14 శాతం వడ్డీ వేస్తే ఆ వడ్డీ రూ.4,760/-. దీని ప్రకారం రైతుకు చెల్లించేది రూ.2,726/- వడ్డీ క్రింద రూ.4,760/-.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, కేస్ స్టడీస్ అంటే రుణ మాఫీపై జరుగుతున్న పరిణామాలు, రైతులు పడుతున్న తిప్పలు, ఇవి జరుగుతున్న పరిణామాలు.

*** Expunged as ordered by the Chair

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, మీకు ఐదు నిమిషాల సమయం ఇచ్చాను. అందులో మీరు కేస్ స్టడీకే పరిమితమవుతానంటే నాకు అభ్యంతరం లేదు. తరువాత ఆ విషయాన్ని మాట్లాడాలంటే సమయం సరిపోదు. Take Five minutes and conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ సభ జరుగుతున్న తీరును రాష్ట్రం మొత్తం చూస్తుంది. రైతుల సమస్యలపై ప్రతిపక్షం మాట్లాడానికి అవకాశం ఇవ్వని పరిస్థితిని కూడా రాష్ట్రం మొత్తం చూస్తుంది.

MR.SPEAKER: You have spoken for one hour, please don't forget it.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, విజయనగరం జిల్లా గంట్యాడ మండలం చంద్రన్నపేటకు చెందిన రామానాయుడు అనే రైతుకు సంబంధించిన వివరాలు తెలియజేస్తాను. ఇతను తన పొలంలో వరి వేసుకున్నాడు. దానికి గాను రూ.50,000/- లోను వచ్చింది. ఈ ప్రభుత్వం ఏ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెట్టారో నాకు తెలియదు గానీ ఈ రైతుకు రూ.15/- లు ఇచ్చారు.

(మైక్ కట్ చేయబడింది)

...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఒక పాలసీ చెప్పాను. ప్రతిపక్ష నాయకుడు కేస్ స్టడీ చెబుతున్నారు. ఆ రైతు పేరు, ఏ ఊరు, రుణం ఎప్పుడు, ఎంత రుణం తీసుకున్నారో ఆ  వివరాలు ఇస్తే ఐదు నిమిషాలలో సమాచారం తీసుకుని వచ్చి ప్రతిపక్ష నాయకుడికే క్షుణ్ణంగా చెబుతాను. అలాంటప్పుడు కేస్ స్టడీ ఎందుకు?

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతిపక్ష నాయకుడు చెప్పింది వాస్తవమో, మేము చెప్పింది వాస్తవమో అర్థమవుతుంది. కేస్ స్టడీ వద్దు, రియల్ స్టడీకి వెళదాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా,  ఆ సమాచారాన్ని అంతా  మీకు అందజేసినదే. అది కొత్త ఏమీ కాదు. ఆ తరువాత సమాధానం చెప్పాలంటే చెప్పమనండి. రుణమాఫీ క్రింద 15రూపాయలు ఇచ్చారని అనుకుంటే మొదటి వాయిదా 3రూపాయలు ఇచ్చారు. మీ గెజిట్

పేపర్ "ఈనాడు"లో 1,500మంది రైతులలో ఇద్దరికే రుణ మాఫీ, గుంటూరు జిల్లాలో అధికారుల నిర్బంధం అన్న శీర్షికను చూపించారు.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ, తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమంట్ర గ్రామంలో అధికారుల నిర్బంధం ఇది "ఆంధ్రజ్యోతి మీ యెల్లో మీడియా పాంప్లెట్ ఇంకొకటి మీ గెజిట్‌లో రెండో భాగం.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ, తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, రైతు సదస్సులో నిరసనలు, రుణమాఫీ కాలేదంటూ అధికారుల నిర్బంధాలు, నిలదీతలు. గుంటూరు, అనంతపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన వార్త "ఆంధ్రజ్యోతి దినపత్రిక"లో వెలువడింది, తెలుసుకోండి.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ, తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయంటే.. (మైక్ కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఒక వైపున రుణాలు మాఫీకాక, కొత్త రుణాలు రాక, కరవు వచ్చిన పంటలకు కూడా బీమా అందని పరిస్థితి కనపడుతూ ఉంటే అపరాధ వడ్డీ క్రింద 16శాతం వడ్డీ వసూలు చేసే పరిస్థితి కనిపిస్తూ ఉండడంతో దాదాపుగా 86మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఊర్లతో సహా, మండలాలతో సహా పేర్లు చదివి వినిపిస్తా. స్పీకర్‌గారికి, మంత్రిగారికి ఇస్తా. అంతేకాదు చంద్రబాబునాయుడుగారికి మళ్లీ మళ్లీ చెబుతున్నాం. అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్క రైతు ఇంటికి వెళ్దాం. మిగతా వారందరి ఇండ్లకు పోయి వారందరిని ఓదారుద్దాం. రైతులు నిజంగా ఆత్మహత్యలు ఎలా చేసుకున్నారు అన్న సంగతి అప్పటికైనా మీకు అర్థం అవుతుంది.

మిస్టర్ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, చదివి వినిపించాలంటే పెద్ద పట్టిక ఉంది. ఎంతటి బాధాకరమైన విషయమంటే ఒకవైపు కరవు వచ్చి రైతులు అల్లాడిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. దాదాపుగా 35శాతం వర్షపాతం నమోదై సుమారుగా 541 మండలాల్లో కరవు ఛాయలు కనిపిస్తూ ఉంటే మంత్రిగారి ప్రకటన దాదాపుగా 580 మండలాల్లో కరవు తీవ్రంగా ఉందని ప్రకటన చేస్తుంటే కేవలం 226 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారు. అది కూడా డిసెంబరు 17న అంటే అసెంబ్లీ సమావేశానికి ఒక్క రోజు ముందు రాత్రి 10.00గం.లకు జీవో విడుదల చేశారు. దీంట్లో 226 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. మామూలుగా ఖరీఫ్‌లో కరవు వస్తే జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నాటికి ఖరీఫ్ అయిపోతుంది. అక్టోబర్‌లో కరవు బాధితులను గుర్తించి అక్టోబర్ చివర్లో కానీ, నవంబరులో కానీ కరవు మండలాలుగా ప్రకటించిన తరువాత రబీ పంటకు సంబంధించి సన్నాహాలు జరగాలి. రబీలో రైతులకు ఏ రకమైన ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలో ప్రణాళిక రూపొందించాలి. అటువంటిది మన ప్రభుత్వం చూస్తూ ఉంటే నవంబరులో కాదు కదా కరవు మండలాలను ప్రకటించినది డిసెంబరు17న అంటే అసెంబ్లీ సమావేశాలకు ఒక్క రోజు ముందు అది కూడా రాత్రి 10.00గం.లకు ప్రకటించారు. జీ.వో.నెం.17, తేది 17.12.14 ఇదీ ఈ ప్రభుత్వం తీరు. నిజంగా ఎందుకు బాధ అనిపిస్తుందంటే కనీసం చనిపోయిన, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను కనీసం గుర్తించినచో వాళ్లకు డబ్బులు ఇవ్వవలసి వస్తుందనే ఉద్దేశంతో, ఆత్మహత్యలు జరిగాయని కనీసం గుర్తించని పరిస్థితులలో ఈ ప్రభుత్వం నడుస్తోంది. ఆ రోజులలో కూడా ఇటువంటి పరిస్థితే ఉంటే వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అయిన తరువాత చంద్రబాబునాయుడిగారి హయాంలో చనిపోయిన రైతులందరికి కూడా ఎక్స్‌గ్రేషియా రూ.1,50,000 ఇస్తూ ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు ఉత్తర్వులు జారీచేశారు. అదే పరిస్థితి మళ్లీ ఇప్పుడు కనిపిస్తుంది. చంద్రబాబునాయుడిగారి పాలన నిజంగా ఎందుకు భయమేస్తుందంటే చంద్రబాబునాయుడిగారి గత పరిపాలన చూసినపుడు, బేరీజు వేసుకున్నపుడు భయమేస్తుంది. గతంలో కూడా ఇదే మాదిరిగా అధికారంలోకి రావడానికి మద్యపాన నిషేధం అని చెప్పి, ఆ రోజు అధికారంలోకి వచ్చారు, వచ్చిన తరువాత ఆ మద్యపాన నిషేదం అన్నది ఒక భూతంగా చూపించి ఒకే రోజు రూ.2,150 కోట్లు బాదుడు. 1996 జూలై 26 “ఈనాడు” పేపరులో మీ అధికార పత్రికగా భావించే ఈనాడు దినపత్రికలో కరెంటు షాక్. ఒకే రోజు 850 కోట్ల రూపాయలు ప్రభుత్వం విధించినపుడు ఆరోజు వారు అన్న మాటలేమంటే “విధి లేక ఈ విధింపులు” అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, భయమేమిటంటే మళ్లీ, అదే పరిస్థితి పునరావృతం అవుతుందని భయం. కారణం ఏమిటంటే ఇసుక రేట్లు షాక్ కొట్టే పరిస్థితులలో ఉన్నాయి. గతంలో ట్రాక్టరు ఇసుక రూ.1,000 పలుకుతుంటే ఈ రోజు అదే ట్రాక్టరు ఇసుక రూ.3,000

నుంచి రూ.5,000 పలికి షాక్ కొట్టే పరిస్థితులు ఉన్నాయి. ఒకవైపు ఆ పరిస్థితి ఉంటే రైతుల నుండి 2004 నుంచి కరెంటు బిల్లుల బకాయిలు ఈ రోజు వసూలు చేస్తున్నారు. ఆ గత ప్రభుత్వం రైతులకు ఎటువంటి భారం పడకూడదని బకాయిలు వసూలు చేయకుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత బకాయిల గురించి ఇప్పుడు రైతులకు నోటీసులు ఇస్తున్నారు. కరెంటు బకాయిలు ఒక రైతుకు రూ.2,641, మరొక రైతుకు రూ.5000. ఇవి అన్నీ గుంటూరు జిల్లా బకాయిలే.

మిస్టర్ స్పీకర్: తొందరగా ముగించండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇటువంటి దారుణమైన పరిస్థితిలో ఈ వ్యవస్థను నడిపిస్తున్నారు. ఒక్కటే ఒక్కటి అడుగుతున్నాను. ఎన్నికలలో చెప్పినట్లుగా రుణ మాఫీని పూర్తిగా చేయండి అని చంద్రబాబు నాయుడు గారిని సూటిగా అడుగుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఈ సభలో రైతుల గురించి మాట్లాడే నైతిక విలువ గాని, అర్హత గాని, హక్కు గాని వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి గాని, వారి తండ్రి గారికి గాని లేదు. కారణం ఏమంటే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి వస్తే ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోరని చెప్పిన వ్యక్తి అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 23,355 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆత్మహత్యల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత, కీర్తి రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కుతుంది. అందుచేత జగన్మోహన్‌రెడ్డి గారికి చంద్రబాబునాయుడుగారిని విమర్శించే అర్హత లేదు.

కారణమేమంటే, ఈ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వస్తేనే పారదర్శకంగా ఉంటుంది, నీతివంతంగా వుంటుంది, ప్రజలు సమగ్రంగా అభివృద్ధి చెందుతారనే ఆలోచనతో నీరాజనం పట్టారు. జగన్మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వస్తే అన్యాయాలు, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, అవినీతి పెరుగుతుందనే భయంతో వాళ్లకు తగిన బుద్ధి చెప్పారు. అంతే కాకుండా జగన్మోహన్ రెడ్డి గారికి, చంద్రబాబు నాయుడు గారికి నక్కకూ నాగ లోకానికీ ఉన్నంత తేడా వుంది. కారణమేమంటే చంద్రబాబు నాయుడుగారు ఎప్పుడూ ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించారు తప్ప తన కుటుంబ సంక్షేమం గురించి ఆలోచించలేదు. జగన్మోహన్ రెడ్డి గారు తన కుటుంబ సంక్షేమమే ముఖ్యం, ప్రజల సంక్షేమం ముఖ్యం కాదని భావించారు. అంతే కాదు జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడూ తన గురించే ఆలోచించారు. ఈ రాష్ట్రంలో లక్షల కోట్ల అవినీతి చేసి, పేద ప్రజల రక్తాన్ని జలగలా పీక్ష పిప్పి చేసి 16 మాసాలు జైలులో ఉన్న వ్యక్తి.( మైకు ఆపివేయబడింది.)

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాసులు గారూ, మాట్లాడండి...

శ్రీ కాలువ శ్రీనివాసులు : ఏం, తట్టుకోలేరా? మేం మాట్లాడితే తట్టుకోలేరా?..... మాట్లాడాలా, వద్దా?

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మరియు కొడాలి వెంకటేశ్వర రావు ప్రభృతులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. లీడర్ ఆఫ్ అపోజిషన్ గంట సేపు మాట్లాడిన తరువాత కూడా మీరు ఇంకా టైమ్ అడుగుతున్నారు. మీకు అవకాశమొచ్చినప్పుడు మీరు మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి...

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి : (మైకు లేకుండా) ఇది అన్యాయం సార్. మా గొంతు నొక్కడమే సార్.

(వైఎస్సార్సీపీ సభ్యులు కొంతమంది పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. మీ టర్న్ వచ్చినప్పుడు మీరు మాట్లాడవచ్చు. దయచేసి వెళ్లి కూర్చోండి. Jaganmohan Reddy Garu, advise your Members to please go back to their seats.

శ్రీ కాలువ శ్రీనివాసులు : సార్ ఈ సభలో వైఎస్సార్సీపీ పక్షాన కొంతమంది సభ్యులు 344 నిబంధన గురించి ఏయే అంశాల గురించి అడగాలి అన్న స్పష్టమైన అవగాహన లేకుండా, కావాలని, సభను తప్పుదోవ పట్టించాలని అన్ని అంశాలను కలబోసి, ప్రజలకు అసత్యాలను, అర్ధ సత్యాలను పంపాలనే దురుద్దేశంతో కూడుకున్న వ్యవహారంగా ఈ నిబంధన కింద నోటీసిచ్చినట్లు మనకు అర్థమవుతున్నది.

మిస్టర్ స్పీకర్: మీకు తప్పకుండా అవకాశమిస్తాను. దయచేసి వెళ్లి కూర్చోండి.... Otherwise, you are wasting your time.

(Interruptions from YSRCP Members)

Who is responsible for keeping the House in disorder? Please be seated. I will give you an opportunity.

(గౌరవ సభాపతి సూచన మేరకు పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ కాలువ శ్రీనివాసులు ః సార్, ఈ సభలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి గారికి నేను సవాలు చేస్తున్నాను. ఆయన తన సుదీర్ఘమైన ఉపన్యాసంలో సాక్షి లెక్కలు, సాక్షి పేపర్లో రాసిన తప్పుడు రాతలు, అర్ధ సత్యాలు, అసత్యాలు తీసుకొచ్చి పవిత్రమైన శాసనసభా సమయాన్ని వృథా చేయడంతో పాటు ప్రజలలో అసత్యాలు చాటడానికి ఈ సభ ద్వారా విశ్వ ప్రయత్నం చేశారు. నేను ఈ సభ ద్వారా ఆయనకు ఒక సవాలు విసురుతున్నాను. నిజంగా ఆయన చెప్పిన అంశాల్లో సత్యాలుంటే, ఆయన చెప్పిన అంశాలు నిజమని మీకనిపిస్తే రైతు ఆత్మహత్యల మీద నేను ఈ సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి గారికి సవాలు చేస్తున్నాను. 86 మంది పేర్లు అడ్రస్‌లతో సహా ఇవ్వండి. 86 మంది ఏ బ్యాంకుల్లో అప్పులు చేశారు? వాళ్ల తల మీద ఎంతెంత అప్పులున్నాయి? ఈ రుణ మాఫీవల్ల వాళ్లకు ఎలాంటి అన్యాయం జరిగింది? ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు? నిజంగా రుణ మాఫీ వల్ల అన్యాయం జరిగిందని, ఆ రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు రుజువులుంటే నేను నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను సార్. జగన్మోహన్ రెడ్డి గారు తాను చెప్పిన లెక్కల మీద ఆధారపడి నిరూపించకపోతే నేను ఆయనను రాజీనామా చేయమనను, కానీ ఆయన తన ప్రధాన ప్రతిపక్షనాయకుని హోదా నుండి దిగిపోతారా అని ఆయనకు సవాలు చేస్తున్నాను. నా సవాలును స్వీకరించే దమ్ము, ధైర్యం ఆయనకు ఉంటే స్వీకరించమని ఈ సభ ద్వారా సవాలు విసురుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నేను యావత్ తెలుగుదేశం పార్టీకి సవాలు విసురుతున్నాను. రండి ఎన్నికలకు పోదాం.... రండి ప్రజల దగ్గరకు పోదాం.... ధైర్యముంటే ప్రజల దగ్గరకు పోదాం రండి...

శ్రీ కాలువ శ్రీనివాసులుః సార్, తెలుగుదేశం పార్టీకి సవాలు చేసే దమ్మూ, ధైర్యం జగన్మోహన్ రెడ్డి గారికి లేవు. ఆయన ఈ పవిత్రమైన సభలో చెప్పిన అంశాల మీద, ఇచ్చిన లెక్కల మీద, ఆయన సాక్షి పేపర్ మీద ఆయనకు నమ్మకముంటే నా సవాలును స్వీకరించే దమ్మూ, ధైర్యం ఉంటే నా సవాలును స్వీకరించమని సవాలు చేస్తున్నాను. ఆ 86 పేర్లను ఇవ్వమనండి. వాళ్లు నిజంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుని ఉంటే, బ్యాంకుల ద్వారా లేదా రైతు రుణ మాఫీ ద్వారా వాళ్లకు ఎలాంటి అన్యాయం జరిగినా మేము స్వీకరిస్తామని చెబుతున్నాను. దయచేసి మీ ద్వారా జగన్మోహన్‌రెడ్డి గారికి ఈ సవాలును స్వీరించమని అడుగుతున్నాము, డిమాండ్ చేస్తున్నాము, సవాలు చేస్తున్నాము. మొన్ననే మా గడ్డం శ్రీనివాసరావు గారు చెప్పారు. రండి దమ్ముంటే పోటీ చేద్దామంటే పారిపోయారు. ఇట్లా అసత్యాలు, అర్ధసత్యాలు ప్రచారం చేయడమే ప్రతిపక్ష పార్టీ పాత్ర అనుకుంటే మేము చేయగలిగిందేమీ లేదు సార్. కానీ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రైతుల పట్ల, వ్యవసాయం పట్ల ఒక కమిట్‌మెంట్ ఉంది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు అనేక అంశాల మీద మాట్లాడారు. రైతు రుణ మాఫీ అంశాన్ని ఏదో ఆవేశంలోనో లేక ఒక రోజులోనో తీసుకున్న

నిర్ణయం కాదు. 2012 అక్టోబర్ 12వ తేదీన మహానుభావుడు శ్రీ నందమూరి తారక రామారావు గారు ప్రాతినిధ్యం వహించిన హిందూపూర్ నియోజకవర్గం నుంచి మా నాయకుడు, మా పార్టీ అధ్యక్షులు ఒక పవిత్ర పాదయాత్ర ప్రారంభించారు. 12 రోజుల పాటు తీవ్రమైన అనావృష్టి ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పాదయాత్ర చేసి అడుగడుగునా రైతుల కష్టాలు చూశారు. వాళ్ల కన్నీళ్లు తుడవాలన్న ఉద్దేశంతో 12వ రోజు సాయంత్రం ముఖ్యమైన వాళ్లను పిలిచి ఇన్ని వేల మంది రైతులు మనతో కలిసి నడిచారు, ప్రతి అడుగులోనూ వాళ్ల బాధలను గమనించాము కాబట్టి వాళ్లకు ఏదైనా మేలు చేయాలని, ప్రభుత్వం మీద అత్యంత ఆశతో ఉన్నారు, పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రంలోని వ్యవసాయరంగం సర్వనాశనమయ్యింది కాబట్టి తీవ్రమైన వ్యవసాయరంగ సంక్షోభాన్ని గట్టెక్కించడంతో పాటు, సేద్యాన్ని లాభసాటిగా మార్చడంతోపాటు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు ఉపశమనం కల్పించకపోతే మనం వాళ్లకు న్యాయం చేసినట్లు కాదని ఒక మంచి ఆలోచన చేసిన చంద్రబాబునాయుడుగారు 13వ రోజున అంటే 14.12.2012వ తేదీన గుంతకల్లు పట్టణంలో ఒక విధానపరమైన ప్రకటన చేశారు. రైతుల్లో ఒక ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, వాళ్లకు ఒక నమ్మకాన్ని కల్పించి, వాళ్ల జీవితాలకు ఒక భరోసా ఇవ్వడానికి ఒక ప్రకటన చేశారు. వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులను రుణ విముక్తులుగా చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము, మీరెవరూ అధైర్యపడకండి, ఆత్మహత్యలు చేసుకోకండి అన్నారు. ఎందుకంటే ఒకప్పుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంటే అన్నపూర్ణగా భావించబడే రాష్ట్రం. అందరికీ అన్నం పెట్టిన రాష్ట్రం. పంజాబ్ తరువాత అంత ఎక్కువగా ధాన్యం పండించి ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసిన రాష్ట్రం. అటువంటి అన్నపూర్ణ లాంటి ఆంధ్రరాష్ట్రంలో గడచిన పది సంవత్సరాల కాలంలో 24 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అర్థాంతరంగా అసువులు బాశారు. రాజశేఖరరెడ్డి గారు 2004లో అధికార పగ్గాలు చేపట్టిన నాడు ఏమి చెప్పారో ఒక రెండు మాటలను ఈ సందర్భంగా ఉటంకించాలి. "నా రైతు సోదరులకు మనవి చేస్తున్నాను. ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోవడానికి కూడా ఇవాల్టి నుంచి వీలు లేదు" అని మనవి చేస్తున్నాను. "ఎన్ని సమస్యలున్నా తీర్చడానికి నేను సిద్ధంగా ఉన్నాను." "కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు జరగకూడదు. మీకు ఏ సమస్యలున్నా చెప్పండి. మీతోపాటు ఉంటాము. సమస్యలను తీరుస్తామని మనవి చేస్తున్నాను." 14.5.2004 వ తేదీ ప్రమాణస్వీకారం సందర్భంగా డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు చెప్పిన మాటలు సార్ ఇవి.

...

2012లో నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో లెక్కలు పరిశీలిస్తే ఈ దేశంలో 1,00,046మంది ఆత్మహత్యలు చేసుకుంటే దానిలో 50శాతం మంది కేవలం 5 రాష్ట్రాల నుంచి ఉన్నారు. 5 రాష్ట్రాలకు సంబంధించిన రైతులే 50శాతం మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో వుంది. ఎవరండీ దీనికి బాధ్యులు? వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, వ్యవసాయాన్ని పండుగ చేస్తామని, జలయజ్ఞం పేరుతో కోటి ఎకరాలకు నీరు ఇస్తామని, పంచెలు గట్టి, రైతు వేషం వేసి, రైతు భాష మాట్లాడి,

రైతు భుజం మీద చేయి వేసి చివరకు రైతు నెత్తి మీద భస్మాసుర హస్తం పెట్టింది ఎవరు? డా.రాజశేఖర్ రెడ్డి గారు కాదా? ఎందుకు ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి ఇన్ని కష్టాలు వచ్చాయి? ఈ రాష్ట్రంలో సగటు రైతుకి కష్టాలు రావడానికి ఎవరు కారకులు?

(బెల్)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి : అధ్యక్షా, సభలో లేని వ్యక్తి గురించి పదే పదే మాట్లాడుతున్నారు. ఈ రోజు దేనికైనా భయపడుతున్నారు అంటే కాలువ శ్రీనివాసుల గారికి ఒక్క అంశం చెబుతున్నాను. ఈ రోజు అనంతపురం జిల్లాలో వీళ్లు పరిపాలించిన రోజులలో ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, పంటల బీమా గానీ ఎంత వచ్చిందో 2004-09 రాజశేఖర్‌రెడ్డి గారి హయంలో ఎంత వచ్చింది? ఈ రోజు ఉద్యానవన శాఖలో రైతులు ఎంత సంతోషంగా ఉన్నారో లిస్ట్ తీసుకొని ఒకసారి చెప్పమనండి. రాజశేఖర్ రెడ్డి గారి గురించి, జలయజ్ఞం గురించి మాట్లాడుతున్నారు. జలయజ్ఞం ప్రతి ప్రాజెక్టు ప్రారంభించింది రాజశేఖర్ రెడ్డి గారు. (మైకు కట్)

(అంతరాయం)

శ్రీ కాలువ శ్రీనివాసులు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 10 సంవత్సరాల తరువాత 2012లో చంద్రబాబునాయుడు గారు రైతులకు రుణ ఉపశమనం కల్పించాలని ఆలోచన చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందని నేను అడుగుతున్నాను. మీకు విజ్ఞత, మనస్సు ఉంటే, నిజాలు అంగీకరించే దమ్ము, సామర్థ్యం ఉంటే ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఎందుకు వచ్చిందంటే, రుణ ఉపశమనం కలిగించాలంటే 10 సంవత్సరాలు వీళ్లు చేసిన నిర్వాకం, రాజశేఖర్ రెడ్డి గారు చేసిన పాపాలు, ప్రకృతి శాపాలకు ఆ రోజు కాంగ్రెస్ పాలకుల పాపాలు తోడు కావడం వల్లనే ఈ రాష్ట్రంలో సగటు రైతు బతుకు సర్వ నాశనమయింది. వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోవడానికి కారణం ఆనాటి 10 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలకులు కాదా అని అడుగుతున్నాను. స్వయంగా మీకు తెలుసు మీ నాయకత్వంలో ఆ రోజు వ్యవసాయ చదువు గ్రూప్ ఏర్పాటు చేసి రైతుల కష్టాలు సమగ్రంగా అధ్యయనం చేశారు. ఆరోజు మీకు అన్ని విషయాలు తెలుసు. ఈ సభ ద్వారా మరొకసారి వాటిని గుర్తు చేసే ప్రయత్నం మాత్రమే చేస్తున్నాను, నేను గుర్తు చేస్తుంటే వారు ఎందుకు గుంజుకుంటున్నారో నాకు అర్థం కావటంలేదు. రైతుల భూములు, ఆస్తులు దోచేశారు, ఎస్సీ, ఎస్టీ రైతుల భూములు సెజ్‌ల పేరుతో బలవంతంగా లాక్కొని అనుయాయులకు, అనుచరులకు కట్టబెట్టింది ఎవరు? రాజశేఖర్ రెడ్డి గారు కాదా? సెజ్‌ల పేరుతో ఈ రాష్ట్రంలో జరిగిన వ్యాపారం, వ్యవహారం అందరికి తెలిసినది కాదా? మరి ఈ రోజు మళ్లీ వీళ్లు తగుదునమ్మా అంటూ వ్యవసాయం మీద మాట్లాడే నైతిక అర్హత వీళ్లకి ఎక్కడిది? ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని, రైతుకు అండగా నిలబడాలని ఈ రాష్ట్రాన్ని మళ్లీ అన్నపూర్ణగా మార్చాలని నూతన సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకొని, వ్యవసాయాన్ని కొత్త జవసత్వాలు తీసుకురావాలని ఈ రోజు చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ప్రభుత్వం తాపత్రయం, తపన పడుతుంది. దానిలో ఒక భాగమే

రైతుల రుణ ఉపశమనం, రైతుల రుణాలు ఈ రోజు దాదాపు రైతు ఖాతాల సంఖ్య 82లక్షల ఖాతాలు ఉంటే, దానిలో తొలి దశలో 40లక్షల మందికి రుణ ఉపశమనం లభించింది. రెండో దశలో కూడా ఏవరైతే నిజమైన రైతులు ఉంటారో, అప్పుల బాధతో విలవిలలాడిపోతున్నారో, ఏవరైతే గత పాలకుల పాపాలకు బలైపోయి ఆస్తులు అమ్ముకొని తీవ్రమైన బాధలలో ఉన్నారో, వాళ్లందరికీ రుణ ఉపశమనం కల్పించడమే ఈ ప్రభుత్వ ధ్యేయం. అర్హుడైన ప్రతి రైతూ రుణ ఉపశమనం పోందేంతవరకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీంట్లో రాజీ లేదు. దీనికి ఎన్ని వేల కోట్లు ఖర్చు అయినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆఖరికి ప్రభుత్వ ఆస్తులు అమ్మైనా రుణ విముక్తులని చేస్తామని మా నాయకుడు చెప్పారు. అది ఈ ప్రభుత్వానికి ఉన్న తపన, తాపత్రయం. కానీ రైతు పేరు చెప్పి, రైతు వేషం వేసి, రైతు భాష మాట్లాడి, రైతులను సర్వనాశనము చేసిన రాజశేఖర్ రెడ్డిగారికి వారసులుగా రుణ మాఫీ మీద మాట్లాడే నైతిక అర్హత వారికి ఎక్కడిదని అడుతున్నాను. రుణాలు మాఫీ చేయలేమన్న వాళ్లు, రుణాల మాఫీ ఎట్లా చేయడం సాధ్యమవుతుందని ప్రశ్నించిన వాళ్లు రుణాల మాఫీ పేరుతో మోసం చేస్తున్నది తెలుగుదేశం పార్టీ అని విస్తృతంగా ప్రచారం చేసిన వాళ్లకి పవిత్రమైన శాసనసభలో రుణాల మాఫీ అంశాన్ని ప్రస్తావించే నైతిక అర్హత లేదు అని ఘంటాపథంగా చెప్పగలను ఈ రోజు.

మిస్టర్ స్పీకర్ : త్వరగా ముగించండి.

(అంతరాయం)

శ్రీ కాలువ శ్రీనివాసులు: అధ్యక్షా, 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో 32లక్షల మంది రైతు కుటుంబాలు ఉంటే, మొదటి దశలోనే ఈ రోజు 22లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. రెండో జాబితాకు నెల సమయం ఇచ్చారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉన్న వారందరినీ లెక్కిస్తున్నారు. ఎవరిని లెక్కించడం లేదంటే కొల్లం బ్రహ్మానంద రెడ్డి లేదా రాజశేఖర్ రెడ్డి కాలంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆక్రమంగా డిసిసి బ్యాంకుల చైర్మెన్‌లుగా, సొసైటీల చైర్మెన్‌లుగా పనిచేస్తూ రైతులకు తెలియకుండా రైతు పేరు చెప్పి కోట్ల రూపాయలు అక్రమంగా బినామీ రుణాలు పొందారో వాళ్లకి మాత్రం మాఫీ చేయడంలేదు. వాళ్లకి మాఫీ చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దయచేసి అలాంటి ఆలోచనలు, భ్రమలు పెట్టుకుని ఉంటే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాటిని తొలగించుకొమ్మని విజ్ఞప్తి చేస్తున్నాను.

...

ఎవరికి కావాలి గంగిరెడ్డి బంధువు ఘనకార్యం? అసలు ఈ గంగిరెడ్డి ఎవరంటే చంద్రబాబు నాయుడు గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారిపై అలిపిరి దగ్గర బాంబు దాడి జరిగితే ఆ దాడిలో ప్రత్యక్ష ప్రమేయం ఉన్న వ్యక్తి గంగిరెడ్డి. అలాగే బ్రహ్మానందరెడ్డి ఎవరంటే కడప జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇంకా వివరాలు కావాలంటే ఇస్తాను. కడప, అనంతపురం, గుంటూరు, విజయనగరం జిల్లా సహకార బ్యాంకులలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో అసలు బ్యాంకుల మొహం కూడా చూడని రైతుల బినామీ పేర్లతో కోట్ల రూపాయలు రుణాలు పొంది అక్రమంగా రుణమాఫీ చేయించుకోవడానికి ఎవరు తాపత్రయపడుతున్నరో వారి రుణాల రద్దు చేయడంలేదు. మా ప్రభుత్వానికి మంచి ఉద్దేశం ఉంది. రైతుల రుణ మాఫీ ప్రక్రియ గతంలో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్‌కు నందమూరి తారకరామారావుగారు చైర్మన్‌గా ఉన్నప్పుడు అప్పటి ఉపప్రధాన మంత్రి దేవీలాల్ మొట్టమొదటిసారిగా రైతుల రుణాల మాఫీ చేయాలని నిర్ణయించి, ఒక్కొక్క రైతుకు పదివేల రూపాయల వరకు లబ్ధి పొందేలా రుణమాఫీ చేయడం జరిగింది. (బెల్) ఆ తరవాత 2008లో యూపీయే ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. అది కూడా చిన్న, సన్నకారు రైతులకే రుణ మాఫీ చేయడం జరిగింది. దానిలో కూడా చాలా గందరగోళం జరిగి వేల కోట్ల రూపాయలు అక్రమంగా మైక్రో ఫైనాన్స్ సంస్థలకు, అక్రమ లబ్ధిదారులకు చేరాయని కాగ్ తప్పుపట్టిందని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః దయచేసి ముగించండి.

శ్రీ కాలువ శ్రీనివాసులుః అధ్యక్షా, ఇంతకు ముందు జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మాటిమాటికీ 184వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సంఘ సమావేశంలోని వివరాల గురించి చెబుతున్నారు. (పేపర్లు చూపిస్తూ) ఇవే పేపర్లు ఈ సభకు చూపిస్తూ చెప్పారు. ఆ వివరాలు నేను కూడా తెలియజేస్తాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాసులు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కాలువ శ్రీనివాసులు ః అధ్యక్షా, వారు మాట్లాడుతూ రూ.1,35,250 కోట్లు తరవాత రూ.87,612కోట్లు అని రెండు ఫిగర్స్ చెప్పారు. అందులోని వివరాలు తెరచి చూస్తే దానిలో అనేక అంశాలు వెలుగులోకి వస్తాయి. రూ.59,105కోట్ల స్వల్పకాలిక రుణాల్లో అనగా గిడ్డంగుల నిర్మాణానికి అందించిన ఆర్థికసాయం, మిరపసాగుకు, వరి సాగుకు, హార్టీకల్చర్‌కు, చేపలసాగుకు, గొర్రెల పెంపకానికి తదితర వ్యవసాయ అనుబంధ రంగాలకు ఇచ్చిన అప్పులు కూడా ఉన్నాయి. (బెల్) గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుల వద్ద వారి మేనిఫెస్టో ఉందో, లేదో తెలియదు గానీ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ఎపుడూ పెట్టుకొని చూపిస్తున్నారు. మా పార్టీ మేనిఫెస్టోకు విస్తృతమైన ప్రచారం కలిగిస్తున్నందుకు చాలా సంతోషం. మా మేనిఫెస్టో మాకు బైబిల్ లాంటిది, భగవద్గీత లాంటిది, ఖురాన్ లాంటిది. అందులో మేమేమి చెప్పామో, ఎలాంటి హామీలిచ్చామో వాటిలో ఒక్క అంశంలో కూడా కించిత్ పక్కకు తప్పుకోకుండా, ముఖ్యమంత్రి

చంద్రబాబు నాయుడు గారు తూ.చ తప్పకుండా అమలుచేస్తారని ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని అడిగితే అవునో, కాదో చెబుతారు. గౌరవప్రతిపక్ష నాయకులు చెబుతున్న పాయింట్లలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం కూడా ఉంది. కానీ ఆయన ఒక పాయింట్ మాత్రమే చదివారు, మొత్తం చదివి ఉంటే సంతోషించేవారం. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా తీసుకోవలసిన చర్యలను ఉటంకిస్తూ దానిలో రైతుల రుణమాఫీ ఒక చిన్న ప్రయత్నం మాత్రమే అని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వానికి రైతుల రుణ మాఫీ ఒక అంశం మాత్రమే. ఇటీవల ప్రకాశం జిల్లా కొండేపిలో ముఖ్యమంత్రిగారు నిర్వహించిన సభలో ఒక రైతు చంద్రబాబు నాయుడు గారిని దేవుడితో సమానమని చెప్పారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః శ్రీనివాసులు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కాలువ శ్రీనివాసులు ః అధ్యక్షా, మేం కూడా గ్రామ గ్రామాన తిరిగాం. రైతు సాధికార సదస్సులలో ఎవరైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొని ఉంటే వారికి కూడా రైతులు ఏమనుకుంటున్నారో అర్థమయ్యేది. ఇపుడు రైతుల ఇళ్లలో అందరూ ఆనందంగా పండుగ చేసుకుంటున్నారు. మేం భవిష్యత్తులో కూడా ఇలాంటి రుణ మాఫీ చూడలేమని, మా తాత, తండ్రుల కాలం నుంచి ఎవరూ మాకు ఇంత పెద్దఎత్తున రుణమాఫీ చేసిన సందర్భంలేదని రైతులు అంటున్నారు. రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో, మరోవైపు లోటు బడ్జెట్ ఉన్నది. ఇంకొకవైపు రాష్ట్రంలో హుద్‌హుద్ తుపాను విధ్వంసం సృష్టించింది, రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నది. రాష్ట్రం విడిపోతే అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిసినా జగన్మోహన్‌రెడ్డిగారి స్వార్థానికో, చంద్రశేఖరరావు గారి స్వార్థానికో సోనియాగాంధీ గారు ఈ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసినది. అలాంటివారిని నమ్ముకొని సోనియా గాంధీ తన పార్టీ రాజకీయ భవిష్యత్తు కోసం తెలుగు ప్రజలను నిలువునా చీల్చినప్పటికీ చంద్రబాబు నాయుడు గారు అధైర్యపడకుండా రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని, ధైర్యాన్ని కల్పిస్తున్నందుకు తెలుగుదేశం పార్టీపై, మా నాయకుడిపై రాష్ట్ర ప్రజానీకానికి నమ్మకం, విశ్వాసం ఉన్నది. మమ్మల్ని ప్రశ్నించడానికి, రుణమాఫీ గురించి ప్రశ్నించడానికి మీరు అర్హత, హక్కు కోల్పోయారు. సోనియాగాంధీ గారితో మిలాఖత్, ములాఖత్ అయినపుడు మీరు అర్హత కోల్పోయారని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః రంగారావు గారూ, మాట్లాడండి.

శ్రీ ఆర్.వి.ఎస్.కె.రంగారావు (బొబ్బిలి)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు జగన్మోహన్‌రెడ్డి గారికి రైతుల రుణమాఫీపై మాట్లాడే అర్హత లేదని పదే పదే మంత్రులు, అధికారపక్షానికి చెందినవారు మాట్లాడడం చాలా దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల

సమయంలో తెలుగుదేశం పార్టీ తరపున బేషరతుగా సంపూర్ణంగా రుణమాఫీ చేస్తామని ప్రకటన చేసినపుడు మా పార్టీ తరపున మాలాంటివారు కూడా జగన్మోహన్‌రెడ్డిగారిని కూడా రుణ మాఫీ ప్రకటించమని కోరాం. అయితే సంపూర్ణమైన రుణమాఫీ చేయాలంటే రాష్ట్ర విభజన తరవాత ఆర్థికపరిస్థితి వల్ల సాధ్యపడదని వారు భావించి ఆ విధంగా ప్రకటించలేదు. అయితే ఈ రోజు రుణ మాఫీ జరిగిన తీరు చూస్తే బేషరతుగా సంపూర్ణ రుణ మాఫీ అన్నారు కానీ ఆ విధంగా సంపూర్ణంగా రుణ మాఫీ జరిగే పరిస్థితి లేదు. కాబట్టి నేను మనవి చేసేదేమంటే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డిగారు ఆరోజు రుణ మాఫీ సాధ్యపడదని చెప్పడం ముమ్మాటికీ నిజం. ఎన్నికల్లో లబ్ధి పొందుదామనే ఆలోచనతో ఆయన అలాంటి హామీ ఇవ్వనందున వారు మా నాయకుడని నిజంగా చెప్పుకోవడానికి మాకు అందరికీ గౌరవంగా ఉంది. రైతుల దుస్థితిని గమనించిన తెలుగుదేశం పార్టీ వారి కార్యకర్తల ద్వారా రుణ మాఫీ చేస్తామని విస్తృతస్థాయిలో ప్రతి గ్రామంలో ప్రకటించారు. అదే విధంగా గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉండగా కేంద్రంలో, రాష్ట్రంలో రైతుల రుణమాఫీకి సంబంధించి రాజశేఖర్ రెడ్డిగారు వత్తిడివలన సంపూర్ణమైన రుణమాఫీని కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగింది.

...

కాబట్టి ప్రజలు ముఖ్యంగా రైతులు ఏమి ఆశించారంటే ఆరోజు ఏ విధంగా అయితే రుణమాఫీ జరిగిందో, ముందే ఎవరికి రుణ మాఫీ చేస్తున్నామని ప్రకటించి రుణమాఫీ చేశారో ఆ విధంగానే ఇప్పుడు కూడా జరుగుతుందని రైతులు ఆశించారు. అయితే ఈరోజు ముందుగా అర్హతను గుర్తించే విధంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు అదే విధంగా పాస్‌బుక్, బ్యాంకు అకౌంట్ ఇలాంటివన్నీ కూడా చెప్పడం జరిగింది. రేషన్ కార్డు వలన ఒక రైతుకన్నా ఎక్కువ మంది రైతులకి రేషన్ కార్డులో రుణం ఉంటే ఇచ్చే పరిస్థితి లేదని ఒక కండిషన్ పెట్టడం జరిగింది. దీని వలన అనేక మంది నిజంగా రైతులు రుణాలు తీసుకున్నప్పటికీ కూడా వాళ్లకు రుణాలు మాఫీ జరగని పరిస్థితి ఉంది. అదే విధంగా అనేక మంది రుణాలు తీసుకున్న తరువాత చనిపోవడం కూడా జరిగింది. చనిపోయినప్పుడు వాళ్లకు సంబంధించిన లీగల్ హెయిర్స్ ఎవరైతే ఉంటారో వాళ్లు ఆ రుణ మాఫీ కొరకు బ్యాంకుల దగ్గరకి వెళ్లినప్పుడు, ఆ రేషన్ కార్డులో తల్లి, తండ్రి ఎవరైతే చనిపోయారో వాళ్ల పేరున్నప్పుడు వాళ్లకు రుణ మాఫీ జరిగే పరిస్థితి ఉండటం లేదు. కాబట్టి చనిపోయిన వారిపట్ల సానుభూతితో ప్రభుత్వం ఆలోచించి అలాంటి వారందరికీ కార్డుకి ఒక్కరేనని స్ట్రిక్ట్‌గా వెళ్లకుండా వాళ్లకు న్యాయం చేసేలా చూడాలి.

మరొక ముఖ్యమైన విషయం ఎక్కడైతే రైతులు నష్టపోతున్నారో అది స్కేల్ ఆఫ్ ఫైనాన్స్. కొంత మంది మంత్రులు మాట్లాడుతూ ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ని ఆర్‌బిఐ నిర్ణయించింది కాబట్టి ఆ ప్రకారంగా వెళుతున్నామని చెప్పడం జరిగింది. కానీ వాస్తవానికి ఇది ఆర్‌బిఐ నిర్ణయించింది కాదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనేది జిల్లా వారీగా ఆ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని నాబార్డు ప్రతినిధి,

సెంట్రల్ బ్యాంకు, లీడ్ బ్యాంకులు, వ్యవసాయశాఖకు సంబంధించిన అధికారులతో ఆ సంవత్సరానికి సంబంధించి ఆ జిల్లాలో ఉన్న పరిస్థితుల ప్రకారంగా ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడం జరుగుతుంది. ఆర్‌బిఐ అంటున్నారు అది ఎంత వరకు వాస్తవమో ఒక్కసారి ప్రభుత్వం తెలియచేయాల్సిన అవసరముంది. ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌లో కూడా ఇందాక ప్రతిపక్ష నాయకులు జగన్‌మోహన్ రెడ్డి గారు మాట్లాడినట్లుగా ఈ జిల్లా కమిటీ ఏదైతే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించిందో ఉదాహరణకు విజయనగరం జిల్లాకు సంబంధించి చెరకుకు సంబంధించి రూ.40,000 నిర్ణయించడం జరిగింది. అదే విధంగా వరికి సంబంధించి రూ.24,000 నిర్ణయించడం జరిగింది. కానీ ఈరోజు రుణ మాఫీకి సంబంధించి ఏదైతే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తిస్తుందో అది ఈ రూ.40,000 కానీ రూ.24,000 కాదు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ ఆర్.వి.సుజయ కృష్ణ రంగారావు : అధ్యక్షా, ముఖ్యమైన విషయం. రూ.40,000 చెరకుకు నిర్ణయించినా ఈరోజు మాఫీకి మాత్రం కేవలం రూ.25,000 మాత్రమే లెక్కకు తీసుకుంటున్నారు. అదే విధంగా వరికి సంబంధించి ఏదైతే రూ.24000 బ్యాంకులు నిర్ణయించాయో ఈరోజు మాఫీకి సంబంధించి రూ.15,000 మాత్రమే తీసుకుంటున్నారు. ఉదాహరణకు ఎం.వరలక్ష్మి, వైఫ్ ఆఫ్ సూర్యప్రకాష్ ఎకరా 33 సెంట్లలో చెరకు పంట వేయడం జరిగింది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.50,000 రుణం తీసుకున్నారు. ఈరోజు డిసిసిబి బ్యాంకు ద్వారా వరలక్ష్మి గారికి మాఫీ అయింది కేవలం రూ.17,000 మాత్రమే. కాబట్టి ఏ విధంగా ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తిస్తుంది? మీరు ప్రకటించిన స్టేట్‌మెంటు ప్రకారంగానే ఏదైతే రూ.50,000 తక్కువగా ఉంటే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తించదన్నారో అది కూడా వాస్తవం కాదు. వాస్తవంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా ఏదైతే రూ.50,000 కంటే తక్కువ రుణాలున్నాయో వాళ్లకి కూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తిసుందనే విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ ఆర్.వి.సుజయ కృష్ణ రంగారావు : అధ్యక్షా, రెండు నిమిషాలు. రూ.50,000కి తక్కువ రుణాలు తీసుకున్న వారికి సంపూర్ణంగా రుణ మాఫీ అవుతుందని చెబుతున్నారు. బ్యాంకుల దగ్గరకి వెళితే అలా కాదు, ప్రభుత్వం ఈ రుణ మాఫీల మీద డిసెంబరు, 30వ తేదీ వరకే వడ్డీ ఇస్తుంది, ఈరోజు వరకూ మీరు వడ్డీ చెల్లిస్తేనే మీకు వడ్డీ మాఫీ జరుగుతుంది, ప్రభుత్వం అది ఇవ్వడం లేదు కాబట్టి మీరు మిగతా డబ్బుని చెల్లిస్తేనే మీకు మాఫీ అయ్యే పరిస్థితి ఉందని బ్యాంకులు చెబుతున్నాయి. కాబట్టి డిసెంబరు, 31వ తేదీ తరువాత ఏదైతే వడ్డీ ఉందో దానికి కూడా ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సిన అవసరముంది. అలాగే ఎవరైతే బ్యాంకులో రుణాలు కట్టలేదో అందుకు కారణం రుణ మాఫీ జరుగుతుందనే ఆశతో రైతులు కట్టలేదు

కాబట్టి అపరాథ వడ్డీ ఏదైతే పడిందో, వారికి ప్రభుత్వం 10 శాతం చెల్లిస్తామని ప్రకటించింది. కానీ 10 శాతం కంటే ఎక్కువ వడ్డీ పడుతోంది.

మిస్టర్ స్పీకర్ః మీరు దయచేసి కూర్చోవాలి.

శ్రీ ఆర్.వి.సుజయ కృష్ణ రంగారావు ః కాబట్టి ఆ వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తుందా, లేదా అదే విధంగా హుద్‌హుద్ తుపాన్ వలన పెద్దయెత్తున రైతులు ఉత్తరాంధ్రలో నష్టపోయారు. వారంతా బీమా రాకుండా నష్టపోయారు కాబట్టి వాళ్లకి ఏ విధంగా ప్రభుత్వం పరిహారం ఇస్తుంది? అదే విధంగా కొత్తగా రుణాలు రాకపోవడం వలన అనేక ఇబ్బందులకు రైతులు గురయ్యారు. అందువలన ప్రభుత్వం ఆ రైతులని ఆదుకోవలసిన అవసరముంది. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ, మాట్లాడండి.

శ్రీ ఆర్.వి.సుజయ కృష్ణ రంగారావు (మైకు లేకుండా)ః సార్, మూడు డిమాండ్స్ చెప్పి ముగిస్తాను.

(ఈ సందర్భంలో కొంత మంది వైఎస్ఆర్‌సీపీ సభ్యులు కూడా శ్రీ ఆర్.వి.సుజయ కృష్ణ రంగారావుకి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః Please be seated. విష్ణుకుమార్ రాజు గారూ, please commence.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, బొబ్బిలి రాజావారు రెండు నిమిషాలు సమయం అడిగారు. కానీ వారి భావం నేను చెప్పేస్తాను.

MR.SPEAKER: You should complete your speech within 5 minutes.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విపరీతమైన సమస్యల్లో ఉన్నప్పటికీ కూడా రైతు రుణమాఫీ....

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచిఅంతరాయం)

అధ్యక్షా, పక్కన భజన అంటున్నారు. భజన కాదు వాస్తవాలు చెబుతున్నాను.

MR.SPEAER: Please don't waste your time.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : మధ్యలో డిస్టర్బ్ చేయవద్దని చెప్పండి సార్. అధ్యక్షా, రైతు రుణ మాఫీ చేస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు చెబితే ఇది సాధ్యం కాదేమోనని మాకు కూడా అనిపించింది. జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగానైతే ఇది సాధ్యం కాదని అనుకున్నారో అదే విధంగా మేమ కూడా భావించాం. ఇంత పెద్ద టాస్కుని చంద్రబాబు నాయుడు గారు ఏ విధంగా నెరవేరుస్తారని అందరూ అనుకున్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడా ఇది సాధ్యం కాదు, కష్టమని అనుకున్నారు. కానీ, అది సాధ్యమని చేసి చూపించారు. దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. మొదట్లో చిన్న కన్ఫ్యూజన్ మాత్రం ఉంది. ఆ కన్ఫ్యూజన్‌కి కూడా క్లారిటీ ఇచ్చారు.

...

మరొక రిక్వెస్ట్ ఏమంటే, సత్యమేవ జయతే అనేది కొంచెం లోపలికి అయిపోయింది ఆ బోర్డును కొంచెం పైకి పెట్టించమని చాలాసార్లు విజ్ఞప్తి చేస్తున్నాము. వచ్చే శాసనసభా సమావేశాల లోపు ఆ బోర్డు పైకి ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే సత్యాలు బయటకు వస్తాయి. గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ గురించి లోకల్‌గా డిసైడ్ చేస్తారని చెప్పడం జరిగింది. కాలువ శ్రీనివాసులు గారు మాత్రం అది సెంట్రల్ గవర్నమెంటు ఆర్‌బిఐ వారు చేస్తారని చెప్పి కన్ఫ్యూజన్‌లో పెట్టారు. వ్యక్తిగతంగా ఎవరు డిసైడ్ చేస్తారనేది నాకు తెలియదు. కానీ ఏది ఏమైనప్పటికీ చంద్రబాబు నాయుడు గారు ఏ విధంగానైతే ఎలక్షన్ మేనిఫెస్టోలో రుణమాఫీ చేస్తామని చెప్పారో, అదేవిధంగా చేయవలసిందిగా మేము కోరుతున్నాము. తర్వాత హార్టికల్చర్‌కి రూ.10 వేలు అంటే నేను హెక్టారుకేమో అనుకొని గౌరవ మంత్రి గారి దగ్గరకు వెళ్లి స్పష్టతను తీసుకున్నాను. అది ఒక ఎకరానికని వారు చెప్పడం జరిగింది. మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎలక్షన్ మేనిఫెస్టోలో లేనివి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారంటే, వారు చేసి చూపిస్తారు అదే నారా చంద్రబాబు నాయుడు గారి ప్రత్యేకతని అందరికీ తెలిసిన విషయమే.

మరొక విషయమేమంటే అనంతపురం జిల్లాలోని ప్రజలు చాలా ఘోరమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఘోరమంటే మామూలు ఘోరం కాదు. వ్యక్తిగతంగా మేము మా భారతీయ జనతా పార్టీ తరఫున కరవు ప్రాంతాలను సందర్శించినప్పుడు, మన విప్ గారి నియోజకవర్గంలో పర్యటించడం జరిగింది. అక్కడ ఒక ట్యాంకర్ అటు నుండి వస్తోంది. ఆ ట్యాంకర్ ద్వారా ఇంటికి ఒక బిందె చొప్పున నీళ్లు ఇస్తున్నారు. మంచి నీళ్లు తాగడానికి అవే నీళ్లు, స్నానాలకు అవే నీళ్లు, చివరికి మరుగుదొడ్లకు కూడా అవే బిందెడు నీళ్లను వాడుకొంటున్నారు. మేము వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకొని చాలా బాధపడ్డాం. తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు దాని మీద చర్యలు తీసుకొని వారికి నీటిని సరఫరా చేసే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ)ః అధ్యక్షా, రాష్ట్రంలో చాలా దారుణమైన పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు ఏవిధంగా ఆలోచిస్తున్నారో దానికి అనుగుణంగా మనమంతా చర్చించి, నిన్న ఏ విధంగానైతే హుద్‌హుద్‌పైన ఒక తీర్మానం చేశామో అదే పద్ధతిలో ఈరోజు కరవు పైన కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం ఉందని ఆర్థికశాఖా మంత్రిగారు బడ్జెట్ ప్రసంగం సందర్భంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సంక్షోభాన్ని గుర్తించినందుకు ధన్యవాదాలని ఆరోజు కూడా మేము చెప్పడం జరిగింది. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం వ్యవసాయాన్ని ఒక ప్రాథమిక మిషన్‌గా గుర్తిస్తాం, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని చెప్పడం మాకు చాలా సంతోషాన్ని కలిగించింది. వారు చాలా మారారని అనుకున్నాము. మా చంద్రబాబు నాయుడుగారు ఎప్పుడూ మా అనంతపురాన్నే ఉటంకిస్తూ ఉంటారు. చంద్రబాబునాయుడు గారికి అనంతపురంలోనే, బుద్ధుడికి ఏ విధంగానైతే రావిచెట్టు కింద జ్ఞానోదయమయ్యిందో, అదేవిధంగా వ్యవసాయాన్ని ప్రాథమికమైనదిగా గుర్తించాలి, అనంతపురం జిల్లా రైతులను చూసిన తర్వాత, ఈ రాష్ట్రంలో ఉన్న రైతు ఋణాలను మాఫీ చేయబోతున్నట్లు ఆరోజే ప్రకటించడం జరిగింది. వ్యవసాయ మిషన్‌ని కూడా మా అనంతపురం జిల్లాలోనే ప్రారంభించారు. ఆ ప్రారంభోత్సవానికి గొప్ప మేధావి అయిన శ్రీ ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారిని ఆహ్వానించి ఆ మిషన్‌ని ప్రారంభించడం జరిగింది. చాలా సంతోషం. అయితే ఈ సందర్భంగా, చాలా దారుణంగా వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితులు రాష్ట్రమంతా ఉన్నాయి. ప్రభుత్వాలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్రమంతా మైనస్ 36 శాతం వర్షపాతం నమోదయింది. రాయలసీమలోనైతే మైనస్ 44 శాతం నమోదయింది.

ఖరీఫ్ సందర్భంగా అనంతపురం జిల్లాలో నమోదు కావాల్సిన వర్షపాతం 347 మిల్లీ మీటర్లు కాగా కేవలం 172 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదయింది. ఈరోజు రాష్ట్రంలో ఉత్తర కోస్తా ప్రాంతం, దక్షిణ కోస్తా ప్రాంతంలో కూడా తక్కువ వర్షపాతం ఉందని చెప్పారు. ఆ జిల్లాల్లో సగం వర్షపాతం 500 మిల్లీ మీటర్లు ఉంటే సహాయచర్యలను చేపట్టాలని మనందరం అనుకుంటాం. కానీ మా జిల్లా సగటు వర్షపాతం 500 మిల్లీ మీటర్లు కాగా 172 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదు అయ్యిందంటే, ఎంత దారుణంగా అనంతపురం జిల్లా పరిస్థితి ఉందో అర్థం చేసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను.

ఈ 17 సంవత్సరాల్లో ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల వివరాలను చూసినట్లయితే 17 సంవత్సరాల్లో 13 సంవత్సరాలపాటు 63 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. ఈసారి 59 మండలాలను ప్రకటించారు. ఇరిగేషన్ కమీషన్ వారు ఇచ్చిన నివేదికల ప్రకారం 750 మిల్లీ మీటర్ల లోపు వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలను శాశ్వత కరవు మండలాలుగా ప్రకటించాలని ఉన్నది. నా నియోజకవర్గంలో కూడేరు అనే మండలం ఉంది, రాష్ట్రంలోనే మా జిల్లాలో అత్యల్పంగా 540 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైతే,

మా కూడేరు మండలంలో సగటు వర్షపాతం కేవలం 330 మిల్లీ మీటర్లుగా నమోదవుతుంది. ఎంత దారుణమైన పరిస్థితి ఉంటుందో గమనించండి. ఈరోజు మీరు ప్రకటించిన కరవు మండలాల్లో అలాంటి రాష్ట్రంలో దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే మండలాలు లేవంటే, కరవు మండలాల ప్రకటన లోపభూయిష్టంగా ఉంది. రాష్ట్రంలోని 640 మండలాల్లో దాదాపు 560 మండలాలకు పైగా దారుణమైన కరవు పరిస్థితులు ఈరోజు ఉన్నాయి. వీటన్నింటినీ కరవు మండలాలుగా ప్రకటించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వాసిగా రైతుల ఆత్మహత్యల గురించి చెప్పాల్సిన బాధ్యత నా మీద ఉంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఏడెనిమిది మందికి నష్టపరిహారాన్ని ఇచ్చామని చెప్పారు. అనంతపురం జిల్లాలో రైతు ఆత్మహత్యలు జరగకుండా ఎలా ఉంటాయని అడుగుతున్నాను. నేషనల్ క్రైమ్ రిపోర్టుల ఆధారంగా, అనంతపురం జిల్లాలోని పోలీసు స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఆత్మహత్యల గురించి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మేము చెప్పేది కాదు, మానవ హక్కుల వేదిక వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 103 ఆత్మ హత్యలు జరిగాయని చెప్పారు. అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా ఇలాంటి ఆత్మహత్యలు 93 నమోదయ్యాయని చెప్పారు. రైతు ఆత్మహత్యల గురించి మేము గుర్తించామనే పద్ధతుల్లో వ్యవసాయశాఖా మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో పరోక్షంగా పొందుపరచడం జరిగింది. ఇదే పద్ధతిలో గతంలో కూడా వ్యవహరించాం. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. అప్పుడు ఏమైయ్యింది? బిల్ క్లింటన్ గారిని, బిల్ గేట్స్ గారిని తీసుకొచ్చాం. బిక్షగాళ్లుగానీ, కుంటివాళ్లు గానీ, గ్రుడ్డి వాళ్లు గానీ రోడ్ల మీద కనబడకుండా బిల్ క్లింటన్ గారికి హైదరాబాద్‌ను చూపించాలనే ప్రయత్నం అప్పట్లో చేశారు.

...

ఆనాడు రాష్ట్రానికి బిల్ గేట్స్ గారిని తీసుకువచ్చారు. కంప్యూటర్స్‌ను మనమే కనుగొన్నట్టుగా ఆనాడు చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. అన్నీ చెప్పినప్పటికి ఎలక్షన్స్‌లో ఏం జరిగింది సార్? ఆనాడు వారు చెప్పిన మాటల్ని ప్రజలు నమ్మలేదు. అందుకే చంద్రబాబు నాయుడు గారు పది సంవత్సరాల పాటు అధికారాన్ని కోల్పోయారు. అధికారానికి దూరంగా ఉన్నారు.

మళ్లీ ఈనాడు వారు అధికారంలోకి వచ్చారు. అవన్ని ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకోండి. కరవు రక్కసి నుంచి రాష్ట్రాన్ని, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఉంది. ప్రధానంగా అన్ని పంటలకు సంబంధించిన దిగుబడులు తగ్గిపోయాయి. వరికి సంబంధించిన పంట దిగుబడి తగ్గిపోయింది. పదహేను లక్షల ఎకరాల్లో పండించే పత్తి పంట ప్రస్తుతం అత్యంత దారుణమైన దిగుబడినిస్తోంది. అదేవిధంగా వేరుశెనగ పంటను ప్రధానంగా పండించే అనంతపురం జిల్లాలో రెండు లక్షల హెక్టార్లలో సాగు విస్తీర్ణం తగ్గింది. అదేవిధంగా అన్ని పంటల దిగుబడి పరిస్థితి దారుణంగా ఉంది. కానీ, అన్నింటిపైన గొప్ప విజన్ ఉందని ప్రభుత్వం

చెబుతోంది. ప్రజలు బాధ పడితే మేం తట్టుకోలేం, బాధలెక్కడుంటే అక్కడకు తెలుగుదేశం పార్టీ వచ్చేస్తుంది, బాధలెక్కడుంటే అక్కడకు నేనొస్తానని, నేనుంటానని నిన్న సభలో హుద్‌హుద్ పైన జరిగిన చర్చ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారే స్వయంగా చెప్పారు.

మిస్టర్ స్పీకర్: దయచేసి కంక్లూడ్ చేయండి విశ్వేశ్వర రెడ్డి గారు. Time is over. Please conclude.

శ్రీ వై. విశ్వేశ్వరరెడ్డి : అధ్యక్షా, చాలా ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తున్నాను. ఎం.యస్.పి.కి సంబంధించిన అంశాలను ప్రస్తావించాల్సి ఉంది. దయచేసి మరోకొంత సమయం ఇవ్వండి.

సార్, దురదృష్టవశాత్తు, మా జిల్లాకు చెందిన గౌరవ చీఫ్ విప్ గారైన శ్రీ కాలువ శ్రీనివాసులు గారు మాట్లాడేటప్పుడు అనంతపురం జిల్లాకు సంబంధించినటువంటి కరవు పరిస్థితిని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా, ప్రజలు పడుతున్న బాధలకనుగుణంగా మాట్లాడతారనుకుంటే కేవలం చంద్రబాబు నాయుడు గారి మెప్పు పొందడానికి మాత్రమే మాట్లాడినట్టుగా కాలువ శ్రీనివాసులు గారి ప్రసంగం ఉంది.

సార్, నేను ఒకటే అడుగదలిచాను. రాష్ట్ర వ్యాప్తంగా ఇంత పెద్దయెత్తున పంట నష్టం జరిగింది. రైతాంగానికి ప్రభుత్వం ఏమిచ్చిందని నేను అడుగుతున్నాను. ఈ ఆర్నెల్ల కాలంలో రైతాంగానికి ప్రభుత్వం తరపున భరోసా కల్పించడానికి ఒక చిన్న ప్రయత్నమైనా చేశారా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. కూర్చోండి విశ్వేశ్వర రెడ్డి గారు.

శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి : అధ్యక్షా, ఎం.ఎస్.పి.కి సంబంధించి ప్రభుత్వం దృష్టికి కొన్ని అంశాలను తీసుకుపోవాల్సి ఉంది. మరి కొంత సమయాన్ని ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి విశ్వేశ్వర రెడ్డి గారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు మీరు మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులు, శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి గారు చాలా విలువైన సమాచారాన్ని గౌరవసభకు అందిస్తున్నారు. అందుకు గాను నేను వారిని అభినందిస్తున్నాను. ఒకరకంగా వారిని అభినందిస్తూనే, వారి నాయకుడికి

జ్ఞానాన్ని కల్గజేయమని, అవసరమైన రెండు మూడు ప్రైవేటు క్లాసులు తీసుకుని ఆయనకు కొంచెం జ్ఞానోదయం అయ్యేలాగ చేయమని శ్రీ విశ్వేశ్వరరెడ్డి గారిని కోరుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి తదితరులచే అంతరాయం)

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): అధ్యక్షా, కొంచెం మా గోడు వినండి. రైతుల గోడు అర్థం చేసుకోండి సార్........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఎందుకంటే విశ్వేశ్వరరెడ్డి గారు మాజీ కామ్రేడ్. రైతాంగ సమస్యల మీద, ప్రజా సమస్యల పైన ఎంతో కొంత అవగాహన ఉన్న వ్యక్తి.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) : అధ్యక్షా,...............

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి శ్రీకాంత్ రెడ్డి గారు. బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్షపార్టీ నాయకులు అంధకారంలో నుంచి బయటకు రావడంలో విఫలమయ్యారు. బయటి వెలుగు వాళ్లకు కనబడడం లేదు. ఆ చీకటి కొట్లో నుంచి వచ్చిన నాయకుడికి బయటి వెలుగు కనబడదు. ఒకేసారి బయటి వెలుగు చూసేటప్పటికి తట్టుకునే పరిస్థితి కనబడడం లేదు. ప్రస్తుతం గౌరవ ప్రతిపక్షనాయకుడి పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇందాక తమరిని పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగారు. ఈ రోజు సభలో జరిగిన సంఘటనల్లోని రెండు, మూడు విషయాలను స్పష్టంగా ప్రస్తావించాలని, వాటికి పరిష్కార మార్గాలు చూపాలని నేను మిమ్మల్ని అర్థించాను. కానీ, తమరు ఇవ్వలేదు. నేను అదే విషయమై అడుగుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి, శ్రీ జ్యోతుల నెహ్రూ, ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని అంతరాయం కలిగించసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

కానీ, ఇదే పరిస్థితి కనబడుతోంది. ప్రతిపక్ష పార్టీ సభ్యులు వారి నాయకుడు ఇచ్చిన ఆదేశాన్ని శిరసావహిస్తున్నారు.

(కరవుపై చర్చ జరగాలి, కరవుపై మాట్లాడాలని అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, "రెడీ, క్లాప్, యాక్షన్" అని సినిమా పరిభాషలో అంటారు. వారి నాయకుడు అక్కడ "రెడీ, యాక్షన్" అని అనేటప్పటికి ప్రతిపక్షపార్టీ సభ్యులంతా వెంటనే పోడియం వద్దకు వస్తారు. పోడియం వద్దకు వచ్చిన వారి హావభావాలు చాలా భయంకరంగా ఉంటాయి.

(అంతరాయం కొనసాగింపు)

తద్వారా సభలో జరిగే చర్చ పక్కదారి పడుతోంది. ఇందాక మనం శ్రీమతి ఆర్.కె. రోజా గారి హావభావాల్ని చూశాం. గతంలో శ్రీమతి రోజా గారు సినిమాల్లో అప్పుడప్పుడు విలన్ వేషాలు వేయడాన్ని చూశాం. ఆ విలన్ వేషం ఎలా ఉంటుందో ఇందాక శ్రీమతి రోజా గారు మనకు చూపించారు. ఒక *** నాయకుడు ప్రతిపక్షనాయకుడిగా ఉంటే వాళ్ల పార్టీ శాసనసభ్యులను, శాసన సభ్యురాళ్లను ఎలా తయారుచేస్తారో మనం ఇవాళ ఇక్కడ చూశాం.

(అంతరాయం కొనసాగింపు)

పచ్చి బూతులు తిట్టారు. రోజా గారు, నాని గారు, నాగిరెడ్డి గారు ఏ భాష మాట్లాడారో అందరికి తెలుసు. ఆ నాయకురాలు సినిమాల్లో హీరోయిన్ పాత్ర వేసింది. ఆమె మాట్లాడిన భాష ఏ విధంగా ఉందో చెప్పాలంటే..........

(శ్రీమతి ఆర్.కె రోజా పోడియం వద్ద నిల్చొని ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వద్దకు చేరుకునే ప్రయత్నం చేసింది)

ఏంటి నీవు *** ? ఇది టి.వి. సీరియల్ కాదు, సినిమా కాదు, *** పాత్ర కాదు. Be careful.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీమతి ఆర్.కె. రోజా : (పోడియం వద్ద నిలబడి) అధ్యక్షా, నా పేరును బుచ్చయ్య చౌదరి గారు మెన్షన్ చేశారు. కాబట్టి నాకు మాట్లాడే అవకాశం కల్గించాలి. సార్, అసెంబ్లీలో వారు నన్ను తిడుతున్నారు. ఇంతకంటే మరొకటి లేదు.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Please go back to your seats. Please go back to your seats first. బుచ్చయ్య చౌదరి గారూ, దయచేసి ముగించండి.

*** Expunged as ordered by the Chair

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఇదేమి వారి సొంత ఎస్టేట్ కాదు, సొంత జాగీరు కాదు ఇష్టమెచ్చినట్టు నడుచుకోవడానికి. పోడియం వద్దకు చేరి *** చేయడానికి వీలు పడదు. ఇదేమి ఇడుపులపాయ కాదు, పులివెందుల కాదు. దయచేసి ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే మాత్రం పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని మేం తెలియజేస్తున్నాం.

శ్రీమతి ఆర్.కె.రోజా: (పోడియం వద్ద నిలబడి) నా పేరు ప్రస్తావించారు కాబట్టి నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Please conclude Buchaiah Chowdary garu.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధికార పార్టీ సభ్యులు మాట్లాడేటప్పుడు ప్రతిపక్షపార్టీ సభ్యులకు వినే శక్తి లేదు.

(అంతరాయం కొనసాగింపు)

వాస్తవాలు వినే శక్తి వాళ్లకు లేదు. మేం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోజు మా ఇళ్ల దగ్గర ఒక పేపర్ వేసేవాళ్లు. సాక్షి పేపరు. ఆనాడు 48 పేజీలతో కూడిన సాక్షి పేపర్‌ను రెండు రూపాయలకు విక్రయించారు. మిగతా పేపర్లన్ని కూడా రెండు రూపాయలకే విక్రయించాలని ఎడిటోరియల్‌లో ముద్రించారు. పాత పేపర్ల వాళ్లందరు కలిసి జగన్మోహన్ రెడ్డి గారికి గుడి కట్టాలనుకున్నారు. ఎందుకంటే పేపరు చాలా చౌకగా వస్తుంది కనుక. ఆ విధంగా జగన్మోహన్‌రెడ్డి గారు వారి తండ్రి గారి హయాంలో దోపిడి చేసిన సంపదలో నుంచి సాక్షి పేపరును పెట్టారు కనుక అవాస్తవాలు ప్రింట్ చేస్తారు. ప్రతిపక్షపార్టీ సభ్యులు మమల్ని శపిస్తున్నారు. కానీ మాకు శాపం లేదు.

(అంతరాయం కొనసాగింపు)

ఎందుకంటే మీలాగ మేం దోపిడీ చేయలేదు. మా నాయకుడు దోపిడీ చేయలేదు. ఇందాక ఆయన చెప్పారు. మునిశాపం చంద్రబాబునాయుడు గారికి ఉందని చెప్పారు. కానీ, ఎవరికి శాపం తగిలిందో, ఎవరు గగనంలో అడ్రస్ లేకుండా పోయారో చరిత్ర చెబుతుంది. మనం చూశాం.

(అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Reply will be given by the Minister tomorrow.

Now, the House is adjourned to meet to-day at 4.00 P.M.

(The House then adjourned at 1.59 P.M. to meet again at 4.00 P.M. i.e. Monday, the 22nd of December, 2014.)

**మధ్యాహ్న భోజన విరామానంతరం సభ తిరిగి సాయంత్రం 4.00గం.లకు సమావేశమైనది.**

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

( ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీమతి ఆర్‌కె.రోజా తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

శ్రీమతి ఆర్‌కె.రోజా (నగరి)ః అధ్యక్షా ఈరోజు శాసనసభలో సభ్యులు మాట్లాడిన తీరు చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునేవిధంగా ఉంది.

MR.SPEAKER: What is that you want?

శ్రీమతి ఆర్‌కె.రోజా (నగరి)ః అలా, మాట్లాడుతున్న వాళ్లు ఒక కళాకారులు పెట్టిన పార్టీలో ఉన్నారు. ఇది నన్ను మాత్రమే కాదు. ఎన్‌టి.రామారావు గారిని, బాలకృష్ణ గారిని కూడా అవమానించిట్లుగా ఉందని వారు గుర్తించుకోవల్సి ఉంది. మన అసెంబ్లీ, రూల్స్ ప్రొసీజర్స్ ప్రకారం సభలో లేనివారిని గరించి మాట్లాడకూడదని ఎన్నిసార్లు చెప్పినా చనిపోయిన దివంగత నేత రాజశేఖరరెడ్డి గారి గురించి వారు మాట్లాడుతున్న మాటలు, వారి దిగజారుడు మాటలు చూస్తుంటే చాలా బాధాకరంగా ఉంది. స్పీకర్‌గా మీరు కూడా వాటిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరంగా ఉంది.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేటప్పుడు... hold your tongue. ఎవరు రూల్‌కు వ్యతిరేకంగా మాట్లాడినా అది పొరపాటు.

(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది. వైఎస్ఆర్‌సిపి సభ్యులు వారి స్థానం నుండి లేచి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు, మీరు వాళ్లకు చెప్పండి సార్ ఏకపక్షంగా చెప్పడం సమంజసమా సార్ అంటూ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మీరే నేర్పిస్తున్నారు సార్ అన్నారు. పోడియం ముందుకు వచ్చారు. )

MR.SPEAKER : What more do you want?

( ఈ సందర్భంలో పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు వెనుతిరిగి వారి స్థానాలకు వెళ్లారు. )

శ్రీమతి ఆర్‌కె.రోజా : (మైకు లేకుండా) సార్ మీరు నన్ను hold your tongue అన్నారు. సార్ మీ కళ్ల ముందు జరిగింది అన్యాయం కాదా సార్?

మిస్టర్ స్పీకర్: చెబుతాను వినమ్మా. Don't make allegations against the Chair. నేను ఒక మాట చెబుతాను వినండి, మీరు నిజంగా అన్యాయం జరిగిందని భావిస్తే మీరు నలుగురు సభ్యుల పేర్లను ఇవ్వండి. వారు ఇద్దరు సభ్యులను నామినేట్ చేస్తారు. అందరమూ కూర్చుందాం. every second is recorded. You come, we will show it to you. వీడియో ఉంది, రికార్డ్స్ ఉంది. చూపిస్తాను. చూసిన తరువాత మాట్లాడండి, అంతే తప్ప అధ్యక్షస్థానం మీద ఆరోపణ కరెక్ట్ కాదు.

శ్రీమతి ఆర్‌కె.రోజా : (మైకు లేకుండా) ఒక మాటకు మీకు అంత బాధ ఉంటే రోజు తిట్లు తింటున్న మాకెంత బాధ ఉంటుంది సార్?

మిస్టర్ స్పీకర్: ఇవాళ గవర్న్‌మెంట్ బిల్స్ ఉన్నాయి. అవి పాస్ చేసుకున్న తరవాత మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు వీడియోస్ చూపిస్తాను. మీరు నిర్ణయం తీసుకోండి. దానిని నేను అమలు చేస్తాను. What more do you want? నేను అదే చెబుతున్నాను. నేనేం మిమ్మల్ని డినై చేయటంలేదు. Don't make allegation against to the Chair. స్టార్టింగే మీరు ఎలిగేషన్ చేస్తే ఎలా? మీరు అన్నారని వాళ్లు, వాళ్లు అన్నారని మీరు అంటున్నారు. మీరు రికార్డ్ చూడండి. నిర్ణయం చెప్పండి, దానిని నేను అమలుచేస్తాను. అన్నీ రికార్డ్స్‌లో ఉన్నాయి.

(శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా తనకు అవమానం జరిగిందని, మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

నిజంగా మీకు అవమానం జరిగితే తప్పకుండా యాక్షన్ తీసుకుందాం. Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇందాక మేమంతా హౌస్‌లో ఉన్నాం గాని, ఆ గొడవలో మాకు సరిగా వినిపించలేదు. సభ్యులు శ్రీ బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతున్నప్పుడుగానీ, లేదా ఇంకొకరు మాట్లాడుతున్నప్పుడు గానీ, అచ్చెన్నాయుడుగారు మాట్లాడుతున్నప్పుడుగానీ ఎవరు మాట్లాడినప్పుడుగాని, ఎవరు ఏవిధంగా రెస్పాండ్ అయ్యారో అన్నది మన రికార్డ్‌లో ఉంటుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా తన సీటు వద్ద నిలబడి మాట్లాడటానికి అవకాశమివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

రోజాగారు, ఒక్క నిమిషం. It is not correct.

మిస్టర్ స్పీకర్: రోజాగారూ, వినండి. Please be seated.

శ్రీ యనమల రామకృష్ణుడు: రోజాగారూ, ఒక్క నిమిషం కూర్చోండి. నేనేమీ మాట్లాడటం లేదు.

మిస్టర్ స్పీకర్: హౌస్‌లో ఎలా నడవాలన్నది చెబుతున్నారు వినండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : రోజాగారూ, కూర్చోండి. ఒక్క అప్పీలు. అధ్యక్షా, ఇటువంటి సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. మేము కూడా ఉన్నాం కానీ ఆ స్పీడ్‌లో మాకు వినిపించలేదు. ప్రతీ చిన్న సంఘటన కూడా రికార్డు అవుతుంది. కరెక్ట్‌గా మీరు డెసిషన్ తీసుకున్నారు. అందుచేత ఉదయం నుంచి సాయంత్రంవరకు సభ జరుగుతున్నప్పుడు ఎవరు ఎలా బిహేవ్ చేశారో రికార్డ్‌లో ఉంటుంది. సభ వాయిదాపడిన తర్వాత, మేం అందరం బయటకు వెళ్లిన తర్వాత సభలో కొన్ని సంఘటనలు జరిగాయని మాకు కూడా చెప్పారు. అందుచేత అవీ కూడా రికార్డ్ అయి ఉంటాయి. అవన్నీ కూడా చూడవలసిన అవసరం ఉంది. అన్నీ చూసిన తర్వాత మీరు ఒక జడ్జిమెంట్ ఇవ్వండి. ఎవరు ఏ తప్పు చేశారు, ఎవరు తప్పు చేస్తే వాళ్లు ఈ సభకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంటుంది. అవన్నీ చూడటానికి వాళ్ల విప్‌లు కాని, లేదా వాళ్ల తరపున రిప్రజెంటేటివ్స్ గాని, మా తరపున కూడా ఉంటారు. మొత్తం రికార్డ్స్ అన్నిటినీ క్షుణ్ణంగా చూడండి. నా రిక్వస్ట్ ఏమిటంటే, సభ జరుగుతున్నప్పుడు, సభ వాయిదాపడిన వెంటనే చేసిన గొడవలు, ఎవరు, ఎలా చేశారనేది కూడా మొత్తం రికార్డ్‌లో ఉంటుంది కాబట్టి, అవి చూసి తమరు జడ్జిమెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డిగారూ.. Do you want to say anything?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మీ కళ్ల ముందే తోటి మహిళా శాసనసభ్యురాలిని సభ్యులు శ్రీ బుచ్చయ్యచౌదరిగారు అవహేళనగా మాట్లాడితే, మనమంతా ఈ సభలో చూస్తూ ఊరుకుంటే నిజంగా మనం శాసనసభ్యులుగా ఉండటానికి అర్హత కలిగిన వ్యక్తులం అవునా, కాదా అన్నది మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. బుచ్చయ్యచౌదరిగారు ఏమన్నారో, రోజాగారు ఎందుకు అలా రియాక్టు అయ్యారో అందరూ విన్నారు. మీరూ విన్నారు. తరువాతనే రోజమ్మ అక్కడికి వెళ్లి గొడవ పడింది. మీ ఎదురుగానే ఇంత జరుగుతున్నా కూడా కనీసం మీ నోట్లో నుంచి బుచ్చయ్యచౌదరిగారితో క్షమాపణ కూడా చెప్పించలేని పరిస్థితిలో ఉంటే, అసలు ఈ సభలో మాకు ఏరకంగా న్యాయం జరుగుతుంది, మేం మీదగ్గరకు వచ్చి మిమ్మల్ని వేడుకోవాలా అధ్యక్షా?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా తన సీటు వద్ద నిలబడి మాట్లాడటానికి అవకాశమివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః మాట్లాడదాం అమ్మా. మీరు ఎందుకు తొందరపడతారు? దయచేసి వినండి.

(శ్రీమతి పీతల సుజాతగా మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః సుజాతగారూ,

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలను చూస్తుంటే చాలా బాధాకరంగా ఉంది. ఒక అవగాహనారాహిత్యం ఉన్న ప్రతిపక్ష నేత ఉంటే సభ ఎలా ఉంటుందో దానికి నిదర్శనంగా ఈ సభ నడుస్తుంది. ఈరోజున మహిళలు అత్యంత అభిమానం, ఆప్యాయత, మహిళలను మగవాళ్లతో ధీటుగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాలి, వాళ్లను బాగా అభివృద్ధి దిశగా ప్రోత్సహించాలి, వాళ్లందరూ కూడా సంతోషంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుంది. మహిళలను ఎక్కువగా గౌరవించేది చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం ప్రభుత్వమే.

ఈరోజున గౌరవ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా ఈ రోజు కాదు అధ్యక్షా, మనం ఎప్పుడైతే ఎమ్మెల్యేలుగా ప్రమాణం స్వీకారం చేశామో, ఆ మరుసటి రోజు నుంచే ఆమె వ్యవహార శైలి, భాష చూస్తే మహిళలంతా తలదించుకునేలా ఉంది. ఎందుకంటే, ఏ మంత్రి మాట్లాడినా, ఏ అధికార పార్టీ సభ్యులు మాట్లాడినా నిజంగా మహిళలు అన్ని రంగాలలో పైకి రావాలని అందరం కూడా సపోర్ట్ చేస్తాం. కానీ (శ్రీమతి ఆర్.కె.రోజాను దృష్టిలో పెట్టుకుని) సభలో ఆవిడ, జెంట్స్

అందరూ ఉన్నారు. మీరు ప్రతిసారి గమనిస్తున్నారు. అన్ని కెమెరాలలో ఉన్నవి ఒకసారి చూడాలని మీకు ఒక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆమె మొదటిసారి అసెంబ్లీకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు కూడా సభ లోపలికి వచ్చేటప్పుడు ఇలా చేయి ఊపుకుంటూ వస్తుంది. మంత్రుల బెంచ్‌ల దగ్గరికి కూడా చెయ్యి ఊపుకుంటూ వచ్చి, పచ్చి బూతులు మాట్లాడుతూ, ఆవిడ ఈరోజున మంత్రుల దగ్గరకొచ్చి బెదిరిస్తున్నారు. ఇదెక్కడి దారుణం? మహిళలు అంటే మాకు గౌరవం.

ఒకవేళ గౌరవ సభ్యురాలిని ఎవరైనా తప్పుగా మాట్లాడినా, ఆమె ఆత్మాభిమానానికి ఎవరైనా అగౌరవం కలిగించినా మేం సపోర్ట్ చేస్తాం. కానీ ఈరోజున అలా జరగలేదు. పెద్దలు బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతున్నా, మంత్రి అచ్చెన్నాయుడుగారు మాట్లాడుతున్నా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నా కూడా ఆమె చేసిన కామెంట్స్ కానివ్వండి, హావభావాలు కానివ్వండి, నిజంగా చూస్తే సభ్య మహిళ సమాజం తలదించుకోవాలి. చాలా దారుణం.

అధ్యక్షా, ఆమె వ్యవహారశైలికి ఏ ఒక్క మహిళ అయినా సపోర్ట్ చేస్తే నేను రాజీనామా చేసి బయటకి వెళ్లిపోతాను. ఈరోజున రోజాగారంటే అందరికీ అభిమానమే. కానీ, సబ్జెక్ట్ నేర్చుకోవాలి. గౌరవ ప్రతిపక్షసభ్యులు కూడా సబ్జెక్ట్ లేకుండా.......

(అంతరాయం)

తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని విడగొట్టేశారు. ఈ కష్టాల సమయంలో రాష్ట్రాన్ని నెత్తిన వేసుకుని, ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం, ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేశారు. దానిని జీర్ణించుకోలేక అవాస్తవాలన్నీ మాట్లాడుతూ ఈరోజున అందర్నీ రెచ్చగొడుతున్నారు.

అధ్యక్షా, రోజాగారిని సభ నుండి సస్పెండ్ చేయాలి. సస్పెండ్ చేసి తీరాలి.

(అధికారపార్టీ సభ్యులు చప్పట్లు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు వెల్‌లోకి, పోడియంలోకి వచ్చారు)

(తన సీటు వద్ద నిలబడి శ్రీమతి ఆర్.కె.రోజాగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

(వెల్‌లోకి మరియు పోడియాన్ని చుట్టిముట్టిన సభ్యులు తమ సీట్లలోకి వెళ్లిపోయారు)

మిస్టర్ స్పీకర్: రోజాగారూ.

శ్రీమతి ఆర్.కె.రోజ : అధ్యక్షా, మంత్రిగారు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని నా ఉద్దేశం. ఈరోజు సమస్యల గురించి ప్రజా ప్రతినిధులుగా, ప్రతిపక్షంగా మా బాధ్యతగా మేం అడుగుతూ ఉంటే ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పకుండా కనీసం సంబంధించిన శాఖా మంత్రులు డమ్మీ మంత్రుల్లా కూర్చుంటే, ఎవరెవరో మాట్లాడుతున్నారు. నేను ఉదయం కూడా........ సంబంధిత మంత్రిగారు మాకు సమాధానం ఇస్తే మాకు ఒక తృప్తి ఉంటుంది. ఎవరో ఇస్తే దానిమీద మాకు నమ్మకం ఉండదని కూడా చెప్పడం జరిగింది. అచ్చెన్నాయుడుగారు మాట్లాడేటప్పుడు ప్రతిదానికీ జగన్మోహన్‌రెడ్డిగారిని మాట్లాడుతున్నారు. ఈరోజు నేను చెబుతున్నాను. మాకు అధికారం ఇచ్చేశారు కాబట్టి మేం గొప్పోళ్లమని వాళ్లు అనుకొంటున్నారేమో. భస్మాసురుడికి వరం ఇచ్చినంత మాత్రాన భస్మాసురుడు గొప్పోడు అయిపోడు. అలాగే ఓట్లు వేసి గెలిపించినంత మాత్రాన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయితే గొప్పవారు అయిపోరు. ఆరోజు వరమిచ్చిన దేవుడు భస్మాసురుడికి ఎందుకు ఇచ్చానా అని భయపడి ఆయన చేయిని ఆయన నెత్తిమీదే పెట్టాడు. ఈరోజు నమ్మి ఓట్లు వేసిన రైతులు, డ్వాక్రా మహిళలు, చేనేత కార్మికులు ఆ చేయిని అలానే పెట్టి భస్మం చేస్తారు అధ్యక్షా.. (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇది ప్రతిపక్షం యొక్క ఫాల్ట్. ఎందుచేతంటే, సిఆర్‌డిఏ బిల్లు చాలా ముఖ్యమైన బిల్లు. మన రాజధాని నిర్మాణం గురించి ఈ బిల్లు వస్తుంది. ఈ బిల్లు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో వీళ్ల స్ట్రేటజీలా కనిపిస్తుంది. ఒకటే క్లియర్‌గా చెప్పాం. సిఆర్‌డిఏ బిల్లు మీద చర్చ జరగాలి. ఆ బిల్లును డిలే చేయటానికో, ఆ బిల్లు రాకుండా ఉండటానికో ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఒక సలహాగా మీరు చెప్పినదే నేను కూడా చెప్పాను. మనందరి సమక్షంలో ఆ టేప్స్ అన్నీ వినండి. అవసరమైతే ఆ టేప్స్‌ను పబ్లిక్ చేయండి. టేప్స్ విన్న తర్వాత బుచ్చయ్యచౌదరిగారిది తప్పా, రోజాగారిది తప్పా, లేదా ఇంకొకరి తప్పా అనేది తెలుస్తుంది. సభ జరుగుతున్నప్పుడు, సభ వాయిదా పడిన తర్వాత కూడా ఆ టేప్స్ అన్నిటినీ వినండి. అవసరమైతే ఈ సభలో ఆ టేప్స్ అన్నిటినీ వినిపించండి. ఎవరేమిటనేది ప్రజలు కూడా తెలుసుకుంటారు. ఆ విధంగా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

...

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, నెహ్రూ గారూ, దయచేసి ఒక్కమాట వినండి. జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, మా సభ్యురాలిని చాలా మాటలన్నా కూడా మీరు మాట్లాడడం లేదని అంటున్నారు. ఇప్పుడే శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రిగారు కూడా చెప్పారు. ఆ గలాభాలో ఏ మాటలు సరిగ్గా వినపడలేదని, ఏమి జరిగిందో తెలియదని. Same thing with me also. ఎందుకంటే మాట్లాడుతున్నప్పుడు, కరెక్టు వర్డింగ్..

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కే.రోజా గారు గౌరవ సభాపతితో మాట్లాడేందుకు ప్రయత్నం చేశారు)

ఉండమ్మా. చెప్తున్నాను. కరెక్టు వర్డింగ్ నేను కూడా వినలేదు. గలాటాగా ఉంది. కానీ నేను వినకపోయినా, ఇంకొకరు వినకపోయినా, everything is recorded. మొత్తం రికార్డు అయ్యింది. నేను కూడా అందరికంటే ముందుగా సూచించింది కూడా ఏమంటే, ఇద్దరు సభ్యుల్ని మీరు చెప్పండి, ఇద్దరు సభ్యుల్ని వాళ్ళు కూడా చెప్తారు, న్యూట్రల్‌గా బిజెపీ సభ్యులు ఉంటారు. ఐదుగురు వినండి, రికార్డులు చూడండి, చూసిన తరువాత మీరు ఏమనుకుంటారో అది నాకు చెప్పండి, తప్పకుండా చర్య తీసుకుందాం. సభను జరగనిద్దాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కే.రోజా గారు గౌరవ సభాపతితో మాట్లాడేందుకు ప్రయత్నించారు)

అంతా గలాటాగా ఉంది, మీ మాటలు కూడా నాకు వినపడలేదు. నా attention divert అయ్యింది. నేను సూచించినట్లు మధ్యస్థ మార్గం ద్వారా వెళ్దాం. సభను జరగనిద్దాం. విష్ణు కుమార్ రాజు గారు, Yes, What do you want to say?

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, మేము హెడ్‌ఫోన్లు పెట్టుకున్నప్పటికీ వారు మాట్లాడినది ఆ గందరగోళంలో నేను కూడా వినలేదు. మాట్లాడినప్పుడు వినపడలేదని మీరు చెప్పింది వాస్తవం. మళ్ళీ ఈ క్లారిటీ గురించి, ఆ heated arguments లో, సభ జరుగుతున్నప్పుడు మాటలున్నాయి, సభ వాయిదాపడిన తరువాతి మాటలూ ఉన్నాయి. ప్రజాప్రతినిధులుగా అవన్నీ బయటకు వస్తే, అది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. దయచేసి, ఇరుపక్షాలకూ నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమస్యను ఇక్కడితో ముగించి, భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుందాం. రెండువైపుల నుండి తప్పు జరిగితే జరిగి ఉండవచ్చు, కానీ ఈ విషయాన్ని మరింత పొడిగించి, ఐదుగురు సభ్యులు.. అనేదంతా చివరి ఆప్షన్‌గా చూసుకోవాలి. ఒకవేళ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే, ఐదుగురు సభ్యుల కమిటీ చెప్పిన ప్రకారం చేద్దాం. అలాగే అధ్యక్షా, ఏదైనా గందరగోళ పరిస్థితులున్నప్పుడు మైకులు కట్ చేయమని సభ్యులు కోరుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః మీ ఆలోచన ఏదైనా నాకు అభ్యంతరం లేదు. జగన్మోహన్ రెడ్డిగారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధ్యక్షా, చాలా ఆశ్చర్యంగా ఉన్నది. సభ అయిపోయిన తరువాత, నేను వెళ్లిపోయిన తరువాత, మీరు వెళ్ళిపోయిన తరువాత, చంద్రబాబునాయుడు గారు వెళ్ళిపోయిన తరువాత, మధ్యలో ఏం జరుగుతోందో, దాన్ని వినాలి అని ఆరాటపడడం చాలా ఆశ్చర్యంగా ఉంది. రోడ్డు మీద ఏం జరుగుతోందో, ఒకసారి ఎమ్మెల్యేలు ఇళ్ళకు పోయేటప్పుడు ఏం మాట్లాడుకుంటారేమో అదికూడా చూద్దాం. అది కూడా ఒక కమిటీ వేద్దాం. వాళ్ళేమి మాట్లాడారో అది కూడా చూద్దాం అన్నట్లుగా ఉంది. అధ్యక్షా, సభలో మీరున్నప్పుడు, మీ సమక్షములో ఏం జరిగిందో చూడాలి, సభలో మేమున్నప్పుడు మా సమక్షంలో ఏం జరిగిందో చూడాలి. సభలో మీ సమక్షంలో, మీ ముందరనే, స్పీకర్‌లో అందరూ వింటుండగానే, రాష్ట్రం మొత్తం వింటూండగానే బుచ్చయ్యచౌదరి గారు రోజమ్మ గారి గురించి తక్కువగా మాట్లాడారు. రోజమ్మ గారి గురించి తక్కువగా మాట్లాడిన బుచ్చయ్యచౌదరి గారిని కనీసం క్షమాపణ కూడా చెప్పమని చెప్పలేకపోతే ఈ సభ ఎందుకు అధ్యక్షా జరిగేది? ఎంతసేపూ, అందరు వెళ్లిపోయిన తరువాత, సభ అయిపోయిన తరువాత, నేను వెళ్ళిపోయిన తరువాత, మీరు వెళ్ళిపోయిన తరువాత, చంద్రబాబునాయుడు గారు వెళ్ళిపోయిన తరువాత, మధ్యలో ఏం జరిగిందో అది చూద్దాం అంటారు. అసలు మనం వెళ్ళిపోయాక ఇక చూసేదేముంది. ఆటోమేటిక్‌గా టీవీలు కూడా ఆఫ్ అయిపోతాయ్. ఇంక చూసేదేముంది అధ్యక్షా. ఇంక రోడ్డు పొడుగునా ఏం జరుగుతుందో అది కూడా చూసుకుంటూ పోదామా?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డి గారూ, మీరంటున్నట్లుగా, సభ అయిపోయిన తరువాత, నేను వెళ్ళిపోయిన తరువాత, మీరు వెళ్ళిపోయిన తరువాత ఏమి జరిగిందనే విషయం గురించి కాదు. మనమున్నప్పుడే , గలాటా సందర్భంలో సరిగ్గా వినపడక, మాటలు అర్థం కాని సందర్భంలో ఏమి జరిగిందో మళ్ళీ చూద్దామని చెప్పాను. అందరూ ఎవరికి వాళ్ళు మాట్లాడుతున్నప్పుడు, నాకూ సరిగ్గా వినపడలేదు. సభ జరుగుతూ ఉన్నప్పటి రికార్డింగులే చూద్దామంటున్నాను. మీరున్నప్పుడు, నేనున్నప్పుడు జరిగిన రికార్డింగులే చూద్దాం అంటున్నాను. విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా, జరిగింది ఇప్పటితో ముగించి సభను జరుపుకోవడం ఒక మార్గం. కాదు ముందు రికార్డింగులే చూడాలి అంటే చూడడం మరొక మార్గం. దేనికైనా నేను తయారుగా ఉన్నాను. ఇరువురు సభ్యులు ఒక కమిటీగా ఏర్పడి ఒక నిర్ణయం తీసుకోండి. నేను అమలు చేస్తాను. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రికార్డులు చూస్తామంటే, భయమెందుకు? వారు పర్‌ఫెక్ట్‌గా ఉంటే, తప్పులు చేయకపోతే భయం ఎందుకు? బుచ్చయ్య చౌదరి గారు తప్పు చేస్తే ఆయనే క్షమాపణ చెప్తారు. అందుకు భయపడవలసిన అవసరమేముంది. బహుశా ప్రతిపక్ష నాయకుడు గారికి శాసనసభ కొత్త అనుకుంటాను. మనం 30 సంవత్సరాలుగా ఇక్క డున్నాం. మనం ఎవ్వరం ఉన్నా, ఎవ్వరం లేకున్నా, కెమేరాలు మాత్రం ఆన్ చేసే ఉంటాయి. ఈ ఒక్కసారే కాదు, అనేక పర్యాయాలు మనం స్పీకర్ చాంబర్‌లో కూర్చుని, టీవీల్లో చూసిన సంద ర్భాలున్నాయి. సభ వాయిదా పడినప్పటికీ కూడా ఇక్కడ గందరగోళం జరుగుతోంది కాబట్టి, కెమేరాల్లో రికార్డు అయి ఉండాలి. అందుచేత రికార్డులు చూడ్డంలో తప్పేంటి అని అడుగుతు న్నాను. ఒకవేళ మీరు తప్పు చేయకుంటే రికార్డుల్లో మీ తరపున బాగానే ఉంటుంది కదా. మీరు తప్పుచేసివుంటే, రికార్డు అయి ఉంటుంది. అదే విధంగా బుచ్చయ్య చౌదరిగారు తప్పు చేస్తే, అదే రికార్డు అయి ఉంటుంది. మీ ఇద్దరితోపాటు ఎవరైనా తప్పు చేస్తే, అవికూడా రికార్డు అయి ఉంటుంది. రికార్డులు చూడడానికి మీకు అభ్యంతరం ఏమిటి? మీరేమైనా తప్పు చేశారా? రికా ర్డులు చూస్తే తప్పేంటి? రికార్డులు చూడండి. చూసిన తరువాత ఎవరు తప్పు చేస్తే వారిని క్షమా పణ చెప్పవలసిందిగా ఈ సభ కోరుతుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కే.రోజా నుండి సభకు అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, సీ.ఆర్.డీ.ఏ. మీద చర్చ జరగాల్సి ఉంది కాబట్టి, మేము అడ్డు తగులుతున్నామని మంత్రిగారు అంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఒక ఆడ కూతురికి క్షమాపణ చెబితే పోయేదేమీ లేదు. ఒకే ఒక్క నిమిషం పడుతుంది. జరిగిన దానికి క్షమాపణ చెప్పమని చెప్పండి, ఆ తరువాత సీ.ఆర్.డీ.ఏ. మీద చర్చ బాగా జరిపిద్దాం. ఒక చిన్న విషయం అధ్యక్షా, ఆడ కూతురిని అన్నారు. ఆమె కళ్ళ నుండి నీళ్ళు వచ్చాయి.

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఇదే సభలో కళ్ళనుండి నీళ్ళు వచ్చాయి. కోరేది ఒక్క క్షమాపణ. ఒక్క నిముషం పడుతుంది. ఆమటుకు కూడా చేయకపోతే, నిజంగా దేవుడు కూడా మిమ్మల్ని క్షమించడని తెలియజేస్తున్నాను.

(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: It is not a question of one minute or two minutes. It is the question of merits involved in the issue. నేను మీకు కావాలంటే, రికార్డులు, టీవీ చూపిస్తా నని చెప్పాను. మీరు కావాలంటే చూడండి, తప్పెవరిదో నిర్ణయించండి. అంతేకానీ, నేను ఏకప క్షంగా మాట్లాడుతున్నానని చెప్తున్నారు. It is not correct. The Committee will look into the records..

శ్రీమతి ఆర్.కే.రోజా : (మైకు లేకుండా) మీ కళ్ళ ముందు జరిగింది. నా పేరు చెప్పారు, నన్ను అవమానించారు.

మిస్టర్ స్పీకర్: నేను ఇందాక చెప్పాను. అందరూ చెప్పారు. అసలేం మాట్లాడుకున్నారో వినపడలేదు. మీరూ చేతులెత్తి మాట్లాడడం కనబడుతోంది, వాళ్ళూ చేతులెత్తి మాట్లాడడం కనబడుతోంది. ఏం మాట్లాడుకున్నారో మాకు వినపడలేదు. దయచేసి ఇంతటితో ఆపండి. Now, we will go into the Bills . Legislative Affairs Minister.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, సీ.ఆర్.డీ.ఏ. బిల్లు చర్చకు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. బిల్లు రాకుండా చేయడానికి ఇదొక డ్రామా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కే.రోజా మరియు మరికొందరు ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ ఆర్.శివప్రసాద్ రెడ్డి (ప్రొద్దటూరు): అధ్యక్షా, నాతో క్షమాపణ చెప్పించిన సన్నివేశాలు, సందర్భం గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చింది. ఇదే సమావేశంలో, ఇదే సభలోనే నేను ఏ తప్పూ చేయనప్పటికీ, తప్పు చేశానని నాతో క్షమాపణ చెప్పించారు. ఆ టేప్స్, రికార్డులు చూడమని ఆరోజు కూడా నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. నా మాట ఆలకించలేదు. ఈరోజు మంత్రివర్యులు మాత్రం రికార్డులు చూడాలంటున్నారు. ఆ టేప్‌తో పాటు, నా సంఘటన టేపులు కూడా చూడండి, నేనేమన్నా మీ టేబుల్‌ను తగిలానా? మైకుకు తగిలానా? విరిచివేశానా చూడండి. తప్పు చేయకపోయినప్పటికీ కూడా నాతో క్షమాపణ చెప్పించుకున్నారు. దాన్ని నేను గౌరవంగా భావించాను. ఈ సభ సంప్రదాయాలకు బద్ధుడనై నేను క్షమాపణ చెప్పాను తప్ప మరో ఉద్దేశంతో కాదు.

...

ఈ రోజు కూడా వీడియోను గమనించి ఎవరు తప్పు చేశారో, ఎవరు తప్పు చేయలేదో నిర్ధారించండి అధ్యక్షా. నాకైతే ఒక న్యాయం, వారికైతే ఒక న్యాయం. వారు (బుచ్చయ్య చౌదరిని ఉద్దేశించి) తప్పు చేస్తే ఒక న్యాయం, తప్పు చేయనపుడు ఒక న్యాయం. అది మంచి పద్ధతి కాదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకున్ని సీఆర్‌డీఏ బిల్లుపై చర్చిస్తారా, లేదా అని సూటిగా అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

MR.SPEAKER: There are 2 proposals. మొదటిది ఈ విషయాన్ని ఇంతటితో ముగించి సీఆర్‌డీఏ బిల్లుపై చర్చించడం. రెండవది కమిటీ సభ్యులు వచ్చి రికార్డులను చూసిన తరువాత ముందుకుపోవడం.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ శివప్రసాద్ రెడ్డి నుంచి సభకు అంతరాయం)

శివప్రసాద్ రెడ్డి గారూ, మీరు గతంలో చేసిన తప్పుకు క్షమాపణ చెప్పిన విషయాన్ని గురించి మరలా మాట్లాడడం సరైంది కాదు. సాధారణంగా చేయని తప్పుకు క్షమాపణ ఏవరూ చెప్పరు. Close down the issue and let us go into the Bill.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు శ్రీమతి రోజా మాట్లాడుతూ 'వయస్సు పెరిగిన కొద్దీ, బుద్ధి కూడా పెరగాలి. తరగకూడదు' అని సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరికి చేయి చూపిస్తూ అన్నారు.)

MR.SPEAKER: Yes, Jagan Mohan Reddy garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇంత పెద్ద విషయం జరిగింది. తోటి అబలను అవమానించారు. క్షమాపణ చెప్పడానికి ముందుకు రావడం లేదు. ఆ విషయాన్ని గట్టిగా అడుగుదామంటే సీఆర్‌డీఏ బిల్లుకు వ్యతిరేకమని అధికారపక్ష పార్టీ సభ్యులు మాపై అభాండాలు వేస్తున్నారు. మాపై బురద జల్లుతున్నారు. ఒక కౌరవసభను ఈ రోజు చూస్తున్నాం. ఆ రోజుల్లో ద్రౌపదికి కూడా ఇటువంటి అన్యాయమే జరిగింది. దాని తరువాత కౌరవులు మటుమాయం అయ్యారు. వారికి (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) బుర్రలు చెడిపోయాయి, తప్పుడు మాటలు, తప్పుడు ఆలోచనలు వస్తున్నాయి. క్షమాపణ చెప్పకపోయినా పైనుంచి దేవుడు చూస్తున్నాడు. మొట్టికాయలు గట్టిగా పడే పరిస్థితి త్వరలోనే వస్తుందని గట్టిగా చెబుతున్నాను. వారి విచక్షణకే వదలివేస్తున్నాం. సీఆర్‌డీఏ బిల్లుపై చర్చించడానికి అంగీకారం తెలుపుతున్నాం.

MR.SPEAKER: Now, Consideration of Municipal Bill.

DR.P.NARAYANA: (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING): Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014" be taken into consideration.

MR.SPEAKER: Motion moved.

Now, the Discussion and Consideration of the Bill.

డా. పి.నారాయణ : అధ్యక్షా, రాష్ట్ర విభజన శాస్త్రంగా, హేతుబద్ధత లేకుండా జరిగింది. అప్పట్లో కేంద్రప్రభుత్వంలోని పాలకులు రాజకీయ లబ్ధికోసం ఏకపక్షంగా ఏ మాత్రం ప్రామాణికత పాటించకుండా, అన్ని వర్గాలతో సంప్రదించకుండా, ఇష్టం వచ్చినట్లు హడావిడిగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 తెచ్చారు. పునర్విభజన చట్టంలోని లొసుగుల వలన అమలులో ఇబ్బందులు తలెత్తి తెలుగు ప్రజల మధ్య వైషమ్యాలు, విద్వేషాలు రేకెత్తే పరిస్థితులు కల్పించారు. పునర్విభజన చట్టం పూర్తిగా లోపభూయిష్టంగా ఉంది. ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014లోని సెక్షన్ 77 ప్రకారం భౌగోళిక ప్రాతిపదిక ప్రకారం ఆస్తులను, జనాభా ప్రాతిపదిక ప్రకారం అప్పులను మరియు ఉద్యోగులను, ఐదు ఏళ్ళ వినియోగం ప్రాతిపదికన విద్యుత్తును పంచారు. ఒక్కొక్కదానికి ఒక్కొక్క ప్రాతిపదిక అమలుచేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. ఉద్యోగులు, పెన్షన్ల అంశాలు ఇంకా కొలిక్కి రాలేదు. ఉద్యోగుల విభజన కూడా లోపభూయిష్టంగా ఉంది. కొత్త రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పకుండా రాజధాని నిర్మాణానికి నిధులు గురించి ప్రస్తావించకుండా కట్టుబట్టలతో బయటికి పంపించారు.

ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014లోని సెక్షన్ 51లోని అపాయింటెడ్ డే 02-06-2014 నుండి హైదరాబాదును 10 ఏళ్లు ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. అదే సెక్షన్‌లో సెక్షన్ 52 ప్రకారం 10 ఏళ్ల కాలం తరువాత హైదరాబాదు తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. గత ప్రభుత్వంలోని పాలకులు సృష్టించిన సంక్షోభ పరిస్థితులు, సవాళ్ళ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని నిర్మాణం కోసం ఉపక్రమించాం. రాజధాని నిర్మాణంతోపాటు రాజధాని ప్రాంత అభివృద్ధి బాధ్యతను కూడా ఈ ప్రభుత్వం భుజాన వేసుకున్నది. ఈ సంక్షోభ పరిస్థితులను ఒక అవకాశంగా మలచుకొని తెలుగు ప్రజలందరూ గర్వ పడేలా నూతన రాజధాని నిర్మించబోతున్నాం. తెలుగుజాతి గర్వపడేలా, ప్రపంచం మొత్తం అబ్బురపడేలా మన రాజధాని నిర్మాణం జరగాలి. 21వ శతాబ్దంలో ప్రారంభిస్తున్న మొట్టమొదటి రాజధాని నగరం మనదే. భావితరాలకు కూడా మన రాజధాని నిత్యనూతనంగా ఉండాలి. కొత్త సహస్రాబ్దిలో కూడా మన రాజధాని ప్రపంచానికే తలమానికంగా ఉండాలి. రాజధాని నగరమంటే ఏవో నాలుగు ప్రభుత్వ కార్యాలయాలు, రాజ్‌భవన్, శాసనసభా భవనం, హైకోర్టు, సచివాలయాలు మాత్రమే కాదు. తెలుగుజాతి సంస్కృతి, సాహిత్యం, చరిత్ర, సంప్రదాయాలు ప్రతిబింబించేలా మన రాజధాని ఉండాలి. సుపరిపాలనకు మన రాజధాని అద్దం పట్టాలి. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, పారిశ్రామిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు వేదికగా ఉండాలి. ఒక నవీన సృజనాత్మక, సురక్షిత నిత్య నూతన, హరిత నగరంగా నిర్మించాలి. తెలుగు భాష పరిమళించేలా, కళలు

వికసించేలా, అందరికీ ఉపాధి లభించేలా మహానగరంగా ఉండాలి. రాష్ట్ర ప్రజలే కాకుండా, అంతర్జాతీయ నైపుణ్యం కలిగిన వారందరికీ మన రాజధాని ఒక గమ్యస్థానం కావాలి. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య, సాంకేతిక నైపుణ్యం అందుబాటులో ఉండాలి.

రాజధానిని అడవిలో పెట్టమని కొంతమంది సలహా ఇచ్చారు. రాజధాని కొంతమందికే, కొన్ని ప్రాంతాలకే, కొన్ని వర్గాలకు అందుబాటులో ఉండేటట్లుగా ప్రయత్నించారు. వారి సలహాలు, సూచనల వెనుక స్వార్థం అందరికీ తెలిసిందే. ప్రజల ఆకాంక్షలు, ఆశలు, మనోభీష్టం మేరకే ప్రజారాజ్యాన్ని నిర్మించాలని నిర్ణయించాం. ఎంతో విశాలంగా ఆలోచించి అన్ని ప్రాంతాలకు అందుబాటులో సమదూరంలో ఉండేలా గుంటూరు–విజయవాడల మధ్య, కృష్ణానదికి ఇరువైపుల ఉన్న ప్రాంతంలో రాజధానిని నిర్ణయించాం. కృష్ణానదికి ఇరువైపుల విస్తరించిన నగరం ఇది. కృష్ణవేణమ్మ ఆశీస్సులతో నిర్మితమయ్యే నగరమిది. అడుగడుగున తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణంలో ముఖ్యాంశాలు రెండు, మొదటిది భూములు, రెండవది ఆర్థిక వనరులు. ఈ రెండింటిని సమీకరించేందుకు ప్రస్తుతమున్న చట్టాలు సరిపోవు. నూతన రాజధాని కోసం 'ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి చట్టం 2014' అనే కొత్త చట్టాన్ని తీసుకుని వస్తున్నాం. ఈ చట్టంలో ప్రణాళిక, అభివృద్ధి, నియంత్రణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం. మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం. లేఅవుట్ల తయారీ, రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతులు కల్పించడం ఈ చట్టం సెక్షన్ 38, 43, 46లో పొందుపరిచాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటే రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సెక్షన్ 3(1) క్రింద ప్రభుత్వం ప్రకటించనున్న ప్రాంతం. క్యాపిటల్ సిటీ ఏరియా అంటే రాజధాని ప్రాంతంలో క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చెందేందుకు సెక్షన్ 3(3) క్రింద ప్రభుత్వం ప్రకటించనున్న ఏరియా. రాజధాని అభివృద్ధి మాత్రమే కాదు అందులో రాజధాని నగర నిర్మాణం మన తక్షణ అవసరం. ఇందుకోసం క్యాపిటల్ నిర్మాణానికి ఈ అథారిటీ కృషి చేస్తుంది. రాజధాని నిర్మాణం కోసం ఈ అథారిటీకి ఉన్న బాధ్యతలు, అధికారాలు చట్టం సెక్షన్ 10(1), 11, 12లో పొందుపరచడం జరిగింది.

భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎకో–ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ కల్పించి ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించేందుకు లక్ష్యంగా ఈ మహానగర నిర్మాణం జరుగుతుంది. రాజధాని నగరంలో, రాజధాని ప్రాంతంలో నివసించే జనాభా మరియు ప్రతి ఏడాది కొత్తగా తరలివచ్చే జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పక్కా భవనాల నిర్మాణం పక్కాగా జరుగుతుంది. తద్వారా మురికివాడలు లేకుండా చూస్తాం. సామాజిక మౌలిక వసతుల కల్పనకు, ఆర్థిక వనరులు సమీకరించే అధికారం కూడా సీఆర్‌డీఏకి చట్టం కల్పిస్తుంది. అవసరమైన నిధులు సేకరిస్తుంది. డిబెంచర్లను జారీచేస్తుంది. కంపెనీలను ప్రారంభిస్తుంది. స్పెషల్ పర్పస్ వెహికల్స్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ అధికారాలన్నీ ఈ చట్టంలోని సెక్షన్ 26, 28, 29 మరియు 13(1)లో పొందుపరచడం జరిగింది. రాజధాని

ప్రాంత పరిధిలోని పంచాయితీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లు యథావిథిగా కొనసాగుతాయి. వాటి విధులను అవి నిర్వహిస్తాయి. అలాగే రాజధాని నగరంలో అన్ని ప్రభుత్వ శాఖలు యథావిధిగా కొనసాగుతాయి. వాటి అధిపతులు సీఆర్డీఏలోని కమీషనర్‌కు రిపోర్ట్ చేస్తారు. ఇప్పటివరకు స్థానిక సంస్థల పరిధిలోనున్న ప్రణాళికా నియంత్రణ అధికారాలను మాత్రమే ఈ సంస్థకు కట్టబెడుతూ చట్టం సెక్షన్ 147లో పొందుపరిచాం.

...

వెయ్యి కోట్ల రూపాయలతో రాజధాని ప్రాంత అభివృద్ధి మూలధన నిధిని ఏర్పాటు చేస్తున్నాం. మరో రూ.250 కోట్లతో రివాల్వింగ్ ఫండును ఏర్పాటు చేస్తున్నాం. ఈ విషయం సెక్షన్ 25(1) (8) లో పొందుపరిచాం. రాబోవు వంద ఏళ్ల అభివృద్ధి లక్ష్యంగా ప్రాస్పెక్టివ్ ప్లాన్‌ను, 20 ఏళ్ల అభివృద్ధి లక్ష్యంగా కాన్సెప్ట్ మాస్టర్ ప్లాన్‌ను, పదేళ్ల అభివృద్ధి లక్ష్యంగా డీకేటీ మాస్టర్ ప్లాన్‌ను, ఐదేళ్లకు గాను ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్‌ను రూపొందిస్తున్నాం. చట్టంలోని సెక్షన్ 38 (1) (2)(3) లో వీటిని పొందుపరచడం జరిగింది. ప్రతి ప్లాన్ డ్రాఫ్టును కూడా పబ్లిష్ చేస్తున్నాం. ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తాం. పూర్తి పారదర్శకంగా, అన్నింటినీ పక్కాగా నిర్వహిస్తాం. ఈ విషయాన్ని సెక్షన్ 31లో పొందుపరిచాం. రాజధాని నిర్మాణంలో మూడు రకాల అభివృద్ధి పథకాలకు చట్టం అవకాశం కల్పిస్తుంది. వాలంటరీ ల్యాండ్ పూలింగ్, టౌన్ ప్లానింగ్ స్కీమ్ మరియే ఇతర నిర్దిష్ట ప్రాంత అభివృద్ధి పథకం. చట్టంలోని సెక్షన్ 43(4) లో వీటిని పొందుపరిచాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి చొరవతో సింగపూర్ ప్రభుత్వం, మన ప్రభుత్వం మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ఆ ప్రభుత్వం ఆరు నెలలల్లో ఉచితంగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇవ్వనున్నది. ఆ తరువాత ఫైనల్ మ్యాప్, డ్రాఫ్ట్ నోటిఫికేషన్, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుంది. అంతా అయ్యాక ఫైనల్ ల్యాండ్ పూలింగ్ విధానం అమలవుతుంది. ఆ తరువాత ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్లను అంటే భూసమీకరణ యాజమాన్య ధృవపత్రాలను భూయజమానులకు అందజేస్తాం. ఈ విషయం సెక్షన్ 57(3)లో పొందుపరిచాం. తక్కువ కాల వ్యవధిలో రోడ్లను నిర్మించి భూయజమానులకు ప్లాట్లు కేటాయిస్తాం. నిర్దిష్ట కాలపరిమితిలో మౌలిక వసతుల కల్పన పూర్తి చేస్తాం. గతంలో వీజీటీఎమ్‌ఉడాలో వివిధ హోదాల్లో ఉద్యోగులుగా నియమింపబడి కొత్తగా ఏర్పడుతున్న సిఆర్‌డిఎకి బదిలీ అయ్యే ఉద్యోగులకు వారి పదవీ విరమణ తరువాత, ఇంతకు ముందు పదవీ విరమణ చేసిన వారికి, చెల్లించదగు అలవెన్సుల విషయంలో సిఆర్‌డిఎ చట్టంలో పొందుపరిచిన షరతులు, నిబంధనలు విరుద్ధ ప్రభావం చూపవు. ఈ విషయాన్ని చట్టంలోని షెడ్యూల్ 4 (7) (1) లో పొందుపరిచాం. ల్యాండ్ అక్విజిషన్ చేస్తే భూయజమానులకు లాభదాయకం కాదు. ల్యాండ్ పూలింగ్ విధానం వల్ల వారికి కనీసం ఐదు రెట్లు పైబడి లాభం చేకూరుతుంది. అందుకే ల్యాండ్ పూలింగ్ చేస్తున్నాం. న్యూ చండీఘడ్‌లో భూ సమీకరణలో భూమిని అభివృద్ధి చేసిన అనంతరం రైతులకు వెయ్యి చదరపు గజాల నివాస స్థలం, వంద చదరపు గజాల వాణిజ్య స్థలం మాత్రమే ఇచ్చారు. అదే విధంగా పంజాబ్‌లో వెయ్యి చదరపు గజాల నివాస స్థలం, 121 చదరపు గజాల వాణిజ్య స్థలం

మాత్రమే ఇచ్చారు. కాని మనం వెయ్యి చదరపు గజాల నివాస స్థలంతో పాటు మెట్ట రైతులకైతే 200చదరపు గజాల వాణిజ్య స్థలం, జరీబు భూముల రైతులకైతే 300 చదరపు గజాల వాణిజ్య స్థలం ఎక్కడా లేనివిధంగా ఈ ప్రభుత్వం ఇస్తున్నది. పంట పొలాలను తీసుకుంటున్నట్లుగా కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారు. రాజధాని నగర పరిధిలో వెట్ ల్యాండ్ విస్తీర్ణం సుమారు ఐదు వేల ఎకరాలుంటే డ్రైల్యాండ్ విస్తీర్ణం సుమారు 20 వేల ఎకరాలుగా వుంది. దీనిని బట్టి వాళ్ల విమర్శలో ఎంత వాస్తవికత ఉందో తెలుస్తున్నది.

రాజధాని ప్రాంత నిర్మాణానికి భూములిచ్చే రైతుల, స్థానికుల శ్రేయస్సు దృష్ట్యా గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తరఫున ప్రకటించిన సంక్షేమ చర్యలుః

మెట్ట భూముల రైతులకు, పట్టా భూమి కలిగిన రైతులకు ఎకరాకు వెయ్యి చదరపు గజాల నివాస స్థలం మరియు 200 చదరపు గజాల వాణిజ్య స్థలం వెరసి 12 వందల చదరపు గజాలు.

అసైన్‌మెంటు భూముల రైతులకు ఎకరాకు 800 చదరపు గజాల నివాస స్థలం, వంద చదరపు గజాల వాణిజ్య స్థలం వెరసి 900 చదరపు గజాలు. రైతుకు వార్షిక చెల్లింపు ఎకరాకు రూ.30 వేల చొప్పున పది సంవత్సరాల పాటు ప్రతి ఏడాది పెరుగదల రూ.3 వేల చొప్పున, జరీబు భూములు కలిగిన రైతులకు, పట్టా భూమి కలిగిన రైతులకు ఎకరాకు వెయ్యి చదరపు గజాల నివాస స్థలం మరియు 300 చదరపు గజాల వాణిజ్య స్థలం వెరసి 1300 చదరపు గజాలు.

అసైన్డ్ భూముల రైతులకు ఎకరాకు 800 చదరపు గజాల నివాస స్థలం మరియు 200 చదరపు గజాల వాణిజ్య స్థలం వెరసి 1000 చదరపు గజాలు. రైతుకు ఎకరాకు వార్షిక చెల్లింపు రూ.50 వేల చొప్పున పది సంవత్సరాల పాటు. ప్రతి ఏడాది పెరుగుదల రూ. 5 వేల చొప్పున. భూమి అప్పగించిన తొమ్మిది నెలలలోగా భూసమీకరణ యాజమాన్య ధ్రువపత్రాలను భూయజమానులకు అప్పగిస్తాం. మూడేళ్లలో అభివృద్ధిని పూర్తి చేస్తాం. రాజధాని ప్రాంతంలో సుమారుగా 22 వేల 405 మంది రుణ లబ్ధిదారులకు ఏక మొత్తంగా పంట రుణాలు మాఫీ చేసేందుకు కుటుంబానికి గరిష్టంగా లక్షా యాభైవేల రూపాయల చొప్పున సంబంధిత జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. చట్టంలోని సెక్షన్ 51(1) ప్రకారం ఇచ్చిన స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుతోబాటు నాలా ఫీజు, మౌలిక వసతుల అభివృద్ధి ఫీజులను ఒక్కసారి మినహాయిస్తాం. ఈ ప్రాంతంలో నష్టపరిహారం పొందని, భూమిలేని సుమారు 12 వేల కుటుంబాలకు, కౌలుదార్లకు కూడా నెలకు రూ.2,500 చొప్పున పదేళ్లపాటు రాజధాని ప్రాంత సామాజిక భద్రతా నిధిని ఏర్పాటుచేసి దాని ద్వారా పెన్షన్లిస్తాం. ఈ ప్రాంతంలో ఇల్లు లేనివారికి ఉచితంగా ఇల్లు కేటాయిస్తాం. రహదారుల విస్తరణలో ఇళ్లు

కోల్పోయిన వారికి కూడా ఈ సౌకర్యం కల్పిస్తాం. వృద్ధుల కోసం ఆశ్రమాలను నిర్మిస్తాం. స్థానిక అవసరాల కోసం ఎన్టీఆర్ క్యాంటీన్లు నిర్మిస్తాం. 365 రోజులూ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తాం. నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను స్టైఫండ్‌తో నిర్వహిస్తాం..........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్తున్నవి ఏవి కూడా మాకిచ్చిన సిఆర్‌డిఏ బిల్లులో లేవు. రైతులకిన్ని గజాలిస్తామని, కౌలు రైతులకీ విధంగా చేస్తామని అవన్నీ ఏమీ ఈ బిల్లులో లేవు. దయచేసి చదవమని చెప్పండి. ఇవన్నీ చంద్రబాబు నాయుడు గారు మాటిస్తున్నారు, మమ్మల్ని నమ్మండి అన్నట్లుగా చెబుతున్నారు.

డా. పి.నారాయణః గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చెప్పారని, ఇవన్నీ చేయబోతున్నామని చెప్పాను అధ్యక్షా.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అవన్నీ మరి బిల్లులో ఎందుకు పొందుపరచలేదు?

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోవాలి. బిల్లును బట్టి రూల్స్ వస్తాయి. మామూలుగా ఎంటైర్ ప్రొసీజర్ ప్రకారం బిల్లులో వచ్చేవి కూడా ఇందులో చెబుతున్నారు. బిల్లులో వచ్చేవి కొన్ని చెబుతున్నారు. రూల్స్‌లో వచ్చేవి కూడా కొన్ని చెబుతున్నారు. రెండూ కలిపి ఆయన చెప్పడం జరుగుతోంది. రూల్స్ కూడా మీకు వస్తాయి. మీకు వచ్చినప్పుడు డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు. గవర్నమెంటు త్వరలోనే రూల్స్ కూడా ఇష్యూ చేస్తారు. ఒరిజినల్ కాన్‌సెప్ట్ ఏదైతే ఉందో అది మంత్రిగారు చెబుతున్నారు. కాన్సెప్ట్ మీరు వినండి. బిల్లు మీద ఏవైనా అబ్జెక్షన్ వుంటే అవి కూడా క్లారిఫై చేస్తారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ సిఆర్‌డిఏ బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. బిల్లు మీద డిబేట్ జరుగుతోంది. బిల్లులో లేని అంశాలను..... కౌలు రైతులకు అది చేస్తాం, ఇది చేస్తాం, రైతు కూలీలకు ఇది చేస్తాం, వాళ్లకి ఇంత ఇస్తాం అంటూ కనీసం బిల్లులో పొందుపరచకుండా ఆ బిల్లు మాకిచ్చి, ఆ బిల్లుతో మేం కూర్చొని, మేం అది చేస్తాం, ఇది చేస్తాం అని ఆయన ఇంకా ఎక్స్‌ట్రాగా మసాలా వేసి చెబుతుంటే మేం బిల్లుకు ఏ రకంగా ఈ బిల్లును అంగీకరించగలుగుతాం, ఏ రకంగా ఓటు వేయగలుగుతాం? అసెంబ్లీలో డిబేట్ జరిగేటప్పుడైనా కనీసం బిల్లులో ఈ అంశాలను పొందుపరచకుండా అవన్నీ మేం చేయబోతున్నామంటూ ఆయనంతట ఆయన చెబుతుంటే మరి బిల్లుకు అర్థమేముంటుంది?

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు గారు బిల్లును డీటెయిల్డ్‌గా స్టడీ చేసుకుంటే అర్థమవుతుంది. కాన్సెప్టులో రెండు రకాలుంటాయి. మంత్రిగారు కాన్సెప్ట్ గురించి చెబుతున్నారు. కాన్సెప్ట్‌లో అన్ని విషయాలు వస్తాయి. కొన్ని బిల్లులో వస్తాయి. కొన్ని రూల్స్‌లో

వస్తాయి. కొంతమంది అర్థంకాని వారుంటారని మంత్రి గారు మొత్తం కాంప్రహెన్సివ్‌గా అందరికీ అర్థమయ్యేటట్లుగా చెబుతున్నారు. మేం చెబుతున్నది కూడా ఇప్పుడే కాదు మొదట్నుంచి కూడా చెబుతూనే వస్తున్నాము.

...

ఇన్ని రోజులు పత్రికలలో చూసి ప్రతిపక్షనాయకులు అవన్నీ అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. అందులో రైతులకు ఏమి ఇవ్వబోతున్నామో చెప్పాం. బిల్లులో ప్రధాన అంశాలుంటాయి. ఆ మాత్రం కూడా వారికి తెలియకపోతే ఎలా? కొన్ని ఇష్యూస్ బిల్లులో ఉంటాయి. తరవాత రూల్స్‌లో వస్తాయి. మంత్రి గారు రూల్స్‌లో ఉంటాయి కాబట్టి సభ్యులందరికీ తెలియాలి కాబట్టి చెబుతున్నారు. రూల్స్‌లో కొన్ని వస్తాయి, బిల్లులో కొన్ని వస్తాయి. ఈ బిల్లుపై మీరు మాట్లాడితే బాగుంటుంది. మీరు బిల్లులో ఉండే వాటిపై మాట్లాడతారా? లేదా? మీకు మొత్తం కాన్సెప్ట్ అర్థం కావడంలేదని మాకు స్పష్టంగా అర్థమవుతున్నది. మీకు అర్థం కావడంలేదనే ఉద్దేశంతో స్థూలంగా కేపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎలా ఉంటుందో మంత్రిగారు చెబుతుంటే మీకు వినే ఓపిక లేకపోతే ఎలా? ఎలా రెస్పాండ్ కావాలో కూడా తెలియకపోతే ఎలా?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, రెండు రోజుల క్రితం శాసనసభ్యులందరికీ బిల్లు ఇచ్చారు. ఈ బిల్లును మేం సభలో పెట్టబోతున్నాం, దానిమీద చర్చ జరుగుతుందని, దాని తర్వాత మీరు ఆమోదముద్ర వేయడానికి ఓటింగ్ పెడతామని చెప్పారు. ఏ పేజీలో ఏముందో మీరు చెబితే బాగుంటుంది కాబట్టి చెప్పమని అడుగుతున్నాను. 120 పేజీల పుస్తకంలో ఏ పేజీలో ఏముందో, భూమి కోల్పోయే రైతులకు, కౌలురైతులకు, రైతు కూలీలకు ఎంత ఇస్తున్నారో, అది ఏ పేజీలో ఉందో చెప్పమనండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

డా.పి.నారాయణ : అధ్యక్షా, నేను చెబుతున్న విషయాలను ప్రతిపక్ష నాయకులు గమనించడంలేదు. నేను చెప్పేవి గమనించాలి, వినాలి. ముఖ్యమంత్రిగారు ప్రకటించిన వరాలను నేను పూర్తిగా చెప్పాను. దానికి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పాను. బిల్లులోని 3.1, 3.2, 3.3లో అవి ఉన్నాయి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, వారు అలా మాట్లాడడం చాలా దురదృష్టం. మీరు ఇంకా కొన్ని శిక్షణా తరగతులు నిర్వహించాలి. గత 30 సంవత్సరాలుగా నేను ఈ సభలో ఉన్నాను. ఈ సభలో చాలా బిల్లులు ఆమోదం పొందాయి. సభ్యులు చాలా మంది కొత్తవారు వచ్చారు, వారికి బిల్లు అంటే, రూల్స్ అంటే తెలియదు. శాసనసభలో బిల్లులు ఆమోదం పొందే విధానం శాసనసభ్యులు కొందరికి తెలియదు. ఏదంటే అది మాట్లాడుతున్నారు కాబట్టి ఒకటి

గుర్తుపెట్టుకోవాలి. బిల్లు అనేది శాశ్వతంగా ఉంటుంది. దీనికి అధికారాలుంటాయి. ఈ బిల్లును ఆధారం చేసుకొని రూల్స్ రూపొందిస్తారు. ఆ రూల్స్ ఒకసారే రూపొందుతాయి. అది కూడా తెలియకుండా మేధావుల మాదిరిగా వారు మాట్లాడుతుంటే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడంలేదు, మతిపోతుంది. గత 30 సంవత్సరాలుగా ఈ సభలో ఉన్నాను. మీరు ఈ సభకు ఆరోసారి లేదా ఏడోసారి ఎన్నికయ్యారు. గౌరవసభ్యులను ఒకసారి రూల్స్ చదువుకొని బిల్లు రూల్స్ ప్రకారం ఉందో, లేదో చూసుకోమని చెప్పండి. శాసనసభ రూల్స్ చదువుకోమని చెప్పమనండి. మంత్రిగారు మాట్లాడుతూ రూల్ 52.1 ప్రకారం భూసేకరణ పథకం అభివృద్ధి మరియు తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాట్ లేదా భూమిని తిరిగి ఇచ్చే గ్యారంటీతో వారి భూమిని యజమానులే స్వయంగా వదలిపెట్టేలా ఉద్దేశించబడింది. 53.1 రూల్‌లో ఈ భూసేకరణ పథకంలో వివిధ ప్రయోజనాల నిమిత్తం భూమి ప్రత్యేకింపు మరియు కేటాయింపు ఈ కింది విధంగా ఉంటుందని ఉంది. ఇవన్నీ చెప్పి వారితో మాట్లాడిన తర్వాత రూల్స్‌లో ఏమి పొందుపరచబోతున్నామో చూఛాయగా చెప్పాం. మీరు కూడా సూచనలిస్తే ఇవ్వవచ్చు. లేకపోతే సవరణ చేసుకొంటాం. అక్కడ ఉండే స్టేక్‌హోల్డర్స్‌తో, ఆ తరవాత మీ అందరితో మాట్లాడిన తర్వాత ఏ విధంగా చేస్తామో మంత్రిగారు చెబితే మంత్రిగారు ఏదో నేరం చేసినట్లు, వీరికేదో పెట్టనట్లు మాట్లాడుతున్నారు. ముమ్మందుగా బిల్లు అంటే ఏమిటో చదవండి. రూల్స్, ప్రొసీజర్స్ చదువుకోండి. మీకు సందేహముంటే స్పీకర్ గారు క్లారిఫై చేస్తారు. తరవాత యాక్ట్ గురించి మంత్రిగారు చెబుతున్నారు. అవన్నీ రూల్స్‌లో వస్తాయి. మీరు కూడా ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి. దానికి అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వారికి రూల్స్ తెలియదు, చట్టం అంటే తెలియదు. అందువలన ఏదంటే అది మాట్లాడుతున్నారు. వారు తెలియకుండా అడ్డదిడ్డంగా మాట్లాడడం పద్ధతి కాదు. చట్టాలు ఏవిధంగా రూపొందిస్తారో వారు తెలుసుకుంటే మాకు క్లారిటీ వస్తుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నిజంగా చంద్రబాబు నాయుడు గారికి చాలా తెలివితేటలున్నాయని, ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారంటే చాలా అనుభవముంటుందని, రాష్ట్రానికి, దేశానికి ఆయన ట్యూషన్లు చెప్పారని ఓహో చంద్రబాబు నాయుడు అనుకున్నాను. ప్రపంచానికే పాఠాలు చెప్పారని ఓహో, ఓహో అనుకున్నాను. కానీ ఆయన చెప్పిన పాఠం నేను ఇపుడు సభలో విన్నాను, చూశాను. ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో జరుగుతున్నది బహుశా దేశంలో ఎక్కడా జరగదనుకుంటున్నాను. ఈ సభలో ప్రస్తుత బిల్లుపై 120 పేజీల డాక్యుమెంట్‌ను రెండు రోజుల కింద ఇచ్చారు. ఇందులో సీఆర్‌డీఏ చట్టంలో ఏముంటుందో చెబుతున్నారు. కానీ దీనిలో ఎక్కడా కూడా రైతులకు ఇంత విస్తీర్ణం భూమి ఇస్తామని గానీ, కౌలు రైతులకు ఇంత ఇస్తామని గానీ లేదా రైతు కూలీలకు ఇంత ఇస్తామనే ప్రస్తావన అందులో ఎక్కడా లేదు. అటువంటి డాక్యుమెంట్‌ను మాకు ఇచ్చి దానిమీద చర్చించి ఆమోదం పొందాలని చెబుతున్నారు. మరొకపక్క మాకెవరికీ రూల్స్ తెలియవని, ఆయనొక్కరికే రూల్స్ తెలుసునని చెబుతున్నారు.

రూల్స్ అన్నీ ఆయన బుర్రలోనే ఉన్నాయి. అవి ఆయనొక్కరికే తెలుసు. అటువంటి ఆయనకు మాత్రమే తెలిసిన రూల్స్ గురించి వారి మంత్రివర్గసభ్యులతో ఈ సభలో చెప్పిస్తున్నారు. రూల్స్ బిల్లులో లేకపోయినా మమ్మల్ని ఆమోదించమని చెబుతున్నారు. ఎక్కడైనా ఇస్తే బిల్లు కూడా రావాలి. బిల్లు వచ్చిన తరవాత కావాలంటే రూల్స్ వారు చెప్పినట్లుగా ఏదైనా పెట్టుకొనే కార్యక్రమం ఎక్కడైనా జరుగుతుందేమో నాకు తెలియదు గానీ బిల్లు ఆమోదం కోసం ఓటు వేయాలంటే ఎందుకు ఓటు వేస్తున్నామో తెలియకపోతే ఎలా? భూమి కోల్పోతున్న రైతులకు, కౌలు రైతులకు, రైతుకూలీలకు ఏమి పరిహారంగా ఇస్తున్నారో తెలియకుండా ఆ బిల్లుకు మాచేత ఓటు వేయించే కార్యక్రమం చేస్తుంటే ఎలా? రూల్స్ ఆయనొక్కరికే తెలిసినట్లుగా, ఎవరికీ చెప్పని రూల్స్ గురించి మాట్లాడుతుంటే, ఆ రూల్స్ బిల్లులోకి రాకపోతే ఏ విధంగా న్యాయం చేసినవారవుతారు. ముందుగా రూల్ పొజిషన్స్, బిల్లు పొజిషన్స్ ఆయన నేర్చుకుంటే ఆ తరవాత మాకు మంచి జరుగుతుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు చాలా మందికి పాఠాలు చెప్పారు. అనేక దేశాలలో ఆయన............

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వినండి. తొందరపడితే ఎలా? చంద్రబాబు నాయుడు గారు చాలా పాఠాలు చెప్పారు. వారి 32 సంవత్సరాల రాజకీయ జీవితంలో నేర్చుకోవడమే కాకుండా ఎదుటివారికి కూడా నేర్పారు. అందులో అనుమానం లేదు. ఎదుటివారు అర్థం చేసుకొనేవారికి ఆయన చెప్పారు. ఆయన చెప్పినది వీరికి అర్థం కావడంలేదు, దానికి మేమేమి చేయగలం? మొండిపట్టుతో మాకు అర్థం కావడంలేదని పదేపదే చెబుతున్నారు. మేం చాలా కేటగారికల్‌గా యాక్ట్ వేరు, రూల్స్ వేరని చెబుతున్నాం. యాక్ట్‌లో ప్రొవిజన్స్ బేస్ చేసుకొని రూల్స్ తయారుచేస్తారు. Government has got the power to make rules అని చట్టంలో ప్రొవిజన్ ఉంది. రెగ్యులరైజ్ చేయడానికి చట్టంలో పోర్షన్ ఉంది. ఈ ప్రొవిజన్స్ బేస్ చేసుకొని రూల్స్ తయారవుతాయి. ఆ తరవాత కూడా ఇంప్లిమెంట్ చేసే ముందు రూల్స్ వస్తాయి. అందువలన ప్రొసీజర్ తెలుసుకోకుండా, చంద్రబాబు నాయుడు గారు పాఠాలు చెప్పారు, నాకు అర్థం కావడంలేదంటే అటువంటి ప్రతిపక్ష నాయకులుండడం మా దురదృష్టం. మీకు అర్థం కాకపోతే మేమేమి చేస్తాం? అసెంబ్లీ రూల్స్, సిస్టం ప్రకారం ఈ సభలో బిల్లు తీసుకొచ్చాం. బిల్లు పాసైన తరవాత చట్టంలో ఉండే ప్రొవిజన్స్ బేస్ చేసుకొని రూల్స్ తయారవుతాయి. చట్టానికి ఎంత పవర్ ఉంటుందో, రూల్స్‌కు అంతే పవర్ ఉంటుంది. ఆ మాత్రం కూడా ప్రధాన ప్రతిపక్ష నాయకులకు తెలియకపోతే ఎలా? అందుకనే నేను మాకు యాక్సిడెంటల్ అపోజిషన్ లీడర్ దొరికారని చెప్పాను. రెగ్యులర్‌గా అనుభవమున్న అపోజిషన్ లీడర్ వస్తే బాగుండేది. ఆయనకు యాక్సిడెంటల్‌గా అవకాశం వచ్చింది. ఇప్పటికైనా వారు అర్థం చేసుకొని స్టడీ చేస్తే బాగుంటుంది. ఈ విషయంలో

మంత్రిగారు చాలా కేటగారికల్‌గా చెప్పారు. యాక్స్ పాసైన తరవాత రూల్స్ వస్తాయి. అందులో ప్రొవిజన్స్ వస్తాయి. యాక్ట్‌లో మెయిన్ ప్రొవిజన్స్ వస్తాయి. ఆ యాక్ట్ బేస్ చేసుకొని రూల్స్ కూడా తిరిగి శాసనసభకు వస్తాయి కాబట్టి అపుడు ఆమోదం పొందడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వానికి ఉండే ప్రొసీజర్, లీగల్ ప్రొసీజర్ అదేవిధంగా అసెంబ్లీ ప్రొసీజర్ ఇవన్నీ ఫాలో అయ్యి మేము తీసుకుని వస్తే ఇది ఎవ్వరికీ తెలియదు, నాకొక్కడికే తెలుసు అంటే ఎలా? ఆయనకొక్కడికే తెలుసు కాబట్టే రాష్ట్రానికి వచ్చే ఆదాయం అంతా పోయింది. అసెంబ్లీ రూల్స్ సిస్టమ్ చూడాలి.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట)ః అధ్యక్షా, శాసనసభా వ్యవహారాల మంత్రి గారు మాట్లాడుతూ బిల్లులు, రూల్స్ గురించి చెప్పారు. అసలు బిల్లు అసెంబ్లీలో పాస్ కాకుండా రూల్స్ ఎలా ప్రొవైడ్ అవుతాయో నాకు తెలియడం లేదు. అసెంబ్లీలో బిల్లు పాసైన తరువాత రూల్స్ ప్రొవైడ్ అవుతాయా, లేకపోతే ముందుగా రూల్సు పెట్టి బిల్ పాసవుకుండానే రూల్స్ పెట్టే పరిస్థితి ఉంటుందా? మాకు తెలియంది వారికి తెలిసింది ఏమిటో మాకైతే అర్థం కావడం లేదు. పాఠాలు నేర్పారని అనడమో లేకపోతే మీకు తెలియదు మేము తెలివైనవాళ్లం అనడం సరికాదు. ఇది బలవంతాన మీకున్న తెలివితేటలను మంచికో, చెడుకో ఈ రాష్ట్రానికి అన్వయించడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు దానికి కాదనం. కానీ మా మీద మాత్రం మీ ఆలోచనా విధానం రుద్దడానికి ప్రయత్నం చేయకండి. మేమే తెలివైనవాళ్లం, ఇక్కడున్న వాళ్లంతా అమాయకులు అన్న విధానం మాత్రం మంచిది కాదు. ఈరోజు మీరు మాట్లాడేటప్పుడు క్షుణ్ణంగా సభకు అవగాహన కలిగించే విధానంలో ఉన్న వాస్తవాలను తెలియచేయాలి. ఈనాడు మీరు బిల్లులో ఏవైతే ప్రవేశ పెడుతున్నారో ఆ బిల్లుకి సంబంధించిన అంశాలను మీరు క్షుణ్ణంగా చెప్పండి గానీ ఆ బిల్లుని పాస్ చేయగలిగిన దానికో లేదా మార్పులు చేర్పులు చేయాలనుకుంటే బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మేము నాలుగు సూచనలు చేస్తాం, ఆ సూచనలు సరిచేసుకుని బిల్లును పాస్ చేసుకున్న తరువాత మీరన్నట్లుగా రూల్స్ ప్రొవైడ్ అవుతాయి. అక్కడున్న స్థానిక పరిస్థితుల దృష్ట్యా దానిలో మార్పులు, చేర్పులు చేసుకోవలసిన అవసరముంటుంది. ఈ బిల్లు అతి ప్రాధాన్యత కలిగిన బిల్లు. ఇది భావితరాల భవిష్యత్తుని నిర్దేశించే బిల్లు. మీరు చెప్పడమే కాదు మేము కూడా అంత బాధ్యతతోనే ఈరోజు ఈ సభకు రావడం జరిగింది. అదేరకమైన విధానంతో ఈ బిల్లుని మేము మనసా, వాచా సహకరించాలని ఉన్నాం. మీరు భావితరాలకు ఉపయోగపడే విధానంలో ఉమ్మడిలో ఉన్న ఈ ఆర్థిక వ్యవస్థని ప్రైవేటుపరం చేయకుండా మీరు చేయగలిగితే మనస్ఫూర్తిగా ఈ బిల్లుని స్వాగతిస్తాం, మద్దతిస్తాం. ఆ అనుమానాలను కూడా మీరు ఈ బిల్లులో నివృత్తి చేయాల్సిన అవసరముంటుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, కనీసం ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోకపోయినా ప్రక్కన వాళ్లన్నా అర్థం చేసుకుంటారనుకున్నాను. ప్రక్కన వాళ్లు కూడా అదే పద్ధతిలో ఉన్నారు. బిల్లు వస్తుంది, బిల్లు పాసైన తరువాత బిల్లుని బేస్ చేసుకుని రూల్స్

వస్తాయని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. మరలా దానిని వెనకా ముందా పెడుతున్నారు. రెండవ విషయం నెహ్రూ గారు కూడా చంద్రబాబునాయుడు గారి దగ్గర పాఠాలు నేర్చుకున్న వ్యక్తి. ఆయన ఇక్కడ పాఠాలు నేర్చుకునే అక్కడకి వెళ్లారు. కానీ ఆయన ఆ పాఠాలు మరచిపోయి కొత్త పాఠాలు నేర్చుకుంటున్నారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా, ఇక్కడ అందరం సహచరులమే. ఎవరూ ఎవరికీ ఎక్కువా కాదు, తక్కువా కాదు. మనమందరం ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చిన వాళ్లం. అదృష్టం ఉన్నవాళ్లు ఉన్నత పదవిలోకి వెళ్లారు. అదృష్టం లేనివాళ్లు శాసనసభ్యునిగా ప్రజలచేత ఎన్నుకోబడి ప్రజా నాయకులుగా మిగిలిపోయిన పరిస్థితి ఉంటుంది తప్ప ఇక్కడ ఎవరూ ఎవరికీ పాఠాలు నేర్పే పరిస్థితుల్లోనో, నేర్చుకునే పరిస్థితుల్లోనో లేము. ఎదుటి మనిషిని న్యూనత పరుస్తూ మాట్లాడే విధానం మాత్రం శాసనసభలో బాధ్యత కలిగిన శాసన సభా మంత్రిగా మీకు తగదని నేను మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు లేని అంశాలను తీసుకుని వచ్చి ఈ సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే వారు బిల్లు మొదట 40 పేజీలన్నారు. తరువాత పక్కనెవరో 140 పేజీలని అంటే 140 పేజీలని తరువాత అన్నారు. నేను వారికి చెప్పేదేమంటే పేజీ నెం.35 లో ల్యాండ్ పూలింగ్ స్కీము ఉంది. దానిలో

**LAND POOLING SCHEME**

**Land pooling scheme** 52. The land pooling scheme is intended for land owners volunteering to surrender their land against a guaranteed return of a developed and reconstituted plot/land.

Reservation and allotment 53. (1) The reservation and allotment of land for various purposes in the land pooling scheme may be as specified below:-

**a)** ten percent of total area of the scheme for parks, playgrounds, gardens and open spaces;

**b)** thirty percent of total area of the scheme for roads and utility services;

**c)** five percent of total area of the scheme for social amenities such as school, dispensary and other community facilities;

**d)** at least five percent of total area of the scheme for providing affordable housing for the poor;

**e)** a share of total area of the scheme specified by the Authority for reconstituted plots / land for re-allotment to land owners.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చదివి ఉంటే వారికి అర్థమయ్యేది. ఎందుకంటే అక్కడున్న రైతులని దృష్టిలో పెట్టుకుని కొంత మందికి వెయ్యి గజాల రెసిడెన్షియల్ ప్లాటు, 200 గజాలు కమర్షియల్ ప్లాటు అలాగే విలువైన భూములు ఉన్న వారికి 1000 గజాల రెసిడెన్షియల్ ప్లాటు, 300 గజాల కమర్షియల్ ప్లాటు ఇస్తామని మంత్రి గారు చెప్పారు. అంటే రీఎలాట్‌మెంటు ల్యాండ్ ఓనర్స్ ఎవరైతే ఉన్నారో ల్యాండ్ పూలింగ్‌లో వచ్చిన వాళ్లకు రీఎలకేట్ చేయవలసిన వాళ్లు, వాళ్లకి ఏ విధంగా ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని చెబుతున్నారు. ల్యాండ్ పూలింగ్ కింద వచ్చే వాళ్లకు రీఎలాట్‌మెంటు చేయవలసిన అవసరం ఉంది. అది యాక్టు ప్రొవిజన్‌లో చేర్చారనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు ఎకనాలెడ్జ్ చేయకపోతే అది వారి అమాయకత్వమా, ఇంకేమిటో మాకర్థం కావడం లేదు. దీంట్లో చాలా స్పష్టంగా ఉంది. ఎందుకంటే ల్యాండ్ ఓనర్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లకి రీఎలాట్‌మెంటు చేసే విధంగా సిఆర్‌డిఏ యాక్టులో ప్రొవిజన్ పెట్టారు. యాక్టులో ఏ విధంగా రీఎలాట్‌మెంటు చేస్తారో విధి, విధానాలు అన్నీ రూల్స్‌లో వస్తాయి. కనీసం అది కూడా వారికి తెలియకపోతే వారిని ఏమనాలో నాకర్థం కావడం లేదు. ఏ విధంగా ఆ రైతులకి ఇస్తాం, ఎన్ని గజాలిస్తాం, ఎంతిస్తామనేది ప్రభుత్వం ఆలోచనా విధానం. రైతులతో ముఖ్యమంత్రి గారు ఎన్నో మీటింగులు పెట్టారు. వాళ్ల ఆలోచనా విధానం తీసుకున్నారు. మంత్రుల కమిటీ వెళ్లింది. అధ్యక్షా, మంత్రుల కమిటీతో మీరు కూడా గ్రామాలకు వెళ్లారు. వారి అభిప్రాయాలు తీసుకున్నారు. రైతులకి రీఎలాట్‌మెంటు చేయాల్సిన ల్యాండ్ ఏదైతే ఉందో, ఏ విధంగా చేస్తామనేది ప్రభుత్వ విధానాన్ని, ప్రభుత్వ ఆలోచనని స్పష్టంగా చెప్పే ప్రయత్నం మంత్రి గారు చేస్తుంటే అది యాక్టులో లేదని రైతులను తప్పుదోవ పట్టించడం, రైతుల్లో భయాందోళనలు కల్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక ప్రక్క నెహ్రూ గారు మీరు బాగా చేయండి, మీ సహకారం ఇస్తామంటున్నారు. ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆలోచనలు తీసుకుని వచ్చి చట్టంలో లేదనే మాట చెప్పి రైతుల్లో భయాందోళనలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది వారికి తగదు. మీరు తగు సూచనలు ఇవ్వండి. ప్రభుత్వం ఆ సూచనలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. దయచేసి చర్చకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లుని పూర్తిగా చదివాము. ఈ డాక్యుమెంటులో నేను రాసిస్తున్నాను. ఎక్కడైనా ఒక్క పేజీలో చూపించండి. రైతులకి మేము 1200 గజాలిస్తున్నామని గానీ లేదా రైతు కూలీలకు ఇంత ఇస్తున్నామని గానీ, కౌలు రైతులకి ఇంత ఇస్తున్నామని గానీ దీంట్లో ఎక్కడైనా ఒక్క పేజీలో కూడా క్లియర్‌గా మెన్షన్ చేశారేమో ఈ 120 పేజీల డాక్యుమెంటులో ఒక్క పేజీలో చూపించమని అడుగుతున్నాను. ఇంకొక విషయం కూడా చెబుతున్నాను. ఇవేవీ దీంట్లో మెన్షన్ చేయకుండా ఈ బిల్లుని ఇక్కడ చర్చకు పెట్టి వీటన్నింటి మీదా చట్టబద్ధత లేకుండా ఓటు వేయమని అడుగుతున్నారు. ఇవేవీ లేకుండానే ఓటింగ్ చేస్తే రైతులకి, రైతు కూలీలకు, కౌలు రైతులకి మేలు చేసినవాళ్లమవుతామా అని అడుగుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎందుకంటే చట్టమంటే ఏ విధంగా ఉంటుందో అందరూ అర్థం చేసుకుని సహకరిస్తే బాగుంటుంది. చట్టంలో ఏమి రావాలి, రూల్స్‌లో ఏమి రావాలి అని ఏదో వాళ్లకు తెలిసిన వాదం చేయడం కరెక్ట్ కాదు. అధ్యక్షా, ఇది అసెంబ్లీ రూల్.

"On the day on which any motion referred to in rule 9 is made, or on any subsequent day to which the discussion thereof is postponed, the principle of the Bill and its provisions may be discussed generally, and not the details of the provisions of the Bill."

అంటే దీని ఉద్దేశమేమిటి? ఈ చట్టంలో బిల్ అంటే ఏమిటి, బిల్ ఎట్లా ఉండాలి, చట్టాలను చేయడం ఇది మొట్టమొదటిసారి కాదు. ఎన్నోసార్లు పార్లమెంటు చేసింది, అసెంబ్లీ చేసింది. ఈరోజు కూడా ఒక బిల్ వస్తే, పార్లమెంటులో జుడీషియల్ బిల్ వస్తే ఇక్కడ మనం పాస్ చేసి పంపించాం. బ్రాడ్‌గా ప్రతి ఒక్క మెంబర్ కూడా గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే, ఇప్పుడే ఒక ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యుడు మాట్లాడుతూ మీరేదైనా ఉంటే చెప్పండి, మమ్మల్ని తెలియదు అనొద్దండి అని మాట్లాడారు. నేను ఇక్కడ మిమ్మల్ని కోరేదేమంటే, చట్టాన్ని అన్వయిస్తూ మీరు మీ పాయింట్లను చెప్పారు, చట్టం అనేది జనరల్‌గా చేస్తారు. చేసిన తర్వాత రూల్స్ ఫ్రేమ్ చేస్తారు. అయితే ఇక్కడ చట్టంలో కూడా రైతులు ఒకటి కోరారు. మీరు ఇచ్చే భూమికి మాకు చట్టబద్ధత ఉండాలని కోరారు. రూల్స్‌లో మేము పొందుపరచే పాయింట్లను మేము పొందుపరచినా, నేను చాలా సమావేశాలను నిర్వహించాను, రైతులతో మాట్లాడాను, అక్కడ ఉండే మిగిలిన వారందరితో మాట్లాడాము, డిపార్ట్‌మెంట్లతో మాట్లాడాం, కేబినెట్ సబ్ కమిటీని వేశాం, వేసిన తర్వాత బ్రాడ్‌గా మీకు ఒక ఐడియా రావడానికి రైతులకు ఏ విధంగా ఇస్తున్నాం, మేము ల్యాండ్ పూలింగ్ కొరకు అందరితో మాట్లాడాము. మాట్లాడిన తర్వాత మెజారిటీ ప్రజలు ఒప్పుకునే పరిస్థితికి వచ్చారు. అయితే మాకు చట్టబద్ధత కావాలని అడిగారు. అందుకని ఈ బిల్లులో పొందుపరచాము. అది కూడా పొందుపరచాల్సిన అవసరం లేదు. ల్యాండ్ ఎక్విజిషన్

ఎక్కడ చేసినా చట్టబద్ధత ఇవ్వం. ప్రభుత్వం ఇచ్చేదే చట్టం. ప్రభుత్వం చెబితే అది మాట. ఏ గవర్నమెంటు అయినా సరే. అందుకనే రైతులు అడిగారు కాబట్టి చట్టబద్ధతను ఇవ్వడానికి అధ్యాయం-9 భూసేకరణ పథకం. భూసమీకరణ పథకం 52(1) భూసమీకరణ ఇది ల్యాండ్ పూలింగ్ పథకం. అభివృద్ధి మరియు తిరిగి ఏర్పాటు చేయబడిన ప్లాట్ల ద్వారా లేదా భూమిని ఇచ్చు తిరిగి గ్యారంటీతో వారి భూమిని యజమానులకు స్వయంగా వదులుకొనుటకు ఉద్దేశించబడినది. 53(1) భూ సమీకరణ పథకంలో వివిధ ప్రయోజనాల నిమిత్తం భూమి ప్రత్యేకింపు మరియు కేటాయింపు ఈ కింద నిర్దేశించిన విధంగా ఉండును. పథకం మొత్తం ప్రాంత భూమిలోని 10 శాతం మేర పార్కులు, ఆటస్థలాలు, ఉద్యానవనాలు, మరియు ఖాళీ ప్రదేశాల కొరకు, పథకం మొత్తం ప్రాంతం భూమిలోని 30 శాతం మేరకు రోడ్లు మరియు ఉపయోగిత సేవ కొరకు భూమిని కేటాయించుట. పథకం మొత్తం ప్రాంతంలోని భూమిలోని 5 శాతం మేరకు పాఠశాలలు, చికిత్సాలయాలు మరియు ఇతర సామాజిక సర్వీసుల నిమిత్తం భూమిని కేటాయించుట. పథకం మొత్తం ప్రాంతం భూమిలో కనీసం 5 శాతం మేరుకు సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహసముదాయాలను సమకూర్చేందుకు ఉద్దేశించబడినది. ప్రాధికార సంస్థచే నిర్దేశించబడినట్లుగా పథకం మొత్తం ప్రాంతమంతటిని తిరిగి కేటాయించిన తుదిప్లాట్ల నిమిత్తం భూమి యజమానులకు కేటాయించబడును. పథకం మరియు వెలుపల ప్రధాన మౌలికసదుపాయాల కొరకు ఖర్చు చేయబడు ఇతర ఖర్చులు మరియు వ్యయములు మరియు మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను సమకూర్చు నిమిత్తం, అభివృద్ధి ఖర్చు స్థానే ప్రాధికార సంస్థ ద్వారా నిర్ధిష్టపరచిన విధంగా పథకం మొత్తం ప్రాంతంలోని భాగం మేరకు ప్రాధికార సంస్థ కేటాయించిన భూమిని సమకూర్చుట. రాజధాని పట్టణ ప్రాంత అభివృద్ధి కొరకు లేదా నివాస వాణిజ్య లేదా పబ్లిక్ లేదా సెమీ పబ్లిక్ లేదా ప్రాధికార సంస్థచే ఆమోదించబడినట్టి ఏవైతే ఇతర ప్రయోజనాల నిమిత్తం ఆ భూమిని ప్రాధికార సంస్థ వినియోగించుకోవచ్చును. అయితే ఖండం-'బి' నుండి 'డి'లో నిర్ధిష్టపరిచిన భూమి కేటాయింపు శాతం 38వ పరిచ్ఛేదం క్రింద మంజూరు చేసిన అభివృద్ధి ప్రణాళిక ప్రకారం ప్రస్తుతమున్న మరియు ప్రతిపాదించిన అభివృద్ధి ఆధారంగా భూమి సమీకరణ పథకం తయారుచేయునప్పుడు ప్రాధికార సంస్థ మార్పులు చేయవచ్చును. మరియు వాటిని కారణాలతో సహా రాతపూర్వకంగా రికార్డులు చేయవలెను. లబ్ధిదారుల, సంస్థ పాత్ర ఇలాంటివన్నీ భూచట్టంలో ఏదైతే ల్యాండ్ పూలింగ్ ఇస్తున్నారో, ఆ ల్యాండ్ పూలింగ్‌లో చట్టబద్ధతను ఇవ్వడానికి పెట్టాము. ఎందుకంటే అక్కడి రైతులు మమ్మల్ని అడిగారు. ఇది కూడా పెట్టవలసిన అవసరం లేదు. ల్యాండ్ ఎక్విజిషన్‌లో బ్రాడ్‌గా ఉంటాయి. కానీ మేము ఎందుకు పెట్టామంటే వాళ్లు అడిగారు కాబట్టి చట్టబద్ధత కొరకు చేర్చాము. చట్టబద్ధం చేసిన తర్వాత రూల్స్ వస్తాయి. రూల్స్‌లో ఏ విధంగా ఉండాలో మీకు కూడా అవగాహన ఉండటానికి మీ నుండి అభిప్రాయాలను కోరాము. ఆ విషయం మంత్రి గారు చెప్పారు. మేము చాలా సమావేశాలను ఏర్పాటుచేసి వాళ్లందరితో మాట్లాడాము. మాట్లాడిన తర్వాత ప్రభుత్వపరంగా ఒక అవగాహనకు వచ్చాము. ఆ అవగాహనను మీ ముందు పెట్టాము. ఆ అవగాహనను

ఉపయోగించుకొని మీ సలహాలనివ్వండి, వింటాం. అవి ఆమోదయోగ్యమైతే చేస్తాం. అల్టిమేట్‌గా ప్రభుత్వం డిసైడ్ చేస్తుంది. ఎప్పుడు కూడా అపొజిషన్ పార్టీలుగా మీరు చెప్పవలసినవి మీరు చెప్పండి, వాటిని కూడా వింటాం. విన్న తర్వాత నిర్ణయిస్తామని నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే, ఇక్కడ మీరు చట్టాలను చేస్తున్నారు. రూల్స్‌ని కూడా మీరే ఫ్రేమ్ చేయడంలేదు. కానీ మీరు చెప్పొచ్చు, మీ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాం. గవర్నమెంటుకు ప్రజలు ఎందుకు అధికారాన్ని ఇచ్చారంటే చట్టాలను చేయడానికి, పాలసీలను నిర్ణయించడానికి అధికారాన్ని ఇచ్చారు. పాలసీలను గవర్నమెంటు పరంగా నిర్ణయిస్తాం. అపొజిషన్ పార్టీలుగా మీకు తోచిన విధంగా మీరు సలహాలను ఇవ్వండి. ఇదే అసెంబ్లీలో మీరు మొన్న ఒక మాట చెప్పారు. రాజధాని అక్కడ కాదు వేరే దగ్గర కావాలన్నారు. కాదు అక్కడే ఉండాలని మేము అన్నాము. మేము నిర్ణయించాం. మంచి చెడులను మేము నిర్ణయిస్తాం. అందుకే ప్రజలు మాకు అధికారాన్ని ఇచ్చారు. మిమ్మల్ని ప్రతిపక్షంలో పెట్టారు కాబట్టి మీరు సూచనలివ్వండి. అంతేగానీ చట్టమే తప్పు, అసలు చట్టం గురించి మీరు ఆలోచించకుండా, చట్టాన్ని ఏ విధంగా చేస్తారో అదే తప్పంటే, ఇక మీరే రూలింగ్‌నివ్వాలి. దీని గురించి వాదన అవసరం లేదు. చట్టం, చట్ట ప్రకారం ఉందా లేదా అంతవరకే పరిమితం చేయాలి తప్ప అనవసరంగా చట్టాన్నే తప్పు చేస్తున్నారు, లేకపోతే నాకే తెలుసు అనే విధంగా మీరు మాట్లాడటం కరెక్ట్ కాదు. ఈరోజు మరొక విధంగా చూస్తే 1908 చట్టంలోని 16వ కేంద్ర చట్టం భూసమీకరణ, యజమానికి ధృవ పత్రం, యజమానుల యొక్క మొదటి భూమి వివరములు మరియు తిరిగి ఏర్పాటుచేయబడిన ప్లాట్లు, భూమి యొక్క యజమాని వివరములతో ఉండవలెను. ఈ ధ్రువపత్రం ప్లాట్ల భూముల యజమాని హక్కు విషయంలో సాక్ష్యంగా ఉండి మరియు రిజిస్ట్రేషన్ చట్టం 1908 చట్టం నిబంధనను అనుసరించి సదరు ఆస్తి బదిలీకొరకు అర్హమైనదిగా ఉండును. ఈ విధంగా వివరాలన్నీ ఎంతవరకు పొందుపరచాలో అంతవరకు చట్టంలో చేర్చాం. మిగిలినవన్నీ రూల్స్‌లో వస్తాయి. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిందిగా మరొక్కసారి కోరుతూ, మీరు కావాలంటే మీ అభ్యంతరాలను చెప్పండి మేము వింటాం. ఏవైనా మార్పులు ఉంటే చెప్పండి, వీలైతే మేము కన్సిడర్ చేస్తాం లేదా ప్రభుత్వ విధానం ప్రకారం ముందుకు పోతాం తప్ప చట్టమే తప్పని వాదించడం కరెక్ట్ కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ఇలా రూల్స్ బుక్‌ని తీసి చదివి వినిపించారు. On the day on which any motion referred to in rule 9 is made, or on any subsequent day to which the discussion thereof is postponed, అంటే పోస్ట్‌పోన్ అయిన పరిస్థితుల్లో మాత్రమే the principle of the Bill and its provisions may be discussed generally, and not the details of the provisions of the Bill. అక్కడ కూడా డిస్కషన్ జరిగేటప్పుడు, దాని ప్రిన్సిపుల్స్‌ను, దాని ప్రొవిజన్స్‌ను డిస్కస్ చేయవచ్చు అన్నారు, అంతేగానీ బిల్లులో మాత్రం రైతులకు ఏమిస్తున్నారో, రైతు కూలీలకు ఏమి ఇస్తున్నారో, కౌలు రైతులకు ఏమి ఇస్తున్నారో తెలియకుండానే దానికి మీరు ఓటు వేయండని, Without discussing and without looking into the matters, ఓటు వేయండని ఎక్కడా లేదు.

ఇది ఆయన కూడా తెలుసుకుంటే మంచిది. I am referring to Central Government. సెంట్రల్ గవర్నమెంటు ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 2013కి సంబంధించి సెంట్రల్ గవర్నమెంటు యాక్ట్‌ను పాస్ చేసినప్పుడు, దాని మీద పార్లమెంటులో డిస్కషన్ జరిగినప్పుడు ఎంత లోతైన డిస్కషన్ జరిగిందంటే, అది ఒక్కటే కాకుండా ఆ బిల్లులో ఎంత లోతుగా మెన్షన్ చేశారంటే, సెక్షన్ 26లో మార్కెట్ వ్యాల్యూను ఎట్లా ఫిక్స్ చేయాలన్న దాని విధివిధానాలను కూడా పొందుపరచారు. That is the kind of in-depth provisions incorporated in the Bill. ఎందుకంటే, ఒక బిల్లు వచ్చినందువల్ల గానీ ఒక యాక్ట్ వచ్చినందువల్ల గానీ రైతులకు, సామాన్య ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకూడదని అంత లోతుగా పొందుపరుస్తారు. ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే ఏమీ పొందుపరచకుండా, చంద్రబాబునాయుడు గారు హిట్లర్ మాదిరిగా ఇది చేస్తున్నాను కాబట్టి ఓటు వేయాలని చెబుతున్న విధానం ఇక్కడే జరుగుతోంది.

...

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, దయచేసి స్టార్ట్ చేయండంటే దాని అర్థమేమైనా ఉందా? వాస్తవం చెప్పాలి.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారి నైజమంతా మనకు ఈరోజు అర్థమైంది. ఆయనకు తెలియకుండా, ఆయనకు ఈ బిల్లు మీద పూర్తిగా అవగాహన లేకుండా ఒక విషయాన్ని ఆయన సభ ముందుంచారు. మీరు మాట్లాడింది తప్పు, ఇది సరైన విధానం కాదనే విషయాన్ని సభ్యులందరు చెబుతున్నారు. **(ప్రతిపక్షపార్టీ నాయకుడిని ఉద్దేశించి)** అయినా సరే, ఆ విషయం పైనే ఆయన పట్టుబట్టారు. నేను మీ అంత చదువు చదవకపోయినా సరే, మూడు పర్యాయాలుగా నేను ఇక్కడ శాసనసభ్యుడిగా సభలో ఉన్నాను. ఆనాడు చట్టాల మీద అంతగా అవగాహన లేదు. కానీ ఈ మధ్యే చట్టాలపైన బాగా దృష్టి సారిస్తున్నాను. శాసనసభ చట్టాన్ని చేసి ప్రభుత్వానికి అధికారాలను బదలాయించడానికే సదరు చట్టాలను మనం చేయాల్సి ఉంటుంది. ఇంతవరకు మనం ఎన్ని చట్టాలు చేసి, ఎంతమంది సభ్యులు వాటిపైన మాట్లాడినా సరే అర్థం ఒకటే ఉంటుంది. మీకిచ్చిన నోట్‌లోని చివరి పేజీ అయిన 115 నందు చాలా స్పష్టంగా సమాచారం ఉంది. ఆ పార్టీ అధికారంలో ఉన్నా, ఈ పార్టీ అధికారంలో ఉన్నా సరే, చట్టాలు చేసేటప్పుడు శాసనసభలో బిల్లుపెట్టి, ఎందు గురించి బిల్లును సభలో ప్రవేశపెడుతున్నామనే అంశాన్ని చెప్పి ఆ బిల్లుకు సంబంధించిన కారణాలను, ఉద్దేశాలను చెప్పిన తర్వాత మాత్రమే సభలో చట్టాన్ని శాసనసభలో ఆమోదింపజేసి ప్రభుత్వానికిస్తాం. అయితే మేం మరొక అడుగు ముందుకేసి, చెప్పకూడని విషయాలను కూడా చట్టం చేసిన తరువాత రేపు ప్రభుత్వం రూల్స్‌లో ఏయే విషయాలను పొందుపరుస్తున్నామనే విషయాన్ని చెప్పనవసరం లేదు. గతంలో ఎన్ని చట్టాలు చేసినా ఏ ప్రభుత్వం సరైన కారణాలు చెప్పలేదు. కేవలం ఉద్దేశాలు, కారణాలు మాత్రమే మనం చెప్పుకుంటాం. కానీ ఈ బిల్లులో మేం చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంతవరకు శాసనసభలో చేసిన చట్టాల్లో ఆ విషయాలను చెప్పలేదు. కేవలం చట్టంలోని ఉద్దేశాలు, కారణాలను మాత్రమే చెప్పడం జరిగింది. కానీ, మేం ఒకడుగు

ముందుకువేసి రేపు చట్టం రూపుదిద్దుకున్నాక ప్రభుత్వం చేపట్టినటువంటి రూల్స్‌లో కూడా ఈ విషయాలన్ని కూడా పొందుపరుస్తున్నామని ఒక అడుగు ముందుకేసి ఆ విషయాన్ని మీ దృష్టిలో పెడితే దాన్ని కూడా మీరు తప్పుపడుతున్నారు. కానీ, అందులో కూడా ఏమైనా పొరపాట్లుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మని అధికారపక్షం కోరితే, సరైన సలహాలు, సూచనలిచ్చే పరిస్థితిలో ప్రతిపక్షం లేకపోవడం దురదృష్టకరం. ప్రజలకు మంచి జరిగే సలహాలు, సూచనలివ్వాల్సి ఉంటుంది.

అధ్యక్షా, మీకు దండం పెడుతున్నాను. ఇప్పటికే సరైన అవగాహన ప్రతిపక్షానికి లేకపోవడంవల్ల శాసనసభలో గంటన్నర సమయం వృథా అయింది. అవగాహన లేని వాళ్లు మీలో ఉన్నారు, మాలో ఉన్నారు. చట్టాలపైన సరైన అవగాహన లేదు కాబట్టి ముందు మీరు ట్రైనింగ్ క్లాస్ ఇవ్వండి. ఒకడుగు ముందుకువేసి ముందుగా ప్రతిపక్షనాయకుడిని మీ దగ్గరకు పిలిపించుకుని తెలిసినటువంటి వ్యక్తులతో చట్టాలపైన ముందుగా ఒక అవగాహన కల్పిస్తే ప్రయోజనం చేకూరుతుందనే విషయాన్ని నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

MR SPEAKER: Now, let us go to the Bill. Minister for Municipal Administration....

డాక్టర్ పి. నారాయణ: అధ్యక్షా, అనివార్య పరిస్థితుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో నిర్మితమవుతున్న రాజధాని ఇది. ఈ రాజధాని నిర్మాణంలో ప్రభుత్వంతోబాటు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, సాంకేతిక నిపుణులు సమష్టిగా పాలుపంచుకోవాల్సిన చారిత్రాత్మక అవసరమొచ్చింది. మన రాజధాని నిర్మాణం కోసం రైతులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా, సంతోషంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం ఎంతో గొప్పతనం. వారిని ప్రభుత్వం మనస్ఫూర్తిగా అభినందిస్తుంది. పదమూడు జిల్లాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రైతులు, పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వర్గాలను అక్కున చేర్చుకునే నగరంగా మన రాజధానిని తీర్చిదిద్దాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. దీంట్లో భాగంగా పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు నాణ్యమైన గృహ సౌకర్యం కల్పించడానికి ప్రాధాన్యతనిస్తున్నాం. ఈ నగరం అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యుత్తమ సాంకేతిక నైపుణ్యంతో నిర్మితమై మేధస్సు, ఉపాధి, ఉద్యోగ, విద్య, వాణిజ్య, ఆధ్యాత్మిక, పర్యటక సుపరిపాలనకు నిలయంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ప్రపంచంలోనే మెరుగైన విధానాలను ఉపయోగించి, లివబుల్ సిటీగా, స్మార్ట్ సిటీగా మన రాజధానిని తీర్చిదిద్దుదాం. ఈ ప్రజా రాజధాని నిర్మాణం ద్వారా చరిత్ర సృష్టిస్తున్నాం. ఈ నూతన రాజధాని తెలుగు ప్రజల ఖ్యాతి, విశిష్టతలను ప్రపంచంలోని నలుమూలలా వ్యాప్తి చేయగలదనే ప్రగాఢ

విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ రాజధాని నగర నిర్మాణానికి రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు మనస్ఫూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని నిర్మాణమనేది చాలా ముఖ్యమైన, చారిత్రాత్మకమైన విషయం. ఈ రాజధానిని నిర్మించేందుకు సి.ఆర్.డి.ఏ. బిల్లు ద్వారా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈరోజు ఈ బిల్లును సభ ముందు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యంగా ఎక్కడ రాజధాని నగరాన్ని నిర్మిస్తారు? దానికి సంబంధించిన ఎక్స్‌టెంట్ ఎంత? ఆ భూములు ఎటువంటి భూములనేది చాలా ముఖ్యమైన అంశాలవుతాయి. ఎందుకంటే మిగతా అంశాలైన రోడ్లు వేయడం, భవనాల నిర్మాణం, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు వేయడం మనకు అనుకూలంగా మలచుకోవచ్చుగానీ ఈ విషయంలో కేవలం ఆ ప్రాంత ప్రజలకే కాకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకందరికి సంబంధించిన అంశమవుతుంది. ఇక్కడ ఎప్పుడైతే ప్రైవేట్ భూములు ఈ ప్రతిపాదిత రాజధాని ప్రాంతంలో ఇన్వాల్వ్ అవుతాయో అక్కడ ల్యాండ్ అక్విజిషన్ అనే అంశం తలెత్తుతుంది. ఇవన్నీ కూడా సి.ఆర్.డి.ఏ. బిల్లులో సెక్షన్స్ 50 నుండి 60 వరకు చాప్టర్ 9లో ఉన్న విషయాలను ఇప్పుడే గౌరవ సభ్యులందరూ కోట్ చేశారు. దీంట్లో ప్రభుత్వ ఉద్దేశం పొందుపర్చబడి ఉంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా అంటే ప్రజల ఇష్టపూర్వకంగానే ల్యాండ్ అక్విజిషన్ చేస్తామనే విషయాన్ని బిల్లులో తెలియపరుస్తున్నారు. The details of the entire exerciseలోకి పోయే లోపల ఈ ల్యాండ్ అక్విజిషన్‌ను ల్యాండ్ పూలింగ్ సిస్టమ్ ద్వారా చేస్తున్నారో, అసలు ఈ విధానం ద్వారా ల్యాండ్ అక్విజిషన్ చేయవచ్చా, లేదా అనేది ఒక ముఖ్యమైన అంశం.

అధ్యక్షా, భారత దేశంలో ఎటువంటి భూమిని అక్వైర్ చేయాలన్నా కూడా ఇవన్నీ within the purview and ambit of the Land Acquisition Act, 2013, which was made by the Government of India. ఇంతకుముందు మనం ల్యాండ్ అక్విజిషన్ అనే వాళ్లం. కానీ, ప్రస్తుతం అందుకు పేరు ఏమని పెట్టరంటే, the right to fair compensation, transparency in Land Acquisition, Rehabilitation And Re-Settlement Act of 2013. ఎప్పుడో 1894వ సంవత్సరంలో బ్రిటీష్ పాలకులు మనకిచ్చిన ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన చట్టమేదైతే ఉందో మైనర్ మాడిఫికేషన్ అడపాదడపా, అప్పుడు ఇప్పుడనేది కాకుండా 2013వ సంవత్సరంలో దాదాపు భారతదేశానికి సంబంధించిన అన్ని రాష్ట్రాల వారితో సంప్రదింపులు జరిపి, దాదాపు అన్ని యూనియన్ టెరిటరీస్‌తో సంప్రదింపులు జరిపి భారతదేశానికంతా అప్లికబుల్‌గా ఉండేట్టుగా ఈ చట్టాన్ని చేశారు. ఈ చట్టం 1.1.2014 వ తేదీ నుంచి దేశంలో అమలులో ఉంది. ఈ చట్టంలో అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. చాలా

క్లియర్‌గా ఒక విషయాన్ని తెలియపర్చారు. That is called special provision to safety, safeguarding food security. అక్కడేమంటారంటే, Same as otherwise provided in sub-section 2, "no irrigated multi-crop lands will be acquired under this Act**."** అంటే ఎటువంటి వ్యవసాయభూమి ముఖ్యంగా multi crop land.. ఇక్కడ అక్వైర్ చేయకూడదని చెబుతూ, such land may be acquired on certain conditions. Such land may be acquired subject to the condition that it is being done under exceptional circumstances as a demonstrable last resort. అంటే అన్ని రకాలుగా పరిశీలించిన తరువాత ఎక్కడ గానీ అవకాశం లేనప్పుడు మాత్రమే, తెలిసినప్పుడు మాత్రమే ఇరిగేటెడ్ ల్యాండ్‌ను అక్వైర్ చేయాడానికి అవకాశం ఉంది గానీ అంతవరకు ఇరిగేటెడ్ ల్యాండ్‌ను అక్వైర్ చేయడానికి అవకాశమే లేదనే విషయాన్ని చాలా క్లియర్‌గా తెలియపరుస్తున్నారు. ఇరిగేటెడ్ ల్యాండ్ మాత్రమే గాకుండా even normal dry land acquire చేసేటప్పుడు కూడా ఒక విషయాన్ని తెలియపరిచారు. మనం చాప్టర్ 2కు పోతే Social Impact Assessment studyలో ఒక విషయాన్ని తెలియపరిచారు. దానిని మనం పరిశీలించాల్సిన అవసరముంది, Whether the extent of land proposed for acquisition is the absolute bare minimum extent needed for the project. Whether land acquisition at an alternate place has been considered and found not feasible. ఎక్కడే గానీ మామూలు డ్రై ల్యాండ్ అయినా కూడా  ఇది bare minimum or not అనే విషయాన్ని మనం పరిశీలించాల్సి ఉంది. మిగతా అన్ని చోట్ల మనం కన్సిడర్ చేశామా, లేదా అనేది కూడా మనం ఈ యాక్ట్ ప్రకారం చూడాల్సిన అవసరముంది. అదే విధంగా The appropriate Government shall amongst other things, take into consideration the impact that the project is likely to have on various components such as livelihood of affected families.

అధ్యక్షా, ఇక్కడేమి చెబుతున్నారంటే, ఎంతసేపు కూడా కేవలం రైతులు, రైతులకు సంబంధించిన భూములు మాత్రమే అని మనం అనుకుంటున్నాం కానీ మన ప్రపోజ్డ్ ఏరియాలో ఎవరైతే నివసిస్తున్నారో అటువంటి వారందరి పరిస్థితిని కూడా మనం కచ్చితంగా చూడాల్సిన అవసరముంది such as livelihood of affected families .

...

అంటే ఇప్పుడేం చెబుతున్నారంటే కేవలం రైతులు, రైతులకు సంబంధించిన భూములనే అనుకుంటున్నాము కానీ మన రాజధాని ప్రతిపాదిత ప్రాంతంలో ఎవరైతే నివసిస్తున్నారో వారందరి పరిస్థితులను కచ్చితంగా చూడాలి. అంటే రైతు కూలీలు, సాధారణ కూలీలు, ట్రేడర్స్ మొదలైన అక్కడ నివశించేవారు అందరు కూడా వస్తారు. Whenever a social impact assessment is required to be prepared under Section 4, the appropriate Government shall ensure that the public hearing takes place. Minimum 60% of the people అయినా  ఇటువంటి ప్రాజెక్టుకు అంగీకారం తెలియపరచాలని యాక్ట్‌లో స్పష్టంగా తెలియపరుస్తున్నారు. ఇవన్నీ ఎందుకంటే ఇంత కచ్చితమైన క్లాజెస్ పెట్టారు అని ఒకసారి తెలుసుకున్నట్లైతే, స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఏ పరిస్థితుల్లో భారతదేశం ఉండిందంటే,

మనకు ఒక తరహా irrigation facilities లేక, foodgrains లేక ఆరోజుల్లో మన భారతదేశాన్ని ship to mouth existence అని చెప్పేవారు. ఆరోజుల్లో తినేందుకు ఆహారధాన్యాలను దిగుమతి చేసుకునేందుకు మన దగ్గర డబ్బులు కూడా లేవు. పలు దేశాలకు వెళ్లి బ్రతిమాలుకొని డబ్బులు ఇచ్చి తెచ్చుకుంటే ఆహారధాన్యాలు దిగుమతి అయ్యి మనకు రావాలి మనం తినాలి. మనం 1940 వ సంవత్సరంలో సంభవించిన బెంగాల్ కరవువలన నలభై లక్షల మంది చనిపోయారు. అదేవిధంగా బీహర్‌లో లక్షలాది మంది చనిపోయారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1952వ సంవత్సరంలో పెద్ద కరవు సంభవించింది. ఆనాటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు అనంతపురం వచ్చారు. పెద్ద పెద్ద భూస్వాములు కూడా గంజి తాగటం చూసి కన్నీరుపెట్టి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొన్ని ప్రాజెక్ట్స్‌ను వేగవంతం చేసిన మాటను ఒకసారి గుర్తు చేస్తున్నాను.

ఆదే విధంగా మన మాజీ ప్రధాని శ్రీమతి ఇందిగా గాంధీగారు ఆనాడు విదేశాలకు వెళ్లి వచ్చిన తరువాత భారతదేశంలో ఎవరమ్మా మనకు అన్నం పెట్టేది అని అడిగితే, మనకు ఆహార ధాన్యాలు పండించి అందించేది ఎవరమ్మా తల్లీ అంటే, ఇంటిలోని పిల్లలు అమ్మా ఈరోజు మాకు భోజనం ఉందా అని అడిగినట్లుగా.

MR.SPEAKER : please conclude.

SRI B.RAJENDRANATH REDDY : How can I conclude? I am the main speaker. ఇంతటి ముఖ్యమైన విషయంపై మాట్లాడకుంటే ఎలా అధ్యక్షా. మాట్లాడుతుంటే కంక్లూడ్ అంటున్నారు. మాట్లాడకుండా ఉంటే ఎలా అధ్యక్షా.

MR.SPEAKER: There are number of other speakers who want to speak on the subject.

SRI B.RAJENDRANATH REDDY : No Problem Sir, we will adjust. ఇక్కడ తల్లిని తన పిల్లలు అమ్మా మాకు భోజనం ఉందా అని అడిగితే, భోజనం లేని ఎడల ఎంత బాధగా ఉంటుందంటే, అంతటి బాధ ఉంది. అటువంటి పరిస్థితులను ఒకసారి మనం గుర్తుకు తెచ్చుకోవాలి. మన సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు శివరామకృష్ణన్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీలో శివరామకృష్ణన్ గారు చాలా స్పష్టంగా చెప్పిందేమంటే, the Committee's terms of reference specifically mentions least possible dislocation to existing agricultural systems. The districts of Krishna, Guntur and West Godavari comprise some of the best agricultural lands. అంటే దాదాపు భారతదేశంలో ఉన్నటువంటి భూములలో అత్యుత్తమమైన వ్యవసాయ భూములు అక్కడ ఉన్నాయి, వీలైనంత వరకు అక్కడ డిస్టర్బ్ చెయవద్దు అని చెబుతున్నారు.

ఈరోజున ఉన్న పరిస్థితుల్లో మున్ముందు మనకు కరవుకాటకాలు సంభవించి ఆహారధాన్యాల కొరత ఏర్పడితే, ఆనాడు కొనేందుకు డబ్బులు లేవు కానీ ఈరోజు డబ్బులు ఉండి కొందామనుకుంటే ఆహారధాన్యాలు అందుబాటులో లేవు. ఎందుకంటే వేరే దేశాల్లో వ్యవసాయ సాగు భూమి క్రమేణా తగ్గుతోంది. ఇప్పటికే ఉన్న వ్యవసాయ భూముల్లో కూడా వారు for non renewable energy and global warming కు సంబంధించి ఆయా దేశాలన్నీ ethanol and methanol కోసం రకరకాల చెట్లు సాగుబడి చేస్తున్నారు. ఈ కారణాలతో ఆహార ధాన్యాలు పండించే వారి సంఖ్య సహజంగానే తగ్గిపోతోంది. ఇటువంటి పరిస్థితుల్లో యాక్ట్‌లో కచ్చితమైన ప్రొవిజన్ పెట్టినప్పుడు మన ప్రభుత్వం ఏం చేయతలపెట్టిందో పరిశీలించి చూసినట్లైతే ఇది కేవలం to circumvent this only. ఇది కచ్చితంగా ఉంది కాబట్టి దీనిని circumvent చేసేందుకు ల్యాండ్ పూలింగ్ సిస్టం. ఎందుకంటే ల్యాండ్ పూలింగ్ సిస్టం వాలెంటెరీగా వస్తుంది. మనం గుర్తుంచుకోవల్సిన విషయం ఏమంటే ఏ పూలింగ్ సిస్టం అయినా ఏదైనా కూడా it has to come within the Act.

అటువంటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు రూలింగ్ ఏముందంటే, that which cannot be done directly cannot be done indirectly, especially the Government. If a Legislature is prohibited from doing something, it may not do so even under the guise of pretence of doing something that appears to be within its lawful jurisdiction. ముఖ్యంగా, ఒక ప్రైవేట్ కంపెనీ కాదు,. ఏదైతే మనం direct గా చేయలేమో దానిని indirect గా చేసేదానికి అవకాశం ఉండదు, especially the Government. That which cannot be done directly cannot be done indirectly also. ఇచ్చేవారు తీసుకునే వారు ఉన్నారని ఈరోజు చెప్పుకోవచ్చు కానీ విషయం ఏమంటే ఇటువంటి మంచి వ్యవసాయ భూమిని ఇంత భారీ స్థాయిలో మనం ఇటువంటి పర్పస్‌కు సేకరించడమే తప్పు. Rosy ప్యాకేజి ఇస్తున్నాం, వారు అంగీకరిస్తున్నారని ఈరోజు చెప్పవచ్చు. అంగీకరిస్తున్నారో లేదో అక్కడ ఉన్న ప్రజల వద్దకు పోతే తెలుస్తుంది.

ఈరోజు ఎవరన్నా వచ్చి నేను కట్నం ఇస్తాను, తీసుకుంటాను. ఇచ్చే వారికి తీసుకునే వారికి బాధ లేనప్పుడు మీకేమంటే, కట్నం ఇవ్వడం పుచ్చుకోవడం రెండు కూడా తప్పే కదా. అదే విధంగా భారతదేశపు జనాభా చూస్తే దాదాపు 125కోట్ల జనాభా ఉంది. అంటే దాదాపు ప్రపంచ జనాభాలో 17%. Land mass ఎంతంటే కేవలం 2.3 శాతం మాత్రమే and 1% of the water resources ఉంది. ఇప్పుడున్న పరిస్థితులో గత 10 సంవత్సరాలుగా చూస్తే, global warming వలన వాతావరణం ఏ విధంగా మార్పులు జరుగుతున్నాయో మనం గమనించాలి.

ఈ పరిస్థితుల్లో 50,000 ఎకరాలు, 1,00,000 ఎకరాల సేకరణ అంటూ మనం తీసుకునే నిర్ణయాలు మన రాష్ట్రానికే కాదు మన దేశానికి ఎంతవరకు కరెక్ట్ అనేది మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అయితే ఒక వివరణ కూడా ఇస్తున్నాను.

Location of the capital గురించి మాకు కానీ, మా పార్టీ నాయకునికి కానీ, ఎటువంటి అభ్యంతరం లేదు. మొట్టమొదటి రోజునే మా నాయకులు చాలా హుందాగా చెప్పారు. I would like to know as to the extent of land that you are planning to acquire for the proposed capital. ఇటువంటి పరిస్థితుల్లో రాబోయో 20 సంవత్సరాల్లో మన భారతదేశ జనాభా ఎంతకు చేరవచ్చుని సుమారుగా శాస్త్రవేత్తలు చెప్పే లెక్కలు ప్రకారం 50కోట్లకు చేరుకోవచ్చు అంటున్నారు. 50కోట్ల జనాభా అంటే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎంత జనాభా ఉన్నారో, one and half to two times population, we are going to add in the coming 20 years.

ఈ పరిస్థితుల్లో విస్తృత స్థాయిలో భూసేకరణ చేయాలంటూ ఆలోచించడం ఎంతవరకు సమంజసం అని తెలియజేస్తున్నాను. దానితోపాటు 44th constitutional amendment ప్రకారం Right to property, which was earlier a fundamental right, after its removal, the abuse of this Act started. కాబట్టే ఇవన్నీ చూసుకున్న తరువాత కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలతో, కేంద్రపాలిత ప్రాంతాలతో అందరితో చర్చించి తరువాత ఈ యాక్ట్ చేశారు. మనం ఈ యాక్ట్‌ను కాదని by pass చేసేదానిని circumvent చేయడం ఎంతవరకు సమంజసం అని నేను తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఏది ఏమైనా సిస్టం ఏదైనా అది wrong system, కాకపోతే ప్రస్తుతం బిల్లును ప్రవేశ పెట్టారు కాబట్టి బిల్లు విషయానికి వస్తే ఒక పేదవానికి ఏ విషయంలో bargaining capacity ఉండదు. ఉండదు కాబట్టే పేదవాణ్ని రక్షించే బాధ్యత ప్రభుత్వం దగ్గర, కోర్ట్ దగ్గర ఉంటుంది. ఈరోజు పేదవాడు ఇష్టపూర్వకంగా భూమి ఇస్తున్నాడు అని చెబుతున్నారే.. అటువంటప్పుడు వివిధ సమయాల్లో (తమ వద్ద ఉన్న వార్తా పత్రికల క్లిపింగ్‌ను చూపిస్తూ )

( అధికారపక్షం నుండి అంతరాయం )

ఇవి సాక్షి పేపర్ క్లిపింగ్స్ కావు. మేము ఈ మధ్య కాలంలో ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికలను జాగ్రత్తగా చదువుతున్నాం. బాధ్యత కలిగిన మంత్రులు, ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతాలను పర్యటించిన సందర్భాలలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఏమంటే ఒకరేమో, పబ్లిక్ వారంతట వారు భూములు ఇచ్చేందుకు ముందుకు రాకుంటే ఏ చట్టానైనా తీసువచ్చి భూములను లాక్కుంటామని, మరొకరు మీరు భూములు ఇవ్వకుంటే రాజధానిని దొనకొండకు తరలిస్తామని అంటారు. ఇంకొకరు ఏమంటారంటే మీరు ఒప్పుకోకుంటే నూజివీడుకు మారుస్తాం అంటున్నారు. ఇంకొకరు ఏమన్నారంటే కోర్టుకు వెళితే ఏం చేస్తారు అంటే, రెడ్ సాండర్స్ స్మగ్లర్స్ కూడా కోర్టుకు పోయారు అంటారు. అంటే రైతులను ఈరోజు రెడ్ శాండర్స్ స్మగ్లర్స్‌తో పోలుస్తున్నారు. ఎంతటి దారుణం అధ్యక్షా ఈ విషయం.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేం, షేం అంటూ అంతరాయం )

...

సెక్షన్ 53 లో గౌరవసభ్యులు ల్యాండు పూలింగ్ గురించి చదివారు. (ఎ) నుంచి (డి) వరకు పార్కులకు 10 శాతం, రోడ్లకు 30 శాతం, సోషల్ ఎమినిటీస్‌కు 5 శాతం, affordable Housing 5 శాతం చొప్పున రిజర్వేషన్స్ మాత్రం చాలా బాగా చేశారు. ఈ బిల్లును చాలా డీప్‌గా చదివినట్లయితే ఎంత ఇంటెలిజెంట్‌గా ఉందనేది అర్థమవుతుంది. ఈ బిల్లులో యాక్చువల్‌గా భూములు కోల్పోతున్న రైతులను ఎందుకు పెట్టడంలేదని అడుగుతున్నాను. (ఎఫ్)కు వచ్చేటప్పటికి మాత్రం ఇంటిలిజెంట్‌గా ఆప్షన్ పెట్టుకున్నారు.

ఇంకో ముఖ్యమైన సబ్జెక్ట్. ల్యాండ్ పూలింగ్‌ను ఏవిధంగా చేయబోతున్నారంటే... ఈ Developer Entity ఎవరన్నది ఈ డెఫినిషన్‌ను చదివినట్లయితే భలే ఇంట్రస్టింగ్‌గా ఉంది. అంటే యాక్చువల్‌గా భూసేకరణ చేసేవాళ్లు... వీళ్లు ఎవరంటే Developer Entity includes an individual, Company or Association or Bodies of individuals. Whether incorporated or not, a Co-operative Society, a Corporate Body or an Agency, National or International, to whom a licence is given to undertake. అంటే ఇది ఎంత చక్కగా ఉందంటే పబ్లిక్ లిమిటెడ్, ప్రైవేటు లిమిటెడ్ కూడా కాదు కదా, ఒక సోల్ ప్రొప్రయిటర్‌గా ఎంతో జాగ్రత్తగా ఎన్ని రకాల వెసులుబాట్లు పెట్టుకుంటాడో అన్ని రకాల వెసులుబాట్లు ఈ Developer Entityలో ఉన్నాయి. అంటే ఇక్కడ భూమిని సేకరించేందుకు పెట్టుబడి పెట్టని ఒక సంస్థగాని, వ్యక్తి గాని వచ్చి, తన పేరు Developer Entity, his duty is to go about land pooling. ఇది మాత్రం చాలా చక్కగా ఉంది. ఈ Developer Entityలో ఎందుకు ఇన్నిరకాల వెసులుబాట్లు కల్పిస్తున్నారు? ఎవరైనా గాని ఇది చదివిన తర్వాత ఏ ఒక్కరికైనా అనుమానం రాదా అధ్యక్షా? దీంట్లో ఇంకా ఇంటెలిజెంటుగా ఉంది. ఈ Developer Entityని సెలెక్ట్ చేసే పద్ధతి గాని, అపాయింట్ చేసే పద్ధతి గాని, ఆయనకు ఏ విధంగా భాధ్యతలు అప్పగిస్తారన్నదాంట్లో ఈ బిల్లులో ఎక్కడా క్లారిటీ లేదు. Developer Entityని బ్రాడ్‌గా CRDA can appoint అని ఉంది గాని, ఒక పద్ధతి ; In what way his qualification therefore… this so called developer entity అనే దాంట్లో ఎక్కడా క్లారిటీ లేదు.

తర్వాత సెక్షన్ 57(7) లో కూడా చాలా ఇంటెలిజెంట్‌గా పెట్టారు. ఏవిధంగా పెట్టారంటే, నెమ్మదిగా మొదట Developer Entity, తర్వాత Developer Entity కి భూమి ఏవిధంగా వస్తుందో అన్నది చాలా ఇంటెలిజెంట్‌గా రాశారు. All lands allotted for the Authority or the developer entity, as the case may be, shall also be deemed to be handed over to the Authority or the developer entity, as the case may be.

తర్వాత ఇంకా ఇంట్రస్టింగ్‌గా ఉంది. సెక్షన్-9 వచ్చేటప్పటికి బిల్లులో ఏమని ఉందంటే, నెమ్మదిగా ఈ Developer Entity ఏ భూమిని అయితే సమీకరిస్తాడో, ఈ Developer Entity ఇక్కడొకటేసారి యజమాని అయిపోయాడు. ఒక్కసారిగా Developer Entity గా వచ్చి, ఆ

తర్వాత హేండింగోవర్ జరిగింది. పైన మూడు సెక్షన్లలోపే Ownership కూడా వచ్చేసింది. ఇక్కడ ఒకసారి చదివితే The owner of the reconstructed plot will be responsible for the following. రెండు పేజీలలో మూడు లైన్లలో ఒక వ్యక్తి వచ్చి పెట్టుబడి లేకుండా, డెవలపర్ అయిపోయి, హేండింగోవర్ అయిపోయి, ఓనర్ కూడా అయిపోయాడు. చాలా బాగుంది. ఈ స్కీమ్ ఎంత నీటుగా ఉందో అధ్యక్షా.

తర్వాత సెక్షన్-88 కి వచ్చినప్పుడు ఏమని చెబుతున్నారంటే, ఇంతకముందు ఎక్కడైనా కాని, టౌన్‌ప్లానింగ్‌లో లేఅవుట్ సైట్స్ అనేవి ఉండేవి. నేను కూడా సర్పంచ్‌గా పనిచేశాను కాబట్టి నాకు కుడా వీటిమీద పరిజ్ఞానం ఉంది. ఈ లేఅవుట్ సైట్స్ ఎప్పుడూ కూడా ఏవిధంగా ఉంటాయంటే Even if to be used for the purpose of Government, it has to have cabinet approval. మరి ఈ కొత్త బిల్లు ప్రకారం ఈ సైట్లకు కేబినెట్ అప్రూవల్ అవసరం లేదా? ఈ సైట్లకు ఎటువంటి ప్రొవిజన్ పెట్టారంటే CRDA can do whatever it wants with that site. అంటే రేపు పొద్దున్న పబ్లిక్ పర్పస్ కోసం రిజర్వ్ చేసిన లేఅవుట్ ప్లాన్, అంటే ఇంతకుముందు 5 శాతం, 10 శాతం అని నీటిగా స్కీం పెట్టారు కదా. వీటిని కూడా అమ్ముకోవటానికి ఇక్కడ వెసులుబాటు కలిగించారు.

సెక్షన్ 48(5) ను గమనించినట్లయితే The development scheme **may** contain proposals. ఇంకా అవన్నీ చదువుతూ పోతే మీరు సమయం ఎక్కువైపోతుందని అంటారు. May అనేబదులు shall అని అనొచ్చు కదా. నేను చెయ్యాలి అనుకున్నప్పుడు చేస్తాను అని చెప్పాలి గాని, చెయ్యొచ్చు అని చెప్పి అక్కడా కూడా మళ్లీ ప్రొవిజను పెట్టారు. దీనిని కూడా మళ్లీ లూప్‌లైన్ చేసే అవకాశం ఉంది.

సెక్షన్ 26(డి) లో యూజర్ చార్జీల గురించి ఉంది. CRDA ప్లాన్ ప్రకారం యాక్చువల్ స్కీమ్ ఏముందంటే భూమిని తీసుకుంటాం, ఆ భూమిలో యాభై శాతాన్ని పెట్టుబడి లేకుండా తియ్యని ప్యాకేజ్ అని చెప్పి రైతులద్వారా తీసుకుంటాం. ఆ యాభై శాతంలో ఎంత అని చెప్పకుండా కొంతవరకు మాత్రం రైతులికిస్తామని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. ఆ క్లారిటీ అయితే ఈ బిల్లులో లేదు. మిగిలిన దాంట్లో పూలింగ్ చేసినందుకు కొంతభాగాన్ని, కొంతభాగాన్ని పెట్టుబడిలేని వ్యక్తి అంటే డెవలపర్, వారి సంస్థ, ఎవరైతే వస్తారో వాళ్లకి కొంత, ఇంకా మిగిలిన దాంట్లో ఏమి చేయబోతున్నారంటే రోడ్లు, మిగతా మరమ్మత్తు వీటన్నిటి కోసం Instead of money, we are going to give land. బిజినెస్ ఎంత నీటుగా ఉందో. అధ్యక్షా, ఇందులో పెట్టుబడి పెట్టినట్టు ఎక్కడైనా కనిపిస్తుందా, నాకైతే కనపడటం లేదు. అన్ని రకాల వసూళ్లు చేస్తున్నప్పుడు యూజర్ చార్జీలు అవసరమా అధ్యక్షా?

సెక్షన్ 13(1) ఇది కూడా మంచి beautiful provision. ఎవరు డ్రాఫ్టింగ్ చేశారో కానీ చాలా బాగా చేశారు. Special Purpose Vehicles: The Authority may, form or participate in the formation of a company or create Special Purpose Vehicles (SPVs). ఆ పవర్స్ చదివితే. ఒక పారాగ్రాఫ్ ఉంది చదవమంటే చదువుతాను. దాంట్లో ఎటువంటి వెసులుబాటు ఉందంటే, Special Purpose Vehicles మనం కలిసి చేసుకోవచ్చు, ఒకరే చేసుకోవచ్చు, ఇద్దరు చేసుకోవచ్చు, ముగ్గురు చేసుకోవచ్చు, కంపెనీతో చేసుకోవచ్చు. నీటుగా ఉంది అధ్యక్షా. అన్ని రకాల.. to go about this problem. ఇవన్నీ చేస్తున్నారు బాగానే ఉంది. కాకపోతే ఎందుకు ఇదంతా కొద్దిగా సీక్రెట్‌గా జరుగుతుందని ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు. ఎందుకంటే సహజంగా ఒక అథారిటీని పెట్టినప్పుడు దాంట్లో కమిటీ మెంబర్స్ ఎవరెవరున్నారు అనేది తెలుసుకుంటారు. ఒక జెడ్‌పి ఛైర్మన్‌గాని, పార్లమెంట్ మెంబర్‌గాని, స్థానిక ఎమ్మెల్యేలు గాని, ఎంపీపీలు గాని, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌గాని ఎవరు కూడా లేరు. దాంట్లో ఉన్నవారంతా ముఖ్యమైన మనుషులు Minister for Urban Development, Chief Minister and other officers who are nominated. మన ఇష్ట ప్రకారం చేసుకోవడం తప్పితే దాంట్లో ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఎవరున్నారని అడుగుతున్నాను. ఇవన్నీ గమనిస్తే మనకు ఒకటే కనిపిస్తుంది. ఎవరికైనా గాని చూసినవారికి, చదివిన వారికి ఇది ఒక స్కీమ్. ఈ స్కీమ్ ఏమంటే మొట్టమొదట మనం రాజధానిని ఎక్కడ పెట్టబోతున్నామనేది, దానికి బౌండరీస్ ఎంతవరకు ఉన్నాయన్నది మనకు మాత్రమే తెలుసు ఎవరికీతెలియదు. కాబట్టి ఆటోమేటిక్‌గా మనకు తెలిసిన విషయం, మనకు కావలసిన వాళ్లకి ఎవరికైనా ఒకవేళ తెలిసే అవకాశం ఉంటే వాళ్లు మాత్రమే భూమి కొనుక్కొనేందుకు అవకాశం ఉంది. అవునా, కాదా?

ఇంకో అంశం ఏమంటే, Developer Entity గా ఒక వ్యక్తిగాని, ఒక కంపెనీ గాని, ఇంకోవిధంగా గాని వస్తారు. పెట్టుబడి లేకుండా వాళ్లదంతా పూలింగ్ మాత్రమే. వాళ్లను ఏవిధంగా Developer Entityగా అపాయింట్ చేస్తారో బిల్లులో క్లారిటీ లేదు. కాబట్టి ప్రభుత్వానికి కావల్సిన వాళ్లను, నచ్చినవాళ్లను అపాయింట్ చేసుకోవడానికి అవకాశం ఉందా, లేదా?

మూడవ అంశం ఏమంటే Development process. ఈ Development Process లో ఏవిధమైన development జరుగుతుందన్నది కూడా చూసుకోవాలి. CRDA బిల్లులో only very limited Members ఉన్నారు కాబట్టి transparency తక్కువ కాబట్టి ఇది automaticగా మన purview లో ఉందా లేదా అనేది చూసుకోవాలి. అదేవిధంగా development ratio కూడా ఎంతో బాగుంది. మామూలుగా ఎవరైనా గానీ చిన్న చిన్న ప్లాట్లు ఇచ్చినప్పుడు automaticగా మనకు రోడ్లకు గాని, కామన్ ఏరియాకు గాని ఎక్కువ పోతుంది. whereas large chunks of land ఉన్నప్పుడు ఆటోమేటిక్‌గా మనకు మిగిలిపోతుంది. అప్పుడు ఏం చేస్తామంటే..

(బెల్స్)

ఉదాహరణకు మనం 1,000 ఎకరాలు తీసుకుంటే 1,000 ఎకరాల లోపల మొదట రైతులకు ఎంతో కొంత ఇచ్చేస్తాం. అది అయిన తర్వాత major chunk of land మిగులుతుంది. ఆ మిగిలిన భూమి ఎవరిది అంటే Developer Entityది మరియు ప్రభుత్వానిది. ఉదాహరణకు రోడ్లకు గాని, పార్క్‌లకు గాని, వగైరాకు అక్కడ 40-50 శాతం కామన్ ఏరియాకు పోతుంటే ఇక్కడ మాత్రం 10 శాతం ఆటోమేటిక్‌గా సేవింగ్ కనపడుతూ ఉంది. ఇవన్నీ కూడా at whose cost? కామన్ మేన్ కాస్ట్ కాదా అనేది మనకు క్లియర్‌గా కనపడుతుంది.

అదేవిధంగా, భూయజమాని మాత్రమే కాకుండా, భూయజమానితోపాటు అక్కడున్న క్యాజువల్ లేబర్, టెనెంట్ లేబర్.. ఈరోజు, రేపు పునరావసమనేది ఎంత ముఖ్యం? రోజుకు రూ.100 నుంచి 150 లు సంపాదించుకున్న ఒక పాన్‌బంక్‌ను ఒక సందులో నుంచి పక్క సందులో పెట్టుకోవాలంటే ఈరోజు పక్కసందులో ఉన్నవారు రానిస్తున్నారా అధ్యక్షా, అట్లాంటిది ఇన్ని వేలమందిని ఒక్కసారిగా కదిలిస్తే ఎక్కడికిపోవాలి. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌లో ల్యాండ్ పూలింగ్ ప్యాకేజీ గురించి కూడా చాలా క్లియర్‌గా ఉంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చే ప్యాకేజీ గురించి గౌరవ మంత్రిగారు కొంతవరకు చెప్పారు, It is not upto the mark of Land Acquisition Act.

అధ్యక్షా, ఇంకో ముఖ్యమైన పాయింట్. This is purely from public point of view. ఒక భూయజమాని ఉంటాడు. చిన్న రైతుకు రెండు ఎకరాలో, మూడు ఎకరాలో భూమి ఉంటుంది. ఆ భూమికి ఒక బౌండరీ ఉంటుంది, ఆ బౌండరీ ఎక్కడనుంచి వచ్చింది. ఈ బౌండరీ కొన్ని వందల సంవత్సరాల నుంచి, మన పూర్వీకుల నుంచి ఆ Land formation that has been authenticated by a form of survey which has been done either by British people or by the Survey of India, boundary fillers వేసి నెంబరు రాళ్లు పాతారు. మనం అభివృద్ధి చేసిన తర్వాత.. ఇక్కడ ఒక తిరకాసు ఉంది. ఇది ట్రై పార్టీ. Developer Entity, Developer, సింగపూర్‌వాళ్లు, వీళ్లంతా పిక్చర్‌లోకి వచ్చిన తర్వాత, ఇప్పుడు ఒకవేళ బౌండరీస్ అన్నీ తీసేసిన తర్వాత suppose there is some dispute with the third party, Government and citizens of India మధ్య వచ్చే disputes are different. Third party తో dispute వచ్చి ఒక్క సారి boundary తీసిన తరువాత, ఎవరైనా ఒక రైతు ఏ కారణం వల్లనైనా సరే, 'అయ్యా, స్వామీ, నాకు నీ plot వద్దు, నా site నాకు ఇవ్వు' అని అంటే, అతని స్థలం ఎక్కడున్నట్టు? Square Kilometers, thousands of Acresలో అసలు ఎక్కడుందని ఆ ప్లాటు. అసలు కనుక్కోగలుగు తామా? ఎందుకంటే, ఇది Safety of the common man. ఎక్కడైనా, ఎవరైనా డెవలపర్‌కు స్థలాన్ని ఇస్తే, Land owner will get 70% of the land. ఈరోజు ఈ ప్లాన్ ప్రకారం ఇక్కడ రివర్స్‌లో 30 శాతం స్థలం ఓనర్‌కు, అది కూడా ధారాళంగా ఇస్తామంటున్నారు. అది ఎంతవ రకు వాస్తవం?

ఈరోజు ప్రభుత్వాన్ని నేను ఒక్కటే అడుగుతున్నాను, What do we need? We need an Administrative Capital, Secretariat, Courts, Raj Bhavan. We need certain Directorates and certain Government offices etc. ఎక్కడెక్కడ mall రాబోతుంది? ఎక్కడెక్కడ థియేటర్ వస్తుంది? ఎక్కడెక్కడ బార్ అండ్ రెస్టారెంట్ వస్తుంది? ఇవన్నీ మనం ఎందుకు కట్టివ్వాలి, అధ్యక్షా. ప్రభుత్వం తన పనేదో తాను చేసుకుంటే సరిపోతుంది కదా! అని మనం కూడా గమనించాలి.

అదేవిధంగా మన హైదరాబాద్ నగరం ఏవిధంగా ఏర్పడిందో ఒక్కసారి గమనించాలి. The engines of growth were always public sector units. Public sector units ఎక్కడైతే form అయ్యాయో, అప్పట్లో దాని చుట్టూ ancillary units వస్తూ, privatisation జరిగింది. హైదరాబాద్ ఇప్పుడొక పెద్ద ఊరు అయ్యిందంటే, అప్పటి ఆంధ్ర రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు Who were responsible at that time, BHEL హైదరాబాద్‌లో పెట్టాము. కానీ, ఒడిశాలో ఎక్కడ పెట్టారు? కోరాపుట్‌లో పెట్టారు. మహారాష్ట్రలో ఎక్కడ పెట్టారు? నాసిక్, తమిళనాడులో ఎక్కడ పెట్టారు? తిరుచిలో పెట్టారు. They have divided the development. ఎక్కడా కూడా concentrate చేయలేదు. మనమేమి చేశామో ఒక్కసారి గమనించండి. HMT, BDL, IDPL, ECIL, BEL, MIDHANI, NFC, NMDC, NRSA, NGRI, NFDB, DMRL, HCL, DLRL, DRDL, CCMB, IICT, DRDO... ఇన్ని institutions Hyderabad లో పెట్టాం. అప్పట్లో pharmacy కి హైదరాబాద్ ఇంత పెద్ద యూనిట్ అయ్యిందంటే, ఎందుకు? IDPL ఉంది కాబట్టి, IDPL లో పనిచేసిన వాళ్ళు, అది క్లోజ్ అయిన తరువాత చాలా మంది బయటికి వచ్చి పెద్ద పెద్ద industrialists అయ్యారు. ఎందుకంటే హైదరాబాదుకు pharmacy base is IDPL కాబట్టి.

అదేవిధంగా, ఒకసారి Educational Institutions కూడా చూసినట్లైతే, IIT, ISB, IIIT, IIFT, NALSAR, Central University, BITS, TIS, TIFR ఇవన్నీ కూడా మనం పెట్టుకోవడం వల్ల, net result ఏమయిందంటే..., actual గా విభజనకు ఇదొక కారణమయ్యింది. Do we want to repeat the same thing once again? Are you trying to sow discontentment? కాబట్టి, ఇప్పటికైనా మనమొకసారి ఆలోచించుకుని, అన్ని ప్రాంతాలకూ industries & institutions అన్నీ distribute అయ్యేవిధంగా చూసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా, Government of India... (Bell)

MR.SPEAKER: Please.

Sri B. Rajendranath Reddy: Sir, it is very clear. The Government of India in the Bifurcation Bill very clearly has given certain provisions. మనం కట్టుకోవాల్సిన Secretariat, Raj Bhavan, అదేవిధంగా Administration కు సంబంధించిన బిల్డింగ్స్ ఏవైతే

ఉన్నాయో... they said, they will finance. It is in the Bill. And they also said, మనకు degraded forest land వంటిది ఏదైనా ఉంటే గనుక, definitely it will consider de-notifying. రాజధాని ప్రదేశం గురించి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాకపోతే, మనకి practicalగా, feasibleగా work out అయ్యే ప్రదేశంలో రాజధానిని  పెట్టమని అడుగుతున్నామే గానీ, ఇంతమందిని ఇబ్బంది పెట్టి, ఇంత beautiful fertile land, రేపొద్దున్న అసలు మనకు rice bowl వంటి fertile land ను తీసేసి, What we are trying to achieve? అనేది నేను మీకు తెలియపరుస్తున్నాను.

అదేవిధంగా, రాజధాని అంశం అనేది ఎంత హాస్యాస్పదంగా తయారైందంటే, డబ్బులు లేవని చెప్తున్నారు. చివరికి హుండీ ఎక్కడ పెట్టారంటే, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి హుండీ ప్రక్కన. మా ఊరు నుంచి వెళ్ళిన వాళ్ళు, ఆశ్చర్యపోయి 'సార్, అక్కడ రెండు హుండీ లున్నాయి. ఏ హుండీలో వేయాలో మాకు అర్థం కాలేదు సర్.' అని చెప్తున్నారు.

అధ్యక్షా, మనం సింగపూర్, జపాన్ పోతున్నాం. ఒక ముఖ్యమైన పాయింట్ అధ్యక్షా, సభ్యులందరికీ కూడా తెలియజేస్తాను. ఎందుకంటే, We should be proud that we are Indians. ఈమధ్య కాలంలోనే సెప్టెంబర్‌లో మార్స్ ఆర్బిట్‌లో శాటిలైట్‌ను ప్రవేశపెట్టాము. ఏవిధంగా పెట్టాము? మనకి వాస్తవానికి అంత పవర్‌ఫుల్ లాంచ్ వెహికిల్ లేదు, అమెరికా వాళ్ళు ఇంతకు ముందు ట్రై చేశారు. They failed but succeeded later on. Subsequent గా చైనా ట్రై చేసింది. చైనా మనకి ఎప్పటికైనా competition కదా. China totally failed, Japan failed but India was successful. సెప్టెంబరులో ఆరోజు ప్రపంచ దేశాలన్నీ కూడా అభినందనలు తెలియజేశాయి. ముఖ్యంగా మన ప్రధానమంత్రి గారు. దాన్ని sling shot technology అంటారు. మనకు అంత పవర్‌ఫుల్ లాంచ్ వెహికిల్ లేదు కాబట్టి, Gravity, which comes free దాన్ని వాడుకుని మన ప్లానెట్ చుట్టూ శాటిలైట్‌ను తిప్పి, తిప్పి, తిప్పి, దానిలో momentum తెచ్చి, తరువాత ఆ momentum ద్వారా, ఆ velocity ద్వారా, using son's gravity we placed this satellite in the orbit of Mars. ఇంత beautiful technological advancement మనకు ఉండగా ఒక రాజధాని కట్టడానికి, కాలువలు, రోడ్లు వేసేందుకు మనకు సమర్థత లేదా? అని అడుగుతున్నాను అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

మనం చాలా గర్వంగా చెప్పుకోవాలి. We are proud to be Indians. Google, Microsoft, Intel ఇలా ఎక్కడ చూసినా కూడా, మన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో... నేను గాని, మన సత్య నాదెళ్లగానీ, మా జగన్మోహన్ రెడ్డి గారు గానీ... We are proud to say that we are all products of Hyderabad Public School, Begumpet. We are proud to say that we are Telugus. మరి మనవాళ్ళందరూ కూడా అంత గొప్ప స్థాయిలో ఉన్నప్పుడు, మనకు టౌన్ ప్లా

నింగ్ చేసేందుకు అవకాశమే లేదా? సింగపూర్‌ను నేను కూడా విజిట్ చేశాను. I will tell you. It is one of the most highest per capita income earning place. One of the highest cost of living city is Singapore and also one of the highest fined city is Singapore. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికీ, సింగపూర్‌కూ ఏమన్నా పోలికా?

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

దాన్ని తెచ్చి ఈరోజు మనం ఇంప్లిమెంట్ చేయాలంటే అవుతుందా? మరొక విషయం అధ్యక్షా, మాట మాట్లాడితే యువకులు అంటారు. నేను చెప్తాను యువకులు అంటే ఎవరో? We are youngsters. ఇక్కడ కాదు, అక్కడ కాదు, అన్ని చోట్లా యువకులం ఉన్నాము. (బెల్)

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, మన దేశభక్తి గురించి మాట్లాడుతున్నాను. We are youngsters. We are Telugus and we are proud to say that we are Telugu people. We have a dream. We dream of a strong and self-reliant Andhra Pradesh, placed in the forefront of all States in this country and the world to contribute not only to the development of the State but also to the country and humanity. ఈరోజు గర్వంగా చెప్తున్నాను. ఎటువంటి అభివృద్ధి జరిగినా, మన ఆంధ్ర రాష్ట్రంలోని మన తెలుగువాళ్ళు సమర్థవంతంగా ఉన్నారని మీకు తెలియజేసుకుంటున్నాను.

(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)
(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : గౌరవ సభ్యులు మాట్లాడే దానిలో ఏదీకూడా క్లారిటీ లేదు.
(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఎందుచేతంటే, ఆంధ్రప్రదేశ్ బ్రహ్మాండంగా ఉండాలంటారు, సింగపూర్‌లా ఉండడానికి వీల్లేదంటారు. నాకు అర్థం కాలేదు.ఆంధ్రప్రదేశ్ సింగపూర్‌లా ఉండడానికి వీల్లేదట, ప్రపంచంలో మాత్రం బ్రహ్మాండంగా ఉండాలంటారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కానివ్వండి, వారి

తరఫున ఎవరైనా సభ్యులను కానివ్వండి, ఒక్కటే చెప్పమనండి, మేము నిర్ణయించిన రాజధాని ప్రాంతానికి వారు ఓ.కే.నా, లేదా వ్యతిరేకమా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: (శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి గారిని ఉద్దేశిస్తూ) దయచేసి త్వరగా ముగించండి.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, నేను విజన్ గురించి మాట్లాడుతున్నాను. (రాజధాని ప్రాంతం గురించి మంత్రిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా) మేము ఓ.కే. మొదటి నుంచి ఇప్పటికి 5 సార్లు చెప్పాను మేము ఓ.కే. అని. ఇది ఆరోసారి. ముఖ్యమంత్రి గారిది మా రాయల సీమ కాబట్టి, వ్యక్తిగతంగా నాకు సంతోషం. అధ్యక్షా, విజన్ స్టేట్‌మెంట్ గురించి చెప్తున్నాను. ముఖ్యమంత్రి గారికి విజన్ ఉంది. అది ఎటువంటి విజనో నేను చెప్తున్నాను.

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకుల వారిని సూటిగా అడుగుతున్నాను. రాజధానిగా మేము నిర్ణయించిన ప్రదేశాన్ని మీరు ఒప్పుకుంటున్నారా, లేదా అనేది చెప్పాలి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఎందుచేతంటే, మీకు ఇది రాదు, అది రాదు అంటూ అక్కడున్నటువంటి రైతులను గందరగోళ పరచడానికి వీళ్ళు ప్రయత్నాలు చేస్తున్నారు. మేము చాలా స్పష్టంగా చెప్పాము.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా)అధ్యక్షా, నేను చివర్లో మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, దయచేసి త్వరగా ముగించండి.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, విజన్ స్టేట్‌మెంట్ గురించి, వైజాగ్‌లో ...

(అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదంతో సభకు అంతరాయం కలుగసాగింది)

(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నేను చాలా సూటిగా ప్రశ్న వేశాను. కానీ, ప్రతిపక్ష నాయకులు ఆలోచించుకుని చెప్తానంటున్నారు. వెంటనే చెప్పలేక పోతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

('నేను అలా అనలేదు, చివర్లో మాట్లాడతాను' అని శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అన్నారు)

ఎందుచేతంటే, అసలు వారి దగ్గర జవాబు ఉందా, లేదా, అని తెలుసుకోవలసిన అవసరముంది. మీరు అవునంటారా? కాదంటారా? మీరు అవునంటే, వెంటనే అవునని చెప్పవచ్చు. ఆలో చించుకుని చెప్తాను అనంటే, బహుశా ఈ రాజధాని ప్రదేశానికి వారు అంత సుముఖంగా లేన ట్లుగా అనిపిస్తోంది.

MR.SPEAKER: Yes, Rajendranath Reddy garu.

…

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిది చాలా చక్కటి విజన్. ముఖ్యమంత్రి గారు ఏమి చేసినా దానికి నేను రెడీ, ఎందుకంటే నాది రాయలసీమ కాబట్టి. ఆయన విజన్ గురించి వివరిస్తాను.

విశాఖపట్టణంలో ఎయిర్‌పోర్టు, ప్రక్కనే 40 కిలోమీటర్ల దూరంలో విజయనగరంలో ఎయిర్‌పోర్టు. ఇంచుమించు ఇన్ గేట్ వైజాగ్, అవుట్‌గేట్ విజయనగరం అని పెట్టవచ్చు. విజయవాడలో ఎయిర్‌పోర్టు, కృష్ణా నది దాటితే గుంటూరులో ఎయిర్‌పోర్టు, కొద్దిగా ముందుకు వెళితే ఒంగోలులో ఎయిర్‌పోర్టు, అలాగే కొద్దిగా ముందుకు వెళితే నెల్లూరులో ఎయిర్‌పోర్టు.

తిరుపతిలో ఎయిర్‌పోర్టు, 60 కిలోమీటర్ల దూరం వెళితే కుప్పంలో ఎయిర్‌పోర్టు, అలాగే ముందుకు వెళితే 70 కిలోమీటర్ల దూరంలో బెంగళూరులో ఎయిర్‌పోర్టు. ఇది ముఖ్యమంత్రి గారి విజన్. కర్నూలులో కూడా ఎయిర్‌పోర్టు పెడతామన్నారు. ఎయిర్‌పోర్టు కట్టినా మేము వెనుకబడిన తరగతులకు చెందిన వారం కనుక విమానాలలో ప్రయాణించే స్థోమత మాకు లేదు.

కర్నూలు నుంచి విజయవాడకు బస్సు సౌకర్యాలు సరిగా లేవు. దానికి తగిన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఇది విజన్ కాదు మా అవసరం.

ఐటీ కంపెనీలను హైదరాబాదులో అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి గారేనని చెబుతుంటారు. బెంగళూరులో 2004వ సంవత్సరంలో ఇంచుమించు 38% of the product was from Bangalore. బెంగళూరులో జె.హెచ్.పటేల్, సిద్ధరామయ్య, యడ్యూరప్ప గారికి కంప్యూటర్ ఆపరేట్ చేయడానికి వచ్చినా, రాకపోయినా ఐ.టి. అక్కడ అభివృద్ధి చెందింది. 30, 40 సంవత్సరాల క్రితం నుంచి రాయలసీమలో మేము వెనుకబడిన తరగతులకు చెందినవారం. 30 సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి గారు కృష్ణా జిల్లాలో పెళ్ళి చేసుకున్నారంటే ఎంత మంచి విజనో నేను చెప్పనవసరం లేదు. అది కూడా మంచి మామ గారు.. . . . . .

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభలో నవ్వులు)

స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు తన విజన్‌తో కామన్ మేన్‌ను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలు కల్పించారని గర్వంగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

రాజధాని కట్టడానికి సింగపూర్ వారు ఇక్కడకు వస్తున్నారు. సామాజిక సేవ చేయడానికి ఎవరైనా వస్తారా? Matter can either be created or destroyed, it can only be transformed from one form to another. సింగపూర్ వారికి లాభం ఉంటే వస్తారు. At whose cost sir, at the cost of the common man of A.P. అందుకని వారు వస్తున్నారు తప్ప వారు లాభం లేనిదే ఇక్కడకు రారు. పెద్ద రాజధాని కట్టిన తరువాత యూజర్ చార్జీలు విచ్చలవిడిగా పెడితే, ఒక కామన్ మేన్ శ్రీకాకుళం నుంచి, విజయనగరం నుంచి, వెనుకబడ్డ జిల్లా నుంచి కొత్త రాజధాని వెళితే పార్కింగ్‌కు రూ.50/-, లిఫ్ట్ ఎక్కితే రూ.50/-, బస్సు ఎక్కాలంటే రూ.100/- చార్జీలు వసూలు చేస్తే కామన్ మేన్ ఎలా తట్టుకుంటారు. వారంతా రాజధానిలో పనిచేయించుకోడానికి వెళ్ళి పెనాల్టీ ఎలా కడతారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బంది కలుగకుండా చూడాలి.

ఈ హైదరాబాదును పూర్వం కులీకుతుబ్‌షా గారు కట్టించారు. కాని ముఖ్యమంత్రి గారే నిర్మించారని అంటుంటారు. నేనైతే ఒప్పుకుంటాను ఎందుకంటే నాదీ రాయలసీమ కాబట్టి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభలో నవ్వులు)

రాయలసీమలో జొన్నరొట్టెలు, రాగిసంగటి, కొర్రబియ్యం అన్నం వీటిని తిని బతుకుతున్నాం. ఎందుకంటే బ్యాక్‌వర్డ్ ప్రజలం కాబట్టి. మాకు హైదరాబాదుకు తీసుకుని వచ్చి బిర్యానీ అలవాటు చేశారు. ఇప్పుడు బాబాయ్ ఇడ్లీలు తినిపించాలని విజయవాడకు తీసుకొని వెళ్తానంటే మేము ఎక్కడికి వెళ్ళాలని నేను అడుగుతున్నాను. After coming of long tenure,

definitely stature should grow. ఎటువంటి అభివృద్ధి ఆశిస్తున్నామంటే Not leadership, becomes statesman. సజ్జనుడు (Magnanimity) కావాలంటే ఉదాత్త మనస్సు ఉండాలి. అది ఎప్పుడు వీలవుతుందంటే అధికారం చేతుల్లో ఉన్నప్పుడే పెద్దమనిషితనం వస్తుంది. Very magnanimous, Please take the entire State of Andhra Pradesh with you and make it easy for the common man to go and either visit the Capital or stay in the Capital or live in the Capital.

(Bell)

మీకు ఒక విషయం తెలియజేస్తాను. ఈ విషయంతో ముగిస్తాను.

MR.SPEAKER: Please conclude.

(ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారు తాను మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు చర్చ సీఆర్‌డీఏ బిల్లుపైననా, రాజధాని ఎక్కడ పెట్టాలన్న దానిపైననా నాకు అర్థం కావడం లేదు. రాజధాని విజయవాడలో పెడతామని శ్రీ యనమల రామకృష్ణుడు గారు సూటిగా మూడు, నాలుగు సార్లు అడిగితే ప్రతిపక్షం నుంచి సమాధానం లేదు. సభలో సీఆర్‌డీఏ బిల్లుపై మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు కానీ నా పెళ్ళి, నా పుట్టుపూర్వోత్తరాల గురించి మాట్లాడుతున్నారు. ఆ సభ్యతను ప్రతిపక్షం వారికే వదలిపెడుతున్నాను. సీఆర్‌డీఏ బిల్లును సభలో ప్రవేశపెడితే ప్రతిపక్ష సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. దొనకొండ, ఇడుపులపాయలలో రాజధాని పెట్టమని అడుగుతున్నారు. ఇది సాధ్యం కాదని నేను ఆ రోజే చెప్పాను. ముఖ్యమంత్రిగా ఉన్నాను కనుక నా ఊరును కూడా రాజధానిగా ప్రకటించుకోవచ్చు కాని రాష్ట్రానికి న్యాయం చేయాలని, రాజధాని రాష్ట్రం మధ్యలో ఉండాలని, భావితరాలు ఆనందంగా ఉండాలని, దీని కోసం సంపద సృష్టించాలని నేను చెప్పాను. డోన్ ఎమ్మెల్యే శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి గారికి ఏ మాత్రం చావు చచ్చినట్లు లేదు, ఆశ పోయినట్లు లేదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

దొనకొండను మరొక పారిశ్రామికవాడగా, స్మార్ట్ సిటీగా తయారుచేస్తాం. కర్నూలు సిటీని బ్రహ్మాండమైన పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తాం. సీఆర్‌డీఏ బిల్లుపైన మాట్లాడతారో, రాజధానిపైన మాట్లాడతారో క్షుణ్ణంగా తెలపండి. ప్రతిపక్ష సభ్యులు గందరగోళ పరిస్థితిలో, అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. సీఆర్‌డీఏ బిల్లుపైన మాట్లాడితే మేము అభినందిస్తాం.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి ఇంకా తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Rajendranath Reddy garu.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, మేము చాలా సార్లు చెప్పాము. We are acceptable to the place. There is absolutely no doubt about it. ఆ బిల్లులోని అంశాలు They point out to favoritism of certain people. దీనిపై అనుమానాలు రావడానికి అవకాశాలున్నాయి. ఆ అనుమానాలు తొలగించండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ప్రతిపక్షం వారికి ఆ అలవాటు ఉంది కనుక దాన్ని అందరూ చేస్తారని భావిస్తున్నారు. ఎస్ఈజెడ్‌లతో, రైతుల పేర్లు పెట్టి రాష్ట్రాన్ని దోచుకున్నారు. నేను 9 సంవత్సరాలు పరిపాలన చేస్తే ఒక్క అవినీతి ఆరోపణ గాని, ఎక్కడా ఎలాంటి అవకతవకలు గాని జరగలేదు. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దోచుకున్నారు కనుక అందరూ అదే పని చేస్తారని భావిస్తున్నారు. వాన్‌పిక్, లేపాక్షి పేరుతో రాష్ట్రంలో ఎస్ఈజెడ్ పేరు పెట్టి రాష్ట్రాన్ని దోచుకుని ఈ రోజుకూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నంతవరకు ఎవరైనా దోపిడీ దొంగలుంటే వారి గుండెల్లో నిద్రపోతాను. ఆ విషయం ప్రతిపక్షం గుర్తుపెట్టుకోవాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దోచుకోడానికి ప్రయత్నిస్తే మిమ్ములను కూడా వదలిపెట్టను, చేసిన తప్పులకు శిక్ష వేయిస్తాం, వదలిపెట్టే పరిస్థితి లేదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, సీఆర్‌డీఏ బిల్లులోని లోపాలను తెలియజేస్తున్నాం. చాలా పెద్దమొత్తంలో భూములను తీసుకొని Grandiose Fancy Capital కడుతూ, ప్రభుత్వానికి నచ్చిన విధంగా కట్టడం కన్నా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేస్తే బాగుంటుంది. At the same location Functional Capital 6,000 నుంచి 10,000 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని చెబుతున్నారు. వాటిని రాజధాని నిర్మాణానికి వాడకోవచ్చని చెబుతున్నాం.

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, చివరగా ఒక చిన్న కథ చెప్పి ముగిస్తాను. స్వర్గానికి ద్వారం కట్టాలని దేవుడికి ఆలోచన వచ్చింది. నారదున్ని పిలిచి ఆ విషయాన్ని చెప్పారు. ఆ ఆలోచన బాగుందని నారదుడు తెలిపారు. ఆ విషయంపై భూలోకానికి వెళ్ళి వస్తానని, అక్కడ కొత్త పద్ధతి ఉందని నారదుడు అన్నాడు. భూలోకంలో టెండర్ పద్ధతి ఉంది. Quality work at less price. దేవుడు ఆ పద్ధతిని ఫాలో అవండి అని చెప్పారు. నారదుడు గ్లోబల్ టెండర్లు

పిలిచారు. ఆ టెండర్లలో సింగపూర్, జపాన్, ఆంధ్ర కంపెనీలు పాల్గొన్నాయి. సింగపూర్ కంపెనీ 3,000 డాలర్లు, జపాన్ 6,000 డాలర్లు, ఆంధ్ర కంపెనీ 9,000 డాలర్లు కోట్ చేశాయి.

మొదటగా సింగపూర్ కంపెనీకి మీరు ఎందుకు 3,000 డాలర్లు కోట్ చేసారని నారదుడు అడగగా 1,000 డాలర్లు మెటీరియల్‌కు 1,000 డాలర్లు లేబర్‌కు మిగిలిన 1,000 డాలర్లు మార్జిన్ అన్నారు.

తరువాత జపాన్ కంపెనీకి మీరు ఎందుకు 6,000 డాలర్లు కోట్ చేసారని నారదుడు అడగగా 2,000 డాలర్లు మెటీరియల్‌కు 2,000 డాలర్లు లేబర్‌కు మిగిలిన 2,000 డాలర్లు మార్జిన్ అన్నారు. సింగపూర్ వారు 3,000 డాలర్లకు చేస్తామన్నారు అని ప్రశ్నించగా నేను మంచి క్వాలిటీ ఇస్తామన్నారు.

ఆ తరువాత ఆంధ్ర కంపెనీకి మీరు ఎందుకు 9,000 డాలర్లు కోట్ చేసారని కోపంగా నారదుడు ప్రశ్నించగా ఒక్క నిమిషం దేవునితో మాట్లాడడానికి అవకాశమిస్తారా అని అభ్యర్థించగా, అప్పుడు దేవుని చెవిలో మెల్లగా 3,000 డాలర్లు మీకు, 3,000 డాలర్లు నాకు అని చెప్పగా మరి మిగిలిన 3,000 డాలర్లుతో ఎలా కడతారని ప్రశ్నించగా సింగపూర్ వారు ఎలాగో 3,000 డాలర్లకు కడతామన్నారు కదా వారితో కట్టిద్దామన్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభలో నవ్వులు)

...

అధ్యక్షా, చివరగా ఒక్క మాట చెప్పదలచుకున్నాను. ఏదియేమైనా రాజకీయం ఒక పద్ధతి ప్రకారం చేయడమే శాక్రిఫైస్ అధ్యక్షా.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గత పది సంవత్సరాల్లో అమలుజరిగిన పాలసీల గురించి చాలా చక్కగా చెప్పారు. గత పది సంవత్సరాల్లో అప్పనంగా దోచుకున్న అక్రమ డబ్బు లక్ష కోట్లు, లక్ష ఎకరాల వల్లనే 11 ఛార్జ్‌షీట్లు పడ్డాయి. ఈవెన్ అసెంబ్లీ టైంలో కూడా కోర్టుకెళ్లే పరిస్థితి వచ్చిందంటే ఆ పాలసీల గురించి చాలా చక్కగా చెప్పారు. నారదుల వారు విష్ణు మూర్తికి చెప్పింది చూస్తే ఆ రోజు ఆ పది సంవత్సరాల పరిపాలనలో నారదుడు ఒక్కసారి కిందకొస్తే దోపిడీ రాజ్యాలున్నాయి, ఇక్కడ ఈ ఆంధ్రప్రదేశ్‌లో దోపిడీ రాజ్యాలున్నాయని చాలా స్పష్టంగా విష్ణుమూర్తికి చెప్పడం జరిగింది.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు )

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మా మిత్రులు రాజేంద్రనాథ్ రెడ్డి గారు కొత్తగా వచ్చిన మెంబర్ కాబట్టి వారు మాట్లాడితే చక్కగా విందామని కూర్చున్నాను. వారు

హెచ్‌పిఎస్‌లో చదివినట్లున్నారు. హెచ్‌పిఎస్‌లో చదివినవారిలో సత్య నాదెళ్ల లాంటి మేధావులున్నారు. అలాగే ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని దోచుకొని కేసులు పెట్టించుకుని జైలుకెళ్లిన వారూ ఉన్నారు.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, చదువు అనేది సంస్కారం నేర్పాలి, విలువలు నేర్పాలి. కాని అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకొమ్మని ప్రజలు అధికారమివ్వరు. ఎందుకంటే నాకు తెలుగువాళ్లు, తెలుగువాళ్ల ఆత్మాభిమానం, ఆత్మగౌరవం గురించి చెబుతుంటే ముచ్చటేసింది. ఈ దేశంలో ఎక్కడికెళ్లినా చాలా మంది తెలుగువాళ్లున్నారంటే నాకు చాలా ఆనందం కలిగింది. వారు మాట్లాడుతూ చివర నారదుల వారు విష్ణుమూర్తి దగ్గరకెళ్లిన ఒక కొటేషన్ చెప్పారు. అంటే ఆంధ్రా వాళ్లు అంటే లంచాలిచ్చేవాళ్లు, పైరవీలు చేసుకునే వాళ్లు, దోపిడీలు చేసుకునేవాళ్లనే విధంగా ముగింపు ఇచ్చారంటే ఆయన విజ్ఞతకు నేను వదిలి పెడుతున్నాను. అది సిగ్గు చేటు. ఒకవైపేమో మన ఆత్మగౌరవం అంటున్నాము, మన మేధస్సు అంటున్నాము. మన స్వయంశక్తి అంటున్నాము. ఆ స్వయంశక్తిని ఏవిధంగా దోపిడీకి కూడా వినియోగించుకోవచ్చో అన్న నేపథ్యం మనం చూశాం.

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీ కొడాలి వెంకటేశ్వర రావులు ఆ సందర్భంగా *** అంటూ వ్యాఖ్యానించారు.)

ఏం చేస్తాం అధ్యక్షా, మా దురదృష్టమేమంటే ఆ మాట్లాడే వాళ్లు మా పార్టీలో ఉండి ఇప్పుడు ఆ నాయకుడి దగ్గరకెళ్లి శ్రీరంగనీతులు చెబుతున్నారు.

అధ్యక్షా, చాలా చక్కగా మాట్లాడారు. భూమి గురించి కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం గురించి, చట్టంలో వున్న ప్రయోజనాలు, భూమిని ఏ విధంగా ఉపయోగించాలన్నదాని గురించి, ఏరకమైన భూములు తీసుకోవాలి, ఏరకమైన భూములైతే ఏ విధంగా తప్పనిసరైతే తీసుకోవాలన్నది చాలా చక్కగా చెప్పారు.

అధ్యక్షా, నేనడుగుతున్నాను.... ఇది ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు కోసమో, ఇండస్ట్రీ కోసమో లేదా ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు కోసమో తీసుకుంటున్న భూమి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం చేసే భూసేకరణ ఇది. భవిష్యత్ తరాల కోసం తీసుకుంటున్న కార్యక్రమమిది. ఎందుకంటే ఈ బిల్లు ఒక చరిత్రాత్మకమైన బిల్లు. ఈ బిల్లుకున్న నేపథ్యాన్ని మనం పరిగణనలోకి తీసుకోవాలి. ఆ రోజున మీరూ, మేమూ ఈ సభలో ఉన్నాము. ఈ రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది ప్రజలు ఈ రాష్ట్రం విడిపోకూడదని ఉద్యమాలు, పోరాటాలు

*** Expunged as ordered by the Chair

చేసిన వాళ్లు ఎంతో మంది ఉన్నారు. అటువంటి పెద్దలు ఈ రాష్ట్రం విడిపోకూడదని కోరుకుంటే, అడ్డగోలుగా రాష్ట్ర విభజన చేస్తే, విభజన చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిలువనీడ లేకుండా నడిరోడ్డున మనముంటే .....

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు )

ఏం చేస్తాం అధ్యక్షా, మాకు ఓటు వేసినందుకు ప్రజలను కూడా తిట్టే పరిస్థితికొచ్చారు. ప్రజలకు సిగ్గులేదనే విధంగా వీరు మాట్లాడుతున్నారంటే.... ఇంతకంటే దౌర్భాగ్యమేముంది అధ్యక్షా? అదీ వాళ్లకు ప్రజల పట్ల ఉన్న విలువ. ప్రజలు సిగ్గులేనివారన్నట్లుగా మాట్లాడుతున్నారు.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అధ్యక్షా, ఇది గౌరవమైన సంప్రదాయం కాదు. ఒక పక్కన సభ్యులు మాట్లాడుతున్నప్పుడు అవతలివారు మాట్లాడడం మంచిది కాదు. వాళ్లకు అవకాశమొచ్చినప్పుడు మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే అన్‌వాంటెడ్ కామెంట్స్ అనేది కరెక్ట్ కాదు. ఇది తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. తరువాత వాళ్లకు కూడా అవకాశమివ్వండి అధ్యక్షా. ఈ విధమైన క్రాస్ టాకింగ్స్ మంచిది కాదు. యావత్ రాష్ట్రం ఈ బిల్లు మీదనే చూస్తున్నారు. సభలో సభ్యులు మధ్యలో డిస్టర్బ్ చేస్తూ ఈ విధంగా మాట్లడడమనేది సభ్యత కాదు. బిల్లు మీద మీకు మాట్లాడడానికి అవకాశమొస్తుంది. అప్పుడు మాటాట్లాడండి. అధ్యక్షా, నేను మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు విన్నవించుకుంటున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఎందుకు చెబుతున్నానంటే ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత మనకు నిలువనీడ లేదు. ఈ దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకపోవడమన్నదే మన దురదృష్టం. అటువంటి రాజధానిని ఏర్పరచుకునే ప్రక్రియలో మనం గతంలో కూడా రాజధాని ఎక్కడ పెట్టాలన్నది ఈ సభలో చర్చించుకున్నాం. మా గౌరవ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రి గారు కూడా అడిగారు. మిగతా గౌరవ సభ్యులు రాజధానిని ఇక్కడ పెట్టడానికి మాకు అభ్యంతరంలేదు, మేం ఆమోదిస్తున్నామన్న మాట చెప్పి ఉండవచ్చునేమో కానీ నాకు తెలిసి గౌరవ ప్రతిపక్షనాయకులు వారి నోటి మాటగా రాజధానిని పెట్టడానికి అనుకూలమని ఈ రోజు, ఈ క్షణం వరకు వారు ఎక్కడా మాట్లాడిన నేపథ్యం లేదని గుర్తు చేయదలచుకున్నాను.

(బిల్లు గురించి మాట్లాడాలని వైఎస్సార్సీపీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా వ్యాఖ్యానించారు.)

అమ్మా, రోజమ్మా. నువ్వు ఆగమ్మా. నేను కోరేదేంటంటే దయచేసి వద్దు.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు )

నేనేమి చేస్తానయ్యా ఆమెను. నేనేమీ చెయ్యలేను. ఆ శక్తి నాకు లేదు.

(వైఎస్సార్సీపీ సభ్యురాలు శ్రీ ఆర్.కె.రోజాచే అభ్యంతరాలు )

…

ఇది నేను రాసుకున్నది. మీకు స్క్రిప్ట్ కావాలి. మాకు అవసరం లేదు. అర్థమైందా?

(అంతరాయం)

MR.SPAKER: No cross talking please.

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః అధ్యక్షా, నేను గౌరవసభ్యులను కోరేదొకటే. నేను మాట్లాడుతున్నప్పుడు ఈ విధంగా వారు డిస్టర్బ్ చేయడం మంచిది కాదు. వారి సభ్యులు బిల్లుపై మాట్లాడుతున్నపుడు నేను చక్కగా విన్నాను. వారు కూడా వినాలి. వారి పార్టీ సభ్యుడు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గారి పెళ్లి కృష్ణా జిల్లాలో జరిగిందని, ఇంకా చాలా విషయాల గురించి చాలా చెప్పారు. అంత దూరం నేను వెళ్లను. కచ్చితంగా నేను బిల్లు గురించే చెబుతాను. సీఆర్డీఏ బిల్లు, రాజధాని ప్రాంత రైతుల గురించి మాట్లాడతాను. దయచేసి సహకరించండి. నేను కోరేదేమంటే, ఇది మనందరి భవిష్యత్తుతోబాటు రాబోయే తరాల భవిష్యత్తుకు మంచి సౌధాన్ని నిర్మిస్తున్నాం.

(అంతరాయం)

అన్నా, చాలా చెప్పాల్సి వస్తుంది. మరలా మైకులో చెబితే బాధపడతారు.దయచేసి వద్దు.

(అంతరాయం)

మీ వెనకాల మిత్రుడు ఏం బెదిరిస్తున్నావా అంటే నేను బెదిరించేవాడినా అన్నాను. ఆమెనేమైనా చేయగల శక్తి, సత్తా నాకు లేదని చెప్పాను. నాకు అంత సమర్థత లేదని కూడా చెప్పాను. అంతకంటే ఏమి చెప్పాలి?

MR.SPAKER: No cross talking. Come to the point.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ః అధ్యక్షా, ఈనాడు మనం నిర్మించబోయే రాజధాని మన ఆశల సౌధమే కాకుండా రాబోయే తరాల ఆశలకు అనుగుణంగా సౌధాన్ని నిర్మించాల్సిన బాధ్యత మన మీద ఉంది. అటువంటి బాధ్యతను నిర్వర్తించేందుకు ఇవాళ ముఖ్యమంత్రి

చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలో వారికున్న అనుభవంతోబాటు రాజకీయానుభవం, అపారమైన పరిపాలనానుభవంతోబాటు వారి విజ్ఞానాన్ని ఇందుకోసం వినియోగిస్తున్నారు. ఈ రాష్ట్రంలో నిర్మించబోయే రాజధాని నిర్మాణానికి పునాది వేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇవాళ సభలో చాలా మంది మాట్లాడారు. రాజధాని అంటే కేవలం అసెంబ్లీ, సచివాలయం, రాజ్‌భవన్ కాదు. అన్ని వసతులూ కావాలని, జనజీవన స్రవంతి కలిగిన సామాజికపరమైన చైతన్యం కలిగిన రాజధాని నిర్మించాలని అనుకుంటున్నాం, ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు. అందుకోసమే ముఖ్యమంత్రిగారు తపనపడుతున్నారు. మిత్రులు చెప్పినట్లు సమైక్యాంధ్ర రాజధాని అయిన హైదరాబాద్‌లో దాదాపు 112 వరకు కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర కార్యాలయాలున్నాయి. సభ్యులు కొందరు మాట్లాడుతూ బెంగళూరులో, చెన్నైలో ఐ.టి. లేదా అని చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గాక ముందు ఈ రాష్ట్రంలో ఐ.టి. ఎంత ఉంది? వారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఐ.టి.కి సంబంధించి పునాదులు వేస్తున్నప్పుడు అప్పుడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న వ్యక్తులు చాలా విషయాలు మాట్లాడారు. హైటెక్ సిటీ, కంప్యూటర్లు కూడుపెడతాయా అని మాట్లాడారు. అదే కంప్యూటర్ విద్యనభ్యసించిన మన రాష్ట్రంలోని రైతుల పిల్లలు, సామాన్యుల పిల్లలు విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేయడం లేదా? ఆ రోజు అప్పటి ప్రతిపక్ష నాయకుల ఆలోచనా విధానం ఆ విధంగా ఉంది. కానీ భవిష్యత్తులో రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబునాయుడు గారు ఈ రాష్ట్రంలో ఐ.టి.సెక్టార్ రావాలని అప్పుడు వారు నాటిన మొక్క ఇవాళ మహావృక్షమై హైదరాబాదులో కళ్ల ముందు కనిపిస్తున్నది వాస్తవం కాదా? ఆ విషయం వారు మరచిపోయారా? ఇవాళ చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నం చేస్తున్నది కూడా అదే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిని నిర్మించాలని, నూతన రాజధాని మహోన్నత నగరంగా, ఎక్కడా లేని విధంగా ఉండాలనే విధంగా తపనతో ఉన్నారు. ఇంతకు ముందు కొందరు సభ్యులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాలా సమగ్రమైనది. ఈ బిల్లును నేను పూర్తిగా చదివాను. చాలా సమగ్రమైన బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థకు సంబంధించిన బిల్లులో ప్రతి చిన్న విషయాన్ని స్పృశించారు. రాష్ట్ర రాజధాని సమగ్రమైన అభివృద్ధి కోసం ఆ ప్రాంతంతోబాటు పరిసర ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా 100 సంవత్సరాలకు సంబంధించిన పర్స్పెక్టివ్ ప్లాన్ కావచ్చు, డెవలప్‌మెంటల్ పథకాలు కావచ్చు. వాటినన్నింటినీ రూపొందించి దానిలో విశేషమైన అధికారాలు కల్పించిన మాట వాస్తవమా, కాదా అని ఆలోచించాలి. దానిలో చాలా అంశాలు చదివాను. రకరకాల అంశాల గురించి చెప్పారు. వారు కొన్ని విషయాలు చెప్పారు. అభివృద్ధి పథకాలు, ల్యాండ్ పూలింగ్ పథకాలు దానిలో సమగ్రంగా ఉన్నాయి. వారికి కొన్ని పథకాలు కనిపిస్తున్నాయి, కొన్ని పథకాలు కనిపించకపోవడం చాలా విచిత్రం. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తున్నట్లుగా పది సంవత్సరాల దోపిడీ పాలన చేసిన నాయకుల వారసులకు దోపిడీ కనపడుతుందే తప్ప ప్రభుత్వ

గొప్పతనం గానీ, చంద్రబాబునాయుడు గారి విశాలమైన ఆలోచనా విధానం గానీ కనపడకపోవడం చాలా బాధాకరం. ఎందుకంటే రాజధాని ప్రాంత అభివృద్ధి నిధికి రూ.1,000కోట్లు స్థిరీకరణ నిధి పేరుతో ఏర్పాటుచేస్తున్నారు. దాదాపు రూ.250కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటుచేస్తున్నారు. కొందరు మిత్రులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. సీఆర్‌డీయే కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రిగారే గానీ దానిలో ప్రజాప్రతినిధులు ఎవరున్నారని అడిగారు. హైదరాబాదు మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ముఖ్యమంత్రిగారే ఉన్నారు, సభ్యులుగా ఇతర ఉన్నతాధికారులు ఉంటారు. ఇది రాజధానికి సంబంధించిన కమిటీ. ఇది ఒక మునిసిపాలిటీకో లేక ప్రత్యేక రీజియన్‌కో సంబంధించినది కాదు. ముఖ్యమంత్రి నేతృత్వంలో పనిచేసే కమిటీ. దానిలో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులున్నారా అని చూడరు. ఈ కమిటీలో ముఖ్యమంత్రితోబాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలో చాలా స్పష్టంగా రకరకాల పథకాల గురించి చెప్పారని గౌరవ ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. డెవలప్‌మెంట్ స్కీమ్స్ గానీ, ల్యాండ్ పూలింగ్, టౌన్ ప్లానింగ్‌లో సహా ప్రతి ఒక్క దానికి సంబంధించి విధివిధానాలు ఏవిధంగా ఉన్నాయో చాలా విస్పష్టంగా చెప్పినా కూడా కేవలం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా మిత్రులు రాజేంద్రనాథ్ గారు మాట్లాడుతూ చాలా విలువైన భూములు, పచ్చటి భూములు, పంటపొలాల భూములను మీరు ఏమి చేస్తున్నారని చాలా ఆవేదనతో చెప్పారు. ఒకసారి వారి నాయకుడు రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రానికి దాదాపు ఆరు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాదాపు లక్షా ఇరవై ఐదు వేల ఎకారాల భూమిని ఎవరికి పంచారు? ఆ భూమికి మార్కెట్ విలువ చూస్తే దాదాపు రూ.2,50,000కోట్లు. అంత విలువైన భూములు ఎవరికి పంచారు? ఆ భూములు ఎవరివి? నేను గత 20 సంవత్సరాలుగా మా పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఈ సభలో సభ్యునిగా ఉన్నందున నాకు బాగా గుర్తు. కాకినాడ ప్రాంతంలో పచ్చటి పంటపొలాలను ఒక సెజ్‌కు ఇస్తే ఆ సెజ్‌లో భూములు కోల్పోతున్న రైతులు ఇళ్లలో ఉన్నా మహిళలు, పిల్లలు ఎదుర్కొంటే పోలీసులను వారి ఇళ్లకు పంపించి వారి కుటుంబసభ్యులను నిర్బంధించి వారిని కదలకుండా చేసి బలవంతంగా వారిని మెడపట్టి బయటికి గెంటేసిన నేపథ్యం మరచిపోయారా అని అడుగుతున్నాను.

.....

ఇవాళ ఎవరికో దోచిపెట్టడానికి ఇవ్వడం లేదు. ఒక ప్రైవేటు ఎస్ఈజెడ్ కోసం ఇవ్వడం లేదు. భూసేకరణ అనేది ఈ రాష్ట్రం కోసం. ఈ రాష్ట్ర రాజధాని కోసం చేస్తున్న ఒక మహా యజ్ఞమనే విషయాన్ని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ల్యాండ్ పూలింగ్ స్కీములో దేనికి ఎంతెంత ఇవ్వడానికి అవకాశం ఉందో చట్టంలో చాలా చక్కగా చెప్పారు. వాళ్లు చాలా చెబుతున్నారు. సామాన్యులు ఉండాల్సిన నగరం, సామాన్యులు బతకాల్సిన నగరంగా ఉండాలి, సామాన్యులకు చోటులేదని వాళ్లు చెబుతున్నారు. 5 శాతానికి తగ్గకుండా ఎవరైతే పేదవాళ్లున్నారో వాళ్ల హౌసింగ్ ప్రోగ్రామ్ కోసం ఈ చట్టంలోనే ప్రొవిజన్ పెడితే అది వాళ్లకు కనబడటం లేదా, అది పేద వాళ్ల కోసం పెట్టింది కాదా? చంద్రబాబు నాయుడు గారి యొక్క ఆశయం కూడా ఒక్కటే. రాజధాని

అంటే వాళ్లలాగా డబ్బులు ఉన్న వాళ్లు వెళ్లగలిగేది కాదు. సామాన్యుడు కూడా వెళ్లగలిగే, ఉండగలిగే రాజధాని నిర్మాణం జరగాలని ఈ ప్రభుత్వం యొక్క సంకల్పం. దానికోసం ఈ చట్టంలో 5 శాతానికి తగ్గకుండా కచ్చితంగా సామాన్యులు, పేదవారికి ఇళ్ల నిర్మాణంకోసం చేస్తున్న ప్రయత్నం వాళ్లకు కనబడటం లేదా? మనం మామూలు గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేటప్పుడు 40 శాతం రోడ్లకు, కామన్‌స్పేస్‌కి పోతుంది. మామూలు గ్రామాల్లో ఎక్కడో వేరోచోట కాదు. గ్రామాల్లో 20 అడుగులు రోడ్డు వేసినా 40 శాతం వీటన్నింటికీ పోతుంది. ఎకరంలో మిగతా 60 సెంట్లు ఏదైతే ఉందో దానినిబట్టి తలా రెండు సెంట్లో, ఒకటిన్నర సెంట్లో ఉండేవాళ్లను బట్టి పంచుతాం. ఇది వేల ఎకరాల భూమి, ఏదో జరిగిపోతుందనే అపోహ కల్పించి దానిద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నది వైకాపా పార్టీ అని స్పష్టం చేయదలచుకున్నాను. ఎందుకంటే ఒకసారి ఆలోచన చేయండి. ఒకవేళ ఈ రాజధాని పరిధిలో పది వేల ఎకరాలు రైతులు తీసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం 45 శాతం రోడ్లకు పోతుంది. 5 శాతం పేదవాళ్ల ఇళ్ల కోసం ఇచ్చారు. అంటే 50 శాతం పోయింది. మిగతా 50 శాతంలో పదివేల ఎకరాలనుకుంటే 5000 ఎకరాలు రోడ్లకు, సోషల్ ఎమినిటీస్‌కి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి, పేదల ఇళ్ల నిర్మాణం కోసం పోతే మిగిలింది 50 శాతం. అంటే 5000 ఎకరాలు మిగిలింది. పట్టణాల్లో మనం ఎకరాలను డెవలప్ చేస్తే నాకు తెలిసీ ఒక ఎకరాకి 2500 లేదా 2400 గజాలకు మించి రాదు. ఇవాళ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన ప్యాకేజీ మనం చూస్తే రైతులెవరైతే ఉన్నారో వాళ్లకి నివాసస్థలంగా వెయ్యి గజాలు, కమర్షియల్‌గా 200 గజాలు ప్రకటించారు. మరొక రకమైన భూములకి 1,000 గజాలు, 300 గజాలు ప్రకటించారు.

ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ చూస్తే మిగతా 5000 ఎకరాల్లో 2500 ఎకరాలకు పైబడి తిరిగి రైతులకే నివాసస్థలాల రూపేణా, వాణిజ్య స్థలాల రూపేణా ప్రభుత్వం ఇస్తోంది. అంటే ప్రభుత్వానికి మిగిలేది 2500 ఎకరాలు. ఆ 2500 ఎకరాల్లో ఏదో జరిగిపోతుంది, ఏదో చేసేస్తున్నారు అని మాట్లాడుతున్నారంటే ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోమని కోరుతున్నాను.

("మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి" అని వైకాపా సభ్యులు శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు)

నేను నమ్మాను కాబట్టే ఇక్కడ మాట్లాడుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి "మంత్రి పదవి కోసం" అన్నారు)

అధ్యక్షా, మాట్లాడితేనేమో మాకు మంత్రి పదవులు రాలేదని అంటున్నారు. మంత్రి పదవులు రాకపోతేనేమి మేము ప్రజల్లో ఉండేవాళ్లం. దాని గురించి మాకు ఆలోచన లేదు. ఉన్న వాస్తవాలను చెబితే తట్టుకోలేని పరిస్థితి వాళ్లది.

MR.SPEAKER: Don't react on comments.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, నేనడుగుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "బాబు గారు విన్నారు" అన్నారు)

మీరు వింటే చాలు, జగన్మోహన్ రెడ్డి గారు వింటే చాలు. కనీసం మేము కోరేది ఒక్కటే. ఆయన మాట్లాడితే దేవుడు చూస్తాడు అంటారు. దేవుడు చూశాడు కాబట్టే మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టాడు, మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టాడు. ప్రతిపక్షంగా వాళ్లకు మంచి సూచనలిచ్చే జ్ఞానాన్ని ఇవ్వాలని నేను దేవుణ్ణి ప్రార్థిస్తాను.

(ఈ సందర్భంలో "పవన్ కల్యాణ్ కాళ్లమీద, మోడీ కాళ్లమీద పడ్డారు" అని శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు)

అధ్యక్షా, అసలు ప్రధానమంత్రిగా మోదీగారు ప్రమాణస్వీకారం చేయకముందే ఆయన కాళ్లమీద పడిన గొప్ప నాయకులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. ఏమి చేద్దాం వాళ్ల గురించి? అధ్యక్షా, ప్రధానమంత్రిగా మోదీ గారు ప్రమాణస్వీకారం కూడా చేయలేదు, సీట్లో కూడా కూర్చోలేదు. వెళ్లి ఆయన కాళ్ల మీద కూడా పడ్డారు. అటువంటి గొప్ప నాయకులు కూడా మనకు ఉన్నారు, ఏమి చేద్దాం? మా నానికి జగన్మోహన్ రెడ్డి గారి మీద కోపం ఉన్నట్లుంది.

MR.SPEAKER: Don't react to their comments. Please go ahead.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, ఏమి చేయమంటారు, కామెంట్స్ అనేది నిరంతర ప్రక్రియ అయితే ఎట్లా? నేను కోరేది అవసరమైతే ఆ ఒకళ్లిద్దరినీ బయటకి పంపించండి. ప్రశాంతంగా మాట్లాడతాను.

MR.SPEAKER: Please carry on.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, నేను ఒక్కటే కోరుతున్నాను. అసలు నాకు అర్థం కాని విషయం ఒక్కటే. వైకాపా పార్టీకి ఒక స్పష్టత ఉందా? ఒక విధానం ఉందా? ఎందుకంటే ల్యాండ్ ఎక్విజిషన్ కంటే, ల్యాండ్ పూలింగ్ అయితేనే రైతులకి లాభం జరుగుతుంది. దాని వలన రైతుకి, భూమికి ఉన్న అనుసంధానం అనేది చాలా గొప్పది కాబట్టి దానిని గుర్తించిన వ్యక్తి కాబట్టి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియని చంద్రబాబునాయుడుగారు తీసుకున్నారు. కానీ వారు ల్యాండ్ ఎక్విజిషన్ చేయమంటారా లేక ఏమిటనేది వారి మనసులో మాట చెప్పడం లేదు. ల్యాండ్ పూలింగ్‌కి వాళ్లు అనుకూలమా, లేదా ల్యాండ్ ఎక్విజిషన్

చేయమంటారా ఏదీ చెప్పడం లేదు. ఇందాక కూడా మా నాయకుడు చెప్పారు. ఇంతవరకూ ప్రతిపక్ష నాయకుడి నోటి నుంచి మీరు ఇది కాదు, ల్యాండ్ ఎక్విజిషన్ చేయండనే మాట చెప్పలేదు. "ల్యాండ్ ఎక్విజిషన్ కాదు, ల్యాండ్ పూలింగ్‌కు మేము అనుకూలం, రైతులకి మేలు జరుగుతుంది" అనే మాటా చెప్పలేదు. వారు రాజధాని గురించి అక్కడ పెట్టడానికి అనుకూలమా, వ్యతిరేకతా అనే మాట కూడా చెప్పలేదు. అన్నింటికీ మౌనం, చిరునవ్వు. జగన్మోహన్ రెడ్డి గారికి మౌనముని అని పెద్ద బిరుదు ఇస్తే బాగుంటుంది. నేను కోరేది ఒక్కటే. అధ్యక్షా, రాజధాని పరిధిలో ఉన్న పేదవాడి నుంచి గొప్పవాడి వరకూ ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేది చంద్రబాబునాయుడుగారి కోరిక. ఇందాక మంత్రి గారు మాట్లాడుతూ రాజధాని పరిధిలో ఉన్న నిరుపేదలు భుక్తి కోల్పోయి ఇబ్బందుల్లో పడతారనే ఉద్దేశంతో ఆ నిరుపేదలకి నెలకు రూ.2500 తోబాటు 365 రోజులూ పని కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇదే కాదు అక్కడ ఎవరైతే నైపుణ్యం కలిగిన వాళ్లున్నారో వారికి ఏ రంగంలో అయితే ఆసక్తి ఉంటుందో వారందరికీ స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ క్రింద ట్రైనింగ్ ఇచ్చి, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికే విధంగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం చేస్తున్నది. రాజధాని నిర్మాణంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. అలాగే అననుకూలమైన రైతులు కూడా ఉన్నారు. వారికి కూడా ఈ వేదిక నుంచి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ప్రతిపక్షం చెప్పే మాయ మాటల్లో మీరు పడవద్దు.

...

వాళ్ల ఆందోళన గురించి మీరు ఆలోచించాల్సిన అవసరం లేదు. మీ బాధలను వినడానికి మీ ఆవేదనను వినడానికి చంద్రబాబునాయుడుగారు సిద్ధంగా ఉన్నారు. మీరు ఏమి కోరుకుంటున్నారో రండి, స్పష్టంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి చెప్పండి, వారికి ఉన్న మంచి మనస్సు గురించి నాకు తెలుసు, కమిటీలో ఉన్న వాళ్లు 1,000 లేదా 1100 గజాలు ఇస్తే చాలంటే లేదూ, రైతులు భూములను కోల్పోతున్నారు, వాళ్లు ఆనందంగా ఎక్కువ మంది ముందుకొస్తున్నారు, వాళ్ల పట్ల మనం ఉదారంగా ఉండాలని 1200 గజాల నుండి 1300 గజాలను ఇచ్చే విధంగా మంచి నిర్ణయం తీసుకున్న స్వభావం వారిది. రైతులకు తొమ్మిది నెలల్లో పత్రాలను అందించే విధంగా స్పష్టంగా చట్టంలో పొందుపరచారు.

(అంతరాయం)

భూములను తీసుకోవడమే కాదు, రైతులు తమ భుక్తి కోల్పోతున్నారు, తమ భవితను కోల్పోతున్నారని, మామూలు భూములకు ఎకరానికి రూ.30 వేలు, జరీబు భూములకు ఎకరానికి రూ.50 వేల చొప్పున, పది సంవత్సరాల పాటు కౌలును చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి సంవత్సరం ఇచ్చిన దాని మీద 10 శాతం చొప్పున పెంచే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరి అది ప్రభుత్వ చరిత్రాత్మకమైన నిర్ణయం కాదా! మీరు తీసుకోండి ఈ దేశంలో ఎక్కడైనా సరే ఎవరైనా ఇటువంటి ప్యాకేజీని ప్రకటించిన ప్రభుత్వాలు

ఉన్నాయా? రైతులకు భూమిని ఇవ్వడమే కాదు, భూములను తీసుకుంటే వాళ్లకు ఉన్న ఆధారాన్ని కోల్పోతారు, వాళ్లు ఇబ్బందులు పడతారని ఎకరానికి రూ.30 వేలు ఒక రకమైన భూములకు మరో రకమైన భూములకు రూ.50 వేలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అదే విధంగా తోటలు ఉన్న రైతులకు అదనంగా మరో రూ.50 వేలు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఎవరైతే ఈ భూముల్లో ఉన్న రైతులు ఉన్నారో, వాళ్లకు సంబంధించిన రూ.1,50,000 వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మరి ఇవన్నీ వాళ్లకు కనిపించడం లేదేమో నాకు అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వ సంకల్పం ఒక్కటే, రాజధాని నిర్మాణం అనేది, భవనాలకు సంబంధించి మాత్రమే కాదు, జనజీవన స్రవంతి అక్కడ ఉండాలనేది చంద్రబాబునాయుడుగారి ఆలోచన. దానిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందాక కొందరు సభ్యులు మాట్లాడుతూ, నిరుపేదల గురించి చాలా మొసలికన్నీరు కార్చారు. ప్రభుత్వమే ముందుకు వచ్చింది. రాజధాని ప్రాంతంలో ఎవరైతే నిరుపేదలు ఉన్నారో, వారికి భద్రతను కల్పించే విషయంలో ప్రభుత్వమే ఒక సామాజిక నిధిని ఏర్పాటు చేసి, అటువంటి పేదవాళ్లకు సహాయాన్ని అందించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది.

ఈ రాజధాని అనేది ఒక ప్రజా రాజధానిగా నిర్మించాలనేది ప్రభుత్వ సంకల్పం, లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ దేశంలో ఉన్న అన్ని రాజధానులను సందర్శించడంతోబాటు, అక్కడ వాళ్లిచ్చిన ప్యాకేజీలను పరిశీలించడం జరిగింది. ఆ ప్యాకేజీలన్నింటినీ పరిశీలించిన తర్వాత ఈ దేశంలో ఎవరూ ఇవ్వని అత్యున్నతమైన ప్యాకేజీని మన రాజధాని ప్రాంతంలోని ప్రజలకు ఇవ్వాలనే ఒక నిర్ణయం ప్రభుత్వం తీసుకున్న విషయం గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు తెలుసు, కొద్ది మంది అననుకూలంగా ఉండొచ్చుగానీ, ఆ ప్రాంతంలో ఉన్న ఎక్కువ మంది రైతులు ముందుకొచ్చి, మేము రాజధాని నిర్మాణం కొరకు మా భూములను ఇస్తామనే ప్రక్రియలో ప్రభుత్వం వాళ్లను చైతన్యవంతులను చేసి, రాజధాని నిర్మాణం అనేది జరిగితే రైతుల భాగస్వామ్యంతోనే జరగాలనే ప్రక్రియతో చర్యలు తీసుకున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

ఎవరైతే రాజధాని ప్రాంతంలో ఉన్న రైతులు ఉన్నారో, వాళ్లకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ముఖ్యమంత్రి గారితో మీరు కూర్చోండి, మీకున్న ఆవేదనను, బాధలను వారికి తెలియజేయండి, కచ్చితంగా స్పందించే ముఖ్యమంత్రి ఈరోజు రాష్ట్రానికి వచ్చారు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరి మీరు ముందుకు రండి కూర్చుందాం, మాట్లాడదాం, ఉన్న అపోహలను తొలగించుకుందాం, ప్రజల భాగస్వామ్యంతో ఒక ప్రజా రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా ఒక చిన్న మాట నేను అడుగుతున్నాను. ఎందుకంటే చాలా మాటలను చెబుతున్నారు. మొన్న కూడా నేను ఆశించాను. జగన్మోహన్‌రెడ్డిగారు గానీ, ప్రతిపక్ష పార్టీల నాయకులు గానీ వారు కూడా కమిటీలను వేశారు, రైతుల దగ్గరకు వెళ్లారు, మరి వాళ్లకున్న ఆవేదన, వాళ్లకున్న బాధను సభలో చెప్పే ప్రయత్నం చేస్తారనుకున్నాను. లేదు వాళ్లకు ఈ విధంగా కాదు మీరిచ్చిన 1200 గజాలు చాలదు, 1400 గజాలను లేక 1500 గజాలను మీరు ఇవ్వండని మాట్లాడతారని నేను అనుకున్నాను. కానీ ఆ విధంగా నిర్మాణాత్మకమైన సూచనలేవీ చేయకుండా ఎంతసేపటికీ ప్రతిపక్షంగా మనం విమర్శిస్తే తప్ప మన మనుగడ సాగదనే విధంగా మాట్లాడటం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక్కటే వారిని అడుగుతున్నాను. చాలా ఇష్యూస్ ఉన్నాయి కానీ వాటి జోలికి నేను వెళ్లడంలేదు. వారు కూడా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తామని మా జిల్లాలో భూములను తీసుకున్నారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ :(మైక్ లేకుండా) తీసుకోవడం కాదు, కొనుక్కున్నారు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: అదే నేను చెబుతున్నాను. మీరు కొనుకున్నారనండి, ఏదైనా అనండి. అక్కడ ప్రాజెక్టు పెడతామని భూములను తీసుకున్నారని నేను అంటున్నాను. మీరు ఫ్యాక్టరీని పెట్టలేదు, ఇవాళ భూముల ధరలు పెరిగినాయి. ఈ మధ్య ఆ గురజాల ప్రాంతానికి నేను వెళ్లాను. ఆ ప్రాంతంలో కూడా ఈ రోజు ఎకరం ధర రూ.20 లక్షల నుండి రూ.25 లక్షల వరకు ఉంది. వారు కొంటే ఆ రోజుల్లో రెండు నుండి నాలుగు లక్షల మధ్య కొని ఉంటారు.

(అంతరాయం)

ఇవాళ అక్కడ భూముల ధరలు రూ.20 లక్షల నుండి రూ.25 లక్షల వరకు ఉండి, ఆ డబ్బులను తిరిగిస్తూ మా భూమి మాకు కావాలని ఆ రైతులు అడిగితే జగన్మోహన్‌రెడ్డిగారు తిరిగి ఇస్తారా? ఎందుకంటే మీరు ఫ్యాక్టరీ పెడతామన్నారు, ఫ్యాక్టరీని పెట్టలేదు, ఉద్యోగాలు ఇస్తామన్నారు, ఉపాధిని కల్పిస్తామని చెప్పారు, ఏదీ చేయలేదు. అటువంటి పరిస్థితుల్లో, మీరు మీ భూముల విషయంలో రైతులు ఆందోళన చేస్తే వాళ్లను *** కొట్టించే సంస్కారం మీది.

(అంతరాయం)

మీరు చాలా ఉదార స్వభావం ఉన్న వ్యక్తులుగా చాలా నీతులు చెబుతున్నారు. నేను ఒక్కటే తెలియజేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి : (మైకు లేకుండా) బిల్లులో లేని విషయాల పైన డిస్కషన్‌కి ఎట్లా అనుమతిస్తారు సార్? మాకు రాజధాని పైన చర్చ కావాలి సార్.

(అంతరాయం)

MR. SPEAKER: Srikanth Reddy garu. please listen when they are talking about Krishna District, you must be prepared to listen to the ruling party also. You have created the deviations. Please దయచేసి కూర్చోండి. ఇది ముఖ్యమైన బిల్లు మీరు పార్టిసిపేట్ చేసి మాట్లాడండి. అవకాశం ఇస్తున్నాను కదా మాట్లాడండి. దయచేసి కూర్చోండి. నరేంద్ర గారూ..

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, వీరు చాలా ఉదారస్వభావమున్న వ్యక్తులుగా చాలా నీతులు చెబుతున్నారు. నేనొకటే తెలియజేస్తున్నాను. ఇవాళ ఈ ప్రభుత్వం కోరుకుంటున్నదొకటే. రైతులెవరైతే ఉన్నారో, రైతుల భాగస్వామ్యంతో..............

(ప్రతిపక్ష పార్టీ సభ్యులైన సర్వశ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిచే సభకు అంతరాయం)

MR SPEAKER: Please listen Srikanth Reddy garu....... కృష్ణా జిల్లా గురించి గానీ, అత్తగారింటి గురించి గానీ మాట్లాడేటప్పుడు, you must be prepared to listen. You must be prepared to the listen to the ruling party also.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి : సార్, డివియేషన్ కోసం మేమొస్తే మీరు మమ్మల్ని అలౌ చేయరు. ఇది చాలా అన్యాయం సార్.

MR SPEAKER: Please sit down Srikanth Reddy garu. You have created deviation. Important Bill is there. కాబట్టి మీరు డిబేట్‌లో పాల్గొనండి. సలహాలు, సూచనలివ్వండి. మీకు అవకాశం ఇస్తున్నాను కదా! దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఇందాక మీరు మాట్లాడుతున్నప్పుడు నేను విన్నాను. ఇప్పుడు వాళ్లు మాట్లాడుతున్నారు. సి.ఆర్.డి.ఏ. బిల్లుకు అత్తగారింటికి ఏమి సంబంధం శ్రీకాంత్ రెడ్డి గారూ. దయచేసి కూర్చోండి.

శ్రీ కోడాలి వెంకటేశ్వరరావు (నాని) (గుడివాడ): అధ్యక్షా..............

మిస్టర్ స్పీకర్: నానీ గారూ, మీరు మాట్లాడేటప్పుడు కొంచెం రెస్పాన్సిబుల్‌గా మాట్లాడండి, దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, కొడాలి వెంకటేశ్వరరావు (నాని), ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు పోడియం వద్ద నిల్చొని శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారి ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు)

(సభకు అంతరాయం)

Please go back to your seats. Certainly, We will confine to the subject. Let the discussion continue. రామకృష్ణారెడ్డి గారు మీరు కూడా మాట్లాడాల్సి ఉంది. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. తప్పకుండా మీకు మాట్లాడే అవకాశం కల్పిస్తాను. Don't miss the opportunity. Certainly, I will protect your rights. It 's my job to complete the agenda successfully. Please go back to your seats. Please cooperate. నరేంద్రకుమార్ గారూ, మీరు కంటిన్యూ చేసి త్వరగా కంక్లూడ్ చేయండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి వెనుదిరిగారు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, నేను ఎందుకు చెప్పానంటే, రైతుల గురించి చాలా కన్నీళ్లు కార్చారు. మొసలి కన్నీరు కార్చారు. రైతుల పట్ల మాట్లాడే మాటల్లో మీకు నిజంగానే చిత్తశుద్ధి ఉంటే మీ దగ్గర్నుంచే చర్చ మొదలవ్వాలి కదా! అందుకోసమే నేను అడుగుతున్నదేమిటంటే, మీరు మీ ప్రాజెక్టుకు, మీ ఫ్యాక్టరీకి సేకరించిన భూముల్ని తిరిగి ఇవ్వమని రైతులు అడుగుతున్నారు. మా భూముల్ని మాకు తిరిగి అప్పగించండి. అవసరమైతే చెల్లించిన డబ్బును వాపసు ఇస్తామని రైతులు చెబుతున్నారు. ఇవాళ అక్కడ మార్కెట్ రేటు ఎకరం భూమి రూ.20 నుంచి రూ.25లక్షలు అయింది. దయచేసి మీరు ప్రభుత్వానికి నూతన రాజధాని నిర్మాణంలో ఆదర్శంగా నిలవండని నేను ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఆదర్శంగా నిలవండి. మీరు చెప్పిన మాటల్లో నిజాయతీ ఉందనే విషయాన్ని నిరూపించుకోమని చెబుతున్నాను. అంతకంటే నేను వేరే ఏమి కోరుకోవడం లేదు.

అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. కేవలం రెండు, మూడు అంశాల పైన ప్రతిపక్షాన్ని వివరణ ఇవ్వవల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు చాలా అపోహలు కల్గించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో భయాందోళనలు కల్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ ప్రజలకు ఈ సభద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లు మాయమాటలు చెబితే మీరు మోసపోకండని ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు, ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, అధికారం కోసం సమాధుల మీద నడిచే సంస్కృతి వాళ్లది. కానీ, మేం ప్రజల విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని, పేదవాళ్ల పేదరికాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన రాజధాని నిర్మాణం విషయంలో ముందుకు పోవడం జరుగుతోంది. రాజధాని ప్రాంతమనేది పూర్తి స్థాయిలో ఒక జనజీవన స్రవంతిగా, ఒక గొప్ప సామాజిక నగరంగా విలసిల్లాలని మేం కోరుకుంటున్నాం. ఇవాళ అందుకే రాజధాని పరిధిలోనే అన్నింటిని సమకూర్చుకోవాల్సిన అవసరముంది. ఇందాక మంత్రి గారు చెప్పారు. మనకున్న 25,000 లేదా 30,000 ఎకరాల భూమిలో 6,000 ఎకరాల్లో మాత్రమే మూడు పంటలు పండే పరిస్థితి ఉంది. మిగతా భూమంతా కూడా మెట్ట భూమే. ఆ 30,000 ఎకరాల్లో ప్రభుత్వ భూములు కూడా ఉన్నాయి. ప్రభుత్వ భూములతో కలిపి ఆ ప్రాంతంలో 34,000 ఎకరాల భూమి నూతన రాజధాని నిర్మాణానికి గాను అందుబాటులో ఉంది. ప్రభుత్వ భూమిని కూడా రాజధాని నిర్మాణానికి గాను ప్రభుత్వం వినియోగించుకుంటుంది. వివిధ కార్యక్రమాలను చేయడానికి గాను ప్రభుత్వ భూములు ఏ మేరకు అందుబాటులో ఉన్నాయి, ఎక్కడ ఆ భూములున్నాయనే వివరాలను, సమాచారాన్ని కూడా ప్రభుత్వం సేకరించింది. కాబట్టి కచ్చితంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ భూమిని కూడా రాజధాని నిర్మాణానికి అవసరమైతే ఉపయోగించుకుంటుది. రాజధాని నగర నిర్మాణమే కాదు, రాజధాని పరిసర ప్రాంత అభివృద్ధిని కూడా ఈ ప్రభుత్వం కోరుకుంటోంది. రాజధాని పరిసర అభివృద్ధి కోసమే ఇవాళ సభలో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాధికారిక సంస్థ బిల్లు అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఈ సందర్భంగా మనం గుర్తుపెట్టుకోవాల్సిన అంశం మరొకటుంది. గతంలో మనం హైదరాబాద్ నందు ఒక విమానాశ్రయాన్ని ఏర్పాటుచేసుకుంటే, తద్వారా హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ఐదు జిల్లాలు అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా, నల్గొండ, రంగారెడ్డి, మెదక్ వంటి జిల్లాలు అభివృద్ధి చెందాయి. మెదక్ జిల్లాకు గానీ, నల్గొండ జిల్లాకు గానీ ఒక ప్రాజెక్టు వస్తే ఏ విధంగా అక్కడ ఉన్న భూముల ధరలు, విలువ పెరిగిందనే విషయం మనకందరికీ తెలిసిందే.

అధ్యక్షా, ఆనాడు ఏర్పాటైన హైటెక్ సిటీని మీరు విమర్శించవచ్చు. కానీ ఆ హైటెక్ సిటీ నిర్మాణం వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి ఏ విధంగా జరిగిందనే విషయాన్ని కూడా గమనించండి. ఇవాళ ఈ ప్రభుత్వం కోరుకుంటున్నదొకటే. రాజధాని అభివృద్ధి మాత్రమే ప్రధానం కాదు, చంద్రబాబునాయుడుగారు గా విజన్‌ను ఈ సభలోనే ఆవిష్కరించారు. పదమూడు జిల్లాల్లో ఏ విధంగా వనరులు అందుబాటులో ఉన్నాయి, మానవ వనరులు ఏ విధంగా ఉన్నాయి, ప్రతి ఒక్క వనరును వినియోగించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని పదమూడు జిల్లాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ విధానమనే విషయాన్ని ఈ సభలోనే స్పష్టం చేసిన విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, అభివృద్ధి అంటే రాత్రికి రాత్రే జరిగేది కాదు. దానికి నిరంతర శ్రమ, తపన కావాలి. ఆ తపనతోనే ఈనాడు ప్రభుత్వం పనిచేస్తోందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నేను తెలియజేస్తున్నాను. ఇంకో విషయాన్ని మిత్రులు ప్రస్తావించారు. వేలాది మందిని అక్కడ నుంచి తరలిస్తారనే ఒక అపోహను ప్రజల్లో కల్గిస్తున్నారు. కానీ, రాజధాని పరిధిలోని గ్రామాలను తరలించే పరిస్థితి ఎప్పటికీ కలుగదు. అక్కడి ప్రజలు అక్కడే నివాసముంటారు. మిగతా అందుబాటులో ఉన్న భూమిని ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదైతే మిగులు భూమి ఉందో, ఆ భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని ఆ చుట్టుప్రక్కల గ్రామాలను, ఆ పరిధిలోని గ్రామాలను కూడా అభివృద్ధి చేసే ప్రక్రియలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను.

**(గౌరవ ఉప సభాపతి గారు గౌరవ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

అధ్యక్షా, నేను ప్రతిపక్షపార్టీకి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో రేపు మనం ఉండొచ్చు, లేకపోవచ్చు. ఎంతకాలం మనం ఈ సభలో సభ్యులుగా ఉంటామో తెలియదు. ఎంతకాలం మనం బతుకుతామో తెలియదు. కానీ, మనం ఉన్నా, లేకపోయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరకాలంగా వర్థిల్లాలని మనం కోరుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జనజీవన స్రవంతితో చైతన్యవంతం కావాలని మనం కోరుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని మనం కోరుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఒక చిన్న సింగపూర్ దేశంగానో, జపాన్ దేశంగానో అభివృద్ధి చెందాలని కోరుకోవడం తప్పా? మనతో పోల్చుకుంటే ఆయా దేశాలెంత? మనకున్న భూభాగంలో వారికున్న భూభాగమెంత? మన జనాభాలో వారి జనాభా ఎంత? మనకున్న యువతలో వారికున్న యువతెంత? మన దగ్గర కూడా వనరులున్నాయి. అపారమైన భూభాగముంది, వనరులున్నాయి. మన దగ్గర యువత ఉంది. విద్యాధికులున్నారు. వాళ్లందరినీ కూడా ఉపయోగించుకుని ఆయా దేశాలకు ధీటుగా మన రాష్ట్రాన్ని, మన నగరాన్ని తయారుచేయాలనే సంకల్పం తప్పా?

MR DEPUTY SPEAKER: Please conclude Narendra Kumar garu.....

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, కచ్చితంగా ఇక్కడున్న మనమంతా కూడా అభివృద్ధినే కోరుకుంటాం. మన కుటుంబం బాగుండాలని, మనం ఉన్నా, లేకున్నా మన కుటుంబం సంతోషంతో జీవించాలని మనమంతా ఆకాంక్షిస్తాం. ఆ కోవలో వేల, లక్షల కోట్ల రూపాయాలు సంపాదించడానికి మనం ఆరాటపడతాం. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నూతన రాష్ట్రానికి ఆదాయ వనరులు పెరగాలి, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకుపోతున్న నేపథ్యాన్ని కూడా మీరు గుర్తుంచుకోవాలని నేను గౌరవ ప్రతిపక్షనాయకులను కోరుతున్నాను. దయచేసి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. భావి తరాలకు సంబంధించినది ఇది. అవిభక్త రాష్ట్రాన్ని చీల్చిన వాళ్లుగా, చీలికలో భాగస్వామ్యులుగా ఉన్న

వాళ్లుగా చరిత్రలో మిగిలిపోయారు. ఆర్టికల్ 3 ను తెరమీదకు తెచ్చి ఈ రాష్ట్రాన్ని రాష్ట్రంతో సంబంధం లేకుండా విడదీయొచ్చని చెప్పిన మీరు నిలబడాలి.

అధ్యక్షా, ఎంత దురదృష్టమంటే, జగన్మోహన్ రెడ్డి గారు చట్టం గురించి, ఆర్టికల్ గురించి చాలా విషయాలు చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం కల్గింది.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి: అధ్యక్షా, వారు సి.ఆర్.డి.ఏ. బిల్లుగురించి మాట్లాడుతున్నారా లేక రాష్ట్ర విభజన గురించి మాట్లాడుతున్నారా?

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: అధ్యక్షా, సభలో సి.ఆర్.డి.ఏ. బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో వెనుక ఫైనాన్షియల్ మెమొరాండం ఉంది. ఈ బిల్లులో ఫైనాన్షియల్ మెమొరాండం ఉంది. అదే రాష్ట్ర విభజన బిల్లు ఆనాడు అసెంబ్లీ ముందుకు వస్తే, ఫైనాన్షియల్ మెమొరాండం లేదు. ఆరోజున మేం నిలదీశాం. ఫైనాన్షియల్ మెమొరాండం లేకుండా బిల్లును ఏ విధంగా సభలో ప్రవేశపెడతారని మేం అడిగాం. ఆనాడు ప్రభుత్వం చెప్పినదేమిటంటే, ఇది లోక్‌సభకు సంబంధించిన అంశమని, లోక్‌సభలో పెట్టాలి గానీ ఈ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాల్సిన అవసరం లేదని చెప్పిన మాట వాస్తవం కాదా? మనం ఆ విషయాన్ని మర్చిపోయామా? నేను ఒక విషయాన్ని అడుగుతున్నాను. దయచేసి ఇప్పటికైనా మీరు గమనించండని నేను ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు మొదటి రోజున చెప్పారు. మేం నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తామని వారు చెప్పడం జరిగింది. ఇవాళ అంతా అయిపోయింది. వారికి ఒకటే ఆలోచన ఉంది. ఎంతసేపటికి ఈ కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా కొనసాగితే ఇవాళ చంద్రబాబు నాయుడు గారికి, తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆ మంచి పేరు రాకూడదనే దృక్పథంతో ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ విద్వేషాలు రెచ్చగొట్టడమో, విభేదాలు సృష్టించమే ఒక ప్రక్రియగా చేసే ప్రయత్నం మంచిది కాదనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. దయచేసి నేను వారిని ఒకటే కోరుతున్నాను. చేతనైతే ఒక మంచి మాట చెప్పండి. ఒక మంచి సహాయం చేయండి గానీ ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు భంగం కల్గే విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన రాజధాని నిర్మాణానికి విఘ్నం కలిగే విధంగా దయచేసి ప్రయత్నం చేయొద్దని రెండు చేతులు జోడించి వారిని వేడుకుంటున్నాను.

అధ్యక్షా, ఇవాళ నేను వారిని ఒకటే కోరుతున్నాను. రైతులు ఎవరైతే వ్యతిరేకించే వాళ్లున్నారో, వాళ్లను మీరు తీసుకురండి. డెలిగేషన్‌ను లీడ్ చేయండి. వ్యతిరేకించే రైతులను ముందుకు తీసుకువచ్చి గౌరవ ముఖ్యమంత్రి గారి వద్ద కూర్చోబెట్టండి. వాళ్లకేమి కావాలో చెప్పించండి. అందుకు మేం సహకరిస్తాం. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఉదారంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదారంగా ఉండి రైతులకు అదనంగా మేలు

చేయాలనే సంకల్పంతో ఉంటే ప్రతిపక్ష పాత్ర పోషించకుండా, ప్రతిపక్షంగా ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు సాగనివ్వకుండా చేయాలని నిరంతరం ఆలోచించే విధానం మంచిది కాదనే విషయాన్ని నేను సభా ద్వారా ప్రతిపక్షం దృష్టికి తీసుకువస్తున్నాను. రైతుల భాగస్వామ్యంతో నూతన రాజధాని నిర్మాణం జరగాలి. ఒక సామాజిక రాజధాని నిర్మాణం కావాలి. నిరుపేదల రాజధాని నిర్మాణం కావాలి. ఎవరైతే రైతులున్నారో రైతుల ఆవేదనను, రైతుల భాగస్వామ్యాన్ని ఇవాళ ప్రభుత్వం కోరుకుంటుంది. ఆ దిశలో భాగంగా చాలా మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. మిగతా రైతులను కూడా మేం సమీకరిస్తాం. ప్రతి ఒక రైతు భాగస్వామ్యంతోనే ఈ రాజధాని నిర్మాణాన్ని మేం తయారుచేస్తామనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దయచేసి మీకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, రాజధాని నగర నిర్మాణాన్ని ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుగానో, ఒక ఇండస్ట్రియల్ ప్రాజెక్టు గానో మీరు చూడొద్దు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల స్వప్న సౌధం. ఈ స్వప్న సౌధ నిర్మాణానికి దయచేసి ప్రతిపక్షం సహకరించాలని కోరుకుంటూ మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రామకృష్ణారెడ్డి గారు..

శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి (మంగళగిరి)ః అధ్యక్షా, రాజధాని నిర్మాణం అనేది ఆంధ్రప్రదేశ్ భావి తరాలకు చారిత్రాత్మక ఘట్టంగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరినీ రెండు భాగాలుగా విభజించి చూసినట్లైతే, చంద్రబాబుగారి బినామీలు, దళారీలు స్థానికంగా మకాం వేసి అక్కడ రైతులను భయభ్రాంతుల్ని చేస్తున్నారు. భూముల్ని తీసుకున్న వారు, సింగపూర్ వారు, చంద్రబాబుగారు ముగ్గురూ హాయిగా నిద్రిస్తున్నారు. ఈరోజు మరొకవైపు చూస్తే , రైతులు, రైతు కూలీలు, సామాన్య కూలీలు అందరూ తరతరాలుగా భూముల్ని సాగు చేసుకుంటూ సంవత్సరానికి మూడు పంటలు పండించుకుంటున్నారు. అటువంటి వారు ఈరోజు కంటిమీద నిదుర లేకుండా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎందుకంటే గతంలో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం రాజధాని విషయంలో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీలో సభ్యులు అందరూ కూడా పచ్చచొక్కాలు వేసుకున్న వారే. రాజకీయంగా కానివ్వండి, మేధావులు కానీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ జడ్జిలు కానీ లేకుండా అ కమిటీని పచ్చచొక్కాలకే పరిమితం అయ్యేటట్లుగా వేసుకున్నారు.

ఆ కమిటీ ఆ ప్రాంతం మొత్తాన్ని ఒక సారి కూడా తిరిగిన దాఖలాలు లేవు. ఎందుకు ఈ విషయాన్ని చెప్పాల్సి వస్తుందంటే 23 జిల్లాలతో కూడిన రాజధాని హైదరాబాద్ కేవలం 220కిమి. ల పరిధితో ఉండగా ఈరోజు కేవలం 13 జిల్లాలతో కూడిన రాష్ట్రానికి లక్ష ఎకరాల రాజధాని అవసరమా అని ప్రతి ఒక్క రైతు మనసులో ఆవేదన కలుగుతోంది. అక్కడున్న పొలాలు సంవత్సరానికి మూడు పంటలు పండుతూ, లక్ష నుండి లక్షన్నర రూపాయల వరకు

కౌలు రూపేణా వార్షికాదాయం పొందుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రైతు కూలీలు రూ.200 నుండి రూ.500 వరకు సంపాదించుకొని గడుపుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో లక్ష ఎకరాల భూమి రాజధాని నిర్మాణానికి అవసరమా అని ప్రతి రైతు, రైతుకూలీల మనసుల్లో ఆవేదన కలుగుతోంది.

ఆ ప్రాంతంలో వివిధ రకరకాల ఆకుకూరలు, కూరగాయలు, వాణిజ్యపంటలు పండుతున్నాయి. గతంలో గౌరవ సభ్యులు మాట్లాడుతూ, రైతులు తమ భూములిచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని చెప్పారు. వాస్తవంగా చెప్పాలంటే అక్కడ రైతులు ఎవరూ తమ భూములు వదులుకునేందుకు సిద్ధంగా లేరు. అందరూ సశ్యశ్యామలమైన పంటలు పండించుకుంటూ, గతంలోనే ఎకరం భూమి ధర రూ.2 నుండి 3 కోట్ల రూపాయల ధర పలుకుతోంది. అటువంటి భూముల్లో చంద్రబాబునాయుడుగారు సింగపూర్ వారిని తీసుకువచ్చి భూములు ఇచ్చిన రైతులకు తిరిగి 100గజాల భూమి ఇస్తాం, 200 గజాల భూమి, ఒకచోట 1000 గజాల భూమి మరోచోట ఇస్తామని చెబుతున్నారు.

వీటన్నింటికి కూడా అక్కడున్న రైతులు, రైతు కూలీలు చాలా వ్యతిరేకంగా ఉన్నారు. ఇది వాస్తవం. లక్ష ఎకరాల భూమి, రాజధాని నిర్మాణానికి అవసరమా అని అడుగుతున్నాను. గత మూడు నాలుగు నెలల కాలంలో ఎంతో మంది నిపుణులు ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది, ఎంతో మంది చెప్పారు, ఈ రాష్ట్రానికి 10 నుండి 15 వేల ఎకరాల భూమి చాలు అంతకు మించిన భూమిని సేకరించినట్లైతే, అది కేవలం ఈ ప్రభుత్వం దోపిడీ కొరకు రాజధాని నిర్మాణం చేపడుతుంది తప్ప చిత్తశుద్ధితో రాజధాని నిర్మాణం చేపట్టడం లేదని ప్రతి నిపుణుల కమిటీ చెబుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో కేవలం మా మంగళగిరి నియోజక వర్గంలోనే 15వేల ఎకరాలనుండి 20వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అక్కడ ఎటువంటి నిర్మాణ ప్రయత్నాలు చేపట్టకుండా సింగపూర్ వారిని తీసుకువచ్చి వారితో మేము లక్ష ఎకరాల భూమిని సేకరించబోతున్నాం అని చెబుతూ ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేయడం ఏ మాత్రం సమంజసం కాదని చెబుతున్నాను.

చంద్రబాబు నాయుడు గారు మరియు ఇతర గౌరవ సభ్యులందరు మాట్లాడుతూ రైతులు మా దగ్గరకు వచ్చారు, వారితో సంప్రదింపులు జరిపామని చెప్పారు. కేవలం తాడికొండ నియోజకవర్గం నుండి మాత్రమే అది కూడా నాలుగంటే నాలుగు బస్సుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, కొద్దిమంది అనుకూలంగా ఉన్న రైతులను తీసుకువెళ్లారు తప్ప, నిజమైన రైతులను, మంగళగిరి ప్రాంత రైతులను, ఎవరైతే జరీబు భూముల్లో పంటలు పండించుకుంటున్నారో వారెవరినీ తీసుకువెళ్లిన దాఖలాలు లేవు.

చంద్రబాబునాయుడుగారికి ఏ మాత్రం రాజధాని ప్రాంతంపై చిత్తశుద్ధి ఉండినట్లైతే ఇటీవలే విజయవాడ వచ్చిన సందర్భంలో విజయవాడకు కేవలం 10-15 కిమీ.ల దూరంలో ఉన్న ఈ ప్రాంతాన్ని సందర్శించనే లేదు. ఎందుకంటే ఎక్కడ రైతులు అసంతృప్తిని వెళ్లగక్కుతారో, ఎక్కడ రైతు కూలీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడతారో అని భయభ్రాంతులకు గురై చంద్రబాబునాయుడుగారు హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. సింగపూర్ కమిటీతో ఎంఓయూ కుదుర్చుకున్నారు. సింగపూర్ కమిటీ రాజధాని ప్రాంతాన్ని సందర్శించేందుకు వస్తుందని ప్రభుత్వం ప్రకటన చేశారు. ముందు రోడ్డు మార్గాన వచ్చి ఆయా ప్రాంతాలన్నీ పరిశీలిస్తామని చెప్పి, ప్రభుత్వం తరువాత ప్రజల్లో, రైతుల్లో, రైతు కూలీల్లో ఉన్నటువంటి వ్యతిరేకతను, ఆందోళనను గమనించి దానిని కేవలం ఏరియల్ సర్వేకు మాత్రమే పరిమితం చేసి దొడ్డిదారిన సింగపూర్ వారిని పంపించిన ఘనత చంద్రబాబునాయుడు గారిదని చెప్పక తప్పదు. అంతే కాదు చాలామంది రైతులు మా పొలాన్ని ఇవ్వమని చెప్పారు. మాకు కోర్టులు ఉన్నాయి, కోర్టుల ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం మాకు ఉందని చెప్పారు. ఆ సందర్భంలో చంద్రబాబునాయుడుగారికి రాజధాని మీద చిత్తశుద్ధి ఉన్నట్లైతే కచ్చితంగా అక్కడి వారితో కోర్టుకు వెళ్లండి, న్యాయం తెచ్చుకోమని చెప్పి ఉండేవారే. అలా వారు చెప్పకుండా పి.డి. యాక్ట్ అమలుసి ఎర్రచందనం దొంగలతో రైతులను పోల్చారు. దానిని మేము ఖండిస్తున్నాం.

...

అంతేకాదు, ఆనాడు విభజన చట్టంలో ఆరు నెలల కాలంలో ఒక కమిటీని నియమిస్తామని, ఆ కమిటీ రాజధాని ఏరియాను గుర్తిస్తుందని కేంద్రప్రభుత్వం స్పష్టంగా చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగానే శివరామకృష్ణన్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఆ కమిటీ కూడా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలను సందర్శించి, మూడు పంటలు పండే ప్రాంతం ఇది. ఈ ప్రాంతంలో మాత్రం రాజధానిని నిర్మించొద్దు. పక్కనే ఉన్న మంగళగిరి ఏరియాలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అప్‌ల్యాండ్స్‌లో రాజధానిని ఏర్పాటుచేసుకోండి అని ఆ కమిటీ ఇచ్చిన నివేదికను ఏమాత్రం బట్టబయలు చేయని సంఘటనను కూడా చూశాం. ఇవాళ ప్రజలందరిలో ఒక సంశయం ఉంది. చంద్రబాబునాయుడుగారు కేవలం వాస్తుని నమ్ముకొనే ఆ ప్రాంతాన్ని ఎన్నుకున్నారు తప్ప రాజధాని నిర్మాణం మీద చిత్తశుద్ధి లేకుండా అలాంటి నిర్ణయం తీసుకున్నారని చాలా సుస్పష్టంగా ప్రజలందరూ అనుకొంటున్న మాట వాస్తవం. గతంలో చాలామంది సభ్యులు మాట్లాడారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎ. రామకృష్ణారెడ్డి ః ఒక్క నిమిషం అధ్యక్షా. నేను స్థానిక ప్రజాప్రతినిధిని. ప్రజల గోడు నాకు చెప్పుకొంటున్నారు. ఆ విషయాలను తమరికి చెబుతాను దయచేసి వినండి. ఇంకో ముఖ్యమైన విషయం. ఆ ప్రాంతంలో ఉన్న గ్రామపంచాయతీలలో, మండలాలలో

ఉన్నవారందరూ కూడా మావి సారవంతమైన భూములని, మేం ఇవ్వం అని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తే, వాళ్ల నిర్ణయాల్ని కన్సిడర్ చేయకుండా కమిటీ గాని, ప్రభుత్వం గాని ఈరోజున ఆ గ్రామ పంచాయతీలను, మండలాలను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

ఇక్కడ ఇంకో విషయం. ఈ బిల్లుని ఒకసారి పరిశీలించినట్లయితే, భూమిని అమ్ముకొని కాదు భూమిని నమ్ముకొని బతుకుతున్నాం అన్న రైతుల దగ్గర, రైతు కూలీల దగ్గర, కౌలు రైతుల దగ్గర, రేపు పొద్దున్న బలవంతంగా భూమిని లాక్కొని, తర్వాత తిరిగి వారినుంచే యూజర్ చార్జీలు వసూలు చేస్తామని చెప్పడం చాలా దారుణమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాదు, 2013లో ల్యాండ్ అక్విజిషన్ యాక్టులో చాలా స్పష్టంగా చెప్పినప్పుడు ల్యాండ్ పూలింగ్ ఎందుకని అడుగుతున్నాను. ల్యాండ్ పూలింగ్ తర్వాత కూడా రకరకాలుగా, రోజుకొక మాట మారుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న దాంట్లో ఏమాత్రం సందేహం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆ ప్రాంతానికి రోజుకొక ఎంపీ, రోజుకొక మంత్రి, రోజుకొక ఎమ్మెల్యే వస్తారు. ప్రతి ఒక్కరూ తమకిష్టమొచ్చిన స్టేట్‌మెంట్లను చెబుతూ ప్రజలందరికీ నిద్రాహారాలు లేకుండా చేస్తున్నారు.

అంతేకాదు, భూములు ఇవ్వకపోతే బలవంతంగానైనా సరే మేం సేకరిస్తామని ఈరోజున చెబుతున్నారు. ఒకవైపు మనకు టెక్నాలజీ లేదు, సింగపూర్‌లో మాత్రమే మంచి టెక్నాలజీ ఉందని చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు. సింగపూర్ నుంచి టెక్నాలజీను తెచ్చుకుందాం అనే ఉద్దేశంతో మాట్లాడుతున్నారు. మరొకవైపు భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోది ఇప్పటికే ఎన్నో దేశాలు తిరిగి చెబుతున్నారు. Made in India, Make in India అని ఒకవైపు స్పష్టంగా చెబుతూ ఉంటే శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అవి విన్నారో లేదో కాని, భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో అటువంటి నిపుణులు లేరన్నట్టుగా ఈ మొత్తాన్ని తీసుకెళ్లి, సింగపూర్ వారికి అప్పజెపుతూ Made in Singapore అన్న ధోరణిలో ఈ ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. వీటన్నిటినీ తమరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. ఆ ప్రాంతంలో రాజధాని నిర్మాణానికి మేం వ్యతిరేకం కాదు. లోప భూయిష్టంగా ఉన్న ఈ బిల్లును మాత్రం సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రతిపక్షాలను, మేధావుల్ని, రైతు నాయకుల్ని, అందర్నీ కలిపి ఒక కమిటీగా వేసి ఈ బిల్లు మొత్తాన్ని కూలంకుషంగా చర్చించిన తర్వాత మాత్రమే ఈ బిల్లుని పాస్ చేయవలసిందిగా తమరిద్వారా కోరుతున్నాను.

మరొక విషయం అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారికి ఫలానా ప్రాంతంలో రాజధానిని పెట్టడం ఇష్టంలేదని ఇందాక కొంతమంది సభ్యులు మాట్లాడటం జరిగింది. రాజధాని నిర్మాణం అన్నది

ప్రభుత్వం చేతుల్లో ఉంది, ఆ నిర్ణయం మీరు తీసుకోండి అని గత అసెంబ్లీ సమావేశాలలోనే మా జగన్మోహన్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించినప్పుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు దానికి అనుకూలంగా వ్యవహరించి ఈరోజున నష్టాల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టివేసే విధంగా కాకుండా అందరం కూలంకుషంగా చర్చించి, అవసరమైతే ఓటింగ్‌కు వెళ్లి నిర్ణయం తీసుకుందాం అంటే, ఉత్తరాంధ్రకు చెందిన టిడిపి సభ్యులు, రాయలసీమకు చెందిన టిడిపి సభ్యులు ఎక్కడ వ్యతిరేకంగా ఓటు వేస్తారనే భయంతో ఆ రోజున జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని చంద్రబాబునాయుడుగారు పక్కకు తోసివేసి, ఈ రోజున జగన్మోహన్‌రెడ్డిగారు కానివ్వండి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కానివ్వండి ఈ నిర్ణయానికి వ్యతిరేకం అని చెప్పడం దారుణం అని ఈ సందర్భంగా తెలియజేసుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః రామకృష్ణారెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి : అంతేకాదు అధ్యక్షా, మా ప్రాంతంలో మంగళగిరి మండలం, మంగళగిరి మునిసిపాలిటీలోనే కేవలం 10,000 ఎకరాలు, తాడేపల్లి మండలంలో 4,000 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. ఇకపోతే తాడేపల్లి మునిసిపాలిటీలోనే 1100 ఎకరాలు, దుగ్గిరాల మండలంలో సుమారు 4,000 ఎకరాలున్నాయి. ఇక్కడే ఇన్నివేల ఎకరాలు అప్‌ల్యాండ్స్ ఉన్నా, తరతరాలుగా భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతులు, రైతు కూలీలు, కౌలుదారుల పొట్ట కొడుతూ వాళ్లని కన్నీరుకు గురిచేస్తున్నారు. కాబట్టి, ఈ నిర్ణయం మంచి నిర్ణయం కాదని, ప్రభుత్వ భూములలోనే రాజధానిని ఏర్పాటు చేయాలని మేము కోరుతున్నాము.

అధ్యక్షా, మరొక్క విషయం. లక్ష ఎకరాల నిర్ణయం అన్నది కేవలం సింగపూర్ వారికి దోచిపెట్టడానికి చంద్రబాబుగారు చేసిన కుట్ర అని మేమందరం అనుకొంటే, దీంట్లో భాగంగా పచ్చని పొలాల్లో పంట పండే ప్రాంతాన్ని సింగపూర్ వారికి, సింగపూర్ డాలర్ చంద్రబాబుగారికి అన్నవిధంగా ఈనాడు చంద్రబాబునాయుడుగారు ప్రవర్తిస్తున్నారు. కాబట్టి లోపభూయిష్టమైన ఈ బిల్లును సరిచేసి, ఇప్పటికైనా అన్ని పక్షాల, అన్ని రాజకీయవర్గాల, న్యాయకోవిదుల నిర్ణయాలన్నిటిని కలిపి కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకోమని ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేసుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః శ్రావణ్‌కుమార్ గారు.

శ్రీ టి. శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, రాజధానికి సబంధించిన సిఆర్‌డిఏ బిల్లుపైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ బిల్లును కూలంకషంగా చదవినట్లయితే ఇందులో 14 చాప్టర్లు, 152 సెక్షన్లు, 5 షెడ్యూళ్లు ఉన్నాయి. ఒక్కొక్క షెడ్యూల్‌లో కూడా ఏయే కార్యక్రమాలు, అథారిటీ ఎంతమేరకుంది, అథారిటీకి ఎంత పవర్ ఉంది, దానికి ఆర్థికపరమైన వెసులుబాటు ఎంతవరకు ఇచ్చారు, అసెట్స్, లయబిలిటీస్, Function of the Employees ఇతరత్రా అంశాలన్నిటినీ బిల్లులో పొందుపరచడం జరిగింది. ఇవి కాకుండా చాలా ముఖ్యమైన అంశం ఏమంటే ఎక్కడెక్కడ భూములను సమీకరించాలి అనేది చాప్టర్-9 లో, సెక్షన్ 52-60 వరకు ఇవ్వడం జరిగింది. అలాగే డెవలప్‌మెంటల్ స్కీమ్స్ గురించి కూడా చాప్టర్-8 లో సెక్షన్ 43-51 వరకు ఇవ్వడం జరిగింది. ఇది పూర్తిగా చదవకుండా, బిల్లులో ఉన్న ప్రొవిజన్స్‌ను అర్థం చేసుకోకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లకి లక్ష, లక్ష లక్ష.. లక్షమీద ప్రేమ ఎక్కువ ఉంది. లక్ష ఎకరాలు అంటున్నారు. లక్ష కోట్ల రూపాయలు అంటున్నారు. ఈ లక్షల మీద ఏంటో నాకు అర్థం కావడంలేదు అధ్యక్షా. ఈ భూ సమీకరణలో ఎక్కడా కూడా లక్ష ఎకరాలు ఈ ప్రభుత్వం సేకరిస్తున్న పరిస్థితి లేదు. మరి ఎందుకు లక్ష, యాభై వేలు అని మీరు అంటున్నారు. అంటే సభను మీరు తప్పుదోవ పట్టిస్తున్నారా? అధ్యక్షా వీళ్లకి లక్ష మీద ప్రేమ ఉంది అనుకొంటా. అందుకే లక్ష, లక్ష, లక్ష అని అంటున్నారు. ఇది ఒక అంశం.

...

అధక్షా, భూములు లాక్కుంటున్నారు అని పదే పదే చెప్తున్నారు. రాజధానిని ఎక్కడ నిర్మిస్తారు? విస్తీర్ణం ఎంత? ఏరకమైన భూముల్ని తీసుకుంటున్నారు? అని చాలా మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అడిగారు. In Land Acquisition Act, 2013, social impact assessment ఏవిధంగా చేశారు అని అడిగారు. The Land Pooling Scheme is intended for land owners volunteering to surrender their land against a guaranteed return of a developed and reconstituted plot or land. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులు ఇచ్చిన భూమికి ప్రతిఫలంగా డెవలప్ అయిన రీకాన్‌స్టిట్యూటెడ్ ప్లాట్‌ను ఇస్తామని ప్రభుత్వం చట్టంలో చాలా స్పష్టంగా చెప్తూ ఉంది. మరి రైతులనుండి లాక్కుంటున్నారని ఎలా చెబుతున్నారు?

రెండవ విషయమైన 'రాజధానిని ఎక్కడ నిర్మిస్తారు?' అనే అంశం మీద గత అసెంబ్లీ సమావేశాల్లో మనం చర్చించాం. విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని రాబోతోందని చెప్పడం జరిగింది. ప్రస్తుత రాజధాని ప్రాతం, విజయవాడ పరిసర ప్రాంతాల్లోనే ఉంది. భూమి విస్తీర్ణం విషయానికొస్తే, నేను ఒకటే అడుగుతున్నాను. వారి నాయకుల స్మారకచిహ్నాలకీ, వారు ఉండే ఇళ్ళపై హెలికాప్టర్లు దిగేందుకు, స్విమ్మింగ్‌పూల్ సౌకర్యాలకు 82 గదులు గల నివాస గృహం వారికి అవసరమైతే, ఐదు కోట్లమంది ఆంధ్ర ప్రజల రాజధానికి ఎంత భూమి అవసరమనేది ఆ మాత్రం అర్థం కాదా? మనకొక న్యాయం, ప్రజలకొక న్యాయమా? రాజధాని కోసం తీసుకున్న భూముల వివరాలను, చండీఘడ్‌లో ఎంత తీసుకున్నారు? రాయపూర్‌లో

ఎంత తీసుకున్నారు? నవీ ముంబయ్‌లో ఎంత తీసుకున్నారు? గుర్‌గావ్‌లో ఎంత తీసుకు న్నారు? భువనేశ్వర్‌లో ఎంత తీసుకున్నారో ఒకసారి స్టడీ చేయాలి కదా! ఏమీ స్టడీ చేయ కుండా ఇలాంటి *** చెప్పడానికి నోరు ఎలా వస్తోంది? వాన్‌పిక్‌కు 28వేల ఎకరాలు అవసర మా? ఒక ఎయిర్‌పోర్టు, ఒక పోర్టు కట్టడానికి 28వేల ఎకరాలను కేటాయింపులు చేసిన వార సత్వం ఉన్న మీరు, ఐదు కోట్లమంది ప్రజలకు అవసరమైన రాజధానికి సంబంధించి మాట్లాడే హక్కుందా అని సూటిగా, స్పష్టంగా అడుగుతున్నాను.

అధ్యక్షా, Social Impact Assessment అవసరమెప్పుడు వస్తుంది? Land Acquisition చేస్తే, అంటే భూమిని సేకరిస్తే వస్తుంది. ఇక్కడ మేము భూమిని సమీకరిస్తున్నాం. భూ సమీక రణ కోసం ఒక చట్టాన్ని తీసుకువచ్చి, ఆ చట్ట ప్రకారం రైతులకు భాగస్వామ్యం కల్పించి, వాళ్ళు స్వచ్ఛందంగా భూములు ఇచ్చినప్పుడు, ఈ రకమైన పరిహారం ఇస్తామని, ఒక చట్టాన్ని తీసుకువ స్తుంటే, దానిమీద అర్థం లేకుండా, అవగాహన లేకుండా మాట్లాడడం చాలా దారుణం. అది కాకుండా, శివరామకృష్ణన్ కమిటీ అన్నారు. దానిమీద చర్చించిన తరువాతే కదా రాజధాని ఎక్కడ, ఏ ప్రాంతంలో పెట్టాలో నిర్ణయించారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇరిగేటెడ్ ల్యాండ్ ఉంది, మూడు పంటలు పండుతున్నాయి అని చెప్తున్నారు. అలా చెప్తూ మేము రాజ ధానికి వ్యతిరేకం కాదు అని కూడా చెబుతున్నారు. నేను సరదాగా మా స్నేహితులతో ఒక మాట చెప్తుంటాను. గాంధీలు, నేతాజీలు, సుభాశ్ చంద్రబోస్‌లు, అల్లూరి సీతారామరాజులు పక్కింట్లో పుట్టాలి. వాళ్ళు చేసిన త్యాగాలు మాత్రం మనం అనుభవించాలనే ఒక ఆలోచనా విధానం ఎంతో దౌర్భాగ్యం, చాలా దారుణం.

రాజధాని ప్రాంతంలో 25 వేల ఎకరాలు మెట్ట భూమి ఉంటే, 4800 ఎకరాలు మాత్రమే జరీబు భూమి ఉంది. రాజధాని అన్ని జిల్లాలకూ, ప్రదేశాలకూ మధ్యగా ఉండే ప్రాంతమై ఉండాలి అనుకున్నాము. ఇటు 6 జిల్లాలు, అటు 6 జిల్లాలకు మధ్యలో, విజయవాడకు దగ్గరలో ఒక విమానాశ్రయానికి, దేశంలోనే అత్యంత అనుకూలమైన రైల్వే జంక్షన్‌కీ, బస్సు జంక్షన్‌కీ అత్యంత సమీపమైన ప్రాంతమైనప్పుడు, భవిష్యత్తు అవసరాలకు అవసరమైన నీరందించే నది ప్రక్కనే ఉన్నప్పుడు, రాజధానికి ఇంతకంటే అత్యంత అనువైన ప్రదేశం ఎక్కడ ఉంటుంది? దాన్ని వ్యతిరేకించాలని మాట్లాడడం తప్ప మరేమీ కాదు.

రాబోయే రోజుల్లో ఇతర దేశాల నుంచి, ప్రాంతాల నుంచి, రాష్ట్రాలనుంచి ప్రజలు వచ్చి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలి. ఈ 21వ శతాబ్దంలో ప్రజలందరూ గర్వపడేలా ఒక రాజధానిని నిర్మించుకునే ఏకైక అవకాశం మనకు వచ్చింది. భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేందుకు అవసరమైన సలహాలు, సూచనలు, మీకున్న కొత్త కొత్త ఐడియాలు ఇవ్వాలి గానీ, ఇదెందుకు,

*** Expunged as ordered by the Chair

అదెందుకు అని మాట్లాడడం ధర్మం కాదు. సభ్యులు రాజేంద్రనాథ్ రెడ్డి గారు పునరావాసం ఎలా చేస్తారని అడుగుతున్నారు. ఒక్క గ్రామాన్ని కూడా తీయరు. ఒక్క చెరువుని కూడా పూడ్చరు. మీ గ్రామం ఎలా ఉన్నది అలానే ఉంటుంది. కాబట్టి పునరావాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

ప్రజలకు అవసరమైన స్మశానాలు గానీ, ప్రార్థనా స్థలాలు గానీ, ఇతర ప్రజావసరాలకోసం అవసరమైన స్థలాన్ని కేటాయింపు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అంతేకాకుండా, పేద వర్గాల వారికి ఇళ్ళు నిర్మించడం కోసం 5 శాతం వరకు భూమి కేటాయింపులు జరుపుతున్నామని ఈ చట్టంలోనే తెలిపారు. దీని మీద అవసరమైతే 5 శాతం కాదు, 6 శాతం కావాలని అడగాలి గానీ, ఇదేమి విధానం. (బెల్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ టి. శ్రావణ్ కుమార్ : అధ్యక్షా, రాజధానికి కావలసిన భూముల్లో 90 శాతం నా నియోజకవర్గం నుంచి వస్తుంది, కాబట్టి నాకు మాట్లాడడానికి ఎక్కువ సమయం కేటాయించాలి. నాది రిజర్వుడు నియోజకవర్గం. స్థానికంగా రిజర్వుడు నియోజకవర్గంలో ఒక రాజధాని రావడం వీళ్ళకు ఇష్టముందా? లేదా? అంతే కాకుండా ఎక్కువ మంది రైతులు, పేదవర్గాల వారు నా నియోజకవర్గంలో ఉన్నారు. అక్కడున్న పేద, దళిత, బడుగు వర్గాల మనో భావాల గురించి, సభకు చెప్పాల్సిన బాధ్యత నామీద ఉంది. కాబట్టి, అధ్యక్షా, నాకు మరికొంత సమయమివ్వాల్సిందిగా నేను తమకు విజ్ఞప్తి చేస్తునాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

...

ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన రెండు, మూడు విషయాలు మాట్లాడుతాను. రైతులు భూములు ఇచ్చినపుడు, రైతుల సంక్షేమం కోసం ల్యాండ్ బౌండరీస్ ఏమిటి, భవిష్యత్తులో ఏవైనా వివాదాలు వస్తే. . . .

మిస్టర్ డిప్యూటి స్పీకర్: శ్రావణ్‌కుమార్ గారూ, ముగించండి, చాలా సమయం తీసుకున్నారు.

శ్రీ టి.శ్రావణ్‌కుమార్ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ప్రతి ఒక్క రైతు భూమికి సంబంధించిన రికార్డులను ప్రభుత్వం సరిచేస్తున్నది. ఆ వివరాలు ఏమనగా, పట్టాదారు పాస్ పుస్తకంలో ఎంత భూమి ఉన్నట్లు నమోదయ్యింది, ఫలాన సర్వే నంబరులో ఎంత మంది రైతులున్నారు. రైతు భూమికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన విషయాలపై రికార్డులను

సరిచేసి వారికి పట్టాదారు పాస్ పుస్తకము ఇచ్చే ప్రక్రియని చేపడుతున్నారు. రైతుల అభ్యర్థన మేరకు ఆన్‌లైన్‌లో వద్దంటే, మాన్యువల్‌గా ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. మాస్టర్‌ప్లాన్ నిర్మితమై, డెవలప్డ్ ప్లాట్ ఇచ్చిన తరువాత, భూమికి సరిహద్దులు చెప్పిన తరువాత వివాదాలు ఎలా వస్తాయని అడుగుతున్నాను. గౌరవసభ్యులు శ్రీ రామకృష్ణారెడ్డి గారి నియోజకవర్గం మంగళగిరిలోని నిడుమర్రు, నీరుకొండ, కృష్ణాయపాలెం, కురగల్లు గ్రామాలలో నేను పర్యటించాను. ఈ గ్రామ రైతులందరూ రాజధానికి నూరు శాతం భూములిస్తామన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి గ్రామంలో సందర్శించి, ప్రతి రైతునూ భూమి కావాలని అడిగారు. నన్ను ప్రత్యేక ఆహ్వానితులుగా ముఖ్యమంత్రిగారు నియమించారు. నేను ప్రతి గ్రామం తిరిగి, సభలు, సమావేశాలు పెట్టి, ప్రతి రైతు మాట్లాడిన ప్రతి మాటను రికార్డు చేశాను. ఎవరినీ కలవలేదనేది చాలా పొరపాటు మాట, అలా చేయలేదని ప్రతిపక్ష సభ్యులు భావిస్తున్నారు. వ్యతిరేకంగా మాట్లాడిన రైతులను తీసుకుని వచ్చి ముఖ్యమంత్రి గారితో మాట్లాడనిచ్చాం. వారి అనుమానాలను నివృత్తి చేశాం.

అలాగే పేదవర్గాల వారు చాలా మంది ఉన్నారు. నేను ఒక రిజర్డ్వ్ నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధిని. భూముల సమీకరణలో గాని, ల్యాండ్ పూలింగ్‌లో గాని ఈ భారతదేశంలో ఏ ఒక్క చట్టంలో కూడా ఎస్సీ, ఎస్టీలు అనుభవిస్తున్న అసైన్డ్ భూములకు ఇంతకంటే ఎక్కువ పరిహారం ప్యాకేజ్ ఇచ్చిన ఘనత ఏ రాష్ట్రప్రభుత్వానికి లేదని నేను స్పష్టంగా ప్రకటిస్తున్నాను. దళితులను సమానంగా చూసిన ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానదేనని తెలుపుతున్నాను. భూముల గురించి ప్రభుత్వం ఏమి చేయబోతుందని కౌలు రైతులు, కూలీలు అడిగినపుడు, కౌలు రైతుల విషయాన్ని ప్రత్యేకంగా గుర్తించడం కష్టమవుతుందని ఏకైక ఉద్దేశంతో Capital Region Social Security Fund అనే ఒక ప్రత్యేక ఫండును సృష్టించి ప్రతి కుటుంబానికి నెలకు రూ.2,500/- ఏర్పాటుచేసిన ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానదేనని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: శ్రావణ్‌కుమార్ గారూ, ముగించండి.

శ్రీ టి.శ్రావణ్‌కుమార్: అధ్యక్షా, దళితులు, కౌలు రైతుల కోసం, ఇల్లు లేని పేద వారికి ఇల్లు కట్టించింది మా ప్రభుత్వం. రాజధానికి ముఖ్యమంత్రి గారు ఇలాంటి ప్యాకేజీని ప్రకటించక ముందు ఏయే వర్గాలలో అపోహలు, అనుమానాలు ఉన్నాయో వాటన్నింటినీ ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా మూడు గంటలపాటు కూర్చొని రైతుల ఆలోచనలను, భావాలను, బాధలను, అనుమానాలను, అపోహలను పూర్తి స్థాయిలో తొలగించిన ఘనత ఏ ముఖ్యమంత్రికీ ఉండదు. వ్యతిరేకంగా మాట్లాడే రైతులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి వారి అపోహలను తొలగించిన ఘనత ఏ ముఖ్యమంత్రీ చేయలేదు, ఇదే మొదటిసారి. ఎక్కడ

భూసమీకరణ, భూసేకరణ జరిగినా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి అధికారులతో సమావేశాలు పెట్టారు తప్ప ఇలాంటి సమావేశాన్ని ఏ ముఖ్యమంత్రీ చేయలేదు.

జనం ఉన్న ప్రాంతాలలో రాజధానిని ఏర్పాటు చేయమని, నా నియోజకవర్గానికి దగ్గరగా 30, 40 సంవత్సరాల క్రితం పెట్టిన నాగార్జున విశ్వవిద్యాలయం ఉంది. గత 5, 6 సంవత్సరాల క్రితం వరకు సాయంత్రం విశ్వవిద్యాలయానికి తాళాలు వేసుకొనివెళ్ళే వారు. ఇప్పటికీ నయా రాయపూర్‌లో తాళాలు వేసుకొని వెళుతున్నారు. కారణమేమంటే అక్కడ ఉద్యోగులు ఉండలేని పరిస్థితి.  పాఠశాలలు, వైద్యశాలలు, ఇతర మౌలికసదుపాయాలు లేని పరిస్థితి.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించాలనుకున్న రాజధాని ప్రజా రాజధాని అధ్యక్షా. ఆ ప్రక్క విజయవాడలో, ఈ ప్రక్క గుంటూరులో, తెనాలిలో, మంగళగిరిలో ప్రతిచోట ప్రత్యేకమైన జన నివాసాలున్నాయి.

చండీఘడ్ నా చిన్నప్పుడు కట్టారు. దానిని నిర్మించడానికి లీకార్బేజర్ అనే ఫ్రెంచ్‌కు చెందిన వ్యకిని తెచ్చుకున్నారు. 21వ శతాబ్దానికి వెళ్ళబోయే ఒక రాజధాని నిర్మాణం కోసం, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం కలిగిన ఒక రాజధాని నిర్మాణం కోసం మంచి నిపుణులు దొరికితే వారిని తీసుకోవడంలో తప్పేమిటని నేను అడుగుతున్నాను. ఎప్పుడో ఫ్రెంచ్ ఆర్కిటెక్ట్ చండీఘడ్‌ను నిర్మిస్తే, ఇవాళ మనం విదేశీయుల సహాయం తీసుకుంటే తప్పేమిటి, మంచి ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్వానించాలి. దానిని ఎందుకు మనం విమర్శించాలి. రైతులు ఆనందంగా ఉండాలని, అత్యధికంగా లబ్ధి పొందాలని మాకు కల ఉంది. దళితులు అందరికంటే మెరుగైన భాగస్వామిగా ఉండాలని, నిర్మించబోయే రాజధానిలో వారు బ్రహ్మాండమైన బతుకు బతకాలి. కౌలు రైతులు రైతులతో సమానస్థాయి పొందాలి. రైతు కూలీకి రైతుతోపాటు సమానంగా బతుకుదెరువు కావాలి. నిరుద్యోగికి నైపుణ్యాలు అభివృద్ధి చెంది మెరుగైన ఉపాధి పొందాలని కల ఉంది. మా రాజధాని అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఒక కల ఉంది. పర్యావరణంతో అలరాలాలని, వ్యాపారాలతో కలకలలాడాలని, సంస్కృతిలో తెలుగుతనం ఉట్టిపడేలా ఉండాలని, పర్యాటకరంగం ద్వారా అన్ని దేశాల ప్రజలు మా ప్రాంతానికి వచ్చి, మా సంస్కృతిని వారు తీసుకువెళ్ళి గర్వంగా మా గురించి చెప్పుకోవాలని, మేము ఈ రాజధాని పౌరులుగా గర్వపడాలని, కనకదుర్గమ్మ, పానకాలస్వామి, కృష్ణమ్మ ఆశీస్సులతో 21వ శతాబ్దంలో మా ప్రభుత్వం నిర్మించబోతున్న రాజధాని బ్రహ్మాండంగా ఉండాలని, ప్రపంచదేశాలన్నీ గర్వించాలని, తెలుగుజాతి గర్వపడాలని ఒక కల ఉంది. ఆ కల త్వరలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో తీరబోతుంది.

ఈ అంశాలన్నీ చర్చించాక ఒక చిన్న మాట చెప్పాలనుకుంటున్నాను. I came to conclusion that an optimist thinks everything is good, except the pessimist. ఆశావాది

ఏమనుకుంటాడంటే నిరాశావాది తప్ప అంతా మంచిదని అనుకుంటాడు, whereas the pessimist thinks everything is bad, except himself. పెసిమిస్ట్ విషయానికొస్తే దేశానికంతటికీ బాగున్నా అతనికి మాత్రం బాగుండదు.

...

ఇదేమిటి అధ్యక్షా, వాళ్లు చేస్తే ఒకటి, వేరే వాళ్లు చేస్తే ఇంకొకటినా? ఇందులో వున్న ప్రొవిజన్స్ అన్నీ స్పష్టంగా చదవమని, సూచనలివ్వమని, ఈ చట్టం వచ్చిన తరువాత వచ్చే రూల్స్, రెగ్యులేషన్స్‌లో ఇంకా అవసరమనుకుంటే రైతులకు మీరిచ్చే మంచి మంచి సలహాలు, సూచనలు ఇచ్చే విషయంలో భాగస్వాములు కావాలని, అత్యంత సుందరమైన రాజధాని నగర నిర్మాణంలో సహకరించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (గుడివాడ): అధ్యక్షా, ఈ రోజు సిఆర్‌డిఏ బిల్లు మీద మాట్లాడడానికి నాకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

అధ్యక్షా, ఇప్పటివరకు ఈ బిల్లు మీద తెలుగుదేశం సభ్యులు ఇద్దరో ముగ్గురో మాట్లాడారు. వారి వరస చూస్తుంటే ఈ బిల్లును ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టినట్లుగా అర్థమయ్యే పరిస్థితి కనపడింది. సిఆర్‌డిఏకు రాష్ట్ర ముఖ్యమంత్రిని చైర్మన్‌గా పెట్టి ఈ బిల్లుకు సంబంధం లేనట్లుగా మంత్రి నారాయణ గారు బిల్లులో ఒకటి పెట్టి ఆయన ఒకటి చదువుతారు. బిల్లులో పెట్టింది చదవమంటే మాకు 30 ఏళ్ల అనుభవముంది కాబట్టి మేం చెప్పింది వినండి అన్న రీతిలో ఆ వైపు నుంచి క్లాసులు చెప్పే పరిస్థితి వుంది.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ మా నాయకులు జగన్మోహన్‌రెడ్డి గారు వేసిన కమిటీలో నేను కూడా ఒక సభ్యునిగా ఆయా గ్రామాలు పర్యటించి రైతలు ఏరకంగా స్పందిస్తున్నారు, రైతు కూలీల అభిప్రాయాలెలా ఉన్నాయి, కూలీ పనులు చేసుకునే రైతులు, కౌలు రైతుల అభిప్రాయాలెలా ఉన్నాయో తెలుసుకురండి, వాటిని అసెంబ్లీ చర్చల్లో పాల్గొనాల్సి ఉంటుందని చెబితే లోకల్‌గా వున్న శాసనసభ్యులం కొంతమందిమి వెళ్లాం. అయితే అక్కడి 29 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో మంగళగిరి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలున్నాయి. వాటిలో ఉండవల్లి అనేది విజయవాడ బస్టాండుకు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అదేవిధంగా పెనుమాక, నిడమర్రు, ఊరగల్లు ఎర్రుపాలెం, నవులూరు, అదేవిధంగా తాడేపల్లి మునిసిపాలిటీలోని కొన్ని ఏరియాలు, ములకపేట, డోలస్‌నగర్, అంబట్ నగర్ మొదలైనవి మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నాయి. తాడికొండలో కొన్ని గ్రామాలున్నాయి. వాటిలో విజయవాడకు దగ్గరగా ఉన్న గ్రామాలున్నాయి. వాటిలో కొన్ని గ్రామాలు వ్యతిరేకంగా ఉన్నాయి. కొన్ని ఊళ్లల్లో ఇది చాలా మంచిది, మేమిస్తామనే పరిస్థితి వుంది. కొన్ని కొన్ని ఊళ్లల్లో కొంతమంది ఇస్తామని, కొంత మంది ఇవ్వమనే విధంగా రకరకాల ఒపీనియన్లు వచ్చాయి. అయితే ప్రభుత్వం చెబుతున్నదేమంటే

మొత్తం 29 గ్రామాల్లో ఇవ్వడానికి ముందుకొచ్చారు, మమ్మల్ని డప్పులతో ఊరేగించే పరిస్థితికొచ్చారన్న విధంగా చెప్పుకుంటున్నారు. చంద్రబాబునాయుడుగారు ఎప్పుడొస్తారని, మేము రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నట్లుగా వీళ్లు సత్యదూరం చెప్పే పరిస్థితులున్నాయి. హైదరాబాదు మహానగరంలో గానీ, విశాఖపట్నం మహానగరంలో గానీ డీటీసీపీ లేఅవుట్‌కు అప్లై చేసుకుంటే ఎకరాకు పది శాతం అంటే 500 గజాలు ఇచ్చేయగా, పొలమున్న రైతుకు ఆ 500 గజాలు పోనూ 2800 గజాలు వస్తుంది. అంటే ఆ 500 గజాలకూ కలుపుకుంటే మొత్తం 3300 గజాలు ఒక్కొక్క ఎకరానికి ల్యాండ్ వచ్చే పరిస్థితి ఉంటుంది. వీళ్లు కూడా 40 అడుగుల రోడ్లు, 60 అడుగుల రోడ్లతో రెసిడెన్షియల్ ప్లాట్లు వేసిస్తామంటున్నారు. అంటే 3300 గజాలు వచ్చిన పొలంలో 2000 గజాలు వీళ్లు తీసుకొని మిగతా 12 లేదా 13 వందల గజాలు ఇస్తూ అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు, వీళ్లేదో విపరీతమైన ప్యాకేజీ ఇస్తున్నట్లుగా మాట్లాడేటటువంటి పరిస్థితి ఉంది.

(సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారిచే అంతరాయం )

అధ్యక్షా, రియల్ ఎస్టేట్ విషయానికొస్తే డీటీసీపీ......

డా.పి.నారాయణః అధ్యక్షా, ఇక్కడ సభ్యులు మాట్లాడినప్పుడు ఎకరాల గురించి మాట్లాడారు. ఇందాక నేను బిల్లులో లేని అంశం గురించి చెప్పానన్నారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా, బడుగుల శ్రేయస్సు దృష్ట్యా, ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రకటించారో దానిని నేను చెప్పడం జరిగింది. దానిపై సభ్యులు అబ్జెక్షన్ చేయడం జరిగింది. అయితే సభ్యులు మాట్లాడేటప్పుడు 30 వేల ఎకరాలెందుకు, పది వేల ఎకరాలు, పదిహేను వేల ఎకరాలు చాలన్నట్లుగా మాట్లాడారు. వారు మాట్లాడిన దానిని నేను స్వాగతిస్తున్నాను. దానిని నేను క్లారిఫై చేస్తున్నాను. మేం దేశంలో ఉండే కొత్తగా నిర్మించిన రాజధానుల గురించి పూర్తిగా అధ్యయనం చేశాం. చండీఘడ్, నయా రాయపూర్, గుజరాత్, భువనేశ్వర్‌లను పూర్తిగా అధ్యయనం చేశాం. నయా రాయపూర్ తీసుకుంటే ఆ రాష్ట్రం చత్తీస్‌ఘడ్ జనాభా 2.55 కోట్లు. 13 జిల్లాలలో కూడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా చూసినట్లయితే 4.93 కోట్లు. చత్తీస్‌ఘడ్ రాష్ట్ర విస్తీర్ణం 1.35 లక్షల చదరపు కిలోమీటర్లు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తీర్ణం 1.65 లక్షల చదరపు కిలో మీటర్లు. అయితే వాళ్లు కోర్ క్యాపిటల్‌కు వినియోగించింది 19,872 ఎకరాలు. అది కాకుండా పెరిఫెరియల్ ఏరియాకు వినియోగించింది 38,795 ఎకరాలు. మొత్తం 58,667 ఎకరాలు డీమార్క్ చేశారు. దానిలో కోర్ క్యాపిటల్‌కు డీమార్క్ చేసింది 19,872 ఎకరాలు. 19,872 ఎకరాలలో డీటెయిల్స్‌కు పోతే పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్‌కు 4,579 ఎకరాలు, రిక్రియేషన్‌కు 5,300 ఎకరాలు, ట్రాన్స్‌పోర్టుకు 2,494 ఎకరాలు, ఇండస్ట్రీస్ అండ్ స్పెషల్ ఇండస్ట్రీస్‌కు 1,193 ఎకరాలు, కాంపోజిట్ యూజ్ 440 ఎకరాలు, కమర్షియల్ అండ్ రిటైల్ 358 ఎకరాలు, హోల్‌సేల్ 324 ఎకరాలు, రెసిడెన్షియల్ 5,241 ఎకరాలు, మొత్తం 19,872 ఎకరాలు. ఇంకా డిటెయిల్స్‌కు పోతే గవర్నమెంటు ఆఫీసులకు 832 ఎకరాలు, సోషల్

అండ్ కల్చరల్ ఏరియాకు 708 ఎకరాలు, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ 744 ఎకరాలు, యూనివర్సిటీల క్యాంపసులకు 1,020 ఎకరాలు, ఇన్‌స్టిట్యూషనల్ అండ్ రీసర్చ్ ఏరియాస్ కొరకు 657 ఎకరాలు, హెల్త్ కాంప్లెక్స్‌కు 86 ఎకరాలు, ఎడ్యుకేషనల్ కాంప్లెక్సులకు 227 ఎకరాలు, ఎన్‌సీసీ అండ్ పోలీస్ అకాడమీ కొరకు 95 ఎకరాలు, స్పెషాలిటీ ఆసుపత్రులకు 24 ఎకరాలు, డిజాస్టర్ మేనేజ్‌మెంటుకు 9 ఎకరాలు, ఫిల్మ్‌సిటీకి 115 ఎకరాలు, స్టేడియమ్ అండ్ స్పోర్ట్స్ కాంప్లెక్సులకు 112 ఎకరాలు, పార్కులు, ఆటస్థలాల కొరకు 907 ఎకరాలు, నేచర్ రిసార్ట్స్ కొరకు 641 ఎకరాలు, సిటీ పార్కుకు 1,159 ఎకరాలు, బొటానికల్ గార్డెన్‌కు 967 ఎకరాలు, వాటర్ పార్క్ అండ్ గోల్ఫ్ కొరకు 579 ఎకరాలు ఇలా అన్నింటికీ కేటాయించాల్సి ఉంటుంది. అంటే ఇవన్నీ మనకు అవసరం లేదా? క్యాపిటల్ అంటే రాజ్‌భవన్, సెక్రటరేరియట్, ఇతర ఆఫీసులుంటే సరిపోతుందా?

చండీగడ్‌కు తీసుకున్నది 28,178 ఎకరాలు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ 2,969 ఎకరాలు, రీక్రియేషన్‌కు 2,428 ఎకరాలు, ట్రాన్స్‌పోర్టుకు 2,046 ఎకరాలు, ఇండస్ట్రీస్ అండ్ ఐటి పార్కులకు 1,327 ఎకరాలు, కమర్షియల్‌కు 1,339 ఎకరాలు, పబ్లిక్ యుటిలిటీ కొరకు 302 ఎకరాలు, రైల్వేస్ మరియు ఇతరాల కోసం 316 ఎకరాలు, రెసిడెన్సియల్ పర్పస్ 10,672 ఎకరాలు, అదర్స్ 3,687 ఎకరాలు, ఈ విధంగా 28,170 ఎకరాలు చండీగడ్‌లో కేటాయించారు. వాళ్ల జనాభా చూసినట్లయితే 10.50 లక్షలు మాత్రమే. గాంధీనగర్ తీసుకుంటే డెవలప్ చేసిన కేపిటల్ మొత్తం 43,737 ఎకరాలుంటుంది.

...

అదే విధంగా ఒడిశా రాష్ట్ర జనాభా 4.19కోట్లు కాగా, ఆ రాష్ట్ర విస్తీర్ణం 1.55 లక్షల చ.కి.మీ. మన రాష్ట్ర జనాభా 4.93కోట్లు, అదే విధంగా మన రాష్ట్ర విస్తీర్ణం 1.65 లక్షల చ.కి.మీ. వారి రాజధాని ప్రాంతంకోసం 33,359 ఎకరాలు తీసుకున్నారు. వాటినన్నింటినీ అధ్యయనం చేసిన తరవాత మనకు కోర్ కేపిటల్ ఏరియా 30వేలు ఎకరాలు కావాలని నిర్ణయించాం. అంతే గాకుండా ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు గత సమావేశంలో సెప్టెంబర్ 4వ తేదీన మాట్లాడుతూ, రాజధానికి 30వేల ఎకరాలు సేకరించడానికి ఒప్పుకుంటున్నామని చాలా స్పష్టంగా చెప్పారు. అందువలన సభ్యులందరికీ చెప్పేది ఏమంటే రాజధానికి 500, 1000, 2000 ఎకరాలు కాకుండా మనం నిర్మించబోయే రాజధాని ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలని, దానిలో కేవలం ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా జనజీవన స్రవంతి కూడా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. నయా రాయపూర్‌లో ప్రభుత్వోద్యోగులు నివసించడానికి వేల ఇళ్లు నిర్మించినా అక్కడ ఎవరూ నివసించడంలేదు. అక్కడ నివసించేవారికి ఆ ప్రభుత్వం పదిహేను శాతం అదనపు డి.ఎ. ఇస్తామని చెప్పినా కూడా అక్కడ నివసించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. మంచి రాజధాని అంటే లివబుల్ కేపిటల్. అంటే ప్రజల ఆర్థిక స్తోమత పెరిగే విధంగా, ఆర్థికాభివృద్ధి పెరిగేటట్లుగా మంచి రాజధాని నిర్మించేందుకు

సభ్యులందరూ ముందుకు రావాలని, ఈ రాజధాని నిర్మాణానికి కావలసిన భూమి విషయంలో ఎటువంటి వివాదం చేయవద్దని కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నాని గారూ, తొందరగా ముగించండి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ః అధ్యక్షా, నాకు అరగంట సమయం కావాలి. నేను గత పది సంవత్సరాలుగా ఈ సభలో సభ్యునిగా ఉన్నాను. నన్ను మధ్యలో కన్ఫ్యూజ్ చేయవద్దు.

(అంతరాయం)

ప్రస్తుత బిల్లులో రాజధాని ప్రాంతంలో సేకరించే భూమిలో 3300 గజాలు రియల్ ఎస్టేట్ చేసుకొనేవారికి, ప్రభుత్వానికి 500 గజాలు ఇచ్చే పరిస్థితి ఉంది. అలా కాకుండా రైతులకు 70శాతం భూమి అనగా 2100 గజాలు ల్యాండ్ పూలింగ్‌లో ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా గ్రామాలను ఖాళీ చేయించము అని చెబుతున్నారు కానీ రైతుల భూములు సమీకరించినచో రైతు కూలీలకు పని దొరకదు. ఆ కుటుంబాలకు మెయింటెనెన్స్ కోసం నెలకు 2500 రూపాయలు ఇస్తామని, వారు బ్రహ్మాండంగా బతకవచ్చునని చెబుతున్నారు. వారికి అక్కడ పని దొరక్కపోతే విజయవాడ నగరానికి వచ్చి పనిచేసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే మొత్తం వారు విజయవాడకు వెళ్లడానికి ఆటో ఖర్చులకు కూడా సరిపోదు. కాబట్టి కౌలు రైతులకు, కూలీలకు పొలాలు అందుబాటులో ఉండవు కాబట్టి వారికి పని దొరకనందున ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి వస్తున్నది. వారు అక్కడ బతకలేరు కాబట్టి వారికి కూడా ప్రభుత్వం పెద్ద మొత్తం ప్యాకేజీ ఇచ్చి, వారిని ఆదుకోవాల్సిన అవసరముంది.

(అంతరాయం)

సింగపూర్ తయారుచేద్దాం. రైతులకు, కౌలు రైతులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా అక్కడ చేసే ల్యాండ్ పూలింగ్‌లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి పొలాలను ఇస్తామని చెబితే తీసుకోండి. అలా కాకుండా వారిని బెదిరించి లేదా భూసేకరణ చేస్తామనో, ఇంకొక రకమైన బెదిరింపులకు పాల్పడి ప్రభుత్వం వారి పొలాలు బలవంతంగా లాక్కోవాలని ప్రయత్నిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి గారి నేతృత్వంలో మేం చూస్తూ ఊరుకోమని అధికార పార్టీకి తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు అటవీ భూములలో రాజధాని పెట్టుకోమన్నారని అన్నారు. అడవులలో మనుషులు ఎవరైనా బతుకుతారా, జంతువులు బతుకుతాయని అన్నారు. గిరిజన సోదరులు అడవులలో కాదా బతుకుతున్నది? గుడివాడ, నూజివీడు మధ్య దాదాపు 12వేల నుంచి 13వేల ఎకరాల అటవీ భూములున్నాయి. నందిగామ, ఆగిరిపల్లిలలో దాదాపు 30 వేల నుంచి 35వేల ఎకరాల అటవీ భూములున్నాయి. గుంటూరు జిల్లాలోని

వినుకొండలో చాలా విస్తీర్ణంలో అటవీ భూములున్నాయి. కాబట్టి అటవీ భూములలో రాజధాని పెట్టుకోమంటే నల్లమల అడవిలో లేదా శ్రీకాకుళం అడవుల్లో రాజధాని పెట్టుకోమని మేం సలహా ఇవ్వలేదు. అవసరమైతే అటవీ భూములను ఉపయోగించుకోండి.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవద్దని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. విజయవాడ-గుంటూరు మధ్యలోనే రాజధాని ఉంటుందని, సాధారణ ఎన్నికల తరవాత ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ప్రమాణస్వీకారం చేయక మునుపే నేను మా పార్టీ సభ్యులకు చెప్పాను. ఎందుకంటే ఈరోజున రైతుల భూములు సేకరించి రాజధాని నిర్మాణం చేయాలంటే పది నుంచి ఇరవై సంవత్సరాలు పడుతుంది. మొన్న ఎన్నికల్లో సింగపూర్ లాంటి రాజధాని నిర్మిస్తామని చెప్పిన పరిస్థితి ఉంది. విజయవాడ-గుంటూరు నగరాలను రెండింటినీ కలిపి రాజధాని పెడితే రేపు చెప్పుకోవడానికి వారికి మాత్రమే బాగుంటుంది. విజయవాడ-గుంటూరు రెండు కుగ్రామాలు కాబట్టి ఆ రెండు కుగ్రామాలను నేను మహానగరాలుగా తీర్చిదిద్ది ప్రపంచపటంలో మహానగరాలుగా తీర్చిదిద్దానని అందరికీ చెప్పుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది. అదే విధంగా మా నుంచి ప్రభుత్వానికి ఏమి సలహాలు ఇచ్చినా కూడా ప్రభుత్వం మా మీద ఎదురు దాడి చేస్తున్నది. మా పార్టీని *** పార్టీ అంటున్నారు. మాది *** పార్టీ కాదు. జగన్మోహన్‌రెడ్డిగారి కష్టార్జితంతో రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల పునాదులమీద ఏర్పడినది మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎన్టీఆర్ గారి నుంచి ***దోచుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. వడ్డే శోభనాద్రీశ్వరరావు గారు చంద్రబాబునాయుడుగారి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. యలమంచిలి శివాజీగారు రైతు నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు. వారందరూ అక్కడ రాజధాని నిర్మాణానికి వేల ఎకరాల సమీకరణను వ్యతిరేకిస్తున్నారు. మీరు రైతుల నుంచి బలవంతంగా ల్యాండ్ పూలింగ్‌కు తీసుకోవద్దు. రాజధాని నిర్మాణానికి అంత భూమి అవసరం లేదని పెద్దలు చెబుతున్నారు. మీరు చెబుతున్న ప్రాంతంలో రాజధాని నిర్మాణానికి మేం వ్యతిరేకం కాదు గానీ అక్కడ రైతులను, రైతుకూలీలను, కౌలురైతులను ఇబ్బంది పెట్టి ఆ ప్రాంతాన్ని సింగపూర్ రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు, రియల్‌ఎస్టేట్ బ్రోకర్లను పెంచి పోషించేందుకు ప్రయత్నించవద్దు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ః అధ్యక్షా, మాకు అర్థం కావడం లేదు గానీ...........

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

(అంతరాయం)

ఎన్టీ రామారావు జామాతా దశమగ్రహం అనే సీడీ కూడా వేద్దాం సర్. పెద్దలు అనేకమంది చేసిన సూచనలు కూడా పాటించాలి. ఇక్కడ అధికార పార్టీతోబాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ కూడా ఉన్నందున అన్ని పార్టీల సభ్యులతో ఒక కమిటీ వేసి మొత్తం మేమే చేశామనే విధానం కాకుండా, ఎవరికీ అన్యాయం జరగకుండా, మేం చెప్పిన డిమాండ్‌ను కూడా పరిశీలించి అందరి ఆమోదంతో రాజధాని నిర్మాణం చేసినచో ఉపయోగం ఉంటుంది గానీ ఈ విషయాన్ని మరొక రకంగా, మొత్తం మేమే చూసుకుంటామనే విధంగా, క్రెడిట్ అంతా మాకే రావాలని, విజయవాడ, గుంటూరు మహానగరాలను నేనే తీర్చిదిద్దానని చెప్పుకోవడానికి తప్ప మరొకదానికి పనికి రాదు. చాలా అడ్డగోలుగా మా సహచర సభ్యులు రోజమ్మను ఇందాక కంటతడి పెట్టించారు. ఇది *** ఉంది 101 మంది కౌరవులున్నారు. ఈ సభకు వచ్చినపుడు...

MR.SPEAKER: Please do not deviate from the subject. కమిటీ పెడతాను రమ్మని చెప్పాను. You can see the video clippings. So there is no point in repeating that. Yes, please conclude in a minute.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని)ః అధ్యక్షా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ ప్రాంతంలో రాజధాని నిర్మాణం చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

...

మేము పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాం. కాకపోతే ఈ సిఆర్‌డిఏ బిల్లు వలన అక్కడుండే రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు అందరి హక్కులను ముఖ్యమంత్రిగారి కంట్రోల్‌లో పెట్టుకుని, వారందర్నీ అనాథలను చేసే విధంగా వాళ్ల పొలాల మీద, వాళ్ల ఇళ్ల మీద ఎటువంటి హక్కు లేకుండా పూర్తి హక్కులను ముఖ్యమంత్రి గారి చేతుల్లో పెట్టుకుని వారిని ఇబ్బంది పెట్టే విధంగా ఈ బిల్లు ఉంది. కాబట్టి ఈ బిల్లుని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. మాకు రాజధాని గురించి వ్యతిరేకం లేదు. ల్యాండ్ పూలింగ్‌లో చిన్న ల్యాండ్ కూడా సేకరించకూడదని కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అయ్యా కూర్చోండి. మీకు ఛాన్స్ వచ్చినప్పుడు మాట్లాడండి. అధ్యక్షా, ఇందాక మంత్రి నారాయణ గారు రూల్స్ చదివినప్పుడు పుస్తకంలో లేవేమిటి అని నేను కూడా అనుకున్నాను. నాకు తెలియదని ఇక్కడ కూర్చోబెట్టారేమోనని నాకు అనుమానం వస్తోంది. అంటే ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా క్లాసెస్ పెట్టడమనేది చాలా ఇంపార్టెంట్.

మిస్టర్ స్పీకర్ః క్లాసులు పెట్టాము.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : ఎందుకంటే వాస్తవం చెప్పాలి. ముందు బిల్లు పెడతారనే విషయం, రూల్స్ తరువాత ఫ్రేమ్ చేస్తారని నాకు తెలియదు. The entire thing today is revolving on Chapter 9 of Clause 53. అందరూ చాలా మంది మాట్లాడారు. వాస్తవం ఏమిటంటే గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డి గారు చాలా అద్భుతంగా మాట్లాడారు. చివరలో కొంచెం దేవుడిని, మరేదో అని కొంచెం కించపరచినట్లుగా మాట్లాడినా మొత్తం మీద వోల్వో బస్సులో ప్రయాణించినట్లుగా చాలా బాగా మాట్లాడారు. ధూళిపాళ్ల నరేంద్ర గారు కూడా మాట్లాడారు. వాళ్లందరికీ చాలా సేపు సమయం ఇచ్చారు. నాకు కనీసం పది నిమిషాల సమయం ఇవ్వండి. నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ సి.ఎమ్ గారు చాలా ఉదారంగా ఉన్నారు అని చాలా బ్రహ్మాండంగా చెప్పారు. కానీ వాస్తవమేమిటంటే క్లాజ్ 53లో 10శాతం పార్కింగ్‌లకి, ప్లేగ్రౌండ్‌లకి కేటాయించారు. 30 శాతం రోడ్లకి కేటాయించారు. సంతోషం. 5 శాతం స్కూళ్లకి, హాస్పిటల్స్‌కి కేటాయించారు. ఆఖరుకి ఫైనాన్షియల్లీ బ్యాక్‌వర్డ్ హౌసింగ్‌కి కూడా కేటాయించారు. నిజంగా అద్భుతంగా చేశారు. కానీ ఆయన ప్రజాప్రతినిధులకి 2శాతం కూడా కేటాయించలేదు. అక్కడ 20 సంవత్సరాలు ప్లానింగ్ చేస్తున్నాం కాబట్టి 4టైమ్స్ ఎంఎల్‌ఏలు వస్తారు కాబట్టి రేపొద్దున ప్రజా ప్రతినిధులకి కూడా ల్యాండ్ కేటాయిస్తే బాగుంటుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు తప్పనిసరి అంటే ఒక ఎంఎల్‌ఏకి మూడు సైట్లు అక్కర లేదు కానీ ఒకసారి చేసిన ఎంఎల్‌ఏ రెండోసారి నెగ్గినా కూడా ఒక సైటు ఇస్తే నూతనంగా ఏర్పడే రాష్ట్రానికి ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ నుంచి, వైఎస్‌ఆర్‌సీపీ నుంచి కూడా సపోర్ట్ చేయాలని కోరుతున్నాను. (ట్రెజరీ బెంచెస్ వైపు చూస్తూ) సి.ఎమ్ గారు అటు ప్రక్కకు చూస్తారు మీరు చప్పట్లు కొట్టండి వారికి కనబడదు చప్పట్లు ఎవరు కొట్టారో. జగన్మోహన్ రెడ్డి గారూ మీ సభ్యులని కూడా కొంచెం సపోర్ట్ చేయమనండి. ఇది ప్రజలందరికీ ఉపయోగపడే ప్రక్రియ. తప్పనిసరిగా సి.ఎమ్ గారు కన్సిడర్ చేసి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు చెప్పినట్లుగా ఉదారంగా చేస్తారని నాకు ప్రగాఢ విశ్వాసముంది.

అధ్యక్షా, ఎంత సేపు మాట్లాడామనేది ముఖ్యం కాదు. ముఖ్యమైన పాయింట్లు చెబుతాను. సిఆర్‌డిఏ కమిటీలో ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉండటమనేది కమిటీకే ఒక ఉన్నతమైన గౌరవం. దాంట్లో ఏ విధమైన సందేహం లేదు. కానీ కమిటీలో కేవలం అధికారులు మాత్రమే ఉంటే ప్రజలు ఇబ్బందులు చెప్పుకోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ కమిటీలో లోకల్ ఎంఎల్‌ఏలను గానీ, వివిధ పార్టీల నుంచి ప్రతినిధులని గానీ ఆ కమిటీలో పెడితే ప్రజలకు న్యాయం జరుగుతుందనేది నా ఉద్దేశం. దయచేసి కన్సిడర్ చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కన్సల్టెంట్ విషయానికొస్తే సింగపూర్ నుంచి వస్తున్నారా, జపాన్ నుంచి వస్తున్నారా, బ్రిటన్ నుంచి వస్తున్నారా అనేది విషయం కాదు. మనకు కావలసింది బ్రహ్మాండంగా అనుభవం ఉన్న కన్సల్టెంట్స్ మాత్రమే కాదు, కన్సార్టియమ్ కన్సల్టెంట్స్‌ని కూడా అవసరమైతే తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకంజ వేయకూడదు. ప్రపంచంలోనే అత్యద్భుతంగా ప్లానింగ్ చేసే ఆర్కిటెక్ట్స్‌ని తప్పనిసరిగా ప్రభుత్వం నియమించాలి.

ప్రపంచంలోనే అత్యద్భుతమైన వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తోటి ఇక్కడ మన కేపిటల్ నిర్మించడానికి ప్లాన్ చేయడమనేది చాలా మంచి శుభ పరిణామం. కన్సల్టెన్సీ ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ గానీ, ఫైనల్ ప్లాన్ గానీ, ల్యాండ్ యూజ్ డీటెయిల్స్ గానీ ప్రజా ప్రతినిధులతో చర్చించి ఫైనలైజ్ చేయాల్సిన అవసరముంది. గతంలో మా విశాఖపట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. ఆ మాస్టర్ ప్లాన్ చూస్తే అన్నీ అవకతవకలే. కన్సల్టెంట్స్‌నిస్తారు కానీ అఫిషియల్స్ ముద్ర వేస్తారు. అధికారులు కూడా అక్కడకు వెళ్లి చూస్తారో, లేదో తెలియదు. అంతా రెసిడెన్షియల్ ఏరియాలో ఉంటుంది. ప్రక్కనే అగ్రికల్చర్ జోన్ కింద పెడతారు. దానిని కన్వర్ట్ చేయాలంటే డబ్బు కట్టాలి. అటువంటి ఇబ్బందులు చాలా ఉంటాయి. ఆ కమిటీలో ఎంఎల్ఏలుంటే చాలా బాగుంటుందని మా ఉద్దేశం. దయచేసి ముఖ్యమంత్రి గారిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. తరువాత కొన్ని ఏరియాల్లో కొంత రెసిస్టెన్స్ ఉంది. రైతులు భూములు ఇవ్వడానికి సుముఖంగా లేరని వార్తలు రావడం మా దృష్టికి కూడా వచ్చింది. అటువంటి వారిని బలవంతంగా కాకుండా వారిని ఒప్పించి, మెప్పించి, వారి నుంచి భూములు తీసుకునేందుకు ముఖ్యమంత్రి గారికి చాతుర్యం ఉందని ప్రజలందరికీ నేను విన్నవించుకుంటున్నాను.

ప్రతిపక్షంలోని సభ్యులు నానిగారు అదవుతుంది, ఇదవుతుంది, రైతులు ఇబ్బంది పడకూడదని కంగారు పడుతున్నారు. నాకు మాత్రం చాలా ప్రగాఢ విశ్వాసముంది. ముఖ్యమంత్రి గారు చాలా నేర్పరి. తప్పనిసరిగా రైతులకు న్యాయం చేస్తారని నాకు ప్రగాఢ విశ్వాసముంది. అలాగే రైతులకి న్యాయం చేయాలని మేము కూడా కోరుకుంటున్నాము. అధ్యక్షా, రేపు కూడా టైము ఉంది కాబట్టి ఆ ఎంఎల్ఏలకు ల్యాండ్ ఇచ్చే విషయం కూడా కొంచెం ఆలోచించండి. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః గౌరవ ముఖ్యమంత్రి గారూ....

(ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారి ప్రసంగం తరువాత మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు కోరారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అతి ముఖ్యమైన బిల్లు సిఆర్‌డిఎ. నూతన రాజధాని నిర్మాణం చేసుకోవడం కోసం ఈ రోజు ఈ బిల్లు మనం తీసుకురావడం జరిగింది. అయితే చాలా మంది సభ్యులు మాట్లాడారు. కొంత మంది సభ్యులు సలహాలిచ్చారు. కొంత మంది రాజకీయ ధోరణిలో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ సహజం. అయితే ఈరోజు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఎవరూ కోరుకోలేదు. ఒకవేళ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినా అన్ని విధాలా న్యాయం చేసి, ప్రత్యేక రాష్ట్రం ఇస్తారని అనుకున్నాం. అది కూడా జరగలేదు. ఈరోజు నూతన

రాజధాని కట్టుకోవాలి. అనేక సమస్యలు పరిష్కారం చేసుకోవాలి.  ఒకసారి ఆలోచిస్తే మనం ఏ సంక్షోభంలో ఉన్నామో అర్థమవుతుంది.

.....

ఒకప్పుడు హైదరాబాద్-సికింద్రాబాద్ రెండు నగరాలుగా ఉండేది. ఆ తర్వాత మీరు చూస్తే హైదరాబాద్‌లో సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది కాబట్టి సైబరాబాద్ నగరాన్ని నిర్మాణం చేయగలిగాం. ఈరోజు అదే మనం చూసినప్పుడు గుజరాత్ తర్వాత గాంధీనగర్‌ను అభివృద్ధి చేశారు. కానీ అహ్మదాబాద్‌కి, గాంధీనగర్‌కి ఇరవై ముప్పై కిలో మీటర్ల దూరం ఉన్నా, ఇప్పటికీ ఆ నగరం కలిసే పరిస్థితి లేకుండా పోయింది. అదే మాదిరిగా నయా రాయపూర్ కూడా ఇటీవల ప్రారంభించారు. అక్కడ కూడా కొంత అభివృద్ధి జరిగింది తప్ప ఇంకా పెద్దఎత్తున అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఈరోజు మనందరం ఆలోచించాల్సింది, ఒక రాజధాని వచ్చినప్పుడు దానికి సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలి. ఈరోజు హైదరాబాద్ గురించి ఒక్కసారి ఆలోచిస్తే ఆరోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. కొన్ని లక్షల మందికి డైరెక్ట్‌గా ఉద్యోగాలు వచ్చాయి. ఇంకొక ప్రక్కన 1:4 రేషియోలో ఇన్‌డైరెక్ట్ ఉద్యోగాలు వచ్చే పరిస్థితి వచ్చింది. కాబట్టి షాపింగ్ మాల్స్ వచ్చాయి, హాస్పిటల్స్ వచ్చాయి, ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చింది. అదే మాదిరిగా అనేక రకాలుగా నగరం అభివృద్ధి చెందే పరిస్థితి వచ్చింది. దీనికి అనుగుణంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా డెవలప్ కావడం తద్వారా ఈరోజు రాష్ట్రానికి ఆదాయం పెరిగే పరిస్థితి వచ్చింది. ఈరోజు మనం ఒక్కసారి చూస్తే, విభజనకు ముందు ఒక ఎస్టిమేషన్‌ని తయారుచేశారు. కొత్తగా వచ్చిన రెండు రాష్ట్రాల్లో చూసినప్పుడు నూతన ఆంధ్రప్రదేశ్‌కి రూ.16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉంటుందని, తెలంగాణా రాష్ట్రానికి మిగులు బడ్జెట్ ఉంటుందని, అది కూడా హైదరాబాద్‌లోనే వస్తుందని ఎస్టిమేషన్ తయారుచేసే పరిస్థితి ఉంది. ఇవన్నీ చూసిన తర్వాత మనం కూడా ఇక్కడ ఆలోచించాల్సింది, నేను ఆరోజు చెప్పాను, రాగద్వేషాలకు అతీతంగా మనందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈరోజు రాజధాని ఎట్లా ఉండాలి. ప్రస్తుతం మనం సంక్షోభంలో ఉన్నాం, మళ్లీ మళ్లీ మనం రాజధానిని కట్టలేము. మనం కట్టే రాజధాని భావితరాల వారు హర్షించే విధంగా ఉండాలి.  అదే మాదిరిగా మనం కట్టే రాజధాని గురించి ఇంతకు మునుపే శ్రావణ్‌కుమార్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన ఒక స్థానిక శాసనసభ్యుడిగా ఉండి, ఆ ప్రాంత ప్రజల మనోభావాలను, ఆశలను ఆయన చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.  దానిని మనమందరం కూడా స్వాగతించాల్సిన అవసరం ఉంది. మరొక ప్రక్కన చూస్తే కొంత మంది మాట్లాడుతున్నారు. విజయవాడ, గుంటూరుకు మధ్యలో రాజధాని వస్తే దాని వల్ల నాకేదో క్రెడిట్ వస్తుందని మాట్లాడుతున్నారు. దాని కోసం వీళ్లు చెప్పినట్లు ఎక్కడో దూరంగా తీసుకెళ్లి కడితే చాలా బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతుందని అంటే ఒక్కొక్క ఆలోచన ఒక్కొక్కరికి ఉండొచ్చు గానీ ఫైనల్‌గా మనం ఆలోచించాల్సింది ఏమంటే వీళ్లు చెప్పారా వాళ్లు చెప్పారా అనేది కాదు, ఏది న్యాయంగా ఉంటుంది, ఏది బాగుంటుందని ఆలోచిస్తున్నాను. 1994వ సంవత్సరంలో నేను మొట్టమొదటిసారి ముఖ్యమంత్రినైనప్పుడు, ఇంజనీరింగ్ కాలేజీలు కావాలని కోరుకున్నాను.  ఇదే మాదిరిగా అందరి మధ్యలో చర్చకు పెట్టాను.  డిబేట్

చేశాను. మెడికల్ కాలేజీలు కావాలని కోరుకున్నాను. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, కొన్ని ప్రైవేటు కాలేజీలను పెడదామంటే చాలా మంది ఆరోజు ప్రైవేటు కాలేజీలను పెట్టడానికి వీల్లేదు, మీరు ఏ కాలేజీని పెట్టినా గవర్నమెంటు ఆధ్వర్యంలో పెట్టాలని ఒత్తిడి తీసుకొచ్చారు. అనంతపురంలో కోఆపరేటివ్‌లో ఒక మెడికల్ కాలేజీని పెట్టాము. నాలుగు రోజులు కూడా జరగలేదు. ఆ కాలేజీని మళ్లీ గవర్నమెంటు తీసుకుంది. అది చూసిన తర్వాత వీళ్లు రాజకీయ కోణంలో ఆలోచిస్తున్నారు, ఇది కరెక్ట్ కాదనే ఉద్దేశంతో 30 నుంచి 300 ఇంజనీరింగ్ కాలేజీలకు పెంచాము. ఈరోజు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా తెలుగు వారు ఉద్యోగాలు చేస్తున్నారంటే, అందుకు కారణం ఆ రోజు నేను ధైర్యంగా తీసుకున్న నిర్ణయం తప్ప మరొకటి కాదు. అందుకనే గతసారి కూడా మీరు చూస్తే ఇదే సభలో మనం చూశాం. నేను రాజధాని ఎక్కడ ఉండాలన్నప్పుడు అందరికీ ఆమోదయోగ్యంగా ఒక సెంట్రల్ ప్లేస్‌లో ఉండాలని నేను చెబితే, ఆరోజున కూడా కొంత మంది వ్యతిరేకించారు. ఇప్పటికీ నాకు అనిపిస్తుంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టత లేదు. రాజధాని అక్కడ ఉండటం ఇష్టం లేనట్లే మాట్లాడారు తప్ప, ఆ పార్టీకి చెందిన ఏ వ్యక్తి కూడా అక్కడ రాజధాని ఉంటుందంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారంటే అది వాళ్ల విజ్ఞతకే వదలిపెడుతున్నాను. నేను దాని గురించి మాట్లాడటం లేదు.

అయితే ప్రభుత్వం ఈరోజు ఒక పద్ధతి ప్రకారం ఆలోచించి ముందుకుపోతోంది. ల్యాండ్ పూలింగ్ అనేది క్రొత్తగా మనం చేసింది కాదు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కోసం ప్రయత్నాలు జరిగాయి. గాంధీనగర్‌లో, ఛండీగడ్‌లో చేశారు. ఇలాంటి కొన్ని ప్రయత్నాలు కూడా జరిగాయి. అవన్నీ స్టడీ చేయడానికి మేము కమిటీని వేశాము. ఆ కమిటీ వెళ్లి స్టడీ చేసి వచ్చింది. ఆ తర్వాత మంత్రులతో స్థానిక శాసనసభ్యుని ఆధ్వర్యంలో ఇక్కడ ఒక కమిటీని వేశాము. రైతులందరితో ఒకటికి రెండు సార్లు మాట్లాడారు. నేను కూడా రెండు మూడు సమావేశాలను నిర్వహించాను. ఇవన్నీ చేసిన తర్వాత మొన్న కూడా రైతులు వచ్చి వాళ్లు సుముఖంగా ఉన్నామని చెప్పడం జరిగింది. ఇవన్నీ చూసిన తర్వాత నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. భారతదేశంలో ఎక్కడా లేనటువంటి ల్యాండ్ పూలింగ్‌ను ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చాం. క్రొత్త రాజధానికి ఇచ్చామని నేను గర్వపడుతున్నాను. ఇది విన్ విన్ సిట్యువేషన్ తప్ప మరొకటి కాదు. మొట్టమొదటిసారిగా ల్యాండ్ పూలింగ్ ఎందుకని మాట్లాడే వాళ్లు ఈరోజు కొంత మంది ఉన్నారు. కొంత మంది ఎందుకు తీసుకోవాలని మాట్లాడేవారు ఉన్నారు. ఎప్పుడైనా సరే ఒక డెవలప్‌మెంటు మనం చేయాలనుకున్నప్పుడు మనకు ల్యాండ్ ఎక్విజిషన్ ఉంది. ల్యాండ్ ఎక్విజిషన్‌లో చూస్తే ఈ ప్రాంతంలో 10 గ్రామాల్లో ఎకరా సుమారు రూ.3 లక్షలు ఉంది, కొన్ని గ్రామాల్లో రూ.4 లక్షలు ఉంది, కొన్ని గ్రామాల్లో రూ.8 లక్షలు ఉంది, మొత్తం మీరు చూస్తే ఇది 2012-13లో ఉన్న భూమి విలువ. మూడు సంవత్సరాల సగటును తీసుకుంటే ఇంకా తక్కువ వస్తుంది. ఒక వేళ ల్యాండ్ ఎక్విజిషన్‌లో పోతే రెండున్నర రెట్లు ఇచ్చినా వాళ్లకు పెద్దగా వచ్చే పరిస్థితి లేదు. నేను అవన్నీ ఆలోచించిన తర్వాత ఒక ప్రాంతంలో రాజధాని వచ్చినప్పుడు ఆ ప్రాంతంలోని ప్రజానీకానికి న్యాయం జరగాలి, అక్కడ రైతులకు

న్యాయం జరగాలి, వాళ్లు కూడా మా రాజధాని వచ్చింది, మేము కూడా బాగుపడ్డామనే అభిప్రాయం వారికి రావాలనే ఉద్దేశంతో ఈ రోజు ల్యాండ్ పూలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలియజేస్తున్నాను. ఇందులో చూస్తే రెండు రకాల భూములు ఉన్నాయి, ఒకటి మెట్ట భూమి, రెండోది జరీబు భూమి. మెట్ట భూములను మీరు చూస్తే రెసిడెన్షియల్‌కి 1000 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం, కమర్షియల్‌కి 200 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం. అదే మాదిరిగా మరొక ప్రక్కన అసైన్డ్ భూమి ఉంటే వాళ్లకు రెసిడెన్షియల్‌కు 800 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం, కమర్షియల్‌కి 100 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం. వీళ్లకు రూ.30 వేలను 10 సంవత్సరాల పాటు వార్షిక చెల్లింపు, ప్రతి ఏడాది రూ.3000లకు పెంచాము. జరీబు భూమి ఉన్నవారంతా కొంత బాధపడుతున్నారు. మా భూమిలో బాగా పంటలు వేశాము, నీళ్లు కూడా బాగా ఉన్నాయి, పండ్ల తోటలను వేస్తున్నామని బాధపడుతున్నప్పుడు వాళ్లకు 1000 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చి, 300 స్వేర్ యార్డ్స్‌ని కమర్షియల్ కింద ఇచ్చాము. అసైన్డ్ భూమి ఉంటే 800 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం, కమర్షియల్‌కి 200 స్క్వేర్ యార్డ్స్ ఇచ్చాం. అందరికీ కూడా రూ.50 వేలు ప్రతి సంవత్సరం ఇస్తూ ప్రతి ఏడాది రూ.5,000లకు పెంచే విధంగా నిర్ణయం తీసుకున్నాం.

ఇంతకు ముందు ఎస్ఈజడ్‌లకు భూములను తీసుకున్నారు. పేదవాళ్ల అసైన్డ్ భూమి ఉంటే దౌర్జన్యంగా లాక్కున్నారు. కానీ ఈరోజు పేదవాళ్ల మీద ఉన్న అభిమానంతో వాళ్లకు ఈరోజున నష్టపరిహారమిస్తున్నాం. ఇదే కాకుండా రైతులు ఇచ్చిన భూములకు చట్టబద్ధతను తీసుకురావాలనే ఉద్దేశంతో ఒక రసీదును ఇస్తున్నాం. తొమ్మిది నెలల్లో చట్టబద్ధమైన భూసేకరణ యజమాని ధ్రువపత్రాలను వాళ్లకు అందజేస్తున్నాం. ఆ తర్వాత మూడు సంవత్సరాల్లో భూమిని అభివృద్ధి చేసి పూర్తిగా వారికి అప్పజెప్పే బాధ్యతను తీసుకుంటాం. కొంత మంది రకరకాలుగా మాట్లాడారు. 3500 స్క్వేర్ యార్డ్స్ మిగిలిపోతుందని, కట్టుకుంటే గుడిసెలేస్తే, స్లమ్ తయారుచేస్తే 4800 స్క్వేర్ యార్డ్స్‌లో కూడా నిర్మించుకోవచ్చు. ఇది ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌తో నిర్మించాలనుకొంటున్నాం. ఏదో 1000 స్క్వేర్ యార్డ్స్ మాత్రమే ఇస్తున్నారు, దీని వల్ల లాభం ఏమిటని కొంత మంది మాట్లాడారు. డెవలప్ చేసిన తర్వాత 50 శాతాన్ని డెవలప్‌మెంటుకు పెట్టి మిగిలిన 50 శాతంలో ఒక్కొక్కరికి 1200 స్క్వేర్ యార్డ్స్, 1300 స్క్వేర్ యార్డ్స్ భూమిని ఇచ్చే పరిస్థితికి వచ్చాం.

...

అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తున్నాం. దాని వల్ల వాళ్ల భూమికి వ్యాల్యూ పెరుగుతుంది. ప్లాటే కాకుండా అందులో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ కూడా లిబరల్‌గా ఇవ్వబోతున్నాం. ఎంత ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ ఇస్తే అంత వ్యాల్యూ పెరిగే పరిస్థితి వస్తుంది. అదే విధంగా డెవలప్డ్ ప్లాట్స్ ఇస్తున్నాం. తద్వారా వాళ్ల భూమికి విలువ పెరుగుతుంది. ప్లాట్లే కాకుండా అందులో ఎఫ్.ఎస్.ఐ.ని కూడా లిబరల్‌గా ఇవ్వబోతున్నాం. ఎప్పుడైతే ఎంత ఎఫ్.ఎస్.ఐ. ఇస్తే అంత విలువ పెరిగే పరిస్థితి వస్తుంది. అలాంటి కార్యక్రమాలతో మనం ముందుకుపోతున్నాం తప్ప ఏదో రైతులకు అన్యాయం చేసే పరిస్థితి లేదు. నేను ఒక మాట చెప్పంగానే రైతులు పూర్తిగా

ప్రభుత్వం పైన నమ్మకం పెట్టుకుని స్వచ్ఛందంగా నూతన రాజధాని నగరానికి గాను తమ భూములను ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అలాంటి రైతులకు పూర్తిగా న్యాయం చేకూర్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు)

అధ్యక్షా, ఆ ప్రాంతంలో 22,405 మంది రైతులు వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. అందుకే ఆ రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల మొత్తం, ఒక్కొక్క రైతుకు లక్షా యాభై వేల రూపాయల వరకు రుణ మాఫీ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. రాష్ట్రమంతటా రుణమాఫీ సౌకర్యాన్ని కల్పించింది. ఆ రుణ మాఫీ సౌకర్యాన్ని ఆ ప్రాంతంలో కూడా కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వం రుణ మాఫీకి సంబంధించిన జి.వో. ప్రకారం ఆ ప్రాంతంలో మొత్తం రూ.200.00 కోట్లు వివిధ బ్యాంకుల్లో రైతులకు సంబంధించిన అప్పులుంటాయి. ఆ మొత్తం రూ.200.00 కోట్లు కూడా one time settlement క్రింద పూర్తిగా రుణాన్ని చెల్లించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందనే విషయాన్ని నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నూతన రాజధాని నగర నిర్మాణం నిమిత్తం భూములిచ్చిన రైతులందరికీ, అభివృద్ధి చేసిన అనంతరం వారికివ్వాలనుకున్న ప్లాట్లను కూడా అభివృద్ధి జరిగిన ప్రాంతానికి దగ్గర్లోనే కేటాయించడం జరుగుతుంది. అదే విధంగా రాజధాని ప్రాంతంలో ఎవరైతే నిర్మాణంలో భాగస్వామ్యులవుతారో వాళ్లందరికి నివాసాలు కల్పించినా, వాణిజ్యపరంగా ప్లాట్లను ఇచ్చినా సమీప ప్రాంతంలోనే ఏ జోన్‌లో ఉంటే అదే జోన్‌లో ఇచ్చి లాటరీ పద్ధతిన పూర్తిగా వాళ్లకు అప్పగిస్తాం తప్ప ఎక్కడ కూడా అవకతవకలు జరగడానికి వీలు లేదు. ఆ విధానం కూడా ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేస్తామనే విషయాన్ని నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, భూ సమీకరణలో భాగస్వామ్యులయ్యే రైతులకు స్టాంప్ డ్యూటీ గానీ, రిజిస్ట్రేషన్ ఫీజు గానీ, నాలా ఫీజు గానీ one time పద్ధతిన ప్రభుత్వం రద్దు చేయడం జరుగుతుంది. అదే విధంగా మౌలిక వసతులను ఆ ప్రాంతంలో కల్పించి, నిర్వాసితులకు ఎటువంటి అదనపు భారం వేయకుండా పూర్తిగా డెవలప్డ్ ప్లాట్స్‌ను అప్పజెప్పే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఎవరైనా రైతులు ఐదారు మంది కలిసి మాకు ఒకే ప్లేస్‌లో ప్లాట్లను ఇవ్వండని కోరుకుంటే, వారు కోరుకున్నట్లుగానే ప్లాట్స్ ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా కొంత మంది రైతులు కలిసి నాలుగైదు చోట్ల గాకుండా ఒకే దగ్గర వ్యవసాయ భూమిని ఇవ్వమని కోరితే అలాంటి వారికి అవసరమైన వసతిని కూడా కల్పిస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఆ ప్రాంతంలో భూమి లేనటువంటి వారు సుమారు పన్నెండు వేల మంది నిరుపేదలున్నారు. అలాంటివారిలో కౌలుదారులు కూడా ఉన్నారు. వారి విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించిన తరువాత అటువంటి వారికి Capital Regional Social Security Fundను ఏర్పాటు చేసి పది సంవత్సరాల పాటు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500/- ల చొప్పున

ప్రస్తుతం పొందుతున్న పెన్షన్ కాకుండా అదనంగా ఈ మొత్తాన్నిచ్చే బాధ్యతను కూడా తీసుకుంటామనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. గతంలో ఎక్కడైనా ఒక ఎస్.ఇ.జెడ్. (Special Economic Zone) వస్తే, అక్కడ భూములు కోల్పోయిన వారికి గానీ, ఆ ప్రాంతంలోని గ్రామాలకు మీరు ఎప్పుడైనా ఎక్కడైనా న్యాయం చేశారా అని అడుగుతున్నాను. కానీ, ఎప్పుడూ వాళ్లకు న్యాయం చేయలేదు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. కొన్ని ప్రాంతాల్లో ఎస్.ఇ.జెడ్.ల పేరుతో ఇష్టానుసారంగా ఫైరింగులు కూడా గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు జరిపి మనుషుల మరణాలకు కారణమైన చరిత్ర ఆనాటిది. ఆ విషయాలను మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. అదేవిధంగా ఈరోజున ఎవరైతే వేర్వేరు చోట్ల రైతులున్నారో వారంతా వేర్వేరు చోట్ల భూములను ప్రభుత్వానికి అప్పజెప్పితే అన్నింటినీ కన్సాలిడేట్ చేస్తాం. మెట్ట రైతులకు మెట్ట ప్రాంతంలో వారు కోరుకున్నట్టుగానే భూమిని ఇస్తాం. అదే విధంగా జరీబు రైతులకు జరీబు ప్రాంతంలో భూమిని ఇవ్వడం జరుగుతుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దేవాదాయ, ధర్మాదాయ శాఖకు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని భూములున్నాయి. దేవుళ్లకు కూడా అన్యాయం చేయడం కరెక్టు కాదు కాబట్టి ఆ శాఖకు కూడా అదే రకమైన పాలసీని అమలుచేస్తాం. ల్యాండ్ పూలింగ్ ఓనర్షిప్ సర్టిఫికేట్‌ను ఆ దేవాలయానికే ఇస్తాం. ప్రతి సంవత్సరం నేను చెప్పిన రేటు ప్రకారం ఆ దేవాలయాలకు కూడా నష్టపరిహారం గానీ, సంవత్సర వార్షిక పరిహారాన్ని సదరు దేవాలయాలకు అప్పగించడం జరుగుతుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకు మునుపే చెప్పినట్టుగా చిన్న, పెద్ద యజమానులు విడి విడిగా గానీ, అందరూ కలిసి గానీ భూ సమీకరణలో పాల్గొనవచ్చు. ఆ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. ఆ విషయంలో కొంత మంది కన్‌ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న వాళ్లను ఖాళీ చేయించి ఎక్కడికో పంపించి వేస్తారనే భయాన్ని కల్గించే ప్రయత్నాన్ని కొంత మంది చేస్తున్నారు. కానీ నివాసం ఉన్న గ్రామాల్లోని ప్రజలను ప్రభుత్వం ఎక్కడకూ పంపించదు. వాళ్లు నివాసం ఉండే గ్రామంలో గ్రామకంఠం ఏదైతే ఉందో వాళ్ల పేరుతో ప్రభుత్వం పట్టా ఇస్తుంది. అక్కడే ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించే బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుంది. మంచి ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఎక్కడైనా రోడ్డు విస్తరణ పనుల్లో ఇళ్లు కోల్పోయేవారికి వేరేచోట ఇంటి నిర్మాణం చేపట్టే బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. రెగ్యులరైజేషన్ చేసిన తరువాత ఆ ప్రాంతంలో అందరికీ ధ్రువపత్రాలను అందించడం జరుగుతుంది. డిసెంబర్ 8వ తేది, 2014 నాటికి స్థానికంగా ఎవరున్నారో వాళ్లందరి లిస్ట్ తయారుచేయమని అధికారులను ఆదేశించడం జరిగింది. నూతన రాజధాని ప్రాంతంలో ఎవరైతే ఉన్నారో, లేబర్ గానీ, మిగిలిన వారందరినీ పరిగణనలోకి తీసుకుని ఎన్‌లిస్ట్ చేసి,

ఆధార్ అకౌంట్‌కు సింక్రనైజ్ చేసి భవిష్యత్తులో వీళ్ల ఆరోగ్యం కోసం, విద్య కోసం ఉచితంగా అందరికి సదుపాయం కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం తరఫున ఏ ప్రయోజనం వచ్చినా మొదటి ప్రాధాన్యత అక్కడ స్థానికంగా ఉండేవారికే వర్తింపజేస్తాం. ఆ ప్రాంతంలో వృద్ధుల కోసం ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుచేస్తాం. ఎన్ని అవసరమైతే అన్ని వృద్ధాశ్రమాలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఎన్.టి.ఆర్. క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటుచేసి ఆ ప్రాంతాలను పూర్తిగా ఆదుకునే బాధ్యతను తీసుకోవడం జరుగుతుంది. విద్యార్థులకు, నిరుపేదలకు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేస్తుంది. ఎవరికి ఎటువంటి అనుమానం అవసరం లేదు. అపోహలతో ఎవరూ ఎక్కడకు వలస పోనవసరం లేదు.

అధ్యక్షా, నూతన రాజధాని నిర్మాణానంతరం నిరుద్యోగ యువతకు ఇంకా మెరుగైన ఉద్యోగావకాశాలొస్తాయి. ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి యువత హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భాన్ని గతంలో మనం చూశాం. అట్లాగే వేరే రాష్ట్రాల నుంచి యువత ఉద్యోగ, ఉపాధి కోసం హైదరాబాద్ నగరానికి వచ్చింది. అంతే గాకుండా వేరే దేశాల నుంచి కూడా ఉపాధి, ఉద్యోగాలు వెతుక్కుంటూ హైదరాబాద్ నగరానికి యువత వచ్చింది. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. కాబట్టి ఎవరూ ఎక్కడకూ పోనవసరం లేదు. వేరే ప్రాంతాల నుంచి యువత నూతన రాజధాని నగరానికి ఉద్యోగాల కొరకు వస్తారు. ఉపాధి కోసం ప్రజలు నూతన రాజధాని నగరానికి రావడం కూడా జరుగుతుంది. సంవత్సరం పొడువునా అంటే 365 రోజులు "జాతీయ ఉపాధి హామీ పథకం" ఆ ప్రాంతంలో అమలుచేయడం జరుగుతుంది. అదే కాదు. నిరుద్యోగ యువతకు శిక్షణ, నైపుణ్యం పెంపొందించి ప్రత్యేకంగా శిక్షణనిచ్చేందుకు గాను స్కిల్డ్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేసి, శిక్షణానంతరం జీవితంలో స్థిరపడేందుకు గాను నిరుద్యోగులు కోరుకుంటే రూ.25.00 లక్షల వరకు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలను ఇప్పించి, వాళ్లకు ఉపాధి కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని మీకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా నిరుద్యోగ యువత వారి శిక్షణా కాలంలో ప్రభుత్వం స్టైఫండ్‌ను ఇచ్చి వారిని ఆదుకుంటుందని కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాజధాని నిర్మాణం కోసం స్థానికంగా కొంత మందికి ట్రాక్టర్లున్నాయి. వాటిని నిర్మాణ నిమిత్తం ఉపయోగించుకోవాలంటే రేపు జరిగే ప్రతి పనికి స్థానికంగా లభ్యమయ్యే ట్రాక్టర్లను కిరాయికి తీసుకుని వారికి కూడా సహాయం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుంది. ఆ ప్రాంతంలోని భూముల్లో టేకు చెట్లు ఉన్నాయంటే పూర్తిగా వాటిని నరుక్కునే అధికారాన్ని కూడా స్థానికులకే ఇస్తున్నాం. తద్వారా వచ్చే లాభాన్ని కూడా వారే తీసుకునే విధంగా ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. అక్కడి స్థానికులు కొంత మంది నా దృష్టికి తెచ్చారు. రాజధాని నిర్మాణంలో మమ్మల్ని భాగస్వామ్యులను చేయండి, మాకు కూడా గుర్తు ఉండే

విధంగా మా ప్రాంతంలోని నాయకుల పేర్లను ప్రభుత్వ భవనాలకు పెట్టండని కోరారు. గుంటూరు జిల్లా నాయకులు స్వర్గీయ శ్రీ ఎం.ఎస్.ఎస్.కోటేశ్వరరావు గారి పేరును ప్రభుత్వ భవనానికి పెట్టమని కొంత మంది స్థానికులు నన్ను కలిసి కోరడం జరిగింది. వెంటనే నేను వాళ్లకు హామీ ఇవ్వడం జరిగింది. స్థానికుల సెంటిమెంట్‌ను గౌరవించడం కొరకు ఆయన పేరును ఒక ప్రభుత్వ భవనానికి పెడతామని నేను వారికి హామీ ఇవ్వడం జరిగింది.

ఈ పంట పూర్తిగా యజమానే తీసుకోవడం కోసం, పూర్తిగా తుది ఫలసాయం అందేవరకు మాకు అనుమతి ఇవ్వమని కోరారు. అందుకు ప్రభుత్వం కూడా తప్పకుండా అనుమతిస్తుంది. భూ యజమానులు తుది ఫలసాయం పొందాకే రాజధాని నగర నిర్మాణ పనులు మొదలవుతాయని నేను హామీ ఇచ్చాను.

అధ్యక్షా, ఎవరికో దోచిపెడతారని కొంత మంది ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, ఎవరికీ దోచిపెట్టడం జరగదు. నేను ఒకటే పాలసీ పెట్టాను. ఆ పాలసీ ప్రకారం మీరు ఎంత కోరుకున్నా మీకు వచ్చేది మాత్రం మెట్టప్రాంతంలో ఎకరానికి 1200గజాలు, జరీబు ప్రాంతంలో 1300గజాలు వస్తుంది. ఆ విషయంలో కొంతమంది అడిగారు. మేము భూమిని అమ్మాలనుకుంటున్నాం, మీరు రిజిస్ట్రేషన్ బ్యాన్ చేస్తే ఇబ్బంది వస్తుందనే విషయాన్ని ప్రస్తావించారు. నేను ఒకటే చెప్పాను. రిజిస్ట్రేషన్‌ను బ్యాన్ చేయడం జరగదనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఏ ఒక్కరికీ లాభం చేకూర్చను. నేను నిర్దేశించిన ప్రభుత్వ పాలసీ ప్రకారం నిర్ణయం ఉంటుంది తప్ప ఎవరికీ లాభం చేకూర్చే ప్రసక్తే లేదనే విషయాన్ని చాలా స్పష్టంగా నేను చెప్పడం జరిగింది.

అధ్యక్షా, పచ్చ కామెర్లు ఉన్న వాడికి ప్రపంచం మొత్తం పచ్చగా కనిపిస్తుంది. అదే ప్రస్తుతం కనబడుతోంది. ఈ ప్రభుత్వంలో అలాంటివి జరగవు, జరిగే సమస్యే లేదని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఇంకోవైపు ఈ ప్రాంతంలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్లు యథావిధిగా జరుగుతాయి. కానీ, ఈరోజున ఉండే మార్కెట్ రేటు ప్రకారం మాత్రమే జరుగుతాయి. అదే విధంగా రేపు మాత్రం ప్రభుత్వ పాలసీ చాలా స్పష్టంగా ఉంటుంది. వాళ్లకిచ్చేది ఇప్పటి రేటు ప్రకారం మెట్ట ప్రాంతంలో ఎకరానికి 1200గజాలు, జరీబు ప్రాంతంలో 1300గజాల ప్రకారం ప్రభుత్వ పాలసీ అందరికీ వర్తిస్తుందని మీకు తెలియజేసుకుంటున్నాను. నిమ్మ, సపోట, జామ వంటి పండ్ల తోటలున్నాయి. వాళ్లు అదనంగా సహాయం చేయమని కోరారు. అటువంటి పండ్ల తోటల యజమానులకు కూడా ఎకరానికి రూ.50,000/- చొప్పున ప్రభుత్వ సహాయాన్ని అందించడం జరుగుతుందని కూడా మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నాను. బౌండరీస్ చెరిపివేశాక భూమి మారిపోతుందనే అపోహను కొంత మంది స్థానికంగా సృష్టిస్తున్నారు. కానీ, అటువంటిదేమీ జరగదు. ఇప్పుడే మొత్తం ఎవరి భూమి ఎంతుందో నోటిఫై చేస్తాం, డీటైల్డ్ సర్వే చేస్తాం, ప్రతి గ్రామంలో వివరాలను ఉంచుతాం. ఆ తరువాత స్థానికుల నుంచి వచ్చే అబ్జెక్షన్స్ స్వీకరిస్తాం. తుదకు సవరణలన్నీ చేసిన తరువాతనే పబ్లిసైజ్ చేసి ల్యాండ్

పూలింగ్‌కు ప్రభుత్వం వెళుతుంది. తద్వారా ఎవరికీ ఇబ్బంది కల్గదనే విషయాన్ని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకోవైపు భూసమీకరణలో పాల్గొనే రైతులు capital gains కావాలంటున్నారు. అదేవిధంగా ఆదాయపు పన్నుకు సంబంధించిన మినహాయింపులు ఇప్పించమని కోరారు. కానీ, ఆ అంశం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది కాబట్టి కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా ఆ అంశాన్ని తీసుకువెళ్లి మాట్లాడడం జరుగుతుంది. నూతన రాజధాని నగర నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వానికే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంటుంది. స్థానికంగా ఉండే రైతులను ఆదుకోవాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఆదాయపు పన్ను మినహాయింపుకు సంబంధించిన వెసులుబాటును కూడా కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అదే విధంగా శ్మశానాల కోసం, ఇతర సామాజిక అవసరాల కోసం అన్ని మతాల వారికి న్యాయం చేకూరే విధంగా ప్రభుత్వ కార్యక్రమం ఉంటుందని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం 27 పాయింట్స్‌తో రూల్స్‌ను ఫ్రేమ్ చేయబోతోందని నేను ముందే చెప్పాను. ముందు చట్టం, ఆ తరువాత రూల్స్ అని చెప్పడం జరిగింది. చట్టం అయిన తరువాత, రూల్స్ ఫ్రేమ్ చేసిన పిమ్మట, ఆ రూల్స్ కూడా మళ్లీ ఆమోదం కొరకు అసెంబ్లీ ముందుకు వస్తాయి. అసెంబ్లీకి వచ్చాక ఆ రూల్స్‌ను గౌరవ సభ్యులందరికీ సర్క్యులేట్ చేయడం జరుగుతుంది.

…

మనం ఈరోజు గుర్తుంచుకోవల్సిందేమంటే ఇది ఒక పద్ధతి ప్రకారం చేశాం. ఎక్కడా కూడా ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు లేదు. మిమ్మల్ని కోరేదేమంటే, మన భవిష్యత్ కోసం, భావితరాల భవిష్యత్ కోసం మన తెలుగు జాతి గర్వపడే విధంగా ఒక రాజధానిని నిర్మించుకోవల్సిన అవసరం ఉంది.

అంతే కాకుండా ఒక్కొక్కసారి ఒక్కో సంక్షోభం, వస్తుంది. అయినా ఇది ఒక అవకాశం. దీనిని ఒక సవాలుగా తీసుకోవలిసిన అవసరం ఉంది. మనకు ఎలాంటి వనరులున్నాయి, వనరులు లేనప్పుడు ఏం చేయాలి, ఏవిధంగా సర్వశక్తులు కూడబలుక్కోవాలి. చట్టంలోపెట్టారు కాబట్టి కేంద్రప్రభుత్వం కూడా ఇందులో సహాయం చేయాల్సిన అవసరం ఉంది. నేను అప్పటినుండి ఒకటే కోరుతున్నాను. ఒక రాజధాని కట్టాలంటే హైదరాబాద్ వంటి రాజధాని రావాలంటే 4 నుండి 5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంది.

అది ప్రైవేట్ పెట్టుబడి కావచ్చు, మౌలిక వసతులుతో ప్రభుత్వం పెట్టే పెట్టుబడి కావచ్చు. కేంద్రం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే పెట్టుబడులు కావచ్చు. ఇవన్నీ పెడితే తప్ప రాజధాని

ఏర్పడదు. ఆ రాజధాని ఏర్పడితేే తప్ప మనం అనుకున్న ప్రగతిని సాధించలేం. ఈరోజు ఏదో ఒక సచివాలయం, ఒక అసెంబ్లీ నిర్మిస్తే రాజధాని కాదు. ఆ విషయం మనం గుర్తుంచుకోవల్సిన అవసరం ఉంది. ఏదో రెండు వేల కోట్లు, మూడు వేలు కోట్లతో రెండు వేలు లేదా మూడు వేల ఎకరాల్లో రాజధాని కడితే ఆ రాజధాని దేనికీ ఉపయోగపడే పరిస్థితి ఉండదు.

అదే సమయంలో రాజధాని నిర్మాణం ఎంత ముఖ్యమో వికేంద్రీకరణ కూడా అంతే ముఖ్యం. దీనికోసం ఏ ప్రాంతాన్ని, ఏ జిల్లానూ విస్మరించనని గతంలో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కొంత మంది చాలా తెలివితో మాట్లాడుతూ మా దగ్గర విమానాలు దిగవు, విమానాలు ఎక్కలేం అంటూ చాలా అమాయకులుగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. వారు చాలా తెలివైన వారు కాబట్టే వారు ఇవన్నీ మాట్లాడగలుగుతున్నారు. ఇక్కడుండే నాయకులను చూస్తే ఆంధ్రా ప్రాంతం కంటే కడపలో ఉండే రాజకీయ నాయకులు ఎన్నికల్లో చాలా ఎక్కువ మొత్తంలో కోట్లలో ఖర్చు పెడుతున్నారు. ఆ విషయం కూడా అందరూ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

అక్కడ ప్రజలు అభివృద్ధి చెందకపోగా నాయకులు అభివృద్ధి చెందారు. ఈ నాయకులను చూస్తే బాధ కలుగుతుంది. ఈరోజు మిమ్మల్ని కోరేదేమంటే, మా ఊరు నుండి బస్సు వేయమన్నారు. చాలా ఎగతాళిగా ఏదో విమానాలు వస్తున్నాయంటూ మాట్లాడారు. ప్రపంచం అంతా ఆ విధంగానే అభివృద్ధి చెందింది. ఈరోజు భారతదేశంలో స్పీడ్ ట్రైన్స్ వచ్చాయి, ఆంధ్ర ప్రాంతంలో నష్టాలు ఉన్నా భగవంతుడు కొన్ని వనరులతో కూడిన తీర ప్రాంతాన్ని ఇచ్చాడు. బంగాళాఖాతంలో తూర్పు ఆసియా దేశాలకు మనం మధ్యలో ఉన్నాం. ఇండియాకు గేట్‌వేగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచంలో ఎగుమతులు, దిగుమతులకు ఒక లాజిస్టిక్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటుచేసుకొనే అవకాశం ఉంది. అటువంటప్పుడు రాయలసీమలో కూడా నాలుగు లేన్ల రహదారులు రావాలి. అవి కూడా ప్రతిపాదిస్తున్నాం. నేను ప్రతిపాదించడమే కాదు కేంద్రం కూడా ఇవన్నీ మనకు రాష్ట్ర విభజన బిల్లులోనే పెట్టారు. అవన్నీ మనకు రావలసిన అవసరం ఉంది. ఒక పక్కన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేసుకోవాలి. ఈరోజు కొంతమంది మాట్లాడుతున్నారు మేము మేధావులం కదా ప్లానింగ్ అంతా మేమే చేస్తాం, ఇంకెవరూ అవసరం లేదు, మాకే అప్పగించండి అంటూ మాట్లాడుతున్నారు. మీ ఆలోచనలు ఉంటే ఇవ్వండి మేము కాదనము. ఉపయోగపడే ప్రతి ఆలోచనను తీసుకుంటాను, ఉపయోగించుకుంటాం. రాష్ట్రంలో, దేశంలో, విదేశాల్లో ఉండే బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తీసుకుకుంటాం. One of the best Capital కింద తయారు చేద్దాం.

21వ శతాబ్దంలో రాజధానిని కడుతున్నాం. 22వ శతాబ్దానికి కూడా ఇది ఒక రాజధానిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒక మాటలో చెప్పాలంటే ఈరోజు మనం ఉన్న ఈ భవనానికి వచ్చిన మొదటి రోజునే చెప్పాను. ప్రస్తుతం అయితే కొంత వెసులుబాటు కల్పించారు. కానీ వచ్చినప్పుడు ఇది చాలా బాధాకరంగా ఉంది. మళ్లీ మనం 1978-80వ సంవత్సరానికి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. అందుకనే ఇక్కడున్న సభ్యులకు నేను తెలియజేసేదేమనగా మనం ఒక నూతన రాజధానిని నిర్మించుకుంటున్నాం. దీనిలో మీరందరూ భాగస్వాములుగా ఉండండి. ఈరోజు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ సింగపూర్ వంటి దేశంతో ఏదో లాలూచీ పడుతున్నానంటూ మాట్లాడుతున్నారు. సింగపూర్‌లో ఎవరైనా అవినీతికి పాల్పడి ఆ దేశం నుండి బయటకు వచ్చిన సందర్భాలు లేవు. ఆ విషయం మీరు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.

ఆ దేశంలో మొన్న కూడా చూశాను, ఆ దేశంలో లిటిల్ ఇండియా అనే ఒక ప్రదేశం ఉంది. అక్కడ మనవాళ్లు చిన్న గొడవ పడి ఇష్ట ప్రకారం చేస్తే 24 గంటల్లోనే అక్కడ ఉండే వారందరిపై చర్యలు తీసుకొని, ఎవరైతే తప్పు చేశారో వారిని బయటకు పంపించి మిగిలిన వారిని జైలులో పెట్టిన పరిస్థితిని చూశాను.

జపాన్‌కు గానీ, సింగపూర్‌కు గానీ ట్రాన్స్‌పరెన్సీ ఉంది. ఆ విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. ఈరోజు వారు వచ్చి మాస్టర్ ప్లాన్, కోర్ ఏరియా డెవలప్‌మెంట్స్ చేసి మనకు ఇస్తారు. తరువాత దీనిని డెవలప్ చేయాలంటే చాలమంది పెట్టుబడిదారులు కావాలి. వారందరూ వచ్చి మనకు పెట్టుబడులు పెడితే తప్ప మనం అనుకున్న అభివృద్ధి జరిగే పరిస్థితి లేదు. ఏ పని చేసినా పద్ధతి ప్రకారం చేస్తాం, ఎవరికీ అనుమానం అవసరం లేదు. అట్లా అని మీరు అడ్డం పడాలనుకుంటే... మీరు అడ్డం పడినా ప్రజలకు నచ్చజెప్పి నేను ముందుకు పోతాను తప్ప మీరు చెప్పినట్లు వినడానికి సిద్ధంగా లేను. తెలుగుదేశం పార్టీకి మంచిపేరు వస్తే చూసి ఓర్వలేకపోతున్నారు. మీ ప్రవర్తన అంతా అదే విధంగా కనిపిస్తోంది. అందుకే ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అప్పీల్ చేస్తున్నాను, తెలుగువారు అందరూ, తెలుగు జాతి అంతా గర్వపడే విధంగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు తిరుపతికి వచ్చిన సందర్భంలో పెట్టిన మీటింగ్‌లో ఆయన ఒక మాటన్నారు. తెలుగుజాతి అధైర్యపడింది, నేను అండగా ఉంటాను, దిల్లీ కన్నా మెరుగైన రాజధానిని నిర్మించేందుకు మీరు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. అన్ని విధాలా నేను మీకు సహకరిస్తానని వారు చెప్పడం జరిగింది. నేను మళ్లీ మళ్లీ అక్కడున్న ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. One of the Best Land Pooling System ఇచ్చాం. భూసేకరణలో రైతులకు నష్టం కలుగుతుంది, అక్కడున్న ప్రజానీకం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఒకాయన మాట్లాడుతూ నూజివీడు, మరొకాయన దొనకొండ అంటూ

మాట్లాడుతున్నారు. ఎందుకు ఇక్కడే నిర్మించాలి అంటున్నారు. ఇవన్నీ అక్కడున్న ప్రజానీకం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

ఈరోజు మరో సభ్యులు అక్కడ సాగునీటి సదుపాయం ఉందని అంటున్నారు. అక్కడున్న సాగునీరును తీసుకొచ్చి మెట్ట ప్రాంతాలకు కూడా నీరు ఇవ్వచ్చు. ఆ విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. రాజధాని ఎక్కడున్నా నీరు కావాలి. మిగులు నీరు మరో ప్రాంతానికి ఇచ్చే అవకాశం ఉంది. ఇంకో విషయం ఏమంటే అక్కడ ఇరిగేషన్ ఉన్నప్పటికీ రైతులు ముందుకొచ్చి భూములు ఇస్తామంటున్నా వీలుకాదని మీరు మాట్లాడుతున్నారు. అక్కడ ఉన్న వారు రాష్ట్రానికి మధ్యలో ఉన్నారు. వారెవరూ రాష్ట్రం విడిపోవాలని కోరుకోలేదు. రాష్ట్రం విడిపోయిన తరువాత వారు ఆలోచించి మా ప్రాంతంలో కూడా రాజధాని వస్తుందని వారు కోరుకుంటే అది కూడా తప్పా అని అడుగుతున్నాను. దయచేసి ఇవన్నీ మానుకొని సహకరించండి.

...

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఇల్లు కట్టుకోవాలంటే మనం ఏవిధంగా ఆలోచిస్తామో అదేవిధంగా మీరు కూడా ఆలోచించవలసిన అవసరముంది. నేను మొదటి రోజున ఒక విషయం చెప్పాను. నేను ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఈ నూతన రాజధాని ప్రజా రాజధానిగా తయారు కావాలి. ప్రతి ఒక్కరి కంట్రిబ్యూషన్ ఈ రాజధాని నిర్మాణంలో ఉండాలి. ఒక ఇటుక గాని, ఇటుక విలువ చేసే డబ్బులు గాని, ప్రతి ఒక్కరూ ఇచ్చి, మా శ్రమ కూడా ఈ రాజధాని నిర్మాణంలో ఉంది, ఇది నేను నిర్మించుకున్న రాజధాని అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. తమ సొంత ఇంటిని ఏవిధంగా నిర్మించుకుంటారో, ఆ విధంగా రాజధానిని కూడా నిర్మించుకుంటాననే భావన ప్రతీ ఒక్కరిలో రావలసిన అవసరం ఉంది. రాజధాని నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా తీసుకుంటాం.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యులుగా చేస్తాం. రాజధాని నిర్మాణంలో వ్యాపారులు, ఎన్నారైలు, పేదవారు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ప్రతి ఒక్కరిలో చాలా కసి వచ్చింది, బాధ పడ్డారు. విభజన చేసినప్పుడు కేంద్రప్రభుత్వం అవమానించి, తీవ్రంగా గాయపరిచింది. కనీసం ఒక్క మాట, ఈ రాష్ట్రంలో ఒక్క నాయకుడుతో కూడా మాట్లాడలేదు. మీరు రాజధానిని ఎక్కడ కట్టుకుంటారన్న మాట మాట్లాడే పరిస్థితి లేదు. రాజధాని ఎక్కడ కట్టుకోవాలో నిర్ణయించకుండా, కమిటీని వేసి మనలో మనకు గొడవలు పెట్టాలనే ప్రయత్నం చేశారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ పడ్డారు, అవమానపడ్డారు. మామూలుగా కాదు, హ్యుమిలియేషన్ ఫీలయ్యారు. ఆ కసే, ఆ కోపమే మొన్న ఎన్నికలలో మమ్మల్ని గెలిపించింది. అందుకనే ఏ పార్టీ అయితే ఆరోజు అలా చేశారో ఆ పార్టీని చిత్తుచిత్తుగా అడ్రెస్ లేకుండా ఇంటికి పంపించారు. ఆ పార్టీతో కలిసిన వాళ్లని కూడా ఓడించారు. ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రజలను నేను కోరేదేమంటే రాజకీయాలకు

అవకాశం ఇవ్వవద్దు. రాజధాని నిర్మాణం అన్నది ఒక ప్రజా ఉద్యమంగా చేద్దాం. ప్రజా రాజధానిగా కట్టుకుందాం.

ఇప్పుడే సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్టు తప్పకుండా ఏవిధంగా చేయాలో ఆలోచిద్దాం గానీ, నేను ఇప్పుడే కమిట్ కాను. మీ అందరికీ మంచి ఇండ్లు కట్టిస్తాం. దాంట్లో ఢోకా లేదు. అది మీ సొంతమా, ప్రభుత్వ ఇల్లా అనేది వేరే విషయం కానీ, మీకు మంచి ఇళ్లు ఉంటాయి. మీకు ఆ బాధ కూడా లేదు. ఇకనైనా రాజకీయాలను వదిలిపెట్టమని అల్టిమేట్‌గా అందర్నీ కోరుతున్నాను. నూతన రాజధానిని కట్టుకుందాం, ప్రజా రాజధానిని కట్టుకుందాం. ప్రతిఒక్కరి కాంట్రిబ్యూషన్ నూతన రాజధాని నిర్మాణంలో ఉండాల్సిన అవసరం ఉంది. మీ శ్రమ కూడా ఉండాల్సిన అవసరం ఉంది. తరువాత మీలో కూడా ఒక తృప్తి, ఆనందం ఉంటుంది. నా శ్రమతో కూడా ఈ రాజధానిని కట్టుకున్నానని మీరు కూడా చెప్పుకొనే పరిస్థితి రావాలి. లేకపోతే భావితరాలు మనల్ని క్షమించవు. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని మరొక్కసారి కోరుకుంటున్నాను. ఇప్పటివరకూ చేసిన రాజకీయాలు చాలు. ఇప్పటికైనా కలిసి రండి. అందరం కలిసి ఒక నూతన రాజధానిని, ప్రజా రాజధానిని మనందరి కష్టంతో కట్టుకుందాం.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

రాష్ట్ర విభజన జరిగినప్పుడు కోపంతో, హ్యుమిలియేషన్‌తో ఎంతగా బాధపడ్డారో, ఆ కోపం, హ్యుమిలియేషన్‌ను మర్చిపోవడానికి వీల్లేదు. దానిని కసిగా మార్చుకుని మనకు ద్రోహం చేసిన వ్యక్తులకు ఒక గుణపాఠం చెప్పే పరిస్థితికి తీసుకొద్దాం. దయచేసి కలిసి రమ్మని, మరొక్కసారి చేతులెత్తి మీ అందరికీ కూడా నమస్కారాలు పెడుతూ విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

ప్రజలందరికీ మరొక్కసారి కోరుకొంటున్నాను. అక్కడుండే రైతాంగానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ రాజకీయ నాయకుడు చెప్పినా వినొద్దండీ. మీకు న్యాయం చేసే బాధ్యతను నేను తీసుకున్నాను. తప్పకుండా మీకు న్యాయం చేస్తాను, చేసి తీరతాను. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు) ఎన్ని ఇబ్బందులు వచ్చినా మొట్టమొదటిసారిగా గౌరవం ఇచ్చేది మీకే. ఈ రాజధాని వల్ల వచ్చే లాభం మొట్టమొదటిసారిగా అక్కడున్న ప్రజానీకానికి, రైతులకు దక్కాలి. మిమ్మల్ని అన్ని విధాలా ఆదుకోవడానికి మేం ముందుకొస్తామని మరొక్కసారి తెలియజేసుకొంటూ, ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా మాట్లాడారు. ల్యాండ్ పూలింగ్ గురించి ఎంత గొప్పగా చెప్పుకొచ్చారంటే, తనకు రైతుల మీద ప్రేమ ఎక్కువ ఉంది కాబట్టి ల్యాండ్ పూలింగ్ చేస్తున్నానని, ల్యాండ్ అక్విజిషన్ చేయటం లేదని చెప్పుకొచ్చారు. నిజంగా, ఎంత గొప్పగా కథ  అల్లారంటే... అసలు కారణం ఏమంటే 2014వ సంవత్సరం జనవరి నెల నుంచి యాక్ట్ వచ్చిన తర్వాత, ఆ ప్రాంతమంతా ఇరిగేటెడ్ మల్టీ క్రాప్ ల్యాండ్ కాబట్టి చంద్రబాబునాయుడుగారు ల్యాండ్ అక్విజిషన్ చేయాలనుకున్నా చేయలేరు. కాబట్టి "ల్యాండ్ పూలింగ్'' అన్న ఒక కాన్సెప్ట్‌ని తీసుకొచ్చి, "ల్యాండ్ ఫూలింగ్‌తో'' రైతులందర్నీ మోసం చేసే కార్యక్రమం చేస్తున్నారు.

అధ్యక్షా, ఇది ఒక్కటే కాదు.  చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన సిఆర్‌డిఎ బిల్లును ఒకసారి చూస్తే, ఆ బిల్లులో రైతులకు, రైతు కూలీలకు, అదే విధంగా కౌలు రైతులకు సంబంధించిన హక్కుల గురించి ఎక్కడా లేదు.  ప్రభుత్వానికున్న అధికారాల గురించి మాత్రమే సిఆర్‌డిఎ బిల్లులో పెట్టడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్ చేయాల్సి వస్తే కాంపెన్సేషన్ విపరీతంగా ఇవ్వాల్సి వస్తుందని, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్స్‌ను విపరీతంగా చెయ్యాల్సి వస్తుందని, ఇవే కాకుండా  ఆ ప్రాంతమంతా ఇరిగేటెడ్ మల్టీ క్రాప్ ల్యాండ్ కాబట్టి, అసలు అక్విజిషన్ కూడా చేయలేము కాబట్టే ఈ ల్యాండ్ పూలింగ్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చారు.

అధ్యక్షా, ఇక్కడ నేను ఒకటి చెప్పాలి.  చంద్రబాబునాయుడుగారు 50,000 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ అయితేనేమి, ల్యాండ్ పూలింగ్ అయితేనేమి, ఏరకమైన పేరు పెట్టినా కూడా 50,000 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ చేయాలనుకున్నారు. 50,000 ఎకరాల ల్యాండ్ అక్విజిషన్‌లో 50 శాతంగా అంటే 25,000 ఎకరాలు రోడ్లకు, పార్క్‌లకు, కొద్దిగా వీకర్ సెక్షన్ హౌసింగ్‌కు, కొద్దిగా స్కూల్స్‌కు, హాస్పటల్స్‌కు కేటాయించాలని అనుకున్నారు. ఆ తర్వాత రైతులకు 1200 గజాలు ఇస్తారంట. మొత్తం 50,000 ఎకరాలలో అక్వైర్ చేసిన దాంట్లో 25,000 ఎకరాలు ఇతరత్రా వాటికి, 12,000 ఎకరాలు రైతులకు ఇవ్వబోతున్నారు.  అంటే ఇంకా మిగిలి ఉన్నది 13,000 ఎకరాలు. ఈ మిగిలిన 13,000 ఎకరాలతో చంద్రబాబునాయుడుగారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయబోతున్నారని నిస్సిగ్గుగా చెబుతున్నారు.

అధ్యక్షా, ఇక్కడ నేను ఒక విషయం చెప్పాలి. మామూలుగా అయితే ఇదే రైతులు డెవలప్ చేయాలనే ఉద్దేశంతో డెవలపర్‌కి భూములు ఇస్తే, ఆ డెవలపర్ రోడ్లు, డ్రైయినేజ్‌లు, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తాడు. వీటికి ఎకరాకు రూ.40,00,000 కంటే ఎక్కువ కానే కాదు.  ఇదే రైతు తన ఎకరా భూమిని తీసుకెళ్లి డెవలపర్‌కిస్తే ఆ రైతుకి ఈ డెవలపర్ రూ.40,00,000

మాత్రమే పెడుతున్నారు కాబట్టి, డెవలపర్ 30 శాతం తీసుకుని, రైతుకు డెవలప్డ్ ప్లాటు 70 శాతం ఇస్తాడన్న విషయం అందరకూ తెలిసిన విషయమే.

అధ్యక్షా, ఈ రకంగా ఆ రైతులకు రావలసిన గజాలను తగ్గించి వాళ్లకు కేవలం తక్కువ గజాలను మాత్రమే ఇచ్చి, ఆ మిగిలిన భూమిని మీరు, మీ డెవలపర్స్ తీసుకుని, మీరు బాగుపడే వ్యాపారం చేస్తున్నారు. మీరు చేయవలసింది నేను చెబుతున్నాను. మీరు చేయవలసింది ఏంటంటే ఒక మాస్టర్ ప్లాన్‌ను గీయండి.

...

మీరు మాస్టర్ ప్లాన్ ఇవ్వండి. మాస్టర్ ప్లాన్ ఇచ్చి జోనింగ్ చేసిన తరువాత మీరు వదిలేయండి. అప్పుడు రైతులు వాళ్ళంతట వాళ్ళే వ్యాపారాలు చేసుకుంటారు, వాళ్ళంతట వాళ్ళే రాజధానిని నిర్మించుకుంటారు. మీరు కేవలం రోడ్లకు అవసరమైన మేరకు మాత్రం భూమిని సేకరిస్తే ప్రజలు హర్షిస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రైతులు చేస్తే, ఏదైనా మిగిలితే రైతులకు మిగులుతుంది. కానీ, ఆ రైతుల నుండి తీసుకుని, మీరే వ్యాపారం చేయాలనుకునే ఆ దిక్కుమాలిన ఆలోచన విరమించుకోవాలని సభాముఖంగా కోరుతున్నాను. (బెల్)

ఇటువంటి పరిస్థితుల్లో, ఈ బిల్లు అంతా డెవలపర్ ఎన్టిటీ అనిచెప్పి, కొంతమంది వ్యక్తులను క్రియేట్ చేసి, వాళ్ళను దళారులుగా వాడుకునే, ప్రయత్నం చేస్తూ, వాళ్ళకోసమూ, తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడు గారి బినామీల కోసమూ ఈ వ్యవస్థనంతా కూడా నాశనం చేసే పరిస్థితి కనిపిస్తూ ఉంది. కాబట్టి, (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం) కాబట్టి, ఇది కోర్టుల్లో నిలబడుతుందన్న నమ్మకం ఏమాత్రం లేదు. ఖచ్చితంగా రైతులకు కోర్టుల్లో న్యాయం జరుగుతుంది. చంద్రబాబునాయుడి గారి మోసం ఇక్కడ బట్టబయలవుతుంది.

అధ్యక్షా, సి.ఆర్.డి.ఎ. బిల్లులో జరుగుతున్న తప్పిదాల గురించి నేను మాట్లాడినప్పుడల్లా, మాటిమాటికీ మీకు ఆ ప్రాంతంలో రాజధానిని పెట్టడం ఇష్టం లేదు, అందుకనే మీరు ఈ మాదిరిగా మాట్లాడుతున్నారంటూ ఒక బండ వేస్తారు. నేను ఒక్క మాట చెప్పదలచుకున్నాను. దయ ఉంచి మీరు రాజధానిని అక్కడే పెట్టండి. మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. అయితే, ఇదే మంగళగిరి ప్రాంతంలోనే 10,000 ఎకరాల భూమి అందుబాటులో ఉందని మంగళగిరి ఎమ్మెల్యే గారు చెప్తున్నారు. ఫారెస్ట్ ల్యాండ్ అయితేనేమి, ప్రభుత్వ భూమి అయితేనేమి, ప్రక్కనే ఉందని చెప్తున్నారు. అటువైపు వినుకొండలో దాదాపు 15,000ఎకరాలు పైగా భూమి అందుబాటులో ఉందని వాళ్ళు చెప్తున్నారు. అధ్యక్షా, ఆ ప్రాంతంలో రాజధానిని పెట్టొద్దు అని నా నోట్లో నుంచి ఎప్పుడూ రాదు. కాకపోతే, రైతుల భూములతో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం మాత్రం మానుకోండి అని నేను సలహా ఇస్తున్నాను. (బెల్)

అధ్యక్షా, ఈ విషయాలన్నీ చెబుతూ ఈ సిఆర్‌డిఏ బిల్లుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని కూడా చెప్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ గారు.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తిః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు మాట్లాడుతూ, ల్యాండ్ పూలింగ్ విషయంలో చంద్రబాబునాయుడు గారు మోసం చేస్తున్నారని అన్నారు. అది వాస్తవం కాదు. Chapter- IX , first sentence: The Land Pooling Scheme is intended for land owners voluntarily to surrender their land against a guaranteed return of a developed and reconstituted plot. అంటే, వాలంటరీగా ఇచ్చేవాళ్ళతో మాత్రమే ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది. అంతేకానీ, మోసం చేస్తున్నారనే మాట అవాస్తవమైనది. ఆయనకు మోసం అనే పదం అలవాటయ్యింది కాబట్టి, ఎప్పుడూ వాడుతుంటారు కాబట్టి, ఆ పదాన్ని ఉపయోగించారనుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరి గారూ.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారి ప్రసంగం చూశాక 'ఇసుక నుండి తైలంబు తీయవచ్చు, చేరి మూర్ఖుని మనసు రంజింపజేయలేము' అనే సామెత గుర్తొస్తుంది. ఇది వారికి బాగా వర్తిస్తుందేమో ఒకసారి చూసుకోవాలి. ద్వంద్వ ప్రమాణాలతో వారి పార్టీ వారు ప్రసంగాలు చేశారు. ఒకవైపు రాజధాని కేంద్రానికి ఎలాంటి ఇబ్బంది లేదు. మేము అనుమతిస్తాం అని చెబుతూ ఉన్నారు. మరొకవైపు దొనకొండలో పెడతారా? వినుకొండలో పెడతారా? గుడివాడలో పెడతారా అని అడుగుతున్నారు. సి.ఆర్.డి.ఎ. బిల్లుకు ప్రొద్దున్నేమో మేము కూడా సపోర్టు చేస్తామని చెప్పారు. ఇప్పుడు వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఉదయమే శాసనసభ వ్యవహారాల మంత్రిగారు మీరు దీనిని వ్యతిరేకిస్తున్నారా? లేదా ఒప్పుకుంటున్నారా? అని అడిగారు. అప్పుడు సమాధానం చెప్పలేదు. ఇప్పుడు వారి నిజస్వరూపం బయటబడింది.

అధ్యక్షా, వారికి కుట్రలు, దోపిడీలు, కుతంత్రాలు అలవాటు. వాటిని చంద్రబాబునాయుడు గారికి వర్తింపజేయాలని చూస్తున్నారు. అధ్యక్షా, నేను ఇప్పటిదాకా చంద్రబాబునాయుడు గారిని ఫాలో అయ్యి దెబ్బతిన్నాను. ఆయన దగ్గర నేను ఏమీ నేర్చుకోలేకపోయాను. ఇకనుంచి గురువుగా నేను జగన్మోహన్‌రెడ్డి గారిని తీసుకుందామనుకుంటున్నాను. జగన్మోహన్ రెడ్డిగారూ, మీరు నాకు శిష్యరికం ఇప్పించండి. ఏవిధంగా దోచుకో

వచ్చో, ఏవిధంగా దాచుకోవచ్చో, ఏవిధంగా జైలుకెళ్ళొచ్చో మీ దగ్గర నేర్చుకుందామను కుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

రాజధానికి సంబంధించి ఇపుడు ప్రతిపాదించిన ప్రాంతం నడిబొడ్డు. రాయలసీమకి, కోస్తాంధ్రకి, కోనసీమకి నడిబొడ్డు. (బెల్) నాగార్జునసాగర్ గానీ, పులిచింతల గానీ, కృష్ణా బ్యారేజి వాటర్ కూడా ఉన్నది. రైల్వే నెట్‌వర్క్ ఉన్న కేంద్ర ప్రాంతం. అలాగే రెండు నేషనల్ హైవేలు న్నాయి. అదేవిధంగా, కర్నూలు, అనంతపూర్ మీదుగా నరసరావుపేట వెళ్ళే నేషనల్ హైవేలు వస్తున్నాయి. ప్రపంచంలో లండన్, ప్యారిస్, మాస్కో, వాషింగ్‌టన్ వంటి రాజధానులు నదీ ప్రాంతంలో ఉన్నందున వర్థిల్లాయి. అన్ని హంగులున్నటువంటి రాజధాని కావాలి. కేవలం ఆఫీసులే కాదు, జనజీవనం ఉండి, వాళ్ళ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేదిగా రాజధాని ఉండాలి. ఈరోజు అందరూ హర్షిస్తుంటే, వీళ్ళు అందరినీ రెచ్చగొడుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మా మిత్రుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తాడు. ఆయన కూడా లే-అవుట్‌లు వేస్తుంటారు. నా దగ్గర మిగిలిన రెండు ఎకరాల్లో మొన్ననే నేను కూడా లే-అవుట్‌లు వేశాను. ఎకరానికి 2400 చదరపు గజాలు మాత్రమే వచ్చింది. అంటే రెండు ఎకరాల్లో లే-అవుట్ వేస్తే, ఒక ఎకరం కామన్ ప్లేస్ క్రింద పోతే, ఒక ఎకరమే లే-అవుట్‌కు వచ్చింది. ఈ రాజధానిలో విశాలమైన రహదారులు నిర్మించినప్పుడు, విశాలమైన ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పుడు ఎకరాకు 2400 చదరపు గజాలకు మించి రాదు. (బెల్)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, ఎందుకంటే, రైతులను తప్పుదారి పట్టిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చేది తక్కువని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. నిన్నటిదాకా నాలుగైదు లక్షలు పలికిన భూములను, నేడు ఒక కోటి యాభై లక్షలకు అమ్ముకుంటున్నారు.(బెల్) రేపొద్దున్న ఇదే భూమిని వాళ్ళు అమ్ముకుంటే, ఎకరానికి ఐదు నుండి పది కోట్లు వస్తుంది. రైతులు సంపాదించుకునే మార్గం ఉంది. వాళ్ళని తప్పుదారి పట్టించవద్దు. (బెల్) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ఐదారు గ్రామాల్లో ఉన్న రైతులను వాళ్ళు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. (బెల్) దాన్ని మేము ఖండిస్తున్నాము.

(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళు పూర్తి గందర గోళ పరిస్థితిలో ఉన్నారు. వాళ్ళ నాయకుడే గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. ఆయన బిల్లును వ్యతిరేకిస్తామని , 2013 చట్టం ప్రకారం ఈ బిల్లును తీసుకోవడానికి వీల్లేదంటున్నారు. అంటే అక్కడ రాజధాని రావడానికి వీల్లేదని అంటున్నారు. మరో కాన్‌ట్రడిక్షన్ ఏమంటే, అక్కడ భూమి విలువ ఎక్కువ ఉంది కాబట్టి, నేను భూసేకరణ చేయలేకపోతున్నానని అంటున్నారు. అక్కడ భూమి విలువ ఎక్కువ ఉండడం కాదు, అక్కడ ఉండే రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం, అక్కడి రైతు లకు డబ్బులు ఇవ్వాల్సివస్తే, వాళ్ళకు చాలా తక్కువ డబ్బులు వస్తాయి. ల్యాండ్ పూలింగ్ వల్ల వాళ్ళకు ఎక్కువ ఆదాయం వస్తుందని చెప్పాను. అదేమాదిరిగా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని చెప్తున్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయదు. వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేస్తే అక్కడ భూమికి విలువ పెరుగుతుంది. అలా భూమికి విలువ పెరిగితేనే, రైతులకు మనం ఇచ్చే భూమికి కూడా విలువ పెరిగే పరిస్థితి వస్తుంది. మరో కాన్‌ట్రడిక్షన్ చూస్తే, నూజివీడులో బాగుంది, వినుకొండలో బాగుంది, అక్కడ కెందుకు వెళ్ళరని ంటున్నారు. ఇదంతా చూస్తే, మనకు బాగా అర్థం అవుతుంది. ఆ పార్టీ అక్కడ రాజధాని రావడానికి భరించలేకపోతున్నారు, ఊహించలేకపోతున్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి జరిగితే, తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరొస్తుందనే బాధతోనే చేస్తున్నారు గానీ, మరొకటి కాదు. మొదటి నుంచీ మీరు ఇదే మాదిరిగా ఉన్నారు. ప్రతీ రోజూ ఒక్కొక్కటి మాట్లాడుతున్నారు. మీకెవ్వరికీ కూడా స్పష్టత లేదు. మీకు ధైర్యం ఉంటే ఇక్కడ రాజధాని వద్దని చెప్పండి. అంతేగానీ, అనవసరంగా రాద్ధాంతం చేయడం కరెక్టు కాదు. నేను అందుకనే, వీళ్ళు ఈ విధంగా చేస్తున్నారు కాబట్టే, రాష్ట్రంలో ఉండే ప్రజానీకాన్ని ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

...

ఇది మన జాతికి, భావితరాలకు సంబంధించిన విషయం. అందుకే ఈ నూతన రాజధాని నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావలసిందిగా కోరుకుంటూ, మిగిలిన సభ్యులందరినీ బిల్లుకు మద్దతు తెలుపవలసిందిగా కోరుతున్నాను. ప్రతిపక్షం సపోర్టు చేయరని నాకు ముందే తెలుసు. అందుకనే కోరుతున్నాను, ఇప్పటికైనా సరే, భావితరాలు మీతో సహక రించాలంటే, మనసు మార్చుకుని ఇప్పటికైనా సహకరించితే హుందాగా ఉంటుంది. అది చేయ లేకపోతే, మీ విజ్ఞతకే వదిలి పెడుతున్నానని మరొక్కసారి తెలియజేస్తూ, ఈ విషయాలన్నీ ప్రజా నీకం గమనించవలసిందిగా, ముఖ్యంగా రాజధాని ప్రాంతంలో ఉండే ప్రజలందరూ గమనించాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: I will now put the Clauses to vote.

"There are no amendments to Clauses-2 to 152, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

That Clauses-2 to 152, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 152, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

DR. P. NARAYANA (Municipal Minister): Now, I beg to move:

"That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014, be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014, be Passed".

(Pause)

The motion was adopted and the Bill was Passed.

---

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, with your permission, I beg to move "

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014, be taken into consideration."

MR. SPEAKER : Motion moved. Now, Discussion and Consideration of the Bill. The Minister will explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ బిల్లును ఒకసారి గమనిస్తే, ఇన్వాయిస్ కొన్న దగ్గర నుంచి సేల్ అయ్యే వరకు ఉండే ట్రాక్‌ను సరైన పద్ధతిలో కంప్యూటరైజ్డ్ చేసి పన్ను ఎగవేత లేకుండా ప్రభుత్వానికి మరింత ఆదాయం వచ్చే విధంగా చేసే బిల్లు ఇది. కంప్యూటరైజ్డ్ చేయడం వల్ల వస్తువులు ఎక్కడ కొంటున్నారు, ఎక్కడ వినియోగిస్తున్నారని గుర్తించడానికి ఈ సవరణ బిల్లు ఉపయోగపడుతుంది. గౌరవసభ్యులందరూ ఈ బిల్లులను ఏకగ్రీవంగా పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

రెండవ బిల్లుకు సంబంధించి ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌పై 16 శాతం పన్ను ఉండేది, ఈ బిల్లుతో ఒక శాతం చేస్తున్నాం. దీని వల్ల ఎయిర్ ట్రాఫిక్ పెరుగుతుంది. దానివల్ల మన ఎకానమీ పెరగడానికి అవకాశముంది. పరిశ్రమలు ఎక్కువగా రావడానికి, ఎక్కువగా విమానసర్వీసులు వచ్చినట్లైతే ప్రభుత్వానికి పరోక్షంగా ఆదాయం సమకూరుతుంది. మిగతా రాష్ట్రాలు ఇదే విధంగా ఆలోచిస్తున్నాయి. గౌరవసభ్యులందరూ ఈ బిల్లును కూడా ఏకగ్రీవంగా పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is VAT.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

You want to say something, yes, please speak.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రి చెప్పిన విధంగా వ్యాట్‌కు సంబంధించినది ముఖ్యంగా వ్యాట్‌లో సెట్ ఆఫ్ అనేది ఉంటుంది. ఇన్‌పుట్ ట్యాక్స్, అవుట్‌పుట్ ట్యాక్స్ ఉంటుంది. దానికి గాను ఇన్‌పుట్ కింద వస్తున్న ఇన్వాయిస్‌లు వగైరాలన్నీ కూడా కంప్యూటరైజ్డ్ చేస్తే, నెలకు ఒకసారి అప్‌లోడ్ చేస్తే మనకు క్షుణ్ణంగా తెలుస్తుందనేది ఈ సవరణ బిల్లు ఉద్దేశం. ఇందులో ఒకటి గమనించాల్సిన అవసరం ఉంది. వాట్ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దాదాపు 70 శాతం వరకు పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల ద్వారా, ఎక్సైజ్ పన్నుల ద్వారా, ఇంకొక 10, 15 శాతం పెద్ద పెద్ద పరిశ్రమల నుంచి సమకూరుతాయి. చిన్న చిన్న వ్యాపారుల నుంచి వచ్చే పన్నులు అంతా కలిపి 15 శాతానికి తక్కువగా ఉంటాయి. రూరల్ ఏరియాలలో గాని, సెమీ-అర్బన్ ఏరియాలలో గాని ఉన్న చిన్న చిన్న వ్యాపారులు కంప్యూటర్స్, దానికి సంబంధించిన వసతులు చేసుకోడానికి క్షేత్రస్థాయిలో చాలా కొరత ఉంటోంది. వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. 2016 సంవత్సరానికి మనకు ఇంచుమించుగా జీఎస్‌టీ

అమలులోకి వచ్చే అవకాశముంది. కనుక ఈ ఆరు మాసాల కోసం చిన్న వ్యాపారులకు ఇబ్బంది కలుగుతుందని మేము అభిప్రాయపడుతున్నాం. ఒకవైపు నుంచి చూస్తే how best to squeeze the last one rupee. ఇంకొక వైపు నుంచి చూస్తే, పాపం వారందరూ కష్టపడి స్వయం ఉపాధి ద్వారా వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక.. they are also contributing to National and State economy. దీనిని ఒకసారి పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

వీటిని గత ప్రభుత్వంలో కూడా గమనించాం. సాధారణంగా 70, 80 శాతం ఆదాయం వచ్చే విషయాలలో ఏ విధంగా ఆలోచిస్తామో, 10, 15 శాతం ఆదాయం వచ్చే పన్నులపై ఉదాత్తంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను. My suggestion is, let us have some sort of turnover slab, one crore slab పెట్టేసి, ఆ స్లాబ్‌పైన ఉన్నవారికి పన్ను విధించేలా చేస్తే బాగుంటుంది గాని చిన్న చిన్న వ్యాపారులపై వేయడం సబబుగా ఉండదు.

ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చి ఉంటాం. ఆ హామీలు నెరవేర్చడానికి సమయం వచ్చినపుడు ప్రభుత్వ ఖజానా ఏ విధంగా పెంచుకోవాలనే ప్రభుత్వానికి ఆలోచన కలుగుతుంది. గత ప్రభుత్వాలు మద్యపాన నిషేధం పెట్టాయి. దానివల్ల ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలన్న వాదనలు ఉండేవి. ఆ వాదనలు గాంధీకి వారసులమా, బ్రాందీకీ వారసులమా అనే వాదనలు ఉండేవి. ఎన్నికల తరువాత పన్నులు పెంచారు, నిషేధం మాత్రం ఎత్తివేశారు. These are very nice sounding. 'వస్తున్నా మీకోసం' ఇలాంటి కార్యక్రమాలు వినడానికి బాగుంటాయి. చిన్న చిన్న వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా some sort of turnover slab పెట్టి తద్వారా ఈ అప్‌లోడింగ్‌ను తక్కువ చేస్తే బాగుంటుందని మంత్రివర్యులకు మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇది చిన్న చిన్న వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఒకసారి కంప్యూటరైజేషన్ చేసుకుంటే మిగిలిన వారి దగ్గరకు అధికారులు వెళ్ళి వేధించడం ఉండదు. గౌరవసభ్యులు సూచించిన విషయాలు దృష్టిలో పెట్టుకుంటాం. ప్రస్తుతానికి బిల్లు పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, ఏవియేషన్ ఫ్యూయల్‌పై 16 శాతం నుంచి 1 శాతానికి పన్ను తగ్గిస్తున్నామన్నారు. ధనికులు మాత్రమే విమానాలలో ప్రయాణించడానికి అనుకూలంగా ఉంటుంది. మనకు పెట్రోల్‌పై 33 శాతం, డీజిల్‌పై 24.5 శాతం వ్యాట్ ఉందన్న విషయం గమనించాలి. సామాన్య ప్రజానీకానికి, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేవారు

ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌పై ఆధారపడి ఉంటున్నారు. వాటిపై కూడా పన్నులు తగ్గిస్తే, ముఖ్యంగా ఏపీఎస్ఆర్‌టీసీకి ఇస్తే ఇంకా బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఏపీఎస్ఆర్‌టీసీకి రూ.190కోట్లు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం ఇస్తున్నాం. డీజిల్‌కు సంబంధించినంతవరకు విభజించడం కష్టం.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అధ్యక్షా, వ్యాట్ విషయంలో టర్నోవర్ రూ.25లక్షల కంటే తక్కువ ఉన్నవారికి అధికారుల నుంచి ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరముంది. ఎవియేషన్ ఫ్యూయల్ విషయంలో వ్యాట్‌ను 16 నుంచి ఒక శాతానికి తగ్గించడం చాలా మంచి పరిణామం. ఎందుకంటే నేను ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ ట్రావెలర్స్ కమిటీలో ఒక మెంబర్‌గా రెప్రజెంట్ చేస్తున్నాను. విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో ఒక హబ్ ఏర్పాటు చేయమంటే మొత్తం దేశంలోనే ఏవియేషన్ ఫ్యూయల్‌మీద ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యాట్ ఎక్కువగా ఉంది కాబట్టి విశాఖపట్నంలో నైట్ ల్యాండింగ్ చేయడానికి, హబ్ ఏర్పాటు చేయడానికి కష్టంగా వుంటుందని వాళ్లు చెప్పడం జరిగింది. కాబట్టి ఈ సమయంలో ట్యాక్స్‌ను 16 నుంచి ఒక శాతానికి తగ్గించడాన్ని మేము పూర్తిగా సమర్థిస్తున్నాము.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ మీద 16 శాతమున్న వ్యాట్‌ను ఒక శాతానికి తగ్గించడమనేది చూస్తుంటే మీరు ఒకవైపున వనరులు లేవంటూ హుండీలు పెడతారు. మరో వైపున విమానాల్లో తిరిగే వారి కోసం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ మీద ట్యాక్స్‌ను 16 నుంచి ఒక శాతానికి తగ్గించి రెవిన్యూస్ తగ్గిస్తారు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడగదలచుకున్నదేమంటే పెట్రోల్ మీద 33 శాతం, డీజిల్ మీద 24.5 శాతం ట్యాక్సులుండగా వాటి మీద ట్యాక్సులు ఎందుకు తగ్గించడం లేదు? ఆ ట్యాక్సులు తగ్గిస్తే కనీసం సామాన్యునికైనా మంచి జరుగుతుంది. మీరు ఆ దిశగా ఎందుకు ఆలోచన చేయడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని గట్టిగా అడుగుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మేం అడిగిన ప్రశ్నలకు వేటికీ ప్రతి పక్ష నాయకులు సమాధానం చెప్పలేదు. దీని గురించి చెప్పాల్సివస్తే సివిల్ ఏవియేషన్ డిపార్ట్‌మెంటు వాళ్లు రిక్వెస్ట్ చేశారు. అట్లా చేస్తే ఎక్కువ ఫ్లైట్స్ మన దగ్గరకొచ్చి ఎక్కువ ఫ్యూయల్ వాడుకోవడానికి అవకాశముంటుంది, దాని వల్ల మన రాష్ట్రం ఇండస్ట్రియల్‌గా డెవలప్ అయ్యే అవకాశం, తద్వారా మన రాష్ట్ర ఎకానమీ కూడా ఎక్కువ కావడానికి అవకాశముంటుంది. దాని వల్ల రెవిన్యూ ఎక్కువ రావడానికి అవకాశముంటుంది కాబట్టి ఆ రెవిన్యూను పేదవారికి ఖర్చు పెట్టే అవకాశముంటుంది. పెట్రోల్ మీద తగ్గించమని అడుగుతున్నారు. రేపు కొత్త జిఎస్‌టి వస్తుంది కనుక కొత్త రేట్లు రావడానికి అవకాశముంటుంది కనుక అప్పుడు దానిని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, అవే జీఎస్‌టీలు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌కు కూడా వర్తిస్తాయి, అదే రకంగా డీజిల్ మీద ప్రస్తుతమున్న 24.5 ట్యాక్స్‌ను తగ్గిస్తే ఎకానమీ మీద కూడా బూస్ట్ వస్తుంది. తద్వారా నిత్యావసర వస్తువులు ఇంకా తక్కువ ధరలకే అందుబాటులోకి వస్తాయి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ ఏవియేషన్ ఫ్యూయల్‌పై ట్యాక్స్‌ను ఇతర రాష్ట్రాలతో కూడా మనం పోల్చుకోవలసిన అవసరముంది. ఎక్కువ ఫ్లైట్స్ ల్యాండ్ అయ్యే అవకాశముంటుంది మరియు ఫ్యూయల్ గురించి కూడా ఫ్లైట్స్ ల్యాండ్ అయ్యే పరిస్థితి ఉంటుంది. దాని వల్ల అడ్వాంటేజ్ ఉంటుందని కూడా ఏవియేషన్ మినిస్ట్రీ వారు రిక్వెస్ట్ చేశారు. దాని ప్రకారంగా చేస్తున్నాము. మీరేవైనా సలహాలిచ్చేది ఉంటే ఇవ్వండి. మేము మీ కన్నా ఎక్కువగా పేద వారికి సహాయం చేయడానికి రెడీగా ఉన్నాము.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: I will now put the Clauses to vote.

"There are no amendments to Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long title do stand part of the Bill and they are before the House."

Now, the question is:

"That Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause (i) Enacting Formula and Long title were added to the Bill.

MR. SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

Sri Y.Ramakrishnudu: Now, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014, be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014, be Passed".

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: I will now put the Clauses to vote.

"There are no amendments to Clause-2, Clause-1 Enacting Formula and Long title do stand part of the Bill and they are before the House."

Now, the question is:

"That Clause-2, Clause-1 Enacting Formula and Long title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2, Clause-1 Enacting Formula and Long title were added to the Bill.

MR. SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

Sri Y.Ramakrishnudu (Minister for Finance & Legislative Affairs) : Now, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014, be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014, be Passed".

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014, be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: I will now put the Clauses to vote.

"There are no amendments to Clause-2, Clause-1 Enacting Formula and Long title do stand part of the Bill and they are before the House."

Now, the question is:

That Clause-2, Clause-1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2, Clause-1 Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

Sri Ganta Srinivasa Rao: Now, I beg to move:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014, be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014, be Passed".

(Pause)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ ప్రతిపాటి పుల్లారావు : అధ్యక్షా, మార్కెటింగ్ బిల్లు రేపటి అజెండాలో వుంది. కౌన్సిల్‌లో కూడా రేపటి అజెండాలో వుంది కాబట్టి ఈ బిల్లును కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని నేను ఈ హౌస్‌కు అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లులో ఏముందో, అందులో ఏమి రాశారో మాకెవ్వరికీ, ఏమీ తెలియదు. ఇప్పుడు సాయంత్రం టేబుల్ మీద పెట్టారు. మీరు చదువుతున్నారు. ఇది రాంగ్ ప్రిసిడెంట్ అధ్యక్షా. రేపు ఉదయం కానీ, సాయంత్రం కానీ పెట్టుకోండి. ఒక్క బిల్లే కదా సమస్య ఏముంది? కనీసం అందులో ఏముందోనన్నది చదవనైనా చదువుతాం.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, దేరీజ్ ఎ స్మాల్ ఆబ్లిగేషన్.... ఈ బిల్లు ఇక్కడ ఇవ్వాళ పాస్ అయితే రేపు కౌన్సిల్‌లో పాస్ కావాలి. కాబట్టి రేపే కౌన్సిల్‌కు పంపించాలి. చిన్న అమెండ్‌మెంట్ మాత్రమే ఉంది. అపాయింట్‌మెంట్ అన్న దానికి బదులుగా నామినేషన్ అనే వర్డ్‌ను చేర్చడమే. ప్రతిపక్షాన్ని ఈ బిల్లు పాస్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, అపాయింట్‌మెంటుకూ, నామినేషన్‌కూ చాలా తేడా ఉంటుంది. నామినేషన్ అన్నది మీ ఇష్టమొచ్చినట్లుగా చేయవచ్చు. కానీ అపాయింట్‌మెంట్ అంటే దానికి ఒక పద్ధతి ఉంటుంది. ఇంటర్వ్యూ ఉంటుంది. ఇలాంటివేమీ లేకుండా అపాయింట్‌మెంట్ అన్నదానిని నామినేషన్ అన్న పదంగా మార్చడమంటే భావ్యం కాదు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, హౌస్‌ను కూడా రిక్వెస్ట్ చేస్తున్నాము. చిన్న సప్లిమెంటరీ మాత్రమే ఉంది. సెక్షన్ 38లో క్లాజ్‌కి సవరణ కోరుతున్నాము. నియమించుట అన్న చోట నామినేట్ అన్న పదాన్ని చేరుస్తున్నాం. నామినేట్ అంటే పూర్తిగా పదాన్ని మార్చి ఈ విధంగా నామినేట్ చేయబడిన కమిటీలు ప్రభుత్వ అనుగ్రహం ఉన్నంత కాలం మాత్రమే పదవిలో ఉండే విధంగా సవరణ చేయడం కోసం ప్రతిపాదించడమయింది.

...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, అందులో ఏముందో చెప్పకుండానే మంత్రిగారు చదువుతున్నారు. దానిని ఆమోదించమని మమ్మల్ని కోరడం కరెక్ట్ కాదు. రాంగ్ ప్రొసీజర్‌లో చేస్తున్నారు. మమ్మలి ఎలా చేయమంటారు? ఇది కరెక్ట్ పద్ధతి కూడా కాదు.

MR.SPEAKER: Jaganmohan Reddy garu, please think it over. The bill was introduced in the morning and the copies have been circulated among all the Members.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు బిజినెస్‌లో ఈ బిల్లును ప్రస్తావించలేదు, పొందుపరచలేదు. It is not mentioned in the business. అది కూడా ఈ రోజు ఉదయం ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టి సాయంత్రానికి ఆమోదించాలంటే, ఈ బిల్లులో ఏముందో మేం అధ్యయనం చేయాలి కదా! ఏరకంగా చేయగలుగుతాం? ఈ రకమైన తప్పుడు పద్ధతుల్లో అప్పటికప్పుడు ప్రవేశపెట్టి అప్పటికప్పుడే ఆమోదం పొందాలని చూస్తున్నారు. పొద్దున పెట్టి సాయంత్రానికి ఆమోదించాలని కోరడం మేమెక్కడా చూడలేదు. మాకు బలం ఉంది కాబట్టి మేం చేసుకొంటామంటే మీరు చేసుకోండి. ఈ విధానాన్ని మేం ఖండిస్తున్నాం.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, అర్జెన్సీ ఉంది కాబట్టే ఉదయం సభలో పెట్టడం జరిగింది. లేకపోతే సాధారణంగా ఈ రోజు సభలో ప్రవేశపెడితే రేపు చర్చకు తీసుకొంటాం. రేపటితో శాసనసభ, శాసనపరిషత్తు సమావేశాలు ముగుస్తాయి కాబట్టి ఈ రోజు ఈ సభలో ఆమోదించి రాత్రికి శాసనపరిషత్తుకు పంపించి అక్కడ అజెండాలో పొందుపరచవలసిన అవసరముంది. ప్రొసీజర్ ప్రకారం రేపు తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు గానీ రేపు శాసనపరిషత్తుకు పంపించడం ఆలస్యమవుతుంది. రేపు ఈ సభలో ఆమోదించి, శాసనపరిషత్తులో ఆమోదం పొందాలి. I request the opposition party to accept our request.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, కనీసం బిల్లులోని విషయాలను క్లుప్తంగా మంత్రిగారు వివరిస్తే బాగుంటుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, ప్రభుత్వం వ్యవసాయదారులకు ఎక్కువ ప్రాతినిథ్యం కల్పించడానికి మరియు మార్కెట్ కమిటీల పనితీరును మెరుగుపరచడానికి వీలు కల్పిస్తూ కమిటీల కాలపరిమితిని రెండు సంవత్సరాల నుంచి ఒక సంవత్సరానికి ప్రతిపాదించడమైనది. కమిటీ సభ్యులు, చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను విరమింపజేయడానికి నిర్దేశిస్తున్న 38వ సెక్షన్‌ను తొలగించుటకు ప్రతిపాదించడమైనది. ఈ చట్టంలో సభ్యులను నియమించుటకు అన్న పదాన్ని నామినేట్ అనే పదంగా మార్చి చట్టంలో ప్రతిపాదించడమైనది ఈ విధంగా నామినేట్ చేయబడిన కమిటీలు ప్రభుత్వ అనుగ్రహం ఉన్నంత కాలం మాత్రమే పదవిలో ఉండే విధంగా సవరణ చేయుటకు ప్రతిపాదించడమైనది. పై సవరణలన్నీ జనవరి 1, 2012 వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి. అయితే చట్టంలో 38వ సెక్షన్‌ను సవరణ చేసిన తేది నుంచి ఈ చట్టం అమలులోకి వస్తుంది. ప్రతిపాదించిన సవరణలన్నీ చట్టంలోని లొసుగులను సరిచేయడానికి

మరియు కమిటీలో ఎక్కువ మంది పాలకవర్గంలో ఉండి మార్కెట్ కమిటీలను పటిష్టం చేయాలనే ఉద్దేశంతో ప్రతిపాదించడమైనది.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: I will now put the Clauses to vote.

"There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill and they are before the House."

Now, the question is:

That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

Sri Prathipati Pulla Rao: Now, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014 be Passed".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014 be Passed".

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## ANNOUNCEMENT

I am to announce to the House that as per Rule 364 of Assembly Rules, Members have to declare their assets and liabilities to the Hon'ble Speaker within 30 days from taking the oath and thereafter shall declare only whenever there is a change in his/her assets and liabilities, before 31st of the next July.

It is noticed that only few Members have declared their assets and liabilities. Members who have not declared their assets and liabilities are requested to declare the same immediately.

Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

(The House then adjourned at 9.25 PM to meet again at 9-00 AM, on Tuesday, the 23rd of December 2014)